సత్యనారాయణమూర్తి, జొన్నలగడ్డ

నూర్జహాన్

రాజమహేంద్రవరము, 1927

Record no. 526

Satyanārāyaṇamūrti,
Jonnalagaḍḍa

Nūrjahān

Rājamahēndravaramu, 1927

Record no. 526

Bibliographic Record Target

సత్యనారాయణమూర్తి, జొన్నలగడ్డ.

నూర్జహాన్ / గ్రంథకర్త జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు.- రాజమహేంద్రవరము : అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుఁడు, 1927.

218 p. ;22 cm.

Record no. 526

Satyanārāyaṇamūrti, Jonnalagaḍḍa.

Nūrjahān / granthakarta Jonnalagaḍḍa Satyanārāyaṇamūrtigāru.- Rājamahēndravaramu : Addēpalli Lakṣmaṇasvāminājyuṁḍu, 1927.

218 p. ;22 cm.

Record no. 526

శ్రీ

నూర్జహాన్

NURJAHAN

గ్రంథకర్త

చిన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు, బి. ఏ. ఆనర్సు

ప్రకాశకులు

అడ్డేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారు

సరస్వతీ గ్రంథమండలి

రాజమహేంద్రవరము

సర్వస్వామ్యసంకలితము] 1927 [వెల 1—0—

DEDICATED

TO

THE HALLOWED MEMORY

OF

THE LATE LAMENTED

SIR ASHUTOSH MUKHERJEA

THE FATHER

OF

THE GREAT UNIVERSITY OF CALCUTTA

As a Humble Token of Esteem Admiratio

Veneration and Gratitude

FOR THE PATERNAL AFFECTION

He always bestowed upon His Students

BY

His Humble Alumnis

THE AUTHOR.

అంకితము

—:x:—

సీ. బాల్యకాలమునందె విద్యలన్నేర్చి
పండితశ్లాఘంబు బడసి తీవు;
స్వాతంత్ర్య మంత్రము ప్రీతితో జపియించి
తల్లి సేమము నెప్డు తలఁచితీవు;
వెఱపును సుంతైన నెఱుఁగక యెన్నండు
దొరలనుమెదిరించి వరలితీవు;
భూరివిభూతిని పొందియు, సర్వదా
కష్టజీవివై యాచుఁ గ్రాలితీవు;

గీ. అకట! పృథు విశ్వవిద్యాలయంబు కీవు
జ్యోతివై, యుట్టి నిర్వాణమైతి వాషు
తోషమహనీయ! సత్కృపా ధూర్వహుండ!
అందుకొనుమేను నొసఁగు నీ యంకితంబు.

పీఠిక

ప్రస్తుతము నఁగానంబడు భారతేతిహాసములందుఁ బెక్కులు భారతేతరుల చేతనే వ్రాయంబడియె. దుర్భాగ్యవశమున మహాత్ముల కొందఱు కుధరమూషకములంచును, వేశ్యాప్రణయాభిలాషులంచును కలహాపరతంత్రులంచును కతిపయ యాంగ్ల మహాశయులచే వర్ణింపబడిరి. మహాఋషుల నిలయమైన నిజసీమ నిజవృత్తాంత మెఱింగి భారతీయులు చాల యరుదుగ నున్నారు. మాతృభాష మఱచు టొక గొప్పయని దలఁచి, గృహప్రసంగములం దొకొకపుడు పూర్ణహూణపదప్రయోగము సలిపియు, మఱొకొకపుడు వేడినీటికిఁ జన్నీరు పోయమను లాగున నాంధ్రపదముల కాంగ్లపదముల సాయపఱచియు విద్యాధికుల మనిపించుకొనఁ గడంగు మన విద్యార్థులనేకు లితరసీమ చారిత్రపఠనమం దభిరుచి చూపు తెఱంగున నిజవిషయవిషయముల నెఱుంగుటందు దానిఁ జూపుట లేదు. ఈ శోచనీయ విషయముల కవగతుఁడైన ద్విజేంద్రుఁ డితిహాసాంశముల నాటకరూపమున లిఖించి నిజదేశమహిమను నిరుపమాన ప్రజ్ఞతోఁ దెలిపి, పవిత్రములైన భారతేతిహాసముల వైపుగ వంగదేశీయుల చిత్తములఁ ద్రిప్పెను. మదాంధ్రీకృత ద్విజేంద్రనాటకములఁ జదివి, వీరపూజాధురంధరులైన యాంధ్ర మహాశయులు తమ ప్రాచీనవీరుల మహిమఁ దెలిసికొని, నిజమహాత్త్వ మెఱుంగుదురుగాక!

తక్కుంగల ద్విజేంద్రలిఖిత గద్య నాటకములంబలె 'నూర్జహాను' మిగుల హృద్యమైనది. పలుమాఱులిది పండిత పంచాస్యులచే వంగరంగమం దభినీతమాయెను. గద్యనాటక హీరాహారముచే మాతృభాషాసతి నలంకరింప దొరకొను యాంధ్రతజ్ఞు లాదరపురస్సరముగ నీ నాటకము నాహ్వానించెదరంచు విశ్వసించుచున్నాఁడను.

కించిజ్జ్ఞుండ నగు నా యుద్యమమునకు సంపూర్ణ సానుభూతి నొసంగుచు దీని ముద్రణభారము నిజమౌళిని వహించిన 'సుహృద్వరులగు శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుఁడుగారికిని, వంగ మాతృక నుండి దీని నాంధ్రీకరించుటకుఁ బ్రణయపూర్వకముగ ననుమతి నొసంగిన శ్రీ దిలీపకుమార రాయలుగారికిని యశ్రాంతము కృతజ్ఞుండనై యుందును.

కలకత్తా
10-12-1925

ఇట్లు విన్నవించు సుధీవిధేయుఁడు
జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

ఈ నాటకమునందు వచ్చు ముఖ్యపాత్రలు

(పురుషులు)

...ంగీర్	భారతసామ్రాట్టు.	
శేర్ఖాన్	సామ్రాట్టు వుమ్రావు.	
మహాబత్ ఖాఁ	చక్రవర్తి సేనాధిపతి.	
అయాసా	సామ్రాట్ కోశాధ్యక్షుఁడు.	
అసఫ్	అయాసా కుమారుఁడు.	
కర్ణసింహుఁడు	మీవార్ రాణా.	
ఖుస్రు	(రీవాతనయుఁడు)	జిహాంగీర్ కుమారులు.
పరథేజ్		
...మ్ (షాజహాన్)		
...ర		
...ుఁడు	మీవార్ సేనాధిపతి.	

స్త్రీలు

	భారత చక్రవర్తిని
(నూర్జహాన్)	శేర్ఖాన్ సతి.
	నూర్జహాన్ కూతురు
...ంతాజ్)	అసఫ్ తనయ.

శ్రీరస్తు

శ్రీ పరమాత్మనే నమః

నూర్జహాన్

NURJAHAN

(A Historical Drama)

ప్రథమాంకము

ప్రథమదృశ్యము.

ప్రదేశము — వర్ధమాన నగరమునందలి శేర్ఖాను గృహోద్యానవనము.

శేర్ఖాను సతీసమేతుఁడై యా యుద్యానవనమందలి యొక చలువ రాతి తిన్నెపైఁ గూర్చుండియుండును. భాద్రపదమాస మగుటచే, ప్రక్కన నున్న దామోదరానది నిండుగా తీవ్రవేగముగాఁ బ్రవహించుచుండును. అస్తమింపనున్న వర్షాకాలసూర్యుని సాంధ్య స్వర్ణకాంతి యానదీవక్షముపై శయనించియుండును. నదీకూలములు బంగరుపూత బూసినట్లు సంధ్యారాగమునఁ బ్రకాశించుచుండును.

దంపతుల యెదుట నిలిచి లయలాఖాదిజాలు పాడుచుందురు.

గీతమాల.

అతులచిరవిమోహన కుసుమితము నగుచు,
మలయమారుతసేవిత నిలయమగుచు,
సుందరగృహోపవన భాసురమునగుచు,
నిర్ఝరీగాన ఝుంకృతోన్మేమమగుచు,

శతవిహంగమ కలనాద చలితమగుచు,
దేవతాధామమై ప్రభా దివ్యమగుచు,
బరగునల యమరావతీపురము దివిని.

శర్ఖాన్—సౌందర్య తిలకములారా! మీ రింక పోయి యాడుకొనుడు.

(బాలికాద్వయము దూరముగ నరుగుదురు.)

నూర్జహాన్—ఆహా! ఈవంగభూమి సౌందర్య మనిర్వాచ్యమై భూతల స్వర్గమగు నాంధ్రసీమను తలపించుచున్నది. శ్యామల తరంగములీ సీమా విస్తీర్ణక్షేత్ర వక్షోభాగమునుండి ప్రవహించుచుఁ జూపఱకు నేత్రపర్వం బొనర్చుచుండెను. అగాధసలిలసంభృతసరిల్లాపము లుద్ధతబాలలవలె వంగజనని యానఁ బాటింపక నిజ వల్లభుఁ జేర వారాశి కభిముఖముగ సాగిపోవుచున్నవి; పరస్పరాలింగిత పుష్పలతా సుగంధసంగీత విభ్రాజిత సుందర ప్రమదోద్యాననికుంజములు నందనవనమును బోలియున్నవి. సీమ యంతయు నొక యపార్థివ సుఖస్వప్నమువలెఁ దోఁచుచున్నది!

శర్ఖాన్—ఇట్టి సుందర వర్షము నిచటి యధివాసుల కీశ్వరుఁ డొసఁగియు, నద్దానిని రక్షించుకొనఁగల శక్తిని వారల కొసఁగ లేదు.

నూర్జహాన్—ప్రియతమా! ఈ సీమావాసు లింత సుఖము ననుభవింపఁ జాలరని దోఁచెడిని. ఇట్టి సుఖం బనన్యము గాదా!

శర్ఖాన్—ప్రేయసీ! ఈ దేశమాత సౌందర్యమే వారల సమతుష గాలస్వరూపమై నిలచెను. వంగజనని నిజసుతులకత్యధిదరంబు సూపి వారలఁ జదిమివైచెను. ఆదరము నుత్తమమైనదే! వృష్టిధారా వడువున నది వసుంధరను శా మొనరించును; కాని, యత్యధికాదర మతి వృష్టివలె నిజ వినాశ మొనరించుకొనును!

నూర్జహాన్—అట్లైన మీ రత్యధికాదరముఁ జూపి, నన్నుఁ జెఱచుచుండిరా!

శర్ఖాన్—ఏణాక్షీ! నీకు సముచితాదరణను చూప నే నశక్తుఁడ నని దలఁచెద.

నూర్జహాన్—వల్లభా! లయలాఖదీజాలప్సరబాలికల వగిది పరస్పర భుజాలింగితులై యెట్లు శైవలినీకూలమున విహరించుచుండిరో విలోకించితిరా?

శర్ఖాన్—పల్లవాంఘ్రీ! నిక్కువముగ వా రచ్చరబాలల చెన్నునఁ దోఁచుచుండిరి.

నూర్జహాన్—ఆ బాలికల సమీపమునఁ బద్మాకములు ప్రస్ఫుటితవదనములై నగుచున్నవి. ఫుల్లసరోజంబులపైవలె నబ్బాలల ప్రఫుల్ల వదన వనజంబులపై సూర్యుని శేమస్వర్ణరశ్మి సోకుచుండెను! ఝురీగర్భమందలి వారిజంబు లధికసుందరంబులో, లేక స్రవంతీకూలమందలి మన యీ కమలద్వయం బధిక సౌందర్యోపేతమో తెలుపఁగలరా?

శర్ఖాన్—నీలవేణీ! మన నీరజంబులే యెక్కుడు సుందరంబులు కావా!

నూర్జహాన్—ప్రవాహపూరితమైన దామోదరా నదీమతల్లి రెండు గట్ల నొరసుకొని యుద్దామజవమునఁ జనుచుండెను! ఆహా! ఏమి! ఆసరిల్లామసౌందర్యము!

శర్ఖాన్—ఇవ్విధంబున సౌఖ్యసామ్రాజ్య మశ్రాంతి మేలుగల భాగ్యమును బరాత్పరుఁడు మనకుఁ బ్రసాదించుగాత! (ఇట్లని యతఁడు యీమె కరములందు తన హస్తముల నిడును.)

నూర్జహాన్—(ఉలికిపడి యన్యమనస్కయై)—కాని, యీదృశసౌఖ్య మనన్యమని దలఁచెద.

షేర్ఖాన్—అసహ్యమేల ! మన మెవరి కేకీడును గావించి యుండలేము. పరస్పరానురాగంబున సుఖులమై యుంటిమి. ఇట్లుండు టొక యపరాధమా !

నూర్జహాన్—నాథా ! 'ఇది యపరాధమా' యని యక్కజపడుచుంటి రేల ! నిజసుఖపయోధిమగ్నులైన యీ వంగవాసు లెట్టి యపరాధ మొనరించిరి ! సౌఖ్యానుభవము వారి కిపు డేల యసహ్యమై యుండె ! నిజసుఖంబును వారలు సహింపగలిగినను పరు లద్దానిని సహింపఁజాలరు. ఎదుటివారలు సుఖం బుండిరను నీర్ష్య లోకులను బలుమారు వెఱ్ఱివారిం గావించి వైచును. దానం జేసి వారల సౌఖ్యమున కంతరాయముఁ గలిగింప యత్న మొనరింతురు.

(వెనుకనుండి నూర్జహాన్ సోదరుఁ డాకస్మికముగఁ బ్రవేశించి మందస్మితముఖుఁడై)

అసఫ్—"కాని నేను మీకు—"

నూర్జహాన్—[చమకితయై]—ఎవరు ? అసఫా యేమి !

షేర్ఖాన్—అవు నసఫే ! [ఇట్లని చివాలున లేచి నిలువంబడి వాని కరంబును బట్టుకొనును.]

అసఫ్—ఈర్ష్యచే మీ సౌఖ్యమును వారించుటకు బదులు ప్రమోద మనస్కుండనై మీసుఖంబు నధికం బొనర్ప నరుదెంచితిని. ఒక సువార్తను దెలిపెద.

షేర్ఖాన్—ఆ సువార్త యేమి ?

అసఫ్—వేగమ చెప్పఁజాలను—ముందు—

నూర్జహాన్—జనకుని మంగళవార్తయా?

అసఫ్—అవును. జహాంగీరు చక్రవర్తి—

షేర్ఖాన్—జహాంగీ రెవరు ?

అసఫ్—ఎవ రేమి ? సలీమ్ ! అక్బరు చక్రవర్తి మరణానంతర మాతఁడు

జహాంగీరు బిరుదము వహించి సింహాసనాసీనుఁ డాయెను విషయ మెఱుంగరా ?

నూర్జహాన్—ఏమి ! అక్బరుచక్రవర్తి మరణించెనా !

అసఫ్—అక్బరు ప్రభువు మరణించుటే యెఱుగవా!—అబ్బుర మబ్బురము !

షేర్ఖాన్—నిజసుఖ నిమగ్నులమై యున్న మాక ల్లెఱుంగుటకుఁ దగు తరణము చిక్కలేదు !

అసఫ్—నిక్కంబుగ మీ రెఱుంగరా ?

షేర్ఖాన్—ఎఱుఁగము. అ ల్లెఱుఁగవలసిన యవసరమేమి ! బెల్లమమ్ము కొను పల్లెశెట్టి యోడవచ్చు వార్త నెఱుఁగనేల నిచ్చగించును ?

అసఫ్—ఎఱుంగవలయు నవసర మేమో మీ కిప్పుడ దెలిపెద.

షేర్ఖాన్—మంచి దిపు డిఁక లోనికి పోదము రండు. అంధకారము ఘనీభవించుచున్నది. సతీ ! రమ్ము.

నూర్జహాన్—వచ్చుచుంటి నడువుఁడు.

[అసఫ్ షేర్ఖానులు గృహాభ్యంతరమున కరుగనుద్యుక్తులగుదురు.]

అసఫ్—తనయ యేది ?

షేర్ఖాన్—అదిగో ! లయలాతోఁ గలసి యాటలాడుచున్నది.

అసఫ్—అవును. ఏమి వారి యుల్లాసము!—మన మిఁక లోని కరుగుదము రమ్ము. (ఇరువురు నిష్క్రమింతురు.)

నూర్జహాన్—సలీమ్ సామ్రాట్టాయెనా!—సలీ మానాఁడు—ఆవిషయము మరల జ్ఞప్తికి వచ్చుచున్న దేల?—ఆ చింత నిఁక నాచిత్తమునఁ జొరనీయను!— చొరనీయను!! అది ప్రథమ యౌవనలీల మాత్రమే ! ఇప్పు డిఁక నా చింతయేల ? సలీముచక్రవర్తియైన నా కేమి ! బెల్ల మమ్ముకొను పల్లెశెట్టి నా కాగమనవార్త నెఱుఁగ నిచ్చగింపనేల !

శర్ఖాను—(త్వరలఁ బ్రవేశించి) ప్రేయసీ!—సువార్త! సువార్త!

నూర్జహాన్—ఏమి నాధా?

శర్ఖాన్—జిహాంగీరు చక్రవర్తి నన్నిందువేల యశ్వసైన్యమునకు నాయకునిం గావించి నూతన పదస్వీకరణమునకై యాగ్రా రమ్మని కమ్మ నంపెను.

నూర్జహాన్—వినాశకూపము త్రవ్వుట యారంభమాయెనా!

శర్ఖాన్—వినాశమేల? ఇది నాకొక మహత్సన్మానము కాదా?

నూర్జహాన్—ఇపు డాగ్రాకుఁ బోఁ దలఁచుచుంటిరా?

శర్ఖాన్—నిక్కముగ పోఁ దలచుచుంటిని.

నూర్జహాన్—పోవలదు. పోయిన,—(క్షణకాలము నీరవమై) పోకుఁడు! జాగ్రత్త! పోయిన,—

శర్ఖాన్—సతీ! నీ విట్లుత్తేజితవగుచుంటి వేల? ఈపదవిని స్వీకరించుట పరమాహ్లాదకర విషయము కాదా?

నూర్జహాన్—వల్లభా! పోకుఁడు.—మీహృదయేశ్వరి పలుకుల నాలింపుఁడు! ఇపు డప్రమత్తులై యుండు టుచితము!

[ఇట్లని నూర్జహాన్ వేగముగ వెడలిపోవును.]

శర్ఖాన్—ఆశ్చర్య మాశ్చర్యము! అర్ధాంగి యాకస్మికముగ నిట్లుత్తేజితయైన దేల! అపుడపు డామె విచలిత యగుచుండుట నిక్కమే, కాని, యిట్లు కలవరపడుట నే నిటీవలఁ జూచియుండలేదు!

ద్వితీయ దృశ్యము

ప్రదేశము—ఆగ్రాయందు జిహాంగీరు నంతఃపుర మందిరము—ప్రాతఃకాలము

రీవా మహారాజ్ఞి యప్పుడే స్నానముచేసి, చలువబట్టలఁ గట్టుకొని, తల యార్చుకొనుచు పూజాపాత్రను కరములం దిడుకొని యుండును. జిహాంగీరు ఆమెతో మాట్లాడుచుండును.

రీవా—నిజము దెలుపుఁడు.

జిహాంగీరు—సఖీ! సత్యమే వచించుచుంటిని. శర్ఖాన్ మిక్కిల దక్షుఁడైన ధనాఢ్యుఁడగు నయూసాజామాత. మిగుల బల్లిముఁడని ప్రజలతనిఁ గొనియాడుచుందురు. ఆ విశిష్టవ్యక్తికిఁ దగు పదవి నొసఁగ నాగ్రాకు నాహ్వానించితిని.

రీవా—అతని యర్ధాంగిపై మీ కెట్టి యనురాగము లేదా! నిక్కము దెలుపుఁడు.

జిహాంగీర్—నా యంతర్గుహాయం దెట్టి గూఢోద్దేశ్యములేదు. నీ వూరక బేలవుగాకుము.

రీవా—నాధా! ఆకాంత పరకీయ యగుట నే నెట్లు వగచుచుంటి. ఆమెను పరిణయమాడుట సంభవమే యని తోఁచిన, నేనేమియుఁ బలుక కూరకుండుదానను. సఫలమనోరథులు కాదలఁచి తా మితరుల యింటిని గూల్పయత్నించుచుంటిరి. ఒక రమణి సుఖసామ్రాజ్యమును గొల్లగొట్టఁ దలఁచుచుంటిరి. అట్లొనర్చుట ఘోరపాపమున కొడిఁగట్టుకొంటగాదా! అందుకే నేను విచారించుచున్నాను.—నిజారిష్టమును దలఁచి నే దుఃఖించుచుంటలేదు. వల్లభా! మీ కొఱకే నేనును చింతించుచుంటినని విశ్వసింపుఁడు.

జిహాంగీర్—సతీ! నాకొఱకే వ్రశాంతము చింతించుచున్నట్లు నన్ను ప్రేమించియున్న,—

రీవా—నాధా!—యింకను యా ప్రసంగమే గావించుచుంటిరా?

జిహాంగీర్—ఏలకావింపను! ఆనాఁడు నేనెట్లు నీప్రణయభిక్ష వేఁడితినో, నేఁడుకూడ నట్లే నీప్రేమభిక్షను వాంఛించుచుంటిని! ఆ జీవన రహస్యమయ ప్రభాతమందే నీహృదయతీర్థోద్దేశమున యాత్ర సలిపి, నిన్ను సమీపింపఁగలిగితిని. కాని ఆపవిత్ర తీర్థాభ్యంతరమందుఁ బ్రవేశించు భాగ్యము నాకలవడలేదు.

రేవా—ప్రభూ! నా యుద్దేశ్యము నీవఱకే బలుమారు వ్యక్తీకరించితిని. మన పాణిగ్రహణము రాజనైతిక బంధనము మాత్రమే కదా! అది యొకజాతీయోద్దేశ్య సాధనార్థమై కావింపఁబడిన యుపాయము! హిందూ ముసల్మాను సమ్మేళనాభిలాషులైన మీ తండ్రిగారు నన్నుఁ దమకోడలిగఁ బరిగ్రహించిరి! ఆ యుద్దేశ్యము మహత్తరమైనదే! దాని పూర్ణార్థము మన మిరువురము నిజసుఖవిసర్జనము సలుపబాధ్యులమైతిమి.—ప్రభుకర్తవ్య మతికఠోరమైనది. నాథా! తా మా కర్తవ్యసాధన మొనరింపఁ జాలకుండిన నీ సామ్రాజ్యమంతయు మేఘప్రాసాదమువలె నభమందు విలీనమైపోవును! మన జీవనమంతయు కష్టభూయిష్ఠమైనది కాని, దుఃఖాబ్ధియందుఁ బగులకై మునింగినకతన మన మిరువురము సుఖులమై యుంటిమని తలంపవలయును!

జిహాంగీర్—సతీ! సహనసాధ్యము లందఱికొక్క తీరుననుండవు—పోనిమ్ము! గతమునుగురించి చింతించిన నేమి ప్రయోజనము? ఆతలం పేల మన చిత్తములకుఁ దట్టెనో యెఱుంగజాలము!—అదుగో! మన పెద్దకొడుకీయడకే వచ్చుచుండెను. తగురీతిని మందలింపవలయును!

[ఖుస్రు ప్రవేశించి జనకున కభివాదన మొనరించును.]

జిహాంగీర్—తనయా! నిన్నేల పిలిచితినో యెఱుంగుదువా?

ఖుస్రు—ఎఱుఁగను.

జిహాంగీర్—నీనేరము నా కెఱుకయైనది.

ఖుస్రు—నా నేరమేమి?

జిహాంగీర్—నీతండ్రిగారికి ప్రతిపక్షివై విద్రోహ మొనరింప గమకించుటే నీనేరము. ఇపుడైన నీవు నీతప్పునొప్పుకొందువా?

ఖుస్రు—జనకా! నాయం దెట్టి దోషమునులేదు.

జిహాంగీర్—నీ వెట్లు బొంకినను బొంకుము. కాని కొఱవిచే తలఁ గోకికొనఁ జూచుచుంటివని నమ్ము. నాకు జ్యేష్ఠపుత్రుఁడవౌట నీవు భావిభారత సార్వభౌముఁడవు. నిజదోషంబున సర్వనాశన మొనరించుకొనకుము.

ఖుస్రు—తండ్రీ! నాయందు లేశమైన దోషంబులేదు.

జిహాంగీర్—చెడ్డపని చేసినపుడు నీవు నా యగ్రనందనుండవైనను నీతల్లికి ప్రణయప్రతిమవైనను, సర్వజన ప్రియుండవైనను,—సముచిత దండార్హుండ వగుదువు. నీవాందు గౌరవముకాని, నీతల్లిగారి కన్నీరుగాని, నీజనకుని వాత్సల్యముకాని నిన్ను కఠినశిక్ష నుండి తప్పింపఁజాలవని నమ్ముము.

(ఇట్లని చక్రవర్తి నిష్క్రమించును.)

రాజ్ఞి—(తనయుని భుజముపైఁ జేయివైచి ప్రేమపూర్వకముగ)—తనయా!

ఖుస్రు—ఏమి తల్లీ!

రాజ్ఞి—ఇది నిక్కువమేనా!—మాటలాడవేమి!—దాపక నిజ మంతయు వ్యక్తీకరింపుము.

ఖుస్రు—అమ్మా! నిజంబుగ వ్యక్తీకరించుచుంటిని—ఇది వట్టిమిథ్య.

రాజ్ఞి—వత్సా! మిథ్యకాదు. నీచూపులు, నీభగ్నస్వరము, నీమనస్థైర్యము నీపద్ధతులు, నిజమునంతయుఁ జెప్పక చెప్పుచున్నవి—నీ జననికడ నీకు వెఱపేల? నాయనా! నిక్కము వచింపుము.

ఖుస్రు—(క్షణకాలము స్తబ్ధుడై నతమస్తకుఁడై యుండి)—జననీ! ఇది నిక్కువమే!

రాజ్ఞి—అట్లని ముందే గ్రహింపఁగలిగితిని. తండ్రీ! ఎన్నఁడిట్టి కార్య మొనరింపనని వచింపుము.

ఖుస్రు—మాతా! నేనట్లు వచింపఁజాలను. ఈ కార్యసాధన మొనరింతునని నే వారలకడ వాగ్దాన మొనరించితిని!—

రాజ్ఞి—అనుచితవాగ్దాన మొనరించితివి. దానిని భంగ మొనరించు టుత్తమము. శపథ—

ఖుస్రు—"జననీ"—యనితలవంచును.

రాజ్ఞి—బిడ్డా! నేను జనయిత్రిని. తల్లిమనఃకాయ వచనముల వాంఛలు,—వేయేల! యిహజీవనమంతయు సంతాన లాలనార్థమై ఘటితమై యున్నది! అట్టి మాతనగు నేను దివారాత్రములందు నీ మంగళంబునే వాంఛించుచుందును. దానికిఁ బ్రతిఫలముగ నేనేమియు నభిలషించుటలేదు. నీ కళ్యాణమే నావాంఛకుఁ బ్రత్యుపకృతి యనిఁ దలంచుచుందును. నీ కళ్యాణార్థిని గాన నిట్టి కార్యం బెన్నఁడును గావింపవలదని బ్రతిమాలుకొనుచుంటిని. తండ్రీ! నీ జనని పలుకులఁ బాటింపుము.

ఖుస్రు—అమ్మా! ఇక నెన్నఁ డట్టి పని సలుపను.

రాజ్ఞి—నాచరణముల నంటిశపథ మొనరింపుము.

ఖుస్రు—(తల్లి యాజ్ఞానుసారముగ నామె చరణ సరోజములనంటి)-జననీ! ఇఁక నెన్నఁడట్లు గావింపనని శపథ మొనరించుచుంటిని!

రాజ్ఞి—వత్సా! మంచిది! ఇఁక నీవు వెడలిపోవచ్చును.

(ఖుస్రు నిష్క్రమించును.)

రాజ్ఞి—మాతృసుఖమెంత యధికమైనది! ఈశ్వరా! ఆత్మజుల శుభంబు నభిలషించియే జనని యెట్టి సుఖము ననుభవింపఁగలదు!

తృతీయదృశ్యము

[The reader may be frankly told that this scene is not at all my addition. What is in colloquial Bengalee I rendered into colloquial Telugu. When I translated this, replacing the Bengalee names by Telugu names — they are the names of villagers — I had my own doubt that the incorporation of a lengthy comic scene in a literary production might not be tolerated by the grave. In spite of myself I could not delete

the scene since my business is to correctly interpret what the great dramatist, who more than anybody knew the needs of dramatic art, spoke in his sweet language. The actors of the play may — if they so like — omit this scene.]

కొండప్రక్క ప్రదేశము—శీతకాలప్రభాతము—ఆగ్రా పరిసరమున వసించు కొందఱు పల్లెవాసులు ప్రసంగించుచుందురు.

మొదటివాఁడు—ఏమోయీ! వెంకయ్యబావా! నువ్వేమంటావ్?

2 వ వాఁడు—నేనేనా! మాబాగా సెల విచ్చావోయి!

1 వ వాఁడు—అయితే నువ్వు శర్ఖానుగోరిని చూచావంటోయి?

2 వ వాఁడు—చూడకేం,—ఆడిని మొట్ట మొదట నుంచీ యెఱుగుదును. పైగా, ఆగ్రావచ్చాక ఆణ్ణి రెండు మూడు బిరకలు చూశాను.

3 వ వాఁడు—(సగర్వమున)—నాకూ ఆడికి సాలా జత! నేనంటే ఆడి కెంతో ఆపేచ్ఛ!

1 వ వాఁడు—ఆ డాగ్రా యెప్పు డొచ్చాడు?

2 వ వాఁడు—మా పెద్దోడి పెళ్ళినాడే వచ్చాడు! నెలైందేమో! ఏమోయి మామా అవలేదూ?

3 వ వాఁడు—అయిందోయి! ఎందు కడదేటి?

1 వ వాఁడు—ఆమణిసి యెల్లా వుంటాడు?

3 వ వాఁడు—అచ్చంగా పిల్లకొండలా వుంటాడు!

3 వ వాఁడు—వోరయ్యో! ఆడిశరీరం యెల్లావుంటుందో నువ్వయినా చూడలేదేంటో? ఆడిగుండే వుంటుంది మాసోళుపు పొలంలాగ

1 వ వాఁడు—కాకపోతే, ఆడు పెద్దపులితో యెల్లా దెబ్బలాడ కల డనుకున్నారు?

3 వ వాఁడు—కత్తికటారం పుచ్చుకుండి మాత్రం పెద్దపులితో యెవళ్ళు పోట్లాడగలరు?

4 వ వాడు—కాని ఆమ పెద్దపులితో దెబ్బలాడి నెగ్గేడంటే నే నమ్మను.

2 వ వాడు—ఇదేంటి కూత!—ఈకూత!

3 వ వాడు—నువ్వు చెప్పిం దంతా అబద్ధమేంట!

1 వ వాడు—అబద్ధ మెందుకైంది?

3 వ వాడు—చాల్‌చాలు! మామా! నేర్చుకుపోయావ్, ఇది అబద్ధ మా—అబద్ధ మెందుకైంది?

4 వ వాడు—ఎందుకైందా?-సరే, యిను-శర్ఖాన్ —కాని,—అవును! ఆడిశరీరంలో బలం ఉందనుకుందాము, కాని,—

2 వ వాడు—అనుకుందాం వేటి?

4 వ వాడు—సరే బలం ఉందని వొప్పుకున్నాను! అనుకుంటాలుగిను కుంటాలు మానేశాను కాని వుత్తచేతులతోనే పెద్దపులితో దెబ్బలాడుంటే, ఆదెబ్బలాడినోడు యింద్రజిత్తైయుండాలి! లేకపోతే, ఆపోరినోడే శరకాసైతే ఆ జంతువు పెద్దపిల్లి అయివుండాలి!

1 వ వాడు—ఆడికూడా యెల్లినారంతా ఆకుపెద్దపులితోనే దెబ్బలాడే డన్నారు!

4 వ వాడు—ఆసెప్పటాలికేంలే! అల్లాఅని అంతాఅంటారు. దున్నపోతు యీనిందంటె దూణ్ణి కట్టెయ్యమనేరకం! సెప్పాడు మాటల్లోనాకేమీ గురిలేదు. కళ్ళతో మాత్తే యేమో అనుకోవచ్చు! మణిసేంటీ పెద్దపులితో యిద్దం సేయటం యేంటి!

3 వ వాడు—ఇద్దం సేయటంయేంటి' అంటునే తేలిపోయిందా యేంటి.

4 వ వాడు—అవునో! దెబ్బలాడేడంటే యెల్లాగో? ఓగుద్దులో కొండంతా బద్దల్ కొట్టానంటే నమ్ముతావా? నీవు సెప్పేదానికి తలా తోకా లేకుండా ఉన్నది! ఇట్టం వచ్చినట్లు వాగితే

సరేంటి. పోనీ. సాచ్చెం సూపెట్టకలవా?

2 వ వాడు—దెబ్బలాటకోరులా గావదుతోనాడు! ఆమాటవుచ్చుకు వాకేవరనగా సాగుతున్నాడు!

4 వ వాడు—నీ వాగుడు బాగావుంది కామోసు! సెప్పాడుమాటలు యెఱ్ఱోళ్లు నమ్ముతారు!

మతొక పల్లెవాసి కొంచెము దూరమందు నెండలోంగూరుచుని, తోటివారల మాటలు వినుచు, చివాలునలేచి ముందర కరుదెంచి, 4వవాని నుద్దేశించి నువ్వు నిజం సెప్పేవో! సెప్పాడు మాట్లు యెఱ్ఱోళ్లే నమ్ముతారు- కాని తర్చించి నిన్ను పెళ్ళించుతాను, రా!

4 వ వాడు—మంచిది! ఏమి తర్చించుతావో తర్చించు! (యిట్లని సదర్పమున నతండు ముందునకరుగును.)

5 వ వాడు—నీ పేరేంటి ?

4 వ వాడు—గెరటయ్యగోరు!

5 వ వాడు—గెరటయ్యని యెల్లా తెల్సింది ?

4 వ వాడు—ఆ పేరు మా అయ్య పెట్టేడు!

5 వ వాడు—మీయయ్య పెట్టడం నీవు చూచావూ? యెపుడు పెట్టిడో గేపకం వుందా?

4 వ వాడు—లేదు,—కాని నన్నంతా గెరటయ్యని పిలుత్తారు.

5 వ వాడు—అల్లా అయితే, యిను—నీపేరు గెరటయ్యకాదు!

1 వ వాడు—కాకపోవటం యేంటో!

3 వ వాడు—మా బాగాపడింది! పోతుకు పోతుకూ పడింది. (నాలుగవవాని నుద్దేశించి) ఓరయ్యో! మేము యేమీ యెఱగని యెఱ్ఱి ముకాలమని నీయిద్దంలా సూపిద్దా మనుకొన్నావా?— సరే! సూవు! యెల్లా సూపుతావో సూవు! (బుల్లెంకన్న నుద్దే

శించి) పూరుకుంటావేంటో! యెయ్యి! పెశ్నెయ్యి!

2వ వాడు—(5వ వానినుద్దేశించి) యెనక్కితిరక్కు!—యెయ్యి! పెశ్నెయ్యి! ఆణ్ణి తలొంచుకొనేటట్టు చెయ్యి!

5వ వాడు—(గిరటయ్య నుద్దేశించి) నీబాబు పేరేంటో?

4వ వాడు—నల్లెంకన్న.

5వ వాడు—ఇది కూడా నువ్వు యిన్నముక్కేనా?

4వ వాడు—ఇన్నముక్కెల్లా అయింది?

5వ వాడు—ఇన్నముక్క కాపోతే, నీ అయ్యపేరు నల్లెంకన్నని నీకెల్లా తెల్సింది? యెవల్లో సెపితే యిన్న మాటేనా?

4వ వాడు—అవును. అదో మోత్తరిన్నమాటనే సెప్పాలి!

5వ వాడు—మంచిది! నీ బాబు పేరు నల్లెంకన్న కాదు.

(మొదటి ముగ్గురు వ్యక్తులుత్సాహముతో 'వహవ్వా! వహవ్వా!!' యని గంతులు వైవ దొడంగుదురు.)

2వ వాడు—ఎయ్యి! పెశ్నెయ్యి! పశ్నేసి కింద మడేయి. ఎంత పొగరు సూపేడో గాడిద!

4వ వాడు—సరే, మా బాబుపేరు నల్లెంకన్న కాపోతే యింకేటి?

5వ వాడు—అది నాకేం తెల్సును? ఆడిపేరు చిట్టెయ్యో లేక పొట్టెయ్యో అయి వుంటుంది!

4వ వాడు—(క్రుద్ధస్వరమున) ఏంటీ! నేను గిరటైనైతే మా బాబు సిట్టెయ్యవుతాడా?

5వ వాడు—నువ్వు గిరటయ్యవు కావు!

4వ వాడు—నేను గిరటయ్యను కాకపోతే, యింకెవణ్ణి?

5వ వాడు—పిలకయ్యవు!

4వ వాడు—నిజమే! నేను పిలకయ్యనే! నేను పిలకయ్య నెల్లా అయినానో చూపిత్తాను నిలమడు!—(ఇట్లని అతడు 5వ వాని శిరోజముల చేబట్టుకొని వానిని చావమోద దొడంగెను.)

5వ వాడు—ఒరే! ఒరే!! నన్ను వదలరా బాబూ! అబ్బా అబ్బా! ఓయి నాయనో? వదలరా వదలరా!—ఎంత్రా చూత్తో ఊరుకుంటారు!—ఓయి బాబో!—

4వ వాడు—ఎలా వుంది పులుసు! ఇవుడు సెప్పు నేను గిరటయ్యనో పిలకయ్యనో!—గిరటయ్యనే కాదా!

5వ వాడు—అవునవును! నువ్వు గిరటయ్యవు, నీ బాబు గిరటయ్య, నీతాత గిరటయ్య, నీముత్తాత లందరు గిరటయ్యలే!

4వ వాడు—నా బాబో?

5వ వాడు—గిరటయ్యని చెప్పేను కాదూ?

4వ వాడు—నేను గిరటయ్యనే నా బాబూ గిరటయ్యే! మల్లీ యిదేంటి. నా బాబు నల్లెంకన్నని ఒప్పుకో! లేకపోతే కిందమడేసి నీ మక్కెలు యిరగ మొత్తా.

5వ వాడు—ఓరి నాయనా వూరుకో! నల్లెంకన్న నీ బాబు అంటె నీకు సంతోసం అయితే, అల్లాగే అనుకో!

4వ వాడు—(వానిని వదలివైచి) గాడిదా! నా బాబును తాత ముత్తాతలును చెటిపేద్దామనుకున్నావా?

5వ వాడు—ఇవుడు నేను వోడిపోయాను.

1వ వాడు—ఓడిపోడం యేంటి—దెబ్బలు తిన్నావనా.

3వ వాడు—ఎల్లా వోడిపోయినా డేంటి!

2వ వాడు—తర్కంలో నువ్వే గెల్చావు.

5వ వాడు—బాబుల్లారా! ఎవళ్ళకి వొంటో తీటుందో ఆళ్ళే తర్కంలో గెలుత్తారని నేవాళ్ళనుండి యెరుగుదును. అడిగో రహిమాన్ రాజా యిల్లా వస్తూన్నాడు—పరిగేయండి!—పరిగేయండి!! పరిగేయండేహే!!!

1వ వాడు—రహిమాన్ రాజా యెవడు?

4వ వాడు—పరిగేయటం యెందుకు?

2వ వాడు—ఆ వచ్చేవోడేనా యేంటి? ఆడు మనిసేనా?

3వ వాడు—ఆడికి కోతికి రూపంలో పోలికుంది! ఏమంటావోయి బావా?

5వ వాడు—కాని బావ్యగారూ! ఆడు మనుసుల్ని తినేత్తాడుట యున్నావా నువ్వు?

1వ వాడు—ఏంటి ఏంటి! తినేయడం మనుసుల్ని?—ఓరయ్యో!

5వ వాడు—ఆడు కిష్కింద దేశమునుంచి వచ్చాడు.

4వ వాడు—ఏంటి నిజమే నిజమే. (5వ వాని మీదికి వచ్చును. 5వ వాడు రెండవవాని వెనుక దాఁగుకొనును)

4వ వాడు—(నవ్వుచు) పర్వా లేదు. రావోయి బావియ్యా (5వ వాని ముందుకు వచ్చును)

5వ వాడు—ఆడు కుంబకర్ణుడి మనవడు.

2వ వాడు—ఓర్ నాయనో!

5వ వాడు—ఆడి మీసాలు కాపట్టం లేదూ?

3వ వాడు—అవునురో! ఒరయ్యో! వాడచ్చంగా గజ్జిలిగాడులా ఉన్నాడు.

5వ వాడు—పరుగేయండి! పరుగేయండి!!

తక్కంగలవా రందరు 'పరుగేయండి!!' అనుచు పలాయన మొనరించిరి. పిదప రెండవదిక్కునుండి రహిమానురాజా ప్రవేశించును.

రహిమాన్ రాజా—(5వ వాని నుద్దేశించి) ఒహో! కిరామత్! కాపువేసము బాగుగా ధరించితివి!

కిరామత్—నన్నిక్కడున్నమన్నారు కాదా? కావందుగోరిని కనిపెట్టుకున్నాను.

రహిమాన్ రాజా—మంచి పని చేసితివి! నీకు జెప్పిన విషయము మఱువక జ్ఞప్తియం దుంచికొంటివా?

కిరామత్—ఈడు యిట్టె మరచిపోయే మనిసి కాదని ఖావందుగారు యెరగరేంటి? కాని బాబియ్యా! మీరు నాతో సెప్పిం దేంటండి?

రహిమాన్ రాజా—అది—వాడిని పట్టుకొనుట!

కిరామత్—వచ్చింది వచ్చింది జ్ఞాపకం వచ్చింది.

రహిమాన్ రాజా—అట్లయిన రేపు సిద్ధముగ నుండుము. ఉదయమే పాలకీ నెక్కి శర్ఖాన్ రాజసభకు పోవు సమయమందే సుమీ! తెలిసినదా?

కిరామత్—చిత్తం బాబయ్యా!

రహిమాన్ రాజా—ఈలోగా మావటివానికి నేను చెప్పి యుంచెదను. కాని అతఁడు శర్ఖాను నెఱుఁగడు—అందుచే వానిని గుర్తింపఁజాలఁడు. వ్యాఘ్రముతో పోరి శర్ఖానయిదారు దినములనుండి మంచము బట్టి యుండెను; ఇలు వెడలి యీవలకు రాలేక రేపటి దినమున ప్రభాతకాలమందు రాజసభకు రమ్మని శర్ఖానుకు చక్రవర్తి కబురంపెను. అందుచేనతఁడు తప్పక నా తావునకు వచ్చును. ఆసమయము కనిపెట్టి నేఁ జెప్పినట్లాచరింపుము. వాని కాయమందు పులిచేసిన గాయము లింకను మాని యుండలేదు—తెలిసినదా!

కిరామత్—తెల్సింది బాబియ్యా! తెల్సింది!!

రహిమాన్ రాజా—నీవు శర్ఖానును బాగుగా నెఱుంగుదువా?

కిరామత్—అణ్ణి చూత్తూ చూత్తూ ఉండగానే నాగెడ్డం నెరిసిపోయింది! అణ్ణి యెరకపోవాలి కర్మం!

రహిమాన్ రాజా—మంచిది! నీ వా యేనుఁగుపైఁ గూరుచుండి

మావటివానికి శర్ఖానును సాయము— తెలిసినదా ?

కెరామత్—కావంగునోయూ! తెల్పించుండి!

రహిమాన్ రాజా—ఈ విషయము మెవరితో చెప్పకు సుమీ! కొంప మునింగిపోవును!

కెరామత్—(జిహ్వాగ్రభాగమును ముఖము నుండి యీవలకు తీసి, దంతములతో దానిని నొక్కి నేత్రములఁ బెద్దఁగాఁ జేసి)—అల్లా సెప్పేయటమే. యీడంత యెఱ్ఱిమాలోకం అనుకున్నారా యేంటి? (అని బిగ్గఱగ నఱచును.)

రహిమాన్ రాజా—మెల్లగ వచింపుము! కార్యసాఫల్యము కాగనే నీకు గొప్ప బహుమానము లభించును! నీ విఁకఁ బొమ్ము.

(కెరామత్ నిష్క్రమించును.)

రహిమాన్ రాజా—తన పథమునుండి, శర్ఖానును తొలగించితినని చక్రవర్తి యెఱింగిన నతఁడెంత సంతసించును? "శార్దూలముతోఁ బోరి శర్ఖాను గెలుచుటచే మిగుల నానందించితిని; కాని శర్ఖానే కూలి, శార్దూలమే గెలిచిన నేనంతకంటె నెక్కుడుగ నానందించువాఁడ"నని ఆనాటిరాత్రి సామ్రాట్టు తెలిపినపుడే యతని యుద్దేశ్యము విశదమాయెను—రేపటినా యత్నములు విఫలములు కాకున్న, జహాంగీ రెంత సంతసించును! ఇంతకు అదృష్టమే కారణముకదా!

చతుర్థదృశ్యము

ఆగ్రాయందు శర్ఖాను గృహము—రాత్రి కాలము.

రెండవ యంతస్థు సందలి యాగారమందుఁ గూరుచుండి నూర్జహాను చారుమతి యను చెలికత్తెతోఁ బ్రసంగించుచుండును.

నూర్జహాన్—ఆనాఁడు సార్వభౌముఁ డనుచరసహితుఁడై వేటనుండి మగుడి వచ్చుచు, మన యింటి ప్రక్కనున్న మార్గమునఁ బోవుటఁ జూచితివి కదా! రాజానుచరులలో ననేకులు శబాన్ శర్ఖాన్

వారము భోజన మొనరించిన పిదప నతిథి యభ్యాగతులందరు తమతమ నిలయములకు మగుడి చనిరి. అంతఃపురమందపుడు సార్వభౌముని పరిజనులు తక్క మఱెవ్వరును లేరు. అత్తఱి నేనును మఱికొందఱు కాంతలును కూడి, మోములు వంచుకొని తేనిసమ్ముఖమందు నృత్య మొనరింప సాగితిమి.

చారుమతి—నృత్య మేల సలిపితిరి?

నూర్జహాన్—చక్రవర్తి యాత్మీయుల కాంతలు మేలిముసుగుల దాల్చి యపుడపుడు పాదుషా యెదుట నృత్యంబు సలుపు టొక వాడుక యని యెఱుంగవా?

చారుమతి—అటులనా!

నూర్జహాన్—నాజనకుఁడు సార్వభౌమున కత్యంత ప్రియపాత్రుఁడగుటచే, చక్రవర్తి యాత్మీయులలో నొక్కండుగఁ బరిగణింపఁబడుచుండెను. రాత్రులందు నృత్యము సలుపు టనుచితమని యతఁడు కతిపయదినంబులు నన్ను నిలయాభ్యంతరమందె యుంచి తాను చక్రవర్తి కడకరుగుచుండువాఁడు. పిమ్మట "యవకుంఠనవతినై నృత్యం బొనరించిన నెవ్వరును గుఱుతింప జాలరనియు దాసంజేసి నర్తనక్రియాభిరతనైన సోదరిప్రార్థన నాలించి యప్పటి యట్లె మను మహిళాపరివారంబునఁ గలసి నాట్యక్రీడావినోదముల సలుప నిండ"నియు నాసోదరుఁడగు యసఫ్ జనకుని వేఁడ యతఁ డందున కీయకొనెను.

చారుమతి—(ఆతురయై) తరువాత తరువాత?

నూర్జహాన్—గభీరనిశీథమున వివిధ విద్యుద్దీపద్యుతులు కనుల మిరుమిట్లు గొలుపుచుండ మేము నృత్య మొనరింపసాగితిమి. యావనుం డగు సలీము మానమతమునఁ గూరుచుండి యనిమేష నయనుండై నర్తనంబు విలోకింప దొడంగెను. వాద్యంబుపైఁ

దేలు మా నృత్యము తరంగాగ్రములందుఁ దేలియాడు పడవవలె మృదుస్వనమున నూఁగసాగెను. పిమ్మట రాగాలాపన మొనరింపఁ బొడఁగి, మేలిముసుఁగులోనుండియే విలోకించితిని. ఆయువకుఁడు నా నృత్యగానంబులచే ముగ్ధుండై నాపై తన యనురాగ విలోకనముల బ్రసరింపసాగెను. అపుడు నాముఖమును గప్పియున్న మేలిముసుంగు తనంతదాని వసుంధరపైఁబడిపోయెను. అప్పుడు మా యిరువురి దృష్టులు సమ్మిళితంబులై పోయెను. మిగుల సిగ్గుపడి నేను ముఖావరణమును నేలనుండి దీసికొని ముఖంబున కప్పివైచుకొంటిని. సలీ మవుడు చివాలున లేచి, నాముందున కరుదెంచి యున్మత్తప్రాయుండై నన్నుఁ గదియ గమకించెను. అది గాంచి రాజపరివార మతనిని వెనుకకు మరలించిరి. దాన సభా భంగమాయెను. విజయ గర్వంబున నేను నిజాలయంబు సేరితిని.

చారుమతి—ఇపు డంతయు గ్రహింపఁ గలిగితిని.

నూర్జహాన్—రెండు దినములు గడచిన పిదప, నా జనకుఁడును, నా సోదరుఁడును సదనమున లేని సన్న యెఱిఁగి సలీము మెల్లగ నా శయన మందిరములోని కరుదెంచెను. ఆయువకుని యుద్భ్రాంత ప్రసంగమువలన నా జయము సంపూర్ణమాయెనని గ్రహింపగలిగితిని. నే నేమియుఁ బలుకక నతముఖినై యుంటిని. అత్తఱి నా జనయిత్రి నిజావాసమునకు మగుడివచ్చెను. నా జనకుని జాడ నెఱింగి సలీము మెల్ల మెల్లగఁ బ్రాంగణమునుండి యావలికి దాఁటెను. తదనంతరమే యక్బరు పాదుషా శేర్ఖానునకు నన్నొసంగి పెండ్లి యొనరించి, నా భర్తను వర్ధమానురాష్ట్ర (Burdwan) శాసనకర్తను గావించి మమ్మా తావున కంపెను.

చారుమతి—తదనంతరమున సలీమును నీవును మఱలఁ గలసికొనలేదా?

నూర్జహాన్—లేదు. తిరుగ నాగ్రా వచ్చిన పిదప నానాఁడు గవాక్ష మార్గమున మా యిరువురి దృక్కులు మాత్రము కలిసికొనెను.

చారుమతి—ఇపుడు నీ కింకను వానిపై ననురాగమున్నదా?

నూర్జహాను—అనురాగము లేదు. కాని యుచ్చప్రత్యాశయాహంకారముల వంటి యుద్దామప్రవృత్తి మాత్రము నాహృదయమును వేధించుచుండెను.

చారుమతి—సుందరీ! నీ విందుండక బిఱాన వర్ధమానుపోవు టుత్తమము. లేకున్న నీకెన్నేని యరిష్టములు వాటిల్లును. నీవు దూరంబుగ నరిగినచో. చిత్తంబు పురాతనమందు మరల విలీనమైయుండును.

నూర్జహాను—(అర్ధస్వగతమున) కాని శేర్ఖాను వంటి పతి లభించుటరిది. వీర్యౌదార్య పవిత్రచరితంబు లందు నతని బోలిన వారీజగంబం దెందుగలరు?—అరుగో! నా జనకునితో వా రిట్లే వచ్చుచున్నారు.

చారుమతి—సోదరీ! ఇఁక నే నరిగెద.

నూర్జహాను—మంచిది. ఈవిషయ మెవ్వరికినిఁ దెలుపకు సుమీ. ప్రాణసఖివగుట నీకు నాయతీతగాథనంతయుఁ దెల్లంబుగఁ దెలిపి వైచితిని.

చారుమతి—అట్లు తెలుపుదానను గాను—కాని, నెచ్చెలీ! ఆలస్యమాచరింపక నీవు మరల వర్ధమానునకు పొమ్ము.

నూర్జహాన్—రమ్ము! నిన్ను మార్గమ్మువఱకు సాగనంపి వచ్చెదను.

[ఇట్లని ఆయిరువురు నెలంతులు నిష్క్రమింతురు. క్షణకాలానంతరమున బ్రసంగించుచు శేర్ఖాను యయూసా లాయింటఁ బ్రవేశింతురు.]

అయూసా—చేత నాయుధము లేకుండ భయానక భయానకంబు

తో భండన మొనరింప నీవరిగి నపుడు నే నెంతయో భయపడితిని. నిర్విక్రమ పరాక్రముడవగుట, నీవాఘాతుక మృగంబును జంపివచ్చితివి. కాని నేడు మరల నతఁడు నిన్ను మదపుటేనుఁగు కాళ్ళమట్టింపఁ దలఁచెను. ఈయత్నంబులవలన, చక్రవర్తి నీయనువులఁ గొనఁగడునాతురుండై యున్నట్లు తెల్లమగుచున్నది. కాని న్యాయవిచార దక్షుండనను గర్వంబుననే చక్రవర్తి ప్రకాశముగ నిన్ను జయింపఁ దొడఁగక యిట్టి గుప్తోపాయంబుల నవలంబించుచున్నాఁడు. నీవు గాన, నాముత్తేభమును ద్రుంచి వచ్చితివి! మఱొక్కఁడైన నిక్కువముగ నాగంధగజేంద్ర చరణాఘాతమునఁ జూర్ణమై యుండును.

శర్ఖాన్—నాయనసురులఁగొనిన సామ్రాట్టు కేమి మేలు నేకురునో నేనెఱుంగఁ జాలకుంటిని.

అయాసా—శర్ఖానూ! నరలోకదారుండవగుటచే నిన్ను నే నెంతయుఁ బ్రేమింతును. పాదుషా జేయుచున్న కార్యము లందలి మర్మంబును నీకీ వరలో నే నెన్నండును తెలిపియుండలేదు. ఇవు డిఁక నిజంబును దాచియుంచుట యయుక్తము. నీవు మరణించిన చక్రవర్తికిఁ గలుఁగు మేలు నీపత్నివానికి లభ్యమగులే!

శర్ఖాన్—ఏమి!—అట్లైన చక్రవర్తి—యిట్లని శర్ఖా నాకస్మికముగఁ గత్తిపైఁ జేయివైచెను.

అయాసా—నీవిట్లుగ్రుఁడవుగాకుము. స్థిరచిత్తుఁడవై, నేఁ జెప్పుదానిని వినుము. మిహిరునిస్సాకును నీకును పరిణయము కాక పూర్వము జరిగిన విషయములు జ్ఞప్తియం దున్నవా?

శర్ఖాన్—జ్ఞప్తియం దుండకేమి—కాని, మనుష్యుఁ డింత నీచుఁడై పావంబని తలంపక పరదారా—

అయాసా—శర్ఖానూ! నాయుపదేశము వినుము. నీవు వేగమే వంగ

భూమికి వెడలి పొమ్ము. చక్రవర్తి దృఢ చిత్తుఁడైయుండును. నీవింనుండిన, నీజీవములు నిలువఁ జాలవు.

శర్ఖాన్—తిరిగి పోదునా?

అయాసా—అవును. మఱలి పొమ్ము! ఇచట నిఁక నుండు నంత కాల మప్రమత్తుఁడవై యుండుము. నిలయంబు వీడి వెలుపలి కరుగకుము. నీశరీరమందింకను మొన్న వ్యాఘ్ర మొనర్చిన గాయములు గానవచ్చుచుండెను. నీవు మరల బట్టుదు వేమోయని వెఱగొందుచుంటిని. వెలుపలి కరుగక నిజసదన ద్వారమును బంధించికొని శయనింపుము—రాత్రి చాలా గడచిపోయెను. ఇఁక నేఁ బోయెదను.—

(యిట్లని యా వృద్ధుఁ డయ్యాగారమునుండి మెల్లగ వెలుపలికరుగును.)

శర్ఖాన్—పరనతి యనిఁ దలంపక సామ్రాట్—ఏమిఘోర మేమి ఘోరము?

(ఈ సమయమున నూర్జహాఁ నాయాగారమునఁ బ్రవేశించును).

శర్ఖాన్—ప్రియా! ఇంతనుక నెందుంటివి?

నూర్జహాను—చారుమతి యను నా చెలికత్తె యొక్కర్తుక యిమ్యేడ కరుదెంచెను. ఆమెను సాగనంపఁ గ్రింది కరిగితిని. నా జనకుఁ డరుదెంచెనా?

శర్ఖాన్—అరుదెంచెను. (మృదుస్వరమున) ప్రియా! మనము మరల వర్ధమానము పోదము రమ్ము.

నూర్జహాన్—(ఆకస్మికముగ)—మంచిది! మంచిది!!—అటులనే పోదము!—రేపే పోదము!—

శర్ఖాన్—ఇంత యుత్తేజిత వౌచుంటి వేల! ఏ మాయెను?

నూర్జహాను—ఏమియుఁ గాలేదు. ఒక్కనిముసమైన నిందుండ నిచ్చగింపను—(దృఢస్వరమున) నే నిచ్చో నిలువఁ జాలను!

శేర్ఖాన్— మంచిది. మన మచిరకాలములోనే వర్ధమానను వెడలి పోదము. ఇఁక గ్రిందికి నడువుము-భోజనమొనర్చి శయనింతము.

పంచమదృశ్యము

ఆగ్రాయందు జహంగీరు ప్రాసాదము

అపరాహ్ణకాలము చక్రవర్తి యేకాకియై ఆ యాగారమందుఁ బచారు చేయుచుండును.

జహంగీరు— ఇఁక నీకోరిక నడంచుకొనఁ జాలను! ఆ దినంబునుండి యున్మాదము, నాచేతనంబును స్వాధీనము గావించుకొనియెను! స్మృతికారణమును దొలఁగింప నేరకుంటిని. నీలపయోదాభ్యాంతర సౌదామినివలె నా యెలనాగ మోమునాఁడు గవాక్షపథమున దోఁచి నిముసకాలము నా హృదయాంధకారమును బాపెను. కాని మరల నట్టి తటిత్కాంతిని గాంచు భాగ్యము నా నేత్రముల కెన్నఁ డబ్బునో కదా! ఆ పంకరుహదళాయతాక్షి సౌందర్యమెంత యద్భుతంబైనది! ఆకాంత కాంతి నునుమంచు తెరలపైఁ బ్రకాశించు నుషఃకాంతివలె గన్పట్టెఁగదా! నిక్కంబుగ నదేమొ గ్రహింపఁ జాలకుంటిని! స్తబ్ధనిశీథమందలి భైరవీరాగ ప్రథమాలాపఝుంకారమై యుండునా! లేక, మనుష్య ప్రథమయౌవన ప్రభాతమేమో! అదొక నిఃసంగసుఖంబువంటిది కాదు!— మధురరాగిణివంటిది కాదు! ప్రస్ఫుటిత పుష్పస్ఫూర్తి కాదు! అదొక యానందోద్యానమో, సౌందర్యతరంగ కల్లోలమో, మహిమసమారోహమో నై యుండవలెను!— అది భారతవర్షంబునకుఁ జెందినది కాదు! ఇరాను విషయంబునకుఁ జెందునది కాదు! అరబ్బీసీమకుఁ జెందునది కాదు. భూతభవిష్యద్వర్తమానములకుఁ జెందునది కాదు! స్వర్గంబునకుఁ జెందునది కాదు! మర్త్యంబునకుఁ జెందునది కాదు! అది అన్నిసీమలకు, నన్ని

కాలంబులకుఁ జెందినదై యుండును. స్వర్గమర్త్య లోకాభ్యంతరసంగతీత పృథక్సృష్టియై యుండును!— అమరప్రేరణంబని గాని, కవిస్వప్నంబనికాని, బ్రహ్మాండవిస్మయంబనిగాని, దానిఁ దలంపవచ్చును!— ఆహా! ఏమి యాయనిర్వాచ్యలావణ్యము! ఏమి యా యుంచిత సౌందర్యము!!

[ఈసమయమున రహిమాన్ రాజా యరుదెంచి చక్రవర్తి కభివాదన మొనరించును.]

జహంగీరు— రాజా! వచ్చితిరా! ఇంతదనుక నత్యాతురతతో మీకొఱకై ప్రతీక్షించుచుంటిని.

రహిమాన్— దేవర యనుజ్ఞ సెలవిండు.

జహంగీరు— నే నేల మిమ్మాహ్వానించితినో గ్రహించితిరని తలంచెద.

రహిమాన్— చిత్తము మహాప్రభూ!

జహంగీరు— శేర్ఖా నిచటనుండి వంగసీమకు వెడలిపోయెను— ఈ హేతువువలననే బోయెననుట నిక్కువము! మఱొక కారణంబైన, నిస్సందేహముగ నతఁడు నాతోఁ జెప్పియే యుండును!

రహిమాన్— అవునవును.

జహంగీరు— ఇఁక నాయభీష్టమును దాచి యుంచుటయేల? శేర్ఖానుని యర్ధాంగియైన యా యప్సరఃకాంత నాకు గావలయును. (ఆవేగముతో) గ్రహించితిరా?

రహిమాన్— (కంపాన్వితకాయుఁడై యస్ఫుటస్వరమున) "చిత్తము మహాప్రభూ!"

జహంగీరు— భయపడకుఁడు. నేనత్యంతోత్తేజితుఁడనైతిని. శేర్ఖానుపైఁ గోపించుచుంటినిగాని మీపైఁ గినియుటలేదు. తాము నాయభీష్టమును ముందే గ్రహించియుంటిరని తలఁచెద. అట్లయ్యు దానిని

మీకడ వ్యక్తీకరింప సాహసించితిని. మీయందు నేను మిగుల ప్రసన్నుఁడనై యున్నాను. సఫలీకృతమనోరథుఁడఁ గాఁగలుగుచో, తమకు నే నాశాతీతపురస్కార మొసఁగెదను.—ఆ హేమాంగిని బడసినగాని నేను నిదురింపఁజాలను.

రహిమాన్—ప్రభూ! మీరు తెలిపినది తెల్లమయ్యెను.

జిహాంగీరు—ఈ కార్యనిర్వహణార్థమై యప్రమత్తుఁడవై యుండుమని వంగసీమ సుబేదారునకు లిఖించితిని. అతఁడు కడు భీరుఁడై ఈ విషయమున నుదాసీనత్వమును జూపుచుండెను. మీ రచటి కరిగి తగు విధంబున వానికి బ్రోత్సాహ మొసరింపవలయును. గ్రహించితిరా?

రహిమాన్—చిత్తము మహాప్రభూ!

జిహాంగీరు—రేపే—రేపకడనే పోవలయును. గ్రహించితిరా! ఆలస్యమాచరింపరాదు. కార్యము త్వరితముగఁ గావింపఁబడవలయును! ఆ వనజగంధిని వేగమ నా బాహుద్వంద్వమునఁ బడవేయవలయును—గ్రహించితిరా?

రహిమాన్—చిత్తము మహాప్రభూ!

జిహాంగీరు—ఇఁక మీరు వెడలిపోవచ్చును—ఆశాతీతపురస్కారము!—గ్రహించితిరా?

రహిమాన్—చిత్తము మహాప్రభూ!

జిహాంగీరు—ఇఁకఁ బొండు.

(రహిమాన్ నిష్క్రమించును.)

జిహాంగీరు—ఇది ఘోరతరాన్యాయమని నే నెఱుంగుదును. నిక్కముగ నిది భయానకవిచారము! ఎట్లైనను శేర్ఖానును జంపినఁగాని నా కా ప్రఫుల్లముఖి యలవడు టసాధ్యము. నిజదార పరిత్యాగము సలిపి, స్వర్ణసమానకాయయగు తన భార్యను మిహిరు

నిస్సాను నాకర్పింపవలయునని నయంబున భయంబున నేనాతనితోఁ జెప్పితిని. కాలఁద్రొక్కిన భీకరదర్వీకరంబువలె నా ఘాతుకుఁడు ఘోరోచితప్రత్యుత్తర మొసఁగెను. ఆ కనకాంగిని నా భుజామృణాళబంధమం దుంచుకొనవానిని మట్టుపెట్టవలయును.— వికారంబున వాంతియగు తరిని స్వాదు హితకర భోజ్యవస్తువులు కూడ వెలువడవలయును! న్యాయాన్యాయ విచారము బహుదూరము పోయినది! హితాహిత వివేచనాశక్తి నన్ను విడచి యెచటికో యరిగినది! ఇఁక దుర్నయంబున కొడిఁ గట్టవలయును! నిక్కముగ నతఁడు యమాలయము చేరవలయును! అనంతర మా సీమంతినీ చూడామణి ఆహా! ఆ రాజానన పొందు లభించు భాగ్యము నా కెపు డలవడునో గదా!

షష్ఠమ దృశ్యము.

పాండువాయందు శేర్ఖానుగృహము—రాత్రికాలము లయిలా పాడుచుండును. శేర్ఖాను నూర్జహాను లొక్కచో నుపవిష్టులై పాట వినుచుందురు.

గీ. వర్షధారలఁ బుడమిని బడకయున్న,
వసుధముఖమునఁ దోఁచదు హాసరేఖ;
తోఁచెనో, లోన నుజ్జ్వల ద్యుతులతోడ
భయముగొలుపు స్ఫులింగసంచయము యెపుడు.

నూర్జహాన్—లయిలా! నీకా పాట నెవరు నేర్పిరి?

లయిలా—పినతల్లి.

నూర్జహాన్—ఏమి ఆమె సాహసము?

శేర్ఖా—సతీ! ఈపాటఁ బాడినందున దోసమేమి?

నూర్జహాన్—అది యేమో మీ రెఱుంగఁజాలరు. లయిలా! ఇఁక నెన్న డీగీతము నాకడఁ బాడకుము. తెలిసినదా?

లయిలా—జననీ! పాడను.

నూర్జహాన్—ఇఁక బోయి పరుండుము. నే నిప్పుడే వచ్చెదను.

(లయిలా వెడలిపోవును. నూర్జహాన్ కొంతసేపు గవాక్ష మార్గమునుండి వెలుపలికిఁ దన దృక్కుల సారించును.)

షేర్ఖాన్—(సమీపించి తన కొనగోళ్ళతో నామె శిరోజములదువ్వుచు) "చిత్తరంజనీ! ఇటు చూడుము."!

నూర్జహాన్—నాథా! మన్నింపుడు.

షేర్ఖాన్—ప్రియా! నీయం దెట్టి తప్పును లేదు. ఏలకో నీ మనంబు కలవర పడుచున్నట్లు తోచుచున్నది. ఇట్లేల నీ ప్రఫుల్లవదనము వాడియున్నదో తెలుపుము.

మిహారునిస్సా—(నిస్తబ్ధయై యుండును)

షేర్ఖాను—(ఆమె కరపల్లవముల నిజహస్తంబుల నిడికొని, ఆమెను చెంతకుఁ జేరదీసి) "సత్యముగ నేదేని జరిగియుండవలెను. విష కీటకమువంటి చింత యేదియో నీ చిత్తమందు బ్రవేశించి యుండును. ప్రేయసీ! ఆ చింత యేదియో తెలుపుము. నేను నీ పతిని గానా? నిక్కమ్ము నాకడఁ దాపఁదగునా!"

నూర్జహాన్—వల్లభా! నేఁ దెలుపవలసిన దేమియు లేదు. రాత్రి చాల గడచిపోయెను. ఇఁక శయనింపుఁడు. నే నిప్పుడ వచ్చెదను. తనయ యొక్కతయె యున్నది. (ఇట్లని నూర్జహాన్ తలవంచుకుని మెల్లగ వెడలిపోవును)

షేర్ఖాన్—ఆగ్రానుండి పాండువా వచ్చినప్పటినుండి నా సతి విశేషాధీరయై, ప్రసంగించు సమయమున నాకస్మికముగ, విచలితయగుచు, తదనంతర మనునయ మొనరించుచుండెను. బహిః ప్రాణంబగు నా యర్ధాంగి యిట్లుండుటకు గత మేమి? నీ దుఃఖ మేమో తెలుపుమని యడిగిన నిరుత్తర యగుచుండెను. సుఖంబునకు నిధానమైన

నా నిలయమునం దేల నీ యుత్పాతచిహ్నము లంకురించుచున్నవి. ఓ అదేమి శబ్దము! వాయురవమై యుండును! పాండువా యరుదెంచినపిదప సౌఖ్యంబుగ నుండకున్నను విపత్తు లేకుండ నుంటిని. ఓ? ఏమి యీ గభీర నిశీథిని;—నిదుర వచ్చుచున్నది.

(షేర్ఖాను శయనించి నిదురించును. క్షణాంతరమునఁ గొందరు దస్యు లప్రమత్తులై మెల్లమెల్లగ నడుగులిడుచు, నాయాగారమందుఁ బ్రవేశింతురు)

దండుఁడు—(నిమ్నస్వరమున) నిదురపోవుచుండెను!

సాంబుఁడు—(అట్లే) వెయ్యి! దెబ్బెయ్యి!!

శంభుఁడు—(అట్లే)—అందఱు కత్తులఁ బైకిఁ దీసి సిద్ధముగ నుండుఁడు.

సాంబుఁడు—(అట్లే)—ఇంకా సిద్ధ వేంటి!

మల్లుఁడు—(అట్లే)—పాటిపోకుండఁ జూడవలయును!

వీరుఁడు—(అట్లే)—ఇఁకఁ జూడవలసిన దేమి? వేయుండి! ఇదిగో! నేను కత్తిని దీశాను.

[దస్యుపంచకము షేర్ఖానును జంప ముందుకంజ వైతురు!]

దస్యునాయకుఁడు—(దస్యు సమక్షమునకు వచ్చి) మన మందరముఁ గలసి యొక్క మానిసిని హతం బొనరించుటఁ దగదు. పైగా నీతఁడు నిదురించియుండెను! వానిని మేల్కొంచనిండు. వెనుకకు రండు!

(దొంగల వచనంబులచే షేర్ఖానుకు నిద్రాభంగ మాయెను.)

షేర్ఖాన్—(కండ్లు నులుముకొని లేచి దొంగల వీక్షించి) మరల దండధరుని కింకరు లరుదెంచిరి! వచ్చిన నేమి! (యిట్లని యతఁడు స్వీయకృపాణమునుదీయనుద్యుక్తుఁడౌతరి, దస్యులతనిఁజుట్టుముట్టిరి.

దొంగల నాయకుఁడు — (నిజానుచరుల నుద్దేశించి) "ఒకిం

చుక తాళుఁడు. తరవారిని దీసికొననిండు"

శర్ఖాను—(చివాలున శయ్యాపైనుండి వసుంధరపై లంఘించి నిజ ఖడ్గమును చేఁబూని దాని ఝళిపించుచు)—"యిఁక రండు"

శర్ఖాను—(కొంతసేపు పోరి, చోరపంచకంబును హతంబొనరించి, నాయకు నుద్దేశించి)

"శూరా! నిన్ను నేను సమయింపను—నీవు నాకుఁ బ్రాణదానమొసఁగితివి. నీ యస్త్రమును పరిత్యజింపుము.

దస్యుభర్త—(కత్తివిడిచిపెట్టును)

శర్ఖాన్—దొంగలఱేఁడా! నీ వెవరి యాజ్ఞచే నన్నీ సమయమున సమయింపవచ్చితివి?

నూర్జ—(ప్రవేశించి గృహమంతయు శవములతో, రక్తముతో నిండియుండుటయు, నిజేశుఁడు రక్తాక్తుఁడగుటయుఁ గాంచి, భీతిచేత స్తబ్ధయై భయకంపితాంగయై,)—"ఇదేమి! నాథా! ఈ మృతనరులెవ్వరు? భీతిఁ గొలుపు దయ్యమువలెఁ గన్పట్టుచుంటి రేమి?" యనెను.

శర్ఖాన్—సతీ! భీతిఁ జెందకుము. నేను వీరల నందఱఁ దుదముట్టించితిని. ఈ దొంగల యొడయుఁ డొక విధంబున నన్ను రక్షించెనని చెప్పవచ్చును.--దస్యునాయకుఁడా! నీ వెవ్వరి పనుపున నన్ను వధింపవచ్చితివో తెలుపుము.

దస్యుపతి—సుబేదారు పనుపున

శర్ఖాన్—అతఁడు నన్నేల వధింపనిచ్ఛగించెను?

దొంగల రాయఁడు—అట్లొనర్పఁ బాదుసా వాని కాజ్ఞ నొసఁగెను.

శర్ఖాను—(పత్నిపై నొకమారు చూపుల నిగిడించి, పిదపఁ జోర యేలికఁగాంచి)—"ఇఁక నీవు పొమ్మ."

(దస్యుపాలకుఁడు నిష్క్రమించును.)

నూర్జహాన్—చక్రవర్తి హింస ఘటికిఁ గూడ నడచివచ్చెనా? ఏమి యత్యాచార మేమి దౌరాత్మ్యము!

సప్తమదృశ్యము

అక్బరుచక్రవర్తి సమాధిదగ్గర కాననము--రాత్రికాలము

చక్రాంతకారు (Plotters) లందు నిలువంబడి యెవరి కొఱకో యెదురుచూచుచున్నట్లుండిరి.)

కరభకుఁడు—పాదుషా యగ్రనందనుఁడు విద్రోహ మాచరించుట కియ్యకొనునేమో చూడవలయును.

శ్యాలకుఁడు—అతఁ డందుల కియకొనునని తలంపను.

కాపాలికుఁడు—చంచలమతి!—అతఁ డేమి గావింపఁగలఁడు!—

మాధవ్యుఁడు—మానసింహుఁడే మనకుఁ దోడ్పడినచో,

కరభకుఁడు—జహంగీరుకు విరుద్ధముగ నెన్నఁడును గృపాణముఁ జేబూనననని మహాత్ముండగు నక్బరు యవసాన సమయమందతఁడు సమయ మొనరించెను. అతఁడు తన యచలప్రతిజ్ఞను భంగంబుఁ గావింపఁజాలఁడు.

శ్యాలకుఁడు—విఫలయత్నులమయ్యు, మన కేమియుఁ గొఱంత రాదు.

కాపాలికుఁడు—అదుగో! అతఁ డిచటకే వచ్చుచుండెను.

(ఖుస్రు ప్రవేశించును.)

కుట్రగాండ్రందఱు—వందేగి (సలాము) యువరాజా!

మాధవ్యుఁడు—చాలసేపటినుండి నీకొఱకై వేచియుంటిమి. యువరాజా! ఇంత యాలస్య మాచరించితి రేల?

ఖుస్రు—జనకుఁడు నా యాచరణముల శంకింపసాగెను. పితామహుని సమాధికి సుమపూజఁ గావింతునని జనకుని కెఱింగించి వచ్చితిని. కాని గూఢచారులు నన్ననుసరించి చాలదూర మరుదెంచిరి.

కరభకుఁడు—ఆ విషయము నటుంచుఁడు. తా మిపుడందుల కియ్యకొంటిరా?

ఖుస్రు—జనకునికి విరుద్ధముగ విద్రోహము సలుపుట సాధ్యాతీతమని బహు వివేచనానంతరమున నెఱింగికొంటిని.

శ్యాలకుఁడు—యువరాజా! అట్లనుచుంటి రేమి!—ఇంధనములు ప్రస్తుతములై యున్నవి. మీ రందగ్నిని మాత్రము రగుల్పవలయును. తా మొనరింపవలసిన దింతియే. శేషకృత్యమును మేమే కావించి వైతుము. ఇప్పుడు వెనుదీయు టుచితము కాదు!

ఖుస్రు—ఈ యాచరణ నిర్వహణార్థము నేనెట్టి ప్రతిజ్ఞను గావించి యుండలేదు.

కాపాలికుఁడు—ప్రతిజ్ఞ గావింపలేదా! అట్లొనర్చితిరని తలఁచుచున్నారము.

ఖుస్రు—ఈ యత్నములన్నియు నిష్ఫలంబులగుట నిక్కువము. మనము జయోపేతులము కాఁజాలము. మేనమామగారగు మానసింహుఁ డేతోడైన,—

మాధవ్యుఁడు—"తోడైన" ననుచుంటి రేమి? అతఁడు మనకుఁ దోడుపడ సంసిద్ధుఁడై యుండెను.

ఖుస్రు—అటులనా! అట్లని నే నెఱుంగను.

మాధవ్యుఁడు—కాని బహిరంగముగ నతఁడేమియుఁ గావింపఁడు. చేయు సాయమంతయు రహస్యముగఁ గావించును!

ఖుస్రు—అట్లా!—నిక్కువముగ మీ రెఱుంగుదురా?

అందరు—ఎఱుంగుదు మెఱుంగుదుము.

ఖుస్రు—(క్షణకాల మాలోచించి), కాని,—

కరభకుఁడు—యువరాజా! ఈ విషయమందు మరల 'కాని' యనుచుంటి రేల? జహాంగీరును సింహాసనచ్యుతునిగావించి మీకు

రాజ్యాభిషేక మొనరింప మేము ప్రతినఁబూనితిమి.

ఖుస్రు—(మరల యోచించి,) తుదివరకు మీ రెల్లరు నాకుఁ దోడ్పడుదురా?

అందఱు—నిశ్చయముగఁ దోడ్పడుదుము.

ఖుస్రు—ఈ గభీరనిశీథమును విలోకింపుడు. పూజ్యులైన పితామహుని సమాధిని వీక్షింపుఁడు. ఈ తావునం దీనసమయమునఁ గడవరకు మీకు సహాయ మొనరింతు" మని గంభీరభావమున శపథంబు సలుపుఁడు.

అందరు—అట్లే యని శపథపూర్వకముగ బలుకుచుంటిమి.

ఖుస్రు—మంచిది నేనిఁక సమ్మతించితిని.

మాధవ్యుఁడు—రా కొమరుని కొక మంచియోచన దెలుపుదునా?

ఖుస్రు—ఏమి?

మాధవ్యుఁడు—పితృహ—

ఖుస్రు—ఏమి! పితృహత్యయందువా!—అట్టి ఘోరకృత్యము నేనొనరింపఁజాలను. రాజ్యచ్యుతుఁడైనను నాజనకుఁడు సుఖంబుగ గాలంబు బుచ్చవలయును. పితృరుధిరసిక్త హస్తుండనై నే రాజదండధారణ మొనరింపనేరను.

అందఱు—మంచిది మంచిది. యువరాజిట్లు వచించుట సమంజసము.

కరభకుఁడు—అట్లైన రేపటి ప్రభాతమందె నిజసైన్యముల దోడ్కొని ఢిల్లీనగరమును ముట్టడింతము.

శ్యాలకుఁడు—నిక్కువముగ నట్లొనర్పవలయును. కాని మన మిప్పుడా కోశబండారములను శస్త్రభాండారములను హస్తగత మొనరించుకొన వలయును.

కాపాలికుఁడు—యువరాజా! మీ రిఁక సంసిద్ధులరుకండు.

ఖుస్రు—మంచి దట్లనే రణసంసిద్ధుఁడ నౌదును. నాయుద్దేశ్యము నెవ్వ

రను నెఱుంగ కుండవలయును.

మాధవ్యుఁడు—బ్రహ్మ్మయైన నెఱుంగఁజాలఁడు! సరే! అట్లొనర్చుటే స్థిరమాయెను. ఇప్పుడిఁక వెడలిపొండు.

(మేట్రగాండ్రు నిష్క్రమింతురు)

(మరొండు దిక్కుగ ఖుస్రు వెడలిపోవును.)

అష్టమ దృశ్యము

వర్ధమానమందలి శర్ఖానుపురాతననిలయము-ప్రభాతకాలము

నూర్జహా నేకాకినియై గృహాళిందముపై నిలువంబడి దామోదర ప్రవంతిపై తన దృక్కులఁ బఱపుచు, దీర్ఘనిశ్వాసమును విడచి యిట్లనును.—"మరల నీ వర్ధమానభూమిని గాంచుభాగ్యము నాకలవడెను! కాని పూర్వంబునకు నిప్పటికి నెంతవ్యత్యాసమున్నది! ఆ కాలపుసుఖనిశీథము లింకను నా జ్ఞప్తికి వచ్చుచున్నవి" (మరలనిట్టూర్పునిగుడించి, సతము ఖిన్నయై, రెండడుగులు ముందువైచి) "ప్రథమ యౌవన చాంచల్యమును జయింపఁగలిగితిని. అది శైశవలీల మాత్రమేయని—చిత్త ప్రబోధ మొనరించితిని. ఆవాంఛ యపుడణఁగియే యుండెను గాని, యంత మొందలేదని యెఱుఁగనైతి. ఆస్ఫులింగము నూతనేంధన సంయోగమున మరలఁ బ్రజ్వలితమగు చున్నది. భగవాన్! నారీహృదయము నేల యిత్తెఱంగున దుర్బలం బొనర్చి వైచితివి!—ఈ ప్రవృత్తి నణఁచుకొన జాల కుంటినేల!"

[ఈసమయమున శర్ఖాను ప్రవేశించును]

నూర్జ—(యబ్బురమున) "నాథా! యీ వేషమేల? మీరెందరుగు చుంటిరి?"

శర్ఖాన్—వంగదేశ సుబేదారగు కుతుబుద్దీను వర్ధమానమున కరుదెంచుచుండెను. వానిని దోడ్కొనిరా నెదురుగా నేఁగుచుంటిని.

నూర్జహాన్—(సవిస్మయమున) ఏమి యీ సాహసము! మీరేగి వాని

నాహ్వానింపఁబోవు చుంటిరేల?

శర్ఖాన్—సతీ! నీ కింత వెఱపేల? అతఁడు సుబేదారు కాడా! వర్ధమానమందుండు నావంటి సంభ్రాంతోద్యోగివాని కిత్తరిఁదగు రీతి యభ్యర్థన మొనరింపవలయును గదా!

నూర్జహాన్—పాండుయా యం దానాఁటి నిశీథమును మఱచితిరా?

శర్ఖాన్—మఱువలేదు.

నూర్జహాన్—అట్లయ్యు పోదలఁచు చుంటిరా?

శర్ఖాన్—అట్లయు పోదలఁచుచుంటిని.

నూర్జహాన్—పోవలదు! పోయినచోఁ బ్రాణభయము కలుగునని నమ్ముడు. మిమ్ము జయింప విశేషయత్నము సలుపక, సుబేదారిప్పుడీయెడకు వచ్చుచుంటలేదు. తామరిగినచోఁ దిరిగి వచ్చుట దుర్ఘటమని నమ్ముఁడు!

శర్ఖాన్—(మందహాసము నభినయించి) అట్లే జరుగుచో నీవు ..భారతసామ్రాజ్ఞివి కాఁగలవు. నే వెడలి పోయిన మాత్రమేమి!

నూర్జహాన్—నాథా! ఇది పరిహాసవిషయమా?

శర్ఖాన్—సతీ! పరిహాసవిషయము కాదు. జీవనమరణ విషయము. ఈ జీవనమందు నాకిఁక నెట్టి యాశలేదని నమ్ముము.

నూర్జహాన్—నాథా! అట్లను చుంటిరేల?

శర్ఖాన్—ప్రేయసీ! బ్రతుకుపై నాసచే నిత్తెఱంగున సారెసారెకు స్థలాంతరములకుఁ బలాయన మొనరించుకంటె మరణించుటే యుత్తమము! సందేహానుశోచ శంకలు, దివా రాత్రములందు నామనంబును బీడించుచున్నవి—ఇట్లు పీడించుటకు హేతువేమి? నేనేమి యపరాధ మొనరించితిని?—ఒకప్పు డీవు బలికిన మాటజ్ఞప్తియుందుంచికొంటివా?

నూర్జహాన్—ఏమది?

షేర్ఖాన్—"ఇట్టి సుఖమును సహింపఁజాల"నని!

నూర్జహాన్—(క్షణకాలము నీరవయైయుండి)—

"నాథా! మన మీహింసామయ సంసారమునుండి పలాయన మొనరించి, యేదైన గహన—గ్రామమున కరిగి, హాలికుల చందమ్మున హాయిగఁ గాలముఁ బుచ్చుదము రండు. జహాంగీరు హింస యంత దూరము దనుక మనల ననుసరించి రాఁజాలదు.

షేర్ఖాన్—మోహనాంగీ! ఇఁక నేఁ బలాయన మొనరింపను. ఈమారు సంశయ రహితమనస్కుండనై ముందడుగువైచి, యాహ్లాద పురస్సరముగ విపత్తు నాలింగన మాచరించుకొందును! మృత్యువు నన్నొడిసి పట్టినను పట్టనిమ్ము—ఇవుడు నీచరణంబుల బంధించిన నాసౌహార్ద్రలతికలను, నీసౌఖ్యార్థమై త్రెంచుకొని మృత్యుకాంతను కౌఁగిలించుకొందును. (గద్గదస్వరమున) స్వర్ణాంగీ! నీసుఖంబు కొరకు మరణించిన నాకు సుఖం బొదవును—హృదయేశ్వరీ! మరొక విషయము జెప్పివైతునా?—సాహసింపనా?—ఏల!—సంకోచమా! కాదు! చెప్పి వైచెద!—నే నేల మరణింపఁ గోరుదునో యెఱుంగుదువా?

నూర్జహాన్—నాథా! యేమో తెలుపుఁడు.

షేర్ఖాన్—సఖీ! తెలిపి వైతును! గ్రహించితిల,—గ్రహింప నేల? స్పష్టముగ నెఱిఁగితిని—యెఱుంగు టేమి? హృదయగభీరగహ్వరమం దనుభవ మొందితిని. అదేమో యెఱుఁగుదువా?—నీవు నన్నుఁ బ్రేమించుట లేదని!—

నూర్జహాన్—ప్రేమించుట లేదా?

షేర్ఖాన్—లేదు-నీ దృక్కులందును, నీ క్షీణహాసమందును, నీ భగ్న స్వరమందును, నీ యీ "ప్రేమించుట లేదా" యను ప్రశ్నయందును నీ యంతర్భావంబు ప్రకాశమానమగుచున్నది! నన్నుఁ బరి

ణయమాడుటచే, నీవు నీ సుఖంబును బోనాడుకొంటివని తలంచుచుంటిని.

నూర్జ—[నతవదనయై మారుపలుకక యూరకుండును.]

షేర్ఖాన్—ఆ సేతుహిమాచల పర్యంత మహీమండల మేలు సార్వభౌమున కర్ధాంగివిగా నాశించిన నీవు—అతని దాసానుదాసుఁడ నగు నాకు భార్యవైతివి! ఆగ్రానగరమందలి శుభ్రప్రస్తర వినిర్మిత సుందరహర్మ్యాభ్యంతర హంసతూలికాతల్పమందుఁ బ్రమోదం బుండఁగోరు, నీవీ దీన షేర్ఖానుని సామాన్య కుటీర మలినపర్యంకమున నరకవేదన ననుభవించుచుంటివి. ఉదయశైలోత్థిత సహస్రమయూఖ సన్నిభ స్వర్ణరుచులతో భారతవర్షము నుద్భాసిత మొనరింప నెంచిన నీవీ దరిద్రదేవతాపుత్రుని జీర్ణపంకిల పర్ణశాలయందు నిర్వాణోన్ముఖ ప్రదీపంబువలె నుంటివి! ఆ జహాంగీ రెక్కడ?—ఈ షేర్ఖానెక్కడ! ఆ సుందర హిరణ్మయ సౌధం బెక్కడ?—ఈ పత్రవినిర్మిత కుటీర మెక్కడ?—ప్రభాతోజ్జ్వల సహస్రమయూఖుఁ డెక్కడ?—నిర్వాణ సంసిద్ధ ప్రదీపం బెక్కడ!—

నూర్జహాన్—నా యుద్దేశ్య మట్టిదని యెన్నఁడైన మీకుఁ దెలిపితినా?

షేర్ఖాన్—నీవు తెలుపలేదు—కాని నేనట్లు గ్రహింపఁగలిగితిని! మానవచరిత్ర మెట్టిదో నేను బాగుగ నెఱుంగక పోవచ్చును,—కాని, ప్రణయం బెట్టిదో యెఱుంగుదును-నేను ప్రేమికుండను!—ప్రేమ పిపాసువును!—పానీయము లభింపనపుడు పిపాసువు పిపాస నెఱుంగుటకుఁ బ్రయాస పడనక్కఱలేదు. శుష్కతాలువులతో నేను నిన్నుఁ జేరితిని—మరల శుష్కతాలువులతోడనే తరలుచుంటిని—కాంతా! విశ్వాససేవలను మాత్రమే ప్రేమ వాంఛింపదు. ప్రేమ తృష్ణ యాంతరతృష్ణయని యెఱుంగుము.

నూర్జహాన్—స్వామీ!—నా దైవమా!—మహాత్మా! నన్ను మన్నింపుఁడు. (ఇట్లని యామె భర్తృచరణములపై బడును.)

షేర్ఖాన్—మెహరునిస్సా! నీ యందెట్టి దోషమును లేదు! అపరాధమంతయు నాయదే! ఏ సుందరిని పరిణయమాఁడ భారత భావిసామ్రాట్టున్మత్తుఁడై యుండెనో, ఆమె నీ దీనదరిద్ర షేర్ఖాను వివాహమాడుట యనలశిఖాభ్యంతరమున మిడుత దూకుటవంటిది. యోచించి చూడ దోసమంతయు నాయది యనియే గ్రహింపవలయును.

నూర్జహాన్—దోసంబు మీ యదియా?

షేర్ఖాన్—అవును నాయదియే. అట్లయ్యు నీవు నన్ను దూషింపకుము. అదెట్టి ప్రలోభమో జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము. ఏనాఁ డీవు నా యుద్భ్రాంత దృష్టిపథమం దుదయించితివో,—ఏనాఁడు నాయున్ముఖ వాసనాభ్యంతము నందుండి నీవు నీ సుందరస్వరూపశకటంబును ద్రోలితివో,—ఏనాఁడు జీవన ధ్యానమంతయు శరీరము దాల్చి, యున్మజ్జాగ్రత్స్వప్నమందు గోచరమయ్యెనో, ఆ నాడే నా యాత్మసామ్రాజ్యమును పూర్తిగ కోల్పోతిని. నేను మనుజుండనే!—కాని దుర్బలుఁడను. నెలతా! యెపుడు నభం బతినీలమై గనంబడియెనో,—యెపుడు విశ్వమండల మతిశ్యామలమై తోఁచెనో,—యెపుడు తారకారాజి కామస్ఫులింగావళి వలె గన్పట్టెనో,—యెపుడు సుందర సురభిళములగు గులాబి కుసుమంబులు హృద్రక్తబిందువుల చందమునఁ దోఁచెనో యెపుడు కోకిల శకుంతశ్రావ్యగాన మొక స్మృతివలె, దోఁచెనో, యెపుడు మలయసమీరణ మొక స్వప్నమట్లు దోఁచెనో—యెపుడు ప్రాణతుల్యయగు ప్రణయిని దర్శన మున్నన్ను కరణిని కానంబడియెనో,—యెపుడు చుంబనము సజల విద్యుత్తువలె దోఁ

చెనో,—యెపు డాలింగన మాత్మ ప్రలయంబు గతిఁ గానఁబడెనో,—యపుడు, ఆ ప్రథమ యౌవనమందు, నేను నీ సౌందర్య సుధను గ్రోలితిని.—విషపాన మొనరించుచుంటినని యెఱుంగఁజాలకపోతిని!—మెహెరా! (ఆమె కరములఁ బట్టుకొని) ఇఁక నీవు కవాటమును బంధించుకొనుము!—నేఁ బోవుచుంటిని. (చుంబన మొనరించును) ఇఁక మగుడి రానిచో నిదియే నా కడసారి చూడ్కి యని యెఱుంగుము!—పోవుచుంటిని.

(శీఘ్రముగ నిష్క్రమించును.)

నూర్జహాన్—ఓః!—(క్షణానంతరమున) వల్లభా! ప్రేమశూన్యతను భక్తి, పూర్ణ మొనరింపఁ గలుఁగుదో, భక్తిరసంబుచే మీ చరణసరోజముల సిక్త మొనరించి వైచెడి దానను!

(నిష్క్రమించును)

నవమదృశ్యము

వర్ధమానమండలి యొక్క మార్గము—

ప్రాతఃకాలము, వంగదేశ సుబేదారగు కుతబుద్దీను నిజామాత్య సైనిక సహితుండై యందు నిలువంబడి యుండును.

కుతబుద్దీను—(దూరంబునకు దృష్టి సారింపుచు, నిజామాత్యులలో నొకని నుద్దేశించి,) "ఆ వచ్చువాఁడు షేర్ఖాను కాదా!"

అమాత్యుఁడు—అవునతఁడు షేర్ఖానే!

కుతబుద్దీను—(సైనికులనుద్దేశించి) సైనికులారా! మీర లందరు సిద్ధముగ నుంటిరా?

సైనికులు—అవును హుజూర్! (చిత్తము మహాప్రభూ!)

కుతబ్—సఫలప్రయత్నులైన లభించు పురస్కారమును, విఫలులైన ప్రాపించు దండనము నెఱుంగుదురు కదా!—జాగ్రత్త!

సైనికులు—ఖాబన్యా! యెఱుంగుదుము.

కుతబ్—మంచిది. ఇఁకఁ గృతనిశ్చయులై యుండుఁడు. నా యాజ్ఞ కొఱకై మాత్రము ప్రతీక్షించి యుండుఁడు. ఆ వచ్చువాఁడు సామాన్యుఁడు కాఁడని యెఱుంగుడు. (నిమ్నస్వరమున) అదుగో శర్ఖాను సమీపించుచున్నాఁడు.

శర్ఖాను—(ప్రవేశించి అభివాదన మొనరించును.)

కుతబ్—(ప్రత్యభివాదన మొనరించి) రండు! దయసేయుఁడు. మహాశయులు కుశలముగ నున్నారా?

శర్ఖాన్—చిత్తము.

కుతబ్—ఇంట స్వజనులందఱు సుఖులై యున్నారా?

శర్ఖాన్—చిత్తము!

కుతబ్—వర్ధమానమం దిపుడెట్టి యశాంతియు, ఎట్టి పీడయు లేదు గదా?

శర్ఖాన్—అట్టి వేమియు లేవు.

కుతబ్—ఇచట నీ కెట్టి కష్టము కలుగుచుంట లేదుకదా!

శర్ఖాన్—ఏమియు లేదు.

కుతబ్—నే నింతకుఁ బూర్వ మెన్నఁడు వర్ధమానమునకు రాలేదు—ఆహా! ఏమి యీ నగర సౌందర్యము.

శర్ఖాన్—అవును. ఈ నగరము మిగుల చక్కనిదే!

కుతబ్—ఇఁక తాము తమ గుఱ్ఱము నెక్కుఁడు. నేను నా యేనుఁగు నెక్కెదను. పురంబును సమ్యక్సమారోహమునఁ బ్రవేశింప వలయును!

శర్ఖాన్—చిత్తము.

కుతబ్—ఇఁక బయలు వెడలుఁడు.

కుతబ్ శర్ఖానులు నిష్క్రాంతులగుదురు. వారి ననుగమించి యమాత్యులరుగుదురు. ముప్వురు నాల్గురమాత్యులు మాత్రము వెనుక

నుందురు. క్షణానంతరము నేపథ్యమున కుతబ్—"సైనికులారా!" యని యట్లు వినవచ్చును.

శర్ఖాన్—(నేపథ్యమున) కుతుబూ! ఇట్లని నేను బూర్వమే యెఱుంగుదును. నేను మరణింపవలయుననియే యరుదెంచితిని. కాని, యొక్కఁడను మరణింపను—కుతుబుద్దీ! ముం దీవు రమ్ము!

నేపథ్యమున శస్త్రాస్త్రధ్వానములును, ఆర్తనాదములు, మనుష్యుల కోలాహలరవంబును, వినంబడును. రణమాచరించుచు శర్ఖాన్ శత్రుసైనికులఁగూడి మరలఁ బ్రవేశించును. అతనిఁ జేరి యైదారుగురు వీరులు క్షతకాయులై నేలఁ గూలి జీవముల బాయుదురు.

శర్ఖాన్—(ఉచ్చైఃస్వరమున)—ఇఁక పోరుచాలింపెద. ఇదుగో! యస్త్రపరిత్యాగ మాచరించుచుంటిని. నేను మరణింప సంసిద్ధుఁడనై యున్నాఁడను. సైనికులారా! మీరలు ముసల్మానులగుచో, చచ్చుటకుఁ బూర్వ మొకమారు ప్రార్థించుకొనఁ నాకించుక సమయము నొసంగుఁడు. ఇపుడు నే వాంఛించున దీశ్వర సంస్మరణమే!

అందరు నిస్తబ్ధులై యుందురు—

శర్ఖాన్—మీ సుబేదారుఁడు నేలఁబడి యుండెను. మీరలు కడు పేదలు. నిర్దయుండనై మిమ్మంతఱ నొక్క వ్రేటున నుత్తునియుఁ గావింప నాకుఁ జేతులు రావు. ఈ సమయమం దొకమారు జహాంగీరు నాకు గాన్పించియుండిన,—పోనిండు! నాయస్త్రములఁ ద్యజించుచుంటిని. (అస్త్రపరిత్యాగ మొనరించును). ఒకించుక తాళుఁడు

అందరు నిస్తబ్ధులై యుందురు.

శర్ఖాను—(పశ్చిమాభిముఖుండై మస్తకోపరి భాగమందు ధూళిఁ జల్లుకొని నిమీలిత నేత్రుండై, (ప్రార్థన మొనరించి)

"ముగిసెను! సైనికులారా! ఇఁక రండు! నేఁ బ్రాణముల వీడ నువ్విళులూరుచుంటిని! నన్ను వధింపుఁడు!"

నలుకెలంకులనుండి ఫిరంగి గుండు లొక్కుమ్మడిగ నరుదెంచి, శత్రునకుఁ దగులును. అతఁడు మొదలు నరికిన చెట్టువలెఁ గూలును.

శ్రీ

నూర్జహాన్

ద్వితీయాంకము

ప్రథమదృశ్యము

ఆగ్రాయందయాసా గృహము—ప్రాతఃకాలము

చక్రవర్తి సభాసదులును, రహిమాన్ రాజాయు నాతావున కలిసి ప్రసంగించుచుందురు.

వలాహకుఁడు—భర్తను జంపి యొక సతీమణిని బలవంతముగ చెఱసాల యందుంచుటఁ గడు హేయకార్యము. ఇట్టి యవమానము మన యాత్మీయులలో నెవరికి జరిగినను, బిడియంబుచే మనము తల లెత్తనేరకుందుము.

రహిమాన్ రాజా—విధవ నిరాశ్రయయగుటచే, నెటకేని పోయినచో గష్టముల పాలగునని, కృపాళుఁడై పాదుషా—

సుదంతుఁడు—ఆ కుసుమాంగిని గొనివచ్చి, నిజ నిలయాభ్యంతరమున బంధించివేయుటందే చక్రవర్తి కామెపైఁ గల విశేషానుగ్రహము స్పష్టముగ వ్యక్తమగుచుండెను.

కామపాలుఁడు—ఆ యనుగ్రహ మందొక పాలీ రహిమాన్ రాజాపైఁ బడెను. వత్సరము గడవక పూర్వమే మహాశయుఁడు రాజాబహాదూరు బిరుదము నందెను.

సుదంతుఁడు—రాజాబహాదూర్ బిరుదమననేల? మహారాజా బిరుదముకూడ సిద్ధముగనున్నది. కొంతకాలమున కదికూడవచ్చి యీ

కిష్కింధాపురాగ్రహారికుని పైఁబడును. క్రమక్రమముగ నీయన తక్కిన మెట్లుకూడ నెక్కఁగలఁడు. నూతన నిర్మితంబులగు రావుసాహేబు, సతారుసాహేబు, మీరాసాహేబు మెట్లింక నట్లే యున్నవి!

రహిమాన్ రాజా—(నవ్వుచు)—పెద్దలు—మీయనుగ్రహ ముండవలయును—ఇంతకు మీదయయే నాభాగ్యమునకుఁ గారణంబు!

పుష్పదంతుఁడు—ఏమియీబీభత్సము!—మిత్రులారా! మీరలు (రహిమాన్ రాజాను చూపి) వీని నిచటి కెందులకు గొనివచ్చితిరో నే నెఱుంగఁజాలకుంటిని. వీనిని చూచినప్పుడెల్ల నాశరీరము జ్వలించిపోవును.

రహిమాన్ రాజా—హీః హీః హీః!

పుష్పదంతుఁడు—ఆహా! ప్లవంగపుంగవా! యేమిరా నీ నవ్వు! అది సరిగ భాండోద్ధతస్వరమువలె నున్నది! కాని యింతగా నవ్వఁదగు విషయ మిప్పుడేమి జరగెను? (రహిమానను నుద్దేశించి) వానర ప్రముఖా! నీ కెంత గతి పట్టినది?

సుదంతుఁడు—ఆ యనాథ యపూర్వసుందరి యని విందును.

వలాహకుఁడు—అవును—కాని, ప్రాసాదములోని కామెను గొనివచ్చి రెండు వత్సరము లైనను, సామ్రాట్టొకసారైన, నామె ముఖమును వీక్షింపలేదఁట! అది కొంచె మాశ్చర్యకరముగఁ గన్పట్టుచుంట లేదా?

రహిమాన్ రాజా—ప్రాణమిత్రుండగు వంగసీమ సుబేదారుఁడు మరణించెనను దుఃఖంబుచేఁ దానా సుందరిముఖమును వీక్షింపనని చక్రవర్తి పలికెను!

కామపాలుఁడు—నిజము నిజము! ఆ మదవతి మగనిని జెగటార్చి బ[illegible]ముగ నామెను గొనివచ్చి ప్రాసాదావరోధనమున నుంచు

ట్టామె ముఖదర్శనముఁ గావింపకుండవలెనను నభిప్రాయముచేతనే!

సుదంతుఁడు—సామ్రాట్టామెను చూచుటయుండనిండు. ఆ సుందరి యే చక్రవర్తి ముఖము వీక్షింప నియ్యకొనుట లేదని నమ్ముఁడు.

వలాహకుఁడు—నీ వనినది నిక్కువమేయై యుండును! ఏ మొక్కలీఁడు తన భర్తను కడుపునఁ బెట్టుకొనెనో, అతనియెడల నామె యనురాగము చూపఁగలదా?

కామపాలుఁడు—అనురాగము చూపఁజాలదు; కాని రాగముమాత్రము చూపఁగలదు!

వలాహకుఁడు—ఆ 'రాగము'నకు ముందు 'అను' చేరుట కెంత కాలము పట్టును!—రాగానంతరము వచ్చునది యనురాగమే కదా!

సుదంతుఁడు—ఆ 'అను' యింకను చేరలేదు. ఇట్లని యయాసా తెలిపెను. అది మిథ్యయై యుండదు.

(వేగంబుగ నసఫ్ ప్రవేశించును)

అసఫ్—విన్నారా?

అందఱు—ఏమి? యేమి?

అసఫ్—ఖుస్రు ఢిల్లీనగరమును ముట్టడించి, శిథిలయత్నుఁడై, లాహోరు నగరమునకుఁ బలాయన మొనరించెను. సైన్యోపేతుఁడైన ఫరీదుఖానాతని వెంటఁబడి తఱిమి తుద కాతని యెట్లో పట్టుకొనెనఁట?

వలాహకుఁడు—ఏమి! యేమి!! ఆలాగా! ఆలాగా!!

సుదంతుఁడు—ఎప్పుడు? యెప్పుడు?

కామపాలుఁడు—ఎక్కడ? యెక్కడ?

పుష్పదంతుఁడు—ఎవరు చెప్పి రెవరు చెప్పిరి?

[వారలందఱు లేచి అసఫునుచుట్టు ముట్టి నిరంతరప్రశ్న పరంపరలచే నతని వేధింప దొడంగుదురు]

అయాసా మెల్లఁగఁ బ్రవేశించును

వలాహకుఁడు—ఓహో! అయూసాగారా! రండు! దయచేయుఁడు!

సుదంతుఁడు—మహాశయా! ఖుస్రు పట్టువడెనా?

అయూసా—అవును.

కామపాలుఁడు—అట్లైన నీవార్త నిక్కువమే?

అయూసా—నిక్కువమే! పాప మా రాకొమరునిఁ బదుగురు ప్రేరేపించి, తుదకుఁ దప్పుకొని, తమ ప్రాణముల మాత్రము దాము కాఁపాడుకొనిరి! ఇపు డతని యసువులు నిలుచునో, నిల్వవో సందేహము!

పుష్పదంతుఁడు—చక్రవర్తి నిజాత్మజుని మన్నింపకపోఁడు.

అయూసా—మన్నించు టంత సులభకార్యము కాదు. నే నతనిని బాగుగ నెఱుంగుదును.

రహిమాన్‌రాజా—చక్రవర్తి విచారణ మెప్పుడు—హిహిహి—కచ్చితముగ నుండును. దోషులకు దండనము విధించుటయందుఁ, పూజ్యులకుఁ బురస్కార మొసంగుటలోను పాదుషా—హిహిహి—న్యాయముగ ధర్మరాజే యని చెప్పవచ్చును!

అయూసా—[రహిమానును శుష్కభావమున నుపలక్షించి]—రాజా బహదూర్! వేళమించిపోయినను, మీ రింకను సామ్రాట్టుకడకుఁ బోలేదేల?

రహిమాన్—నేను చక్రవర్తి సందర్శనార్థమై పోవుచుండ మార్గమధ్యమందు వీరలు నన్నాపివైచి, ప్రసంగములోనికి దింపిరి!—హిహిహీ!

అయూసా—వీరలు పరమాహ్లాదభరితమనస్కులై యున్నారు. వీరలఁ గలసి వృథాకాలహరణ మాచరింపక, వేగ మీరు చక్రవర్తికడకుఁ బొండు.

[రహిమాన్‌రాజా తలగోకికొనుచు, వ్రేళ్ళతో తెల్లవెండ్రుకల

వడిఁ ద్రిప్పుచు వెడలిపోవును.]

పుష్పదంతుఁడు—(మఱొక సభికు నుద్దేశించి) వానిని చూడుము. కుమ్మరిపుర్వువలె నెట్లు తిరిగి పోవుచున్నాఁడో చూచితివా?

కామపాలుఁడు—చూచితిని. వాఁ డచిరకాలములోనే మహారాజా బహదూర్ కాఁగలఁడు!

పుష్పదంతుఁడు—ఏల?

వలాహకుఁడు—అట్లు కుమ్మరిపుర్వువలెఁ దిరిగి పోవువాఁ డొక దినమునఁ గాకున్న మఱొక దినముననైన మహారాజా బహదూరు కావలయును!

[సమ్మతి సూచించుచుఁ గామపాలుఁ డౌదల నూఁపును.]

వలాహకుఁడు—అట్లు శాస్త్రమందు లిఖింపఁబడి యున్నదా?

పుష్పదంతుఁడు—ఇఁక నీప్రసంగము కట్టిపెట్టి మన యిండ్లకుఁ బోదము రండు. ఇందే చాలఁ దడవాయెను.

కామపాలుఁడు—నడువుఁడు.

పుష్పదంతుఁడు—మంచిది. పోదము రండు.

అయూసా యసఫుతక్క దక్కినవా రందఱు వెలుపల కరుగుదురు. సభాసదులు చూపుమేర దాఁటిపోఁగనే, యయూసా—(తనయు నుద్దేశించి మెల్లని స్వరమున)—"ఈతని దుర్నయమును గ్రహింపఁ గలిఁగితివా!"

అసఫ్—జనకా! అదేమో తెలుపుఁడు.

అయూసా—చక్రవర్తి మరల నన్నుఁ బిలిపించి, నా కెంతయో ప్రలోభముసూపి, "నీతనయు నెట్టులైన సమ్మతిపఱుపఁ గలిఁగినచో నీకు మంత్రిత్వపదవిని బ్రసాదించెద" ననెను. నే నెట్టి ప్రత్యుత్తర మొసఁగితినో యెఱుఁగుదువా?

అసఫ్—ఎట్టి యుత్తర మొసఁగితిరి?

అయాసా—"మీ రనుమతి నొసంగుచో, తక్షణంబనా కోశాధ్యక్ష పదవిం గూడ విడచి వెడలిపోదు"నని యుత్తర మొసంగితిని.

అసఫ్—అందులకుఁ జక్రవర్తి యేమనెను ?

అయాసా—కడు విరక్తుండై, 'మంచిది వివేచన మొనరింపవచ్చు' ననెను. తనయా ! నే నీ పదవీపరిత్యాగ మొనరింప సంసిద్ధుండనై యున్నాను. నీవు కూడ నాగ్రానగరమున వీడ సంసిద్ధుండవు కమ్మా !

ద్వితీయదృశ్యము

చక్రవర్తి దర్బారుమందిరము—ప్రభాతకాలము

నిజకోశాధ్యక్షుండైన యయాసాతో జహంగీరు ప్రసంగించు చుండును. దూరంబున సామ్రాట్టు ద్వితీయపుత్రుండైన పరభేజును, దృతీయనందనుండైన షాజహానును, కనిష్ఠతనూజుండైన శర్యార్‌ను నిలువంబడి యుందురు.

జహంగీరు—అయాసా ! వీరల చరిత్రమును నే నీవఱలో నెఱుంగక పోలేదు. వీరలందఱు నింటనుండి వెడలఁగొట్టఁబడిన కుక్కలని నమ్ముము ! లంచములఁ గొనుచు, నత్యాచారముల నసదాచరణములనుఁ గావించుచుంటంజేసి వీరలఁ దమ సుబాల(జిల్లాల) నుండి వెడలఁగొట్టివైచితిని. ఘనులవలెఁ గన్పట్టు నీ యల్లుల వివేకహీనమగు దురహంకారజ్వాలచే నస్థిరుండనై తనయులని దలంపక వీరల దూరముగఁ దఱిమివైచితిని. దానంజేసి యీ మూర్ఖులు విద్రోహాచరణమునకుఁ దలపడిరి. కాని యింతటితో వారిదండనము ముగియలేదు. ఇపుడు నా కీవిప్లవకారుల నామములు కావలయును. వీరల శాస్తి యింకను పూర్ణముకాలేదు—అదుగో! ఖుస్రు యిట్లే వచ్చుచున్నాఁడు.

ఖుస్రును ఖైదీరీతిని దోడ్కొని భటులతోగూడ మహాబత్‌ఖాను ప్రవేశించును. చేతి సంకెళ్ళతో, తలవంచుకొని, ఖుస్రు జహాంగీరు సమ్ముఖమున నిలువంబడును.

చక్రవర్తి—(కొంతసేపు రెప్పవేయక విలోకించి)—"ఖుస్రూ! నీవొనరించిన తప్పిదమేమో యెఱుంగుదువా ?"

ఖుస్రు—(తలవంచి)—ఎఱుంగుదును.

జహాంగీరు—మండగీఁడా? యిట్టి చెడుకార్య మొనరింపవలదని నిన్నీవఱలో వారించియుండ లేదా?

ఖుస్రు—వారించియుంటిరి.

జహాంగీరు—నీ తప్పు నొప్పికొందువా?

ఖుస్రు—ఒప్పికొందును.

అయాసా—స్వామీ! యీతండు బాలకుండు!—అర్భకుఁడు ! పదుగురు నీచ లీతనిఁ బ్రేరేపించిరి!

జహాం—ఆపదుగుర నామధేయములు నాకుఁ గావలయును. ఖుస్రూ ! వారలెవరో వేగఁ దెలుపుము. మాటాడక యున్న వదలువాఁడనుగాను. ఆకుజనులసందఱ నొక్కమాఱుగ నగ్నికుండంబున విసరివైచెదను,—లేక క్రూరశార్దూలంబులకు వారల నశనంబు గావించెద. తెలుపుము! వారలెవరో తెలుపుము!

ఖుస్రు—నేనట్లు తెలుపఁజాలను.

జహాంగీరు—ఏమి! తెలుపఁజాలవా! వంశనాశకా! యేమి నీ బింకము! దుర్మతీ! నీ విప్పుడు తెలుపవలెను! లేనిచో దగువిధంబున నీచేఁ జెప్పించివైచెదను. నిర్దయుండనై, యంత్రణా యాతనమున నిన్నుఁ బిప్పిగావించెదను. వేత్రాఘాతపరంపరలచే నీవు బ్రద్దలుగొట్టించెదను. నా పుత్రుండవగుట క్షమింపఁబడుదువని తలఁచుచుంటివా? అట్లైన నీ వింకను నన్ను బాగుగ నెఱుంగవు. ఆదుర్మతుల పేళ్ళఁ దెలుపుము.

లేకున్న—

ఖుస్రు—మీ చిత్తము వచ్చిన తెఱంగున నన్ను దండింపవచ్చును! వారల నామములను నా జిహ్వతో నుచ్చరింపనేరను. ఏమి కావింపఁ దలఁచితిరో కావించుడు.

జహంగీరు—మంచిది యట్లనే కావింతును! సేవకా! ఈ దుడుకువాని కారాగారమునకుఁ గొనిపొమ్ము.—అబ్దుల్ వీని కాలుసేతుల నినుపకమ్ములకుఁ గట్టివైచి, దినము తీయు నిలువంబడఁజేసి, వీపునఁ గొరడా దెబ్బల గురిపింపుము. వీనిసాహస సహనము లెంత వఱకు నిలుచునో చూచెదఁగాక! అబ్దుల్! వీని నిఁకఁ గొనిపొమ్ము—ఖుస్రూ! యోచించుచుంటివేల? వారల పేళ్ళఁ జెప్పెదువా!

ఖుస్రు—చెప్పఁజాలను.

జహంగీరు—ఇఁక వీనిని తీసుకొని పొండు.

మహ—(ప్రతీహారులు ఖుస్రుని గొంపోవ నుద్యుక్తులు కాఁగనే, మహబత్ఖాను ముందుకువచ్చి)—“స్వామీ! నా నివేదన మొకటి కలదు,” (ప్రతీహారుల నుద్దేశించి) “అరే! నిలువుఁడు.

జహంగీరు—మహబత్ఖానూ! నివేదన మేమో తెలుపుము.

మహబత్—కుమారునిపై నిట్టి కఠినశిక్ష విధింపకుఁడు.

జహంగీరు—అట్లనుచుంటివేల!

మహబత్—దేవర యాజ్ఞ కింతకుఁ బూర్వమెన్నఁడు నెదురుచెప్పియుండ లేదు—నేఁడట్లొనరింప సాహసించుచున్నందులకు మన్నింపుఁడు. అనుగ్రహపురస్సరముగ నేఁజెప్పు దానినివిని, పిమ్మట మీ కిచ్చవచ్చిన ముదల నొసఁగుఁడు.

జహంగీరు—[ఒకించుక యోచించి]—మంచిది. తెలుపవలసిన దేమో తెలుపుము. తగురీతి విచారణ సలుపక, చక్రవర్తి తనపుత్రుని

శిక్షించెనని ప్రజలు తలఁపకుందురుగాక!

మహబత్—స్వామీ! మీ తనూజుఁడు ఘోరతరాపరాధమునుగావించుట సత్యమే! అట్లయ్యు నీ మాఱితనిఁ గృపాపూర్వకముగ మన్నింపుఁడు. మన్నింప నిచ్చగింపనిచో, సార్వభౌముని తనయునికిఁ దగు దండనమే విధింపుఁడు. సామాన్యాపరాధుల శిక్షించు తెఱంగున నాతనిని దండింపకుఁడు.

జహంగీరు—సార్వభౌముని తనయుండని యనుచిత దండన మొసఁగ రాదా? మహబత్ఖానూ! నేఁ బూర్వ మెన్నఁడైన బక్షపాతవిచారణ సలిపి యుంటినా?

మహబత్—ఇది పక్షపాతవిచారణ కాదు. పదవీ మర్యాదారక్షణ మొనరింపవలయును. ప్రభూ! పూర్వ మొకపుడు తాము తమ జనకుఁడైన యక్బరు పాదుషావారికి విరుద్ధముగ విద్రోహాచరణము సలిపి నపుడాతఁడు మీపై నిట్టి కఠినశిక్షను విధించి యుండెనా?

జహంగీరు—నా వలె విచారణయం దతఁడు సమర్థుఁడు కాఁడు.

మహబత్—ఖోదాబంద్ (ప్రభూ!) తామట్లు తలంపకుఁడు. అక్బరు మహాశయుఁడు పదవీమర్యాదకు శాంతములోఁబడియుండెను. నేఁడు, మిమ్ము భారతవాసులందఱు తమసామ్రాట్టనిభక్తిపురస్సరముగ సభివాదన మొనరించుట కా దీర్ఘదర్శి సువిచారణమే హేతువు! ఆతఁ డిచ్చగించిన, మీ దుండగమునకుఁ గడుఁగినిసి, సింహాసనము నుండి మిమ్ముఁ దొలఁగించి, యీ ఖుస్రునే పట్టాభిషిక్తుఁ గావించి యుండును! నేఁడు ఖుస్రూసమక్షమందే తాము తమ యపరాధ విచారణకై, నిలువంబడి యుండెడివారేమో యనికూడ దలఁచెద!

జహంగీరు—[క్రుద్ధస్వరమున]—మహబత్! ఏమి నీ నిర్భయత్వము!

అయాసా—స్వామీ! సేనాధిపతియగు మహబత్ఖాను సమరము సలుపుట యెంత చతురుఁడో, ప్రసంగించుట యందంత చతురుఁడు కాఁడు.

కృపాళువై వానిని మన్నింపుఁడు. కాని, అర్భకుఁడైన ఖుస్రుకొ
అకై నేఁగూడ దేవరకృపాభిక్ష వేఁడుచుంటిని. పదుగురు దుర్మ
తులు కలసి యీ తని నీ కార్యమునకుఁ బురిఁగొల్పిరి! ఈతని
యందు దోషము లేదు. ఈ యువకుఁడు సుశీలుఁడని నమ్ముఁడు.

జిహాంగీరు—సుశీలుఁడా!

అయాసా—అవును! వ్యపదేశంబున బ్రదుకఁ దలఁచిన యీ దురాత్ము
లు దేవరను హత్యఁగావింపు మని యీతనిను త్తేజిత మొనరింప, నీతి
డకూళ్ల దుర్మంత్రణమును చెవిఁ బెట్టెను! నేఁడతఁ డాభీరు
ల నామోచ్చారణ మొనరింప నిచ్చగింపక తానునివలె వారల
దండనమును దానే యనుభవింపఁ దలంచుచుండెను. ఈ కార్య
మీతని మహత్వమును బ్రకాశింపఁ జేయుట లేదా!

జిహాంగీరు—కాని, ఆ కూళల నామంబుల నే నెఱుంగవలయును.

అయాసా—మంచిది, వారల నామముల నెట్టులైన దమ కెఱింగిం
చు భారమును నాపైఁ బెట్టుఁడు.

జిహాంగీరు—మంచిది! సేవకా! కుమారునిఁ గారాగారమునకుఁ గొని
పొమ్ము. శిక్ష విషయమై తరువాత యాలోచించెదను.

[ఖుస్రును దోడ్కొని సేవకుఁడు నిష్క్రమించును.]

జిహాంగీరు—పరభేజూ! మీవారు యుద్ధమందు నీవోడిపోయి వచ్చి
తివి. నివిట్టి పనికిరాలిన వాఁడవని నే నెఱుఁగను. మహాబత్ఖానూ!
ఈ మాఱు మీవారు దేశము మీదికి యుద్ధమునకు నీవు వెళ్ళు
ము. పరభేజూ! నీవు మహాబత్ఖాను ననుసరించి పొమ్ము. సమర
మున నేమో తెలిసికొనుము.

పరభేజు—మంచిది! మీ యాన యెట్లో యట్లాచరించెదను.

జిహాంగీరు—ఖురమూ! ఈ పర్యాయము కూడ నీవు దక్షిణాత్యుల
పైకి యుద్ధమునకుఁ బోవలయునని యెఱుంగుదు.

షాజహాను—తండ్రీ! యెఱుంగుదును.

జిహాం—శర్యారూ! నీ విచటికి వత్తివేల? హాకీము వచ్చెనా?

శర్యారు—వచ్చెను.

జిహాం—ఏమనెను?

శర్యారు—శీఘ్రకాలములో స్వస్థుఁడవు కాఁగలవని వచించి, యౌష
ధ మొసఁగి వెడలిపోయెను.

జిహాం—ఇఁక నీ విందుండక, యంతఃపురంబున కరిగి, వైద్యుఁడిచ్చిన
యౌషధమును బుచ్చుకొనుము.

[ఇట్లని జహాంగీరు నిష్క్రమించును. సభాసదులఁగూడి మహా
బత్ఖాను మఱొక దిక్కుగ నిష్క్రాంతుఁడగును. సభాభ్యంతరమున
బరభేజు, షాజహాను, శర్యారులు ముగ్వురు మాత్రముందురు]

షాజహాను—సోదరా! మీవారు యుద్ధమందీవు కత్తిని తలక్రిందులు
జేసి పోరితివా?

పరభేజు—కత్తినెట్లు చేతఁబట్టవలయునో యట్లే పట్టుకొని యుద్ధము
సలిపితిని! కాని ఆసీమ నాకపరిచితమగుట వలనను, సమర సన్న
ద్ధులము గాకుండనే శాత్రవుల నెదుర్కొన వలసి వచ్చినందువల
నను పరాజయము వాటిల్లెను!

షాజహాను—యుద్ధ సమయమున నీవు హుక్కా బీల్చుచుంటివా?

పరభేజు—అవును! హుక్కా బీల్చుచుంటిని! కస్తూరితో గలసిన
తాంబాకు నొకపెట్టె డాగ్రానుండి తీసుకొని పోతిని.

షాజహాను—సోదరా! నీవుచాలా బొరపడితివి. తంబాకు, తలగడ,
తివాచులనెన్నఁడు యుద్ధభూమికిఁ గొంపోరాదు. తైలతోయంబుల
కరణిఁ బ్రమోద విదారుణంబు లొండొంటితోఁ గలియనేరవు!

శర్యార్—(సోదరుల నుద్దేశించి)—ఆశ్చర్యమాశ్చర్యము! సమరచింత
దక్క మీకు వేరేమియు లేదాయేమి! ఈజగంబొక హత్యాశాల

యని తలంచుచుంటిరా? కదనమువంటి భీషణదృశ్యములపై దృష్టి నిలుపక ఆనీల నభంబును విలోకింపుఁడు! ఈ స్రవంతీతరంగగానమును వినుఁడు! ఈ శ్యామల వసుంధరను వీక్షింపుఁడు! ఆ విహంగ కలకల రావముల వినుఁడు! ఈ సమస్త విశ్వమునఁ గన్పట్టు సుందర దృశ్యములఁ జూచి పవిత్రానంద మనుభవింపుఁడు!

షాజహాను—శర్యారూ! దర్పణమందు తన ముఖమును జూచుకొననంతవరకును కురూపి తానెట్లు మిగుల నందకాఁడనని దలంచుకొనునో,—రహస్యముగ నున్నంతవరకుఁ గుత్సితుఁడు తానెట్లు గొప్పవాఁడనని, ప్రౌఢుఁడనని భావించుకొనునో యట్లేనీవు మిత్రవసంగము సలుపుచు, బయటకు రాక మఱుగుననే సుఖంబుగఁ గాలముఁ బుచ్చుట యుక్తము. ఇఁక నీరవుఁడవై యుండుము.

శర్యారు—ఏమి యీకుత్సితోపమ! మీరలంతఱు నగ్గలసి, యీసుందరజగంబును గుత్సిత మొనరించి వైచితిరి!

[నిష్క్రమించును.]

పరభేజు—మన శర్యారు మహాకవి! రోగశయ్యపై బలరహితుండై పడియున్నను, నతఁడవ్విధంబున దన దృష్టులను నీలాకాశశ్యామలోర్ధ్వ భాగముల శృంగారదృశ్యములపై బ్రసరింప జేయుచుండును! ప్రకృతి సౌందర్యామృతము నతఁడు నేత్రపర్వముగఁ గ్రోలుతఱి నెవ్వరైన వాని శిరమును ఖండించి వైచినను, నతఁ డాఘాతుక కృత్యము నెఱుంగ నేరఁడని తలంచెద!

షాజహాను—దానంజేసియే కాఁబోలు ప్లేటో (Plato:-A greek philospoher of very great reputation that flourished about 427—347 B. C) తన కల్పిత రాజ్యంబునుండి కవుల వెడలఁగొట్టి వేసెను.

తృతీయదృశ్యము

ఆగ్రాప్రాసాదమందు నూర్జహాను సౌధము—అపరాహ్ణకాలము.

(ఏకాకినియై నూర్జహా నేదియో గ్రంథమును జదువుచుండును.)

నూర్జహాను—ఇఁకఁ జదువవలెనని లేదు. (పుస్తకమును మూసివైచి, యద్దమందు తన ముఖమును జూచుకొనుచు శిరోజముల ముడి వైచుకొనుచు)—ఈ రూపమే యింత జేసెనా! హా! హృదయేశ్వరా! ఉదార హృదయా! నీ చావునకుఁ గారణమైన దీ సౌందర్యమా లేక నా కృతఘ్నతాకఠోర హృదయమా! పవిత్రచరిత్రా! నీ కంటెఁ బ్రణయపాత్రుఁ డెవఁడున్నాఁడు? దైవఘటనమును, సింహపరాక్రమమును, జనమైత్రీప్రేమంబును, శిశుసారళ్యంబును, నీకన్న నెవ్వరికైనఁ గలవా!—అట్లయ్యు నేను నిన్నుఁ బ్రేమింపఁజాలకపోతిని. అగ్నిసాక్షిగ నిన్నుఁ బరిణయమాడి, నీకు నా యవ్యాజప్రణయము నర్పింప నా యంతరంగమున నే నెట్టి యుద్ధము సలిపితినో యీశ్వరుఁ డెఱుఁగును. కాని యీ యుద్ధమునందు విజయ మందలేకపోతిని! దానంజేసి సంయమివలె నీవు నీ కొరకు మృత్యుదేవి నాహ్వానించితివి. నా ప్రాభవకాంక్షయే మనల నిద్దరను నాశము జేసినది. ఇప్పుడైన ధైర్యము వీడలేను. నాలో నేను యుద్ధము సల్పుచునే యుండెదను. నాలోని పిశాచము నణఁగఁద్రొక్క శక్తివంచన లేక ప్రయత్నించెదను! ఆ పిశాచమే నిన్నుఁ దెగటార్చి, సన్నిభవనంబున కీడ్చుకొని వచ్చెను! కాని యిచటికిఁ జేరి నాలుఁగు వత్సరములైనను, చక్రవర్తి ముఖమునైనఁ జూడలేదు; చూడను. ఎవరు గెల్తురో చూచెదఁగాక!—ప్రియతమా! నా కొఱకై నీవు ప్రాణత్యాగ మొనర్చితివి. నేనుఁ గూడ నీ కొఱకట్లే చేయుదును! ఒరులతోఁ గదన మొనరించి నీవు మరణించితివి. నాతో నేను యుద్ధ మొనరించి చచ్చిపోయెదను.

ఒక్క ముహూర్తములోనే నీవు నీమము వీడితివి! కాని మృత్యుముఖ గహ్వరమున నేను మెల్లమెల్లగఁ బ్రవేశించెదను! ప్రాణేశ్వరా! నన్ను వీడిపోవునప్పుడు నీవు నా కొఱకై యొక జీవచ్ఛమాధిని నిర్మించి, యరిగితివి!—అదిగో! తండ్రికిఁ బ్రియతమమైన లయిలా యచట నిలువంబడి యున్నది-పిలచెదను—అమ్మా! లయిలా! లయిలా!!—

లయిలా—(ఇంటిలోనుండి ప్రవేశించి) ఏమి తల్లీ!

నూర్జహాను—అమ్మా! నా సర్వస్వమా! రమ్మా! నను గౌగిలించుకొనుము.

లయిలా—అమ్మా! అట్లుంటి వేమి?

నూర్జహాను—తల్లీ! నీ ముఖము విషణ్ణమై యున్నది. నీ కన్నులు వాడి వత్తులై లోతు పెక్కియున్నవి. వేషంబది దీనంబై కన్పట్టుచున్నది. అహోరాత్రములు నీ హృదయమును వేధించుచున్న యా చింతాకీటక మేది? ఇట్లుండుటకుఁ గారణ మేమి?

లయిలా—ఒకించుక యోచించిన నది నీకే తెలియును. నీ విచటి కేల వచ్చితివి?

నూర్జహాను—ఇచ్చోటికి నేను రావలెనని రాలేదు.

లయిలా—అయిన నెందుకు వచ్చితివి?

నూర్జహాను—నాక చేయునది మాత్ర మేమి?

లయిలా—ఏమి చేయఁగలుగుదువా? విషంబు మ్రింగి మానరక్షణ మాచరించుకొనఁ గలుఁగుదువు! బ్రదుకుపై నింత యాశ యెందులకు? ప్రాణంబుపై నింత మక్కువ యేల? ఏ దురాత్ముఁడు నా జనకుని హత్యఁ గావించెనో, ఆ నీచుఁడా, కాపురుషుఁ, డాయధముఁ డా హంతకుఁడు తన ప్రాసాదమున—

నూర్జహాను—ఊరకుండు మూరకుండుము!

లయిలా—ఊరకుండుటేల? నా మనః పర్యంక మందలి తలంపును దివారాత్రములు జోకొట్టుచు నీరవనై యుందునా? భారతాధీశ్వరుఁడు హంతకుఁడై రహస్యముగ నా జనకుని జంపెనని నే నన్నితావులందును చాటి నా రోదన ధ్వనులతో నీ భారతభూమియందలి గిరిగహ్వరములు గూడ మారుమ్రోగఁ జేసెదను.

నూర్జహాను—ఏమి!

లయిలా—ఎంతదనుక నా పెదవులెండిపోకుండునో, ఎంతదనుక నేను వచించు మాటలు గాలిలోఁ గలిసి పోకుండునో, ఎంతదనుక నా కలంక కాలిమంబుచే నాకసమంతయుఁ గృష్ణరాగమునుఁ దాల్పఁ జాలకుండునో—ఎంతదనుక లజ్జాభారమున సామ్రాట్టు సింహాసన మకుట సహితముగ గభీరపృథ్వీ గర్భమునఁ గ్రుంకకుండునో, అంతదనుక నే నీ ఘోరమహాకృత్యమును జక్రవర్తి బహిరంగసభయందు బహిరంగసభయందనేల, సర్వస్థలంబులందును వెల్లడించుదును. నా యమ్మాటికి వెల్లడించి తీరుదును. అట్లొనరింపఁ దగు తరుణంబు కొఱకై యెదురుచూచుచుంటిని!

నూర్జహాను—బిడ్డా! నీ విట్టి ప్రాసాదాభ్యంతరమునఁ జీత్కారము నొనరించుచుంటివేని, భర్తను గోల్పోయిన నేను నిన్ను గూడ గోల్పోవలసివచ్చును.

లయిలా—కాని భావము చక్రవర్తి నన్నుఁగూడ మట్టుపెట్టుననియా? మంచిది! మట్టుఁబెట్టనిమ్మా! నీవలెఁ బ్రాణంబులపై నాకంత మక్కువలేదు!—ఛీఛీ! ఏమి యీ దుర్దశ!—జననీ! మన మిందుండి వెడలిపోదము రమ్మా!

నూర్జహాను—పోవుటకు మన కనుమతి లేదు.

లయిలా—అనుమతి లేదా! మన మిచటఁ ఖైదీలమా?

నూర్జహాను—అవును!

లయులా—ఏ యపరాధమున?

నూర్జహాను—అది నే నెఱుంగను.

లయులా—(కొంచెము సేపు నిస్తబ్ధయై యుండి, మెల్లగ) "మాతా! నీ విచటికి నిచ్ఛాపురస్సరముగ రాలేదని చెప్పుచుంటివి!—కాని నీ విచ్చోట కరుదెంచునపుడు మాఱుమాటైనఁ బలుక లేదేల? పెంపుడు లేడివలె మాఱుమాటాడక నీవీభవనంబునఁ బ్రవేశించితివి! మనమిపుడు ఖైదీల మనుచుంటివి! కాని, యీ కారాగారమునుండి విడుపడ నీ కట్టి యాతురతను గాని, యత్నమును గాని నెఱవుట లేదు! భిక్షుకురాలి భంగి, నీవిశాలాంతఃపురమందలి పంకిలజఘన్య ఖల్లమందు మిగుల స్వచ్ఛందముగా గాలము బుచ్చుచుంటివా?—జననీ! నిజంబుగ నీ విందుండి పో నిచ్ఛగించుచుంటివా?

నూర్జహాను—పో నిచ్ఛగింప కుండుటేల?

లయులా—అట్లైన సామ్రాజ్ఞిద్వారా సామ్రాట్టు ననుమతిఁ బడయ నేల యత్నింపవు?

నూర్జహాను—యత్నించినను, మన కోరిక యీడేరదు. సార్వభౌముఁ డనుమతి నొసంగఁడు!

లయులా—(కాలితో భూమినిఁ దట్టి)—అనుమతి నేల నొసంగఁడు! నిక్కముగ నొసఁగును! ఎన్నడైన నరళభావమున, నాతురమతివై నీ వనుమతి వేఁడితివా? నీకు నిక్కముగ ననుమతి కావలయునా?

నూర్జహాను—కావలయును.

లయులా—మంచి దనుమతిఁ బడయు భారమును నాపైఁ బెట్టుము. ఎందులకుఁ బడయలేనో జూచెదఁ గాక!

[ఇట్లని లయులా నిష్క్రమించును.]

నూర్జహాను—ఆహా! ఎట్టిగతి! ఏమి బ్రదుకు! ఏమిలజ్జ! ఏమిలజ్జ!—ఇఁక నేఁ బలాయన మొనరింపనా!—ఇఁకేల! నా చిన్నకూతు బెదరింపు

లచే నా హృదయమందలి కుత్సితము నన్ను మిగుల వేధించుచున్నది! అదెట్టి కుత్సితము! ఒక కారణముచేఁ గాకున్నను, లయులా యాక్రోశనంబున నే నేను బలాయన మొనరింపవలయును! కుమారి కడఁగూడ నే నవిశ్వాసినిని గాఁజాలను! (సిదప నాకస్మికముగ స్వరముఁ దగ్గించి)—లయులా! అభాగినీ! ఆ దినము గడచిన నాదిగ నీ యాననంబున మందహాసము మరలఁ గన్పట్టుట లేదేల? అపుడపు డొంటరిగఁ గూరుచుండి, యేదియో భావించుకొనుచు దీర్ఘ నిశ్వాసమును విడుచుచుందువుకదా! ఆ నిట్టూర్పు నుండి నీ ప్రాణ మందర్ధభాగము వెల్వడుచుండె నేమో యని నే భయపడుచుందును! నడుమనడుమ నాపై స్థిర దృష్టులఁ బఱపి, యాకస్మికముగ నీ కన్నులు బాష్ప పూరితంబులగుటచేఁ బెడ మొగము బెట్టుకొని, గిఱ్ఱున దిరిగి వెడలిపోవుచుందువు! మరల నపుడపు డస్ఫుటస్వరమున నీలో నీవేమియో గొణుఁగుకొనుచు ఘృణాక్రోధనిరాశలను వ్యక్తీకరించునట్టులొడలు [illegible] ఆడుకొందువు. అదిగో దూరమునుండి నాగస్వరము వినవచ్చుచున్నది!—ఈ భవన మెంత విశాలముగ నున్నది!—వలదు! ఇఁక నిచట నుండవలదు!—ఇందుండి వెడలిపోవుటే యుక్తము!

(ఖాదిజా ప్రవేశించును).

ఖాదిజా—అత్తా! లయులా యేది?

నూర్జహాను—ఎఱుఁగను. నీ విచటికి వచ్చి యెంత

ఖాదిజా—ఇపుడే వచ్చితిని.

నూర్జహాను—ఎవరితో?

ఖాదిజా—జననితో?

నూర్జహాను—ఆమె యేది?

ఖాదిజా—సామ్రాజ్ఞికడ—ఇఁక నేబోయి, లయులా యెటుబోయెనో

చూచి వచ్చెదను. నీవు కూడ వచ్చెదవా?

నూర్జహాను— రాను.

ఖాదిజా— అట్లైన నేఁబోవుచుంటిని.

[నిష్క్రమించును]

నూర్జహాను— నా మేన కోడలు నిరుపమానసౌందర్యరాశి. దానంజేసి యే యామె జనని యామె ననుదినము వెంటబెట్టుకొని పెండ్లిగాని పడుచువారల గుంపులందుఁ దిరుగుచుండును. నారీజాతీ! నీ వెట్టి యధమదశయందుంటివి! గాలమువలెఁ బురుషులఁ బట్టుకొనుటకా యీశ్వరుఁడు నీకీ సౌందర్యము నొసఁగినది. లావణ్య సౌష్టవములు పురుషులను బట్టుకొనుటకై యేర్పడిన యుపాయములా? అహా! పురుషజాతీ! నీవు కూడ నెట్టి యధమదశ నుంటివి! రమణుల జఘన్యసుందరపాద తలమున నవలీలగ,— ననాయాసంబుగ నీ శౌర్యవివేకబుద్ధు లర్పించుచుంటివేల! (దీర్ఘనిశ్వాసమును విడచి) మనుష్యజాతి యింతటిదేనా!

చతుర్థదృశ్యము

ఆగ్రాయందలి యంతఃపురము— సంధ్యాకాలము.

(జిహాంగీరును, రీవా రాజ్ఞియు నిలువంబడి ప్రసంగించుచుందురు)

జిహాంగీరు— రాజ్ఞీ! ఇపుడు సర్వము తెలిసినవా!

రీవా— తెలిసినది. హా! ఈశ్వరా! యెఱుంగకున్న నెంత సుఖంబుగ నుండి యుందునో కదా!

జిహాం— సతీ! యున్మత్తుఁడైన వానిదోషము ననుకంపాపురస్సరముగ విచారింపవలయును. ఉన్మత్తుఁడనై యుంటచే నపుడు నేనట్టి దుష్కృత్యము గావించితిని!

రీవా— మానవుఁడు చేయు దుష్కృత్యముల విచారించుటకు మన

మెవ్వరము? విచారమునెలవునతఁడు (పైకిఁ జూపుచు) మఱొకఁడు. మీ రొనరించిన ఘోరపాపమునకై మిమ్ము గద్దింపనిచ్ఛగింపను. వల్లభా! భర్తృహితాభిలాషిణియగు మీ పత్నిమాటలఁ బాటింతురా?

జిహాం— పాటింపఁ బ్రయత్నింతును.

రీవా— శర్ఖానుజాయను కారాగారమునుండి వదలిపెట్టుఁడు.

జిహాం— నే నామెను కారాగారమం దుంచలేదు. ఎప్పటికైన నాఁడనంత దానే నన్ను వలచి, వివాహమాడునను నాసచే నారమణిని భవనాభ్యంతరమందుంచితిని.

రీవా— మిమ్ముఁ బరిణయమాడవలెనను కోరికను మిహిరునిస్సా ప్రకటించి యున్నచో నే నీవఱకే యావివాహమును నెరవేర్పఁ బ్రయత్నించి యుందును. కాని, నాలుఁగేండ్లు గతించినను, ఆ కాంత తన పట్టుదల వదలనికతన నిఁక నామెను ప్రాసాదమందవరోధించుట ఘోరతర దుర్న్యాయమని తలఁచెద.

జిహాం— ఒకమాఱామె కడకఁగి, సామదానోపాయముల బ్రయత్నించుటుచితము కాదా!

రీవా— ఆ యువతి యిచ్ఛకు విరుద్ధముగ నామెయున్న చోట బోఁగ కాలిడుట మంచికార్యము కాదు.

జిహాం— రాజ్ఞీ! ఆ పూఁబోడి వదనపద్మము నొకమాఱు చూడవలెనను వాంఛచే నేనపు డపుడుత్తీవ్రప్రాయుండ నగుచున్నను— నీయనురోధంబు వలన నే నామెకడ కరుగుచుంటలేదు.

రీవా— మనుష్యులగువారి కట్టి యిచ్ఛాదమనశక్తి యుండుటావశ్యకము! మనుజుం డజస్రము ప్రవృత్తికి లోఁబడినచో వానికిని పశువునకును భేదంబేమియు నుండదు!

జిహాం— మిహిరునిస్సా యిపుడు వర్ధమానమునకు మగుడిపోఁ దలఁ

చుచుండెనా?

రీవా—అవును. ఆమె నచ్చోటికిఁ బోనిమ్మని, చేమోడ్చి మిమ్ముఁ బ్రార్థించుచుంటిని.

జహాం—హృదయేశ్వరీ! నీవు నా హృదయారాటము నెఱుంగఁగలిఁగిన,—

రీవా—ఎఱుంగ లేకేమి! ఎఱుంగుదును, కాని, నాకంతమునఁ బ్రాణమున్నంత దనుక, మీ ప్రాసాదమున నొక కులాంగన కవమానము కలుఁగుట నేను జూడఁజాలను. ధర్మపత్నినగుటచే, సాధ్యమైనంతవరకు మీకు రక్షణంబొనఁగఁ బ్రయత్నింతును.

జహాం—రాజ్ఞీ! దేవిని సేవించురీతిని బత్నివైన, నిన్ను భక్తిపురస్సరముగ నేఁబూజించుచుంటిని. అట్లయ్యు,—

[లయిలా ప్రవేశించును]

లయిలా—'అట్లయ్యు,'—చక్రవర్తీ! చెప్పివేయుము 'అట్లయ్యు!'

(జహాంగీరు నిస్తబ్ధుఁడై యుండును)

లయిలా—సామ్రాట్! నేను శర్ఖాను కుమారిని. ఏ యపరాధమున నాజనని నామె యిచ్ఛకు విరుద్ధముగఁ దన ప్రాసాదమందు బంధించివైచితిరో,—ఏ సాహసంబున మీరు పరాక్రమోపేతుఁడగు శర్ఖాను నర్ధాంగిపై నిత్తెఱంగున నత్యాచారముపై నత్యాచారము ప్రోగుచేయుచుంటిరో నే నెఱుఁగఁ గోరుచుంటిని—పైన నీశ్వరుఁడు లేడా? పృథివినుండి ధర్మము తొలఁగి నుతాంజేని లుప్తమై పోయెనా?

రీవా—ప్రభూ! ఇఁక నారమణికి సెలవొసంగుఁడని మీ మంగళార్థమై నేఁ బ్రార్థించుచున్నాను.

జహాంగీ—(తనదృక్కుల లయిలాపైబఱపి యామెతీక్ష్ణదృష్టులఁ గాంచ నేరక యవనత వదనుఁడై)—"మంచి దట్లనే కావించెదను. తన

కుమార్తెయుఁ, దానును, వర్ధమానమునకుఁ బోవచ్చునని నీ వాకాంత కెఱింగింపుము.

లయిలా—సామ్రాట్టునకు జయంబగు గాక!

[నిష్క్రమించును.]

రీవా—నాథా! పురుషోచితకార్య మాచరించుచుంటిరి. ఆ మగువపై నెంతో మక్కువ యున్నను, యత్నపూర్వకముగ నామక్కువ నడంచుకొనఁగల మీ మానసిక బలంబును నేను శ్లాఘించుచుందును. వల్లభా! కర్తవ్యనిష్ఠచే నీ నిష్ఫలానురాగమును విస్మృతిగర్భమున ముంచి వేయ యత్నింపుఁడు.

[నిష్క్రమించును]

జహాం—ఈ సామాన్యవనిత నా ప్రార్థన నాలింపకుండుటకు నే నంత యధముఁడనా? ఆయింతికింత గర్వంబేల? నిక్కమముగ నయ్యోల నాగ నన్నుఁ బ్రేమించిన దనియు, మా యిరువురి సమ్మేళనమున కేక మాత్రాంతరాయము శర్ఖాననియుఁ దలఁచి యుంటిని! అది యొక భ్రమయేనా?—ఆహా! ఆ నుత్తకాశినిదర్శన మొకమాఱు లభించుభాగ్యము నా కెపుడలవడునో కదా! [తలవంచి యాగారమందుఁ బచారు చేయుచు] మంచి దింకొకమాఱు యత్నించి చూచెదను. ఈ మాత్రైన నా వనిత చిత్తము కరగకుండునా!—దౌవారికా! (నేపథ్యమున)—మహాప్రభూ! వచ్చుచుంటిని.

(దౌవారికుఁడు ప్రవేశించును)

జహాం—అయాసా తనయు నొక్కమాఱు పిలుచుకొని రమ్ము.

దౌవారికుఁడు—చిత్తము మహాప్రభూ!

[దౌవారికుఁడు నిష్క్రమించును]

జహాం—అసఫ్ద్వారా యొకసారి యత్నించి చూచెదను. ఇట్టి శ్రమ, దీసుకొని, యిట్టికష్టముఁబన్ని, యిట్టి దౌరాత్మ్యమునకుఁ

దలఁపడి యా కాంతను నా పిడికిటఁ బట్టుకొని యిప్పు డవలీలగ నామెను విడచి వైతునా?—ఎన్నఁటికట్లు విడువను. శక్తివంచన లేక ప్రయత్నించెదను. సాధ్యాతీతమెట్లగునో చూచెద! మహాప్రళయమున లభించిన యారమణి ననాయాసముగ నేల వదలి వైతును!

పంచమదృశ్యము.

నూర్జహాను సౌధము రాత్రికాలము.

నూర్జహానేకాకినియై, మేడలోఁ బచారు చేయుచుండును.

నూర్జహాను—నేఁటికి నాప్రార్థన యాలింపఁబడెను. ఇపుడెందు బోదును? జనకుని కడకరుగుదునా, లేక వర్ధమానమునకుఁ బోదునా! వర్ధమానమున కరిగి యెవరికడ విడియుదును? అచట నాకాత్మీయులెవరున్నారు? లేకుండిననేమి?— నేనచటికే పోయెదను. పూలుకుట్టుపనిని బాగుగ నభ్యసించి యుంటిఁగాన సామాన్యవ్యయార్థము ధనమార్జించుకొనఁగలను. నేఁబోదును. ఇచటి కెంతదూరముగ వసించిన నంతశ్రేయము. తిరుగ, వర్ధమానమున కరిగి నావల్లభుని పుణ్యస్మృతి ధ్యానమున నాపై శాచికప్రవృత్తి నణఁచుకొని ప్రవిమలాత్మనై సుఖంబుగఁ దనువు వీడుదును.

(పరిచారిక ప్రవేశించును.)

పరిచారిక—సామ్రాజ్ఞి వచ్చుచున్నది.

నూర్జహాను—మంచిది రానిమ్ము.

[పరిచారిక నిష్క్రమించును.]

నూర్జహాను—(లేచి సంభ్రమంబున వేషమును సవరించుకొని రీవా ప్రవేశింపగనే యామెకభివాదన మొనరించును.)

రీవా—(ప్రత్యభివాదన మొనరించి) "మిహిరున్నిసా! నీకొకసువార

ను దెలుపవచ్చితిని."

నూర్జహాను—సువార్తవింటిని. సార్వభౌముఁడు నాప్రార్థన మంగీకరించెనని యెఱింగితి.

రీవా—రమణీ! రేపటి ప్రత్యూషమునందీవు కుమారీ సహితవై నీయిచ్ఛ వచ్చిన తావున కరుగవచ్చును—

నూర్జహాను—మీరు కావించిన మహోపకారమునకు నేనెంత కృతజ్ఞనై యుంటినో తెలుపఁజాలను.

రీవా—కాని, నిన్నొక విషయమడుగఁ దలఁచు చుంటిని—నీవు సామ్రాజ్ఞివి కాఁగోరుచుంటివా?

నూర్జహాను—బేగమ్‌సాహేబ్! మన్నింపుఁడు-నేనేమియుఁ గాఁగోరుచుంటలేదు. వర్ధమానమునకు వేగఁబోఁ గోరుచుంటిని.

రీవా—నీకట్టి యిచ్ఛయున్నదో లేదోయని మాత్రము ప్రశ్నించితిని—మిహిరున్నిసా! తలఁచిన మాత్రన నీవు భారతాధీశ్వరివి కాఁగలవు. సామాన్యసామ్రాజ్ఞివి కావు. ఇపుడు నేనలంకరించియున్న స్థానమును నీవే యలంకరించి ప్రధానరాజ్ఞివౌదువు! పదివత్సరములకుఁ బూర్వము సామ్రాట్టు నీకొఱకెట్లు ముగ్ధుఁడై యుండెనో, నేఁడు కూడనట్టులనే, యట్టులనే యననేల,—అంతకంటె నెక్కువగ ముగ్ధుఁడైయున్నాఁడు! నిమిషంబులో సామ్రాజ్య సహితముగ సార్వభౌముఁడు నీగుప్పిటఁబడఁగలఁడు. ఇచ్ఛయున్న నీవాతనిఁ బిడికిటనుంచుకొనఁగలవు. ఇచ్ఛ లేకున్న బాఱవేయఁగలవు- కాంతా! నీయుద్దేశ్యమేమో తెలుపుము.

నూర్జహాను—సామ్రాజ్ఞీ! నాయుద్దేశ్యము నీవఱకే తెల్పితిని. కాని, యగ్నిసాక్షిగ, పెండ్లి జేసుకొనిన పతిని, ఆసేతుహిమాచలపర్యంత మహామహీసామ్రాజ్యమును మీరిట్లు పరులచేతిలోఁబడవేయుట కేల సమకట్టుచుంటిరో నేఁగ్రహింపఁజాలకుంటిని!

నాకిది మిగుల నాశ్చర్యముగఁ గన్పట్టుచున్నది!

రేవా—(మందహాస మొనరించి)—ఆశ్చర్యమేమియు లేదు. నేను హిందూరమణిని. హిందువులు దేనినైనను బరులకు సమర్పించుటలోఁ గడు సమర్థులు! అట్లు సమర్పించుటకే వారలు జన్మించిరి. దానం జేసియే హిందువులు భారతవర్షమును మీ కర్పించిరి. అర్పించుటే వారి కర్తవ్యము. హిందువులు కోరున దైహిక సుఖము కాదు—ఆముష్మిక సౌఖ్యము! వారల యాసలిందు లేవు! వారలయాశ (పైకి జేయెత్తి జూపి) లందుండును!

నూర్జహాను—సామ్రాజ్ఞీ!—నేను సామ్రాజ్ఞిని కాఁగోరను.

రేవా—మంచిది! కాంతా! అట్లు కావలసినదని నిన్ను నేను నిర్బంధించుటలేదు. నీకిష్టంబు లేని పదంబునకు నిన్నుఁ ద్రోసికొని పోవ నేసాహసింపను. చక్రవర్తి యభీష్టము మాత్రము నీకుఁ దెలిపితిని. ఇఁక నీ యభీష్టానుసారముగ నీవాచరింపవచ్చును! రాత్రిచాలగడచి పోయినది. నే నిఁక బోయెదను.

[సామ్రాజ్ఞి నిష్క్రమించును.]

నూర్జహాను—"భారతాధీశ్వరినగుదునా!" [కొంతసేపటునిటు బచారిఁగావించి తల పంకించి]—అట్లు తలచుట మహాపాతకము!—కాని,—కాని, నాభవిష్యమందు నిష్ఫలరోదనము తక్క మఱేమియు లేదు!—అట్లైననేమి! ఈవిషయమునుగూర్చి యింకఁ జింతింపను—ఆహా! ఏమి యీ యుష్ణము! అసహ్యమైయున్నది! [గవాక్షము చెంతకరిగి, దాని ద్వారము తెఱచి, మరలివచ్చి] మానవహృదయమందు రెండాత్మలున్నవా! లేకున్న నప్రశాంతమేల యీద్వంద్వము జరుగును!——యేమి!——యీ యుష్ణము!—నే నట్లెన్నఁటికిని జేయను!—ఏల!—ఈ మాఱు నాహృదయమును రాయిజేసుకొందును. నా యీ సంక

ల్పమునుండి యెవ్వరును నన్ను చలింపఁజేయజాలరు! నాకడను,—నా తనయకడను,—నా వల్లభునికడను, ఈ విషయమున, నా సమ్మానఋణ ముండెనని యెఱుఁగకపోలేదు! అట్లైతేఁగి యట్టి కార్యమెట్లు కావింప సమకట్టెదను!

[ఈ సమయమునఁ బరిచారిక మరలఁ బ్రవేశించును]

పరిచారిక—మీ సోదరుఁడు మీదర్శనార్థమై వేచియున్నాఁడు.

నూర్జహాను—ఎవరు! అసఫా?

పరిచారిక—అవును.

నూర్జహాను—మంచిది. వాని నిటకుఁ గొనిరమ్ము.

[పరిచారిక నిష్క్రమించును.]

నూర్జహాను—ఈసమయమున నసఫిచటికి వచ్చుటెందులకు!

(అసఫ ప్రవేశించును.)

నూర్జహాను—సోదరా! వార్తలేమి!—నీవిపు డిచటి కేలవచ్చితివి?

అసఫ్—సోదరీ! నీకొక శుభవార్తఁ గొనివచ్చితిని. ఇతరవార్తను నే నెన్నఁడును గొనిరానని నీ వెఱుంగుదువుకదా!

నూర్జహాను—ఆశుభవార్త యేమి?

అసఫ్—గబగబ పరుగెత్తి వచ్చితిని—ఒకించుక తాళుము!

నూర్జహాను—(నీరవమైనిజసోదరు నని మేషనయనయై విలోకించుచు) అదేమివార్తయో యింకఁ దెలుపుము.

అసఫ్—చక్రవర్తి యొకమాఱు నీదర్శనమునకై యువ్విళు లూరుచున్నాఁడు.

నూర్జహాను—నీవు తెలుపు శుభవార్త యిదేనా!

అసఫ్—చక్రవర్తి దర్శనమే శుభోపేతమైనది.

నూర్జహాను—అతనికి నాదర్శన మెందులకు?

అసఫ్—ఎందులకో నన్నడుగవలయునా?

నూర్జహాను—గ్రహించితిని! చక్రవర్తి యుద్దేశ మదియైన వేగమ నీవాతని కడకరిగి నా నమస్కార సమ్మానము లతని కర్పించి అట్టి దుస్సహాసమ్మానమును నే భరింపఁ జాలనని తెలుపుము.

అసఫ్—కాని నీవిందుండి నిష్క్రమింపక పూర్వమొక మాఱు సార్వభౌమునితోఁ గలసి మాటలాడుట కిష్టపడుదువా?

నూర్జహాను—నేనందుల కిష్టపడను!

అసఫ్—సోదరీ! నీకింత పట్టుదల యేలనో నే గ్రహింపఁజాలకుంటిని. శేర్ఖాను మరణించి నాలుఁగు వత్సరము లాయెను. విధవా వివాహము ముసల్మానుల యాచారమునకు విరుద్ధము కాదు. తరంగముపైఁ దరంగముబడినట్లు వత్సరముపై వత్సరము విరామము లేకుండ బడిపోవుచున్నది. కాలచక్రము తిరిగిపోవుచున్నది! అట్లయ్యు, నీస్మరణము చక్రవర్తి హృదయమందు శిలా ఖండమువలె దృఢమై, జటిలమై యక్షుణ్ణమై యున్నది! కాని నీవు—

నూర్జహాను—నాస్మృతి చక్రవర్తి హృదయమం దెట్లుజ్జ్వలమై యున్నదో, నాప్రియునిస్మృతి నాచిత్త మందట్లే జాజ్వల్యమానమై యున్నది!

అసఫ్—కాని, నీవు నీవల్లభుని మరలఁ బడయఁజాలవు. ఇదెట్టి మూఢతయో నే గ్రహింప నేరకుంటిని.

నూర్జహాను—నీవు గ్రహింపనేరవు. ఈద్వంద్వమును, ఈయనుశోచనమును, ఈ యంతర్దాహమును నీవెట్లు గ్రహింపఁ జాలుదువు!

అసఫ్—సర్వకర్మ పరిత్యాగ మొనరించి, యనుశోచన మొనరించిన, మాత్రాన నీకు జీవన శ్రేయంబలవడునా? ఒక్క మాటతో నొక్క యింగితము మాత్రాన నీవు భారతాధీశ్వరివి కానున్నపుడు—

నూర్జహాను—నేను భారతాధీశ్వరి నగుట కిష్టములేదు. నీయుపదేశము వృథయని యెఱుంగుము. ఎట్టులైన నన్నీవొప్పింపఁజాలవు. నీవిట

నుండి వెడలిపొమ్ము!

అసఫ్—(క్షణకాలము నీరవుఁడై యుండి మెల్లగ)—"సోదరీ! నేఁడు నీ వెట్టి యుత్కృష్ట సమ్మానమును జేఁజేత విసర్జించుచుంటివో యెఱుంగనేరకుంటివి! కాలము గడచుకొలఁది భయంకర వార్ధక్యము నీయుచ్ఛలలాటము నాక్రమించినపుడు నీవు నీయౌవనమం దెట్టి తరుణమును వృథపుచ్చితివో తెలిసికొని నిష్ఫలానుతాప మొందెదవు. ఏసుయోగమును నీవు నేఁడు చేతులారఁ బరిత్యజించుచుంటివో రేపు దాని నిఁక నీవేమిచేసియును మరలింపఁ జాలవు.

నూర్జహాను—అందఱు కలసి కుట్రఁబన్నినారు! నన్నుఁ బూర్తిగ నున్మాదినిని గావింపక వీరలువదలునట్లు దోఁచుటలేదు! [ఉచ్చైస్స్వనమున] నీవిచటి కేలవచ్చితివి!—పొమ్ము! ఇందుండి వెడలిపొమ్ము!

అసఫ్—మంచిదట్లే పోవుదును! కాని కడపటిమాఱు చెప్పిపోదును. వినుము. ఎట్టి పదవి నెట్టి మాన్యతను, నీవు నేఁడు చేత బట్టుకొనియు, విడచివైచుచుంటివో, కోరినమాత్రమున నేమి కాఁగలుగుదువో యెంచి చూడుము! వదలివైచిన పాత చెప్పు ముక్కవలె చెత్తలోఁ బడియుండఁ గోరుదువో, లేక సుందర చంద్రశాలాభ్యంతరము నడుమ మహోజ్జ్వల కాంతి పుంజముల వెదజల్లు ప్రదీపమువలె మహోన్నతస్థితియం దుండగోరుదువో, యిపుడే,—యీ ముహూర్తమందే, యీ చోటనే స్థిరమైపోవలయును! భిక్షాటనము—విశాల సామ్రాజ్యాధీశ్వరీ పదవి. ఈ రెంటియం దొకదాని నెన్నుకొనుట ప్రయాసమని నేఁ దలఁపను!

నూర్జహాను—ప్రయాస భూయిష్ట కార్యము కాకపోవుట నిశ్చయము. దానంజేసి భిక్షాటన స్థితినే నే నెన్నుకొనుచుంటిని.

అసఫ్—మిహిరా! నీ వొకర్తుకవే భిక్షుకురాలవు! నీ కుటుంబము వార లందఱుకూడ భికారులగుదురు. "నీ తనయసమ్మతియైనచో

నీకు మంత్రిపదం బొసఁగద" ననియు, "లేనిచో, నీ కోశాధ్యక్ష
పదవికూడ నిలువఁజాల" దనియుఁ జక్రవర్తి మనతండ్రి కెటిం
గించెను.

నూర్జహాను—(ఒకించుక చింతించి)—అసఫూ! నీవేమి నలుపమను
చుంటివో యెఱుఁగుదువా? నా శరీరంబును—నా యాత్మను—
నా మానంబును—నా యాత్మగౌరవంబును నాయదియని చెప్పు
కొనువాని నన్నింటిని సామ్రాజ్యార్థము విడుమని చెప్పుచుంటివి!
ఆహా! యేమి యీ దౌర్మాత్మ్యము! ఎవ్వాఁడు నా వల్లభునిఁ
దన కడుపునఁ బెట్టుకొనెనో,— ఎవ్వానిఁ దుద ముట్టింప, సాన
బెట్టిన కత్తివంటి తీవ్రప్రతిహింస నా యంతరంగమందు దీప్తమై
యుండవలెనో, వానిని—ఆ ఖలుని నా ప్రేమాలింగనంబులోని
కాహ్వానింప సాహసింతునా!

అసఫ్—ప్రతిహింసయే కావింపఁ దలంచుచో, నీ కింతకంటె మంచి
తరుణ మెట్లు లభించును? ప్రాసాదము వెలుపల నొక సామాన్య
రమణివలె నున్న నీకేమి సాధ్యమగును? కాని, నీవు సామ్రాజ్ఞి
వగుచో, నట్టి తరుణంబును నీవు ప్రతిదినము, ప్రతి నిమేసము,
ప్రతిముహూర్తముబడయఁగలవు. సోదరీ! వివేచన మొనరింపుము.

నూర్జహాను—ఏమి యీ నియతి! పలుమాఱు నా కది యిట్టులే గన్ప
ట్టుచున్నది! దూరంబునుండి యావర్త మొకటి నన్నీడ్చుచున్న
ది! లేకున్న నే నాగ్రా చేరుదెంచిన దెందులకు? ఆ దినంబున
గవాక్ష పథంబున వానిని మరలఁ జూడఁ దటస్థించు టేల? అట్టి
పతిని ప్రేమింపకపోతినేల? ఈ ప్రాసాదము ప్రవేశింపక పూర్వము
విషమును ద్రావి యేల యంతమొందనైతిని. తండ్రియు సోదరుఁ
డును వేయేల చక్రవర్తి సంబంధులందఱును నాకు విరోధముగ
నిట్టి కుట్రను బన్నుచుండి రేల? ఆహా! ఏమికుట్ర! ఏమి ఘోరము!

నా చిత్తమందున్న పిశాచముయొక్క గీటడంచివైచితిని! కాని
యిప్పట్టున మీరలందరొక్కటై దానికిఁ దోడ్పడుచున్నారు! సోద
రా! నే నోడిపోతిని!

అసఫ్—సోదరీ! నీ వేమనుచుంటివో నాకు బోధపడుటలేదు.

నూర్జహాను—బోధపడఁజాలదు!—కాని,!—కాని, మీ యందఱి
యభిమతం బిదియా? జనకుండును, నీవును, ఎల్లఱును దీనినే వాం
ఛించుచుంటిరా?

అసఫ్—ఎట్లు?

నూర్జహాను—నేను సామ్రాజ్ఞిని కావలెనని.

అసఫ్—అవును.

నూర్జహాను—జనకుని యుద్దేశ్యముకూడ నిదియేనా?

అసఫ్—జనకుని యుద్దేశ్యమేమో నే వ్యక్తీకరింపఁజాలను. కాని మే
మందఱము నీవు సామ్రాజ్ఞివి గావలయు ననియే యభిలషించు
చుంటిమి.

నూర్జహాను—మంచిది! మీ యభీష్టంబును దీర్చెదను! కాని!—జా
గ్రత్త! జాగ్రత్త!! పిమ్మట నేమి జరుగునో, దానికై నేను బాధ్యు
రాలను గాఁజాలను! బోనులో నున్న యాఁడుపులిని పురవీథియం
దు విడుచుచుంటివని యెఱుంగుము. ఇంతదనుక నేశక్తిచే భీకర
మగు తుపాను నాహృదయాభ్యంతరమున నడంచి యుంచితినో,
ఆశక్తిని మీరలందఱు నేఁడు నన్నంటొనరించుచున్నారు. నిరం
తరాయముగ నిప్పు డీతుపాను మొగల్సామ్రాజ్యముపైఁ బడి భీష
ణవిప్లవము నుద్భవింపఁజేయుగాక!

అసఫ్—ఏమి కావింపఁ దలఁచుచుంటివి?

నూర్జహాను—ఏమి కావింతునో యింకను సరిగఁ జెప్పఁజాలను. కాని,
యీ పిశాచముయొక్క శక్తిని నే నెఱుంగుదును—ఇఁక నీవు

పొమ్మ! పోయి, నేను దన్నుఁ బరిణయమాడ సంసిద్ధునై యుంటి నని చక్రవర్తి కెఱింగింపుము.

[అనఫ్ నిష్క్రమించును]

నూర్జహాను—అట్లైన సామ్రాజ్యమీమాతోఁ బ్రకాండ భూకంపంబు వఁ గంపించి పోవుగాక!

షష్ఠదృశ్యము

I have to put in a word of explanation for suffering this scene to find its place here. The corresponding Bengalee scene— succint though— is comic and colloquial. In the original scene it is depicted that some people of the King's Court speak exultingly of the Royal marriage and indulge in comic delineations of the beauty of the Royal bride. The material of the original scene is requisitioned in this scene. It is not quite unnatural for priests to feel hasty to proceed to a hymenial ceremony and to indulge in a conversation such as this. The reader may take objection that I took too much latitude to drag the parley beyond ordinary limits. These limits notwithstanding, the scene, not to speak of its comic excrescences, is but a partial depiction of the propensities—comic yet true—which hedge round our priest-hood. Deep thought bestowed on these propensities cannot be sansits use to a reformer and hence the occasion for the introduction of the scene.

The actors may or may not use this for their purpose.

ప్రాసాదబహిర్మందిరము—ప్రాతఃకాలము

బ్రాహ్మణులు కొందఱచట గుమిగూడుదురు

కేశవశాస్త్రి—సుబ్బావధానీ! ఏమిరా! మనవుణ్యం! యీవేళ ప్రొద్దున్నే లేచి, నువ్వు యెవరి ముగం చూచావురా!

సుబ్బావధాని—ఒక్క మొగమే యేమిటి? చాలా మొగాలు చూచాను! లేవగానే మొట్టమొదట నీ ముఖదర్శనమే అయింది! కాలు బద్దలై ప్రత్యక్ష ప్రతిఫలం కనపడింది! పోనీఅని మళ్ళీ పడకేశాను. లేచేటప్పటికి మీ ముత్తమతల్లి. అప్పుడే క్షౌరం చేయించుకుని ముదు

రుగుండా తయారైంది! చవటముండా అని ముగం వాచేటట్టు నాలుగుతిట్టి మళ్లీ మంచం మీదపడ్డాను! కళ్ళు మూయ్యడమే కాని నిద్దరపట్టి యేడ్వలేదు. అల్లాగే పడుకుని కేశవనామా లొక మాటు చదువుకొని మళ్ళీ లేచాను. "మ్యావు, మ్యావు" మంఘామార్జాల చక్రవర్తిగారు సమీపించారు! కాని కళ్ళు తెలియక, ఆవును చూద్దామని మెల్ల మెల్లగ దొడ్లోకిపోయాను! తఫేలున గేదె గొయ్యిలో పడ్డాను. నా మీంద గేదెదూడ, గేదెదూడ మీద నేను పడి చాలసేపు కొట్టుకున్నాము. పాలేరువాడు వచ్చి లేవదీశాడు. ఆ వేళరా అంటే, ఆవు బందెల దొడ్డిలో పడిందన్నాడు. తుదకు గేదెకుమారుని దర్శనం ప్రాప్తించింది! ఇదీ యీవేళ జరిగినపని!

రామసోమయాజులు—అఘోరించావులే! యెప్పుడూ వాకే యేడ్పు యేడ్చేవు!—యీ వేళైనా సంతోషంగా వుండు! పండగ! చక్రవర్తి వివాహం!

సుబ్బావధాని—అల్లా అయితే మనరొట్టె నేతిలో పడిందన్నమాటే! అయితే, పెళ్ళికూతురు బహుచక్కని పిల్లట! నిజమేనా?

రామసోమయాజులు—ఆ చక్కని పిల్ల పిల్లతల్లే!

వెంకంభొట్లు—ఒరే! సోమయాజీ! ఒక్క చక్రవర్తి పెళ్ళే అంఛా వేమిరా? చక్రవర్తి కొడుకైన ఖురముకున్నా, అనవుకూతురుకున్నా వివాహ మవుతుంది! దానిని మాత్రము మఱచిపోవటం యేమిటీ?

రామసోమయాజులు—పెళ్ళి పెళ్ళని మురవటమే కాని, మనకీ కార్యాలవల్ల బాగా ముట్టేటట్టు తోచదు!

కేశవశాస్త్రి—ఇదేమిరా! చెవలపెద్దమ్మా! ముందే అపశకునంమాట! చక్రవర్తికే పెళ్ళ్యితో వుంటే, బాగా ముటకపోవటం యెల్లా తటస్థింఛుంది?

సుబ్బావధాన్లు—ఆ వెధవకి పుట్టడం యెల్లా పుట్టుకుంది! 'ప్రాచీనావీతి!' చేయించడం తప్ప వాడికి మరేమీ చేతకాదు. బ్రాహ్మణ్యమంతా కలిసి నవశ్యంభోజన ఆశీర్వచన పనసలు చెప్పుతూ వుంటే, వీడు దానిలో "పిండప్రదానం కరిష్యే" యని వాగేవాడు! యిప్పటికి ఢెబ్బైయేళ్యాపడికడిచినా, పెండ్లిమంత్రం యేమో ఆబ్దీక మంత్రం యేమో వివక్షత తెలియదు!

రామసోమయాజులు—నీకు మహా తెలిసి యేడిసింది కాబోలు! చెప్పింది చెప్పక వాగుతుంటే నీ యిష్టం వచ్చినట్లు గార్ధభస్వాముల వారివలె వాగుతావు! దానికి తుదా మొదలూ లేదు!

సుబ్బావధాన్లు—ఓరి! చవలా! వూరుకో! నేను నీకంటె మొటుగే! అయిదుసేర్ల పిండప్రదానం కొట్టమంటే కొట్టగలవు. యిన్నేళ్ళు వచ్చి స్మార్తం యేమిటో చెప్పుకోవద్దూ!

రామసోమయాజులు—ఛీఛీ! నోరుముయ్యి! నేను యెనభై పన్నాలూ వొంటికాలిమీద నిలబడి యేకరపెట్టగలను! కావలుస్తేవిను!— "ఓం ఓం! హిరణ్యగర్భా! శుచమః పావకా! జాతవేదో మనపగామినీం! యాసాగుం వరుణో దేవా! తత్సవితుర్వాః ఆకాశాత్పతితం తోయం! చతుస్సాగరపర్యన్తం తత్ఫలం పురుష ఆప్నోతి, ఓమ్! సహస్రశీర్షం దేవం విశ్వాక్షం విశ్వశమ్భువమ్, పూహేబలైసకస్ఫారం, ముక్తావిద్రుమహేమనీల ధవళచ్ఛాయై, యిదం ద్యావాపృధివీ బ్రహ్మయజ్ఞం పితృతర్పణం గురుభ్యోన్నమః యజ్ఞోపవీతం పరమం పవిత్రమ్ ఆ యాతు వరదా దేవీ! మమ! మహేరణాయ చక్షసేహస్తావ వసిజ్య, యస్మిన్ దేవా, ఉపవీతీ! చండో విశ్వామిత్ర ఋషికా దక్షిణహస్తే. పురుష యేవేదగ్ం సర్వం య ద్భూతం యచ్చభవ్యం హ్రాం. హ్రీం, హ్రూం. హ్రైం. హ్రౌం ఓం రాం రీం ఛీం!!!

కేశవశాస్త్రి—చాలు చాలు! వూరుకో! నీ కలగాపులగం పసపసగానేవుంది! యికవేళ మించబెట్టరాదు! సంభావన వేళకు చేరుకోవాలి!

రామసోమయాజులు—అవునురా! ముందే వెళ్ళి కూర్చోవాలి! శాస్త్రం, వ్యాకరణం, తర్కం, నమకం, చమకం—అన్నీ, చదివేశామని చెప్పవలెను!—తర్వాత! పప్పుతో పోరాటం! అటుపిమ్మట! ధప్పళం! బూరెలు! పరమాన్నం! లడ్లుండ్ల వర్షం! ఒరే! సుబ్బావధానీ! నువ్వెన్ని బూరెలు తినగలవురా?

సుబ్బావధాని—నేనా! బాసిన పట్టువైచుకు కూర్చున్నానంటే, వొడ్డించేవాడు మనవాడైతే, బూరె వొక్కంటికి కర్ధసేరు నెయ్యిపడిందంటే,—వేయి నూటపదహార్లను వేయించుకోకుండా విస్తరిదగ్గరనుండి లేవను!

కేశవశాస్త్రి—బూరెలకేమిగాని నువ్వెన్ని ఝూరీల నెయ్యి త్రాగగలవు?

సుబ్బావధాని—లెఖ్ఖేమిటి? 'ఘృతం సమర్పయామి' అని ప్రారంభించి, అయిదుసేర్ల నెయ్యిని పప్పులో మిళాయించి, పిసికి పైన రెండు పురుషిళ్ళ ఘృతంచల్లి, నిమిషంలో విస్తరంతా నాకి, రెండోమాటు వడ్డన సమయానికి చెయ్యిపట్టి సిద్ధంగా వుంటాను! భోజనమైన తర్వాత వొకమాటు దొర్లి చలిమంట వేసుకుంటే, కడుపులో నెయ్యంతా కరిగి బూరెలు నాలుగు మూలలకు సర్దుకుంటాయి! మొన్న పనసంతర్పణలో యేం చేశామనుకున్నావు?

వెంకంభొట్లు—ఒరే కేశవశాస్త్రీ! అసపుగారి కూతురు కూడ నూ అందమైన పిల్లే నేమిటీ?

కేశవశాస్త్రి—అల్లాగనే విన్నాను! వింటమే!—చూచాను! అచ్చంగా మతాబాలావుంఘుంది!

సుబ్బావధాని—ఎల్లా ఉంఛుం దెల్లా ఉంఛుంది?

రామసోమయాజులు—ఎల్లాగో యెఱుఁగవా? అచ్చంగా దేవతాస్త్రీ వలె ఉంటుంది. దేవతాస్త్రీ యెల్లావుంటుందో యెఱుఁగుదువా?

సుబ్బావధాని—అదేయెఱక్క పోవాలి! పాపం మా పినతండ్రితోడు కోడలు అచ్చంగా అల్లాగే వుండేది!

కేశవశాస్త్రి—మీ పినతండ్రి తోడుకోడలెవర్రా?

వెంకంభొట్లు—ఎవరో యెఱుఁగవా? మీ బ్రహ్మన్నన్నయ్య భార్య! అంతేకాక మనసోమయాజి గాడి పెద్దిబొట్లు మేనమామ పెసిమిటికి స్వయానా పెత్తల్లి మనుమరాలి తోడుకోడలి భావమరిది అన్నకూతురు సుబ్బమ్మకు వదినగారు!

కేశవశాస్త్రి—ఓరి! గాడిదా మా బ్రహ్మన్న భార్య యిపుడు శిరోజములేని విధవముండ కాదట్రా?

సుబ్బావధాని—అల్లా అయితే ఆ పిల్ల దేవతాస్త్రీ వలె వుండదనుకుంటాను.

కేశవశాస్త్రి—అయితే సోమయాజీ అ దెల్లా వుంటుందో నువ్వే చెప్పి వెయ్యి!

రామసోమయాజి—దాని నేత్రములు రెండును పద్మముల వలెను, కర్ణములు శంకములవలెను, నాసికవంశివలెను, జడభుజంగము వలెను వుండును! యిపుడెల్లా వుంటుందో గ్రహించితివా?

వెంకంభొట్లు—ఏడిసినట్లే వుంది నీ తలకాయి వర్ణన! శాస్త్రుర్లూ! నే వర్ణించుతాను విను. దాని నయనములు గుడ్లగూబ నేత్రములను మించి వుండును! చెవులో, మన ఝూరీచెంబులను పోలివుంటాయి! ముక్కంటావా, నా పొడుముకాయతో సరిసమంగా వుంటుంది! యిక దాని తలను చూస్తే మా నేతిదాకను చూడక్కర్లేదు! రంగుమాత్రం బాగావుంటుంది!—పురం పెట్టిన మసిబొగ్గురంగు.

అచ్చంగా మేకవర్ణం!

సుబ్బావధాని—ఓరి చెవలమ్మలారా! మీ టీకాటిప్పణాలను కట్టి పెట్టండి! ఆ పిల్ల మీకెవరికీదక్కదు! దానిని వర్ణించుకుమురియటం యెందుకు? యిక్కడేవేళ మించపెట్టి సంభావన డబ్బులు నాలుఁగు పోఁగొట్టుకుని తర్వాత అఘోరిస్తారు! యింక పోదాం రండి (ముందుకు నడువఁ బోవుదు).

వెంకంభొట్లు—ఒరే. వుండండ్రా! అదిగో! మేజువాణి చేసేందుకుఁ కాఁబోలు బోగం అమ్మాయిలుఁ యిల్లా వస్తూవున్నారు!

[వేశ్యలు ప్రవేశించి బాపలకు నమస్కరింతురు.]

కేశవశాస్త్రి—సుపుత్రా ప్రాప్తిరస్తు!

రామసోమయాజులు—వివాహసిద్ధిరస్తు!!

వెంకంభొట్లు—గోమాయు ప్రాప్తిరస్తు!

సుబ్బావధాని—గార్ధభస్వరసిద్ధిరస్తు!!

కేశవశాస్త్రి—వారకాంతలారా! మీ కంఠం యెల్లా వుంటుందో వినాలని వుంది. ఒక మాటు పాడండి! పాడినతర్వాత గజ్జకట్టి ఆడండి! ఆడి పాడండి! పాడి ఆడండి! ఆడి పాడిండి! పాడి ఆడండి! ఆడి—

వేశ్యలు పాడుదురు.

గీతమాల.

నవ్యరత్నవిభూషితనాతిలీఁ,
కనకహీరాది సుందర కాంతు లెనఁగ
బ్రకృతి తోఁచుచు నున్నదో వడఁతులార
మధుర సంగీతలహరిని పృధివి మీఁద
వెల్లి విరియఁగఁ జేయుచు, నుల్లములను

రందు ప్రకృతి రమణిని నిండు వేడ్కఁ
గొల్వ, వేళంబ మోదంబు నిల్వ యెదను.

సప్తమదృశ్యము

చక్రవర్తి యంతఃపురము—సాయంకాలము.

అంతఃపుర పార్శ్వమున లయలా, శర్యారులు పచారి చేయుచుందురు.

శర్యారు—లయలా! నీ ముఖము వెలవెలఁ బోవుచు విషణ్ణమై యున్న దేల? నీ నేత్రములు గుంటలు పడి శుష్కించి యున్న వేల! నీస్వరము భగ్నమై, కంపిత మగుచున్న దేల? నిన్ను వేధించు నాధాట మేమి?

లయలా—నాయాధాట మెఱిఁగి మీ రేమి చేయఁగలరు?

శర్యారు—దానిం దీర్పఁ బ్రయత్నించెదను.

లయలా—అట్లు ప్రయత్నించుట మీరా?

శర్యారు—నా శక్తి యల్పంబనియు, సామ్రాట్టు నన్నెపుడును లక్ష్య పెట్టఁడనియు, రాజపరివార మెప్పుడు నా కవజ్ఞ నేయుచుండుననియు నెఱుంగుదును. అయినను, నేఁ బ్రేమించుచున్న దేవతనగు నీ విచారమునుఁ దీర్పఁజాలక పోనని తలఁచెద.

లయలా—రాకుమారా! సర్వజనావజ్ఞయే మీ శోక స్రోత్తవన్నుఁ దెచ్చుచున్నది!

శర్యార్—నీ భావ మేమో గ్రహింపఁజాలకున్నాను.

లయలా—గ్రహింపఁ జాలరు. గ్రహింప వృథాయత్నమునల్పకుఁడు.

శర్యార్—నీవుకూడ నన్నేవగించుచుంటివా!

లయలా—లేదు లేదు! మీ నిస్సహాయావస్థయందును, శారీరక మందును, మానసిక దౌర్బల్యమునందును, దైన్యస్వభావ... ను, నే నెంతయో సౌందర్యమును విలోకించుచున్నాను. ...యై ...శ్యామ ...ంచుకొను

శర్యార్—నాయందు సౌందర్య మేమియు లేదనియా నీ యభిప్రాయము?

లయలా—అట్లు తలపకుఁడు. మిమ్ముఁ బొగడినందున నాకెట్టి ప్రయోజనమును లేదు. స్తోత్ర వాక్యము లతిహేయములని నే నెపుడును దలఁచుచుందును. కాని నిజము చెప్పవలయునుగదా! నిక్కువముగ మీ రతిదీనులరు-నాకంటె నెక్కుడు దీనులరు!

శర్యార్—లయలా! నీవు దీనురాలవా? సామ్రాజ్ఞికిఁ బుత్రివై, సామ్రాట్టునకు—

లయలా—రాకుమారా! ఊరకుండుఁడు! సామ్రాట్టు పే రుచ్చరించు నోటితో నా నామము నుచ్చరించి నన్నుఁ గలుషితము గావింపకుఁడు. సామ్రాజ్ఞికిఁ గుమారినని దుఃఖపూర్వకముగ నొప్పుకొనవలయును. నిజము సెప్పకుండుట మంచిదికాదు కదా!

శర్యార్—లయలా! నీ వొక ప్రహేళికవలె గన్పట్టుచున్నావు.

లయలా—రాకుమారా! నా చరిత్రము మీ కింత జటిలమై తోచుచున్నదా!

(పరిచారిక ప్రవేశించును.)

పరిచారిక—(లయలానుద్దేశించి)—మిమ్ము బేగమ్ సాహేబు పిలుచుచున్నది.

లయలా—నన్నా?

పరిచారిక—అమ్మా! అవును.

లయలా—బేగమ్‌సాహేబా?

...రిక— అవు నామెయే.

...—ఎందులకు?

—ఎందులకో నాకుఁ దెలుపలేదు.

లయలా—మంచిది! వచ్చుచుంటినని చెప్పుము. పొమ్ము.

[పరిచారిక నిష్క్రమించును]

లయలా—మీరు నన్నుఁ బ్రేమించుచుంటిరని యెఱుంగుదును, కాని మీ రా ప్రేమ నణఁచివేసికొను టుత్తమము.

శర్యార్—నీవు నన్నుఁ బ్రేమించుటలేదా?

లయలా—ప్రేమింప కేమి? ప్రేమించుచునే యుంటిని. ఎవరి నైనఁ బ్రేమించిన, మిమ్మే! కాని మిమ్ముఁ బరిణయ మాడఁజాలను.

శర్యార్—నేఁ గావించిన యపరాధ మేమి!

లయలా—మీరు జహాంగీరు పుత్రులగుటే మీ యపరాధము!

శర్యార్—షాజహానుకూడ జహాంగీరు పుత్రుఁడే కదా?

లయలా—అవును!—అయిన?

శర్యార్—అతనిని నీ మేనమామ కూతురు ఖాదిజా పరిణయమాడెను కదా?

లయలా—ఖాదిజా అసఫ్ తనయ—శర్ఖాను తనయ కాదు!—నా యార్తియందు—నా హృదయారాటమునందు—నా నిరాశా దూషిత ప్రభంజనమందు బ్రవేశించి మీ రేల కష్టములపాలు గాఁ గోరెదరు?

శర్యార్—అట్లగుచో నీవింకొకరిని పరిణయమాడుదువా?

లయలా—ఆడను. ఆవిషయమున మీరు నిశ్చింతతో నుండుఁడు.

శర్యార్—అట్లైన నీవసలే వివాహమాడవా?

లయలా—వివాహమాడను.

శర్యార్—నీవీ విశ్వజగత్తును విలోకింపుము! అనువర్ణసంధ్యను వీక్షింపుము! అది నీలాకాశ వక్షోంతరమున నెట్లు సుషుప్తిమగ్నయై యున్నదో తిలకింపుము! చూడు మీ మందపవనము శ్యామలాంగియైన వసుంధరారమణి నెట్లాలింగన మాచరించుకొను

చున్నదో!—మత్తద్విరేఫావళులు లతానతీ సుందర సుమాననములఁ జుంబించి మకరందాధరామృతపానం బొనరించి మైమఱచి సుఖనిద్రయం దెట్లు తేలియున్నవో విలోకింపుము—ప్రేయసీ! ఇట్టి విశ్వంబున నొంటరిగ నుండ నెవరు సాహసింతురు?

లయలా—అట్లైన నేనీ విశ్వంబునకు వెలుపలనుంటినని తలంపుఁడు. నా యారాటము—[ఆకస్మికముగ లయలా దక్షిణ కరతలమునందు వామకరంబిడి దానిని బెనవైచుచు కరుణాస్వరమున]—కుమారా! ఇఁక మీరు పొండు. ఈవిషయములన్నియు మీకెఱింగింప నాకు సమయములేదు—తెలుపఁగల స్థితియందు లేను?

శర్యార్—నీదుఃఖమేమో నాకుఁ దెలుపవా?

లయలా—తెలుపఁజాల. తెలిపినను మీకది బోధపడదు.—మీ రింకఁ బొండు.

[శర్యార్ నిష్క్రమించును.]

లయలా—శర్యారూ! నీవు నాశోకంబు నెట్లు గ్రహింపఁ గలుగుదువు! నీవు కాదు. పృథివియం దెవరైనను దానిని గ్రహింపఁజాలుదురా! ఏ తరుణిని నా జనకుఁడు ప్రేమపురస్సరముగఁ బూజించుచుండువాఁడని చెప్పనగునో, ఆమెయే నేఁడొక సామ్రాజ్యార్థమొక భూఖండంబుకొఱకు, నిజ భర్తను జంపెనని యింతైన రోషములేక, లజ్జాకరమని తలంపక, యొక దురాత్ముని,—ఒక హంతకుని,—ఒక రాక్షసుని దన పతిగాఁ జేకొనెను! [వచించుచుండ స్వరమాకస్మికముగ రుద్ధమై పోవును. కొంతవడి మాటాడకయుండి, నిట్టూర్పు నిగుడించి] నా జనని నేఁడు నాకుఁ బరాయిదియై పోయినది. నా హృదయపీఠమునుండి, నా స్వర్ణదేవతా ప్రతిమను దొంగ లూడఁబెఱికికొనిపోయినారు. నా సర్వస్వము హరించినారు. ఇప్పటున నీరవనై, నిస్తబ్ధనై నిట్టూర్పులు నిగుడ్చుచు, నాదుర్ద

శను విలోకించుచుంటిని! కంటఁ బడిలేదు. నోట మాటలేదు. స్తంభితనై నిలువం బడిపోతిని!! ఏమియు జేయ నేరనైతిని! మాతను రక్షింపఁగోనఁ జాలకపోతిని!! కాచుకొన నేరనైతిని!!!—అయ్యో! కాచుకొనఁ జాలకపోతిని!! హా! జననీ! జననీ!! తండ్రీ! తండ్రీ!! అయ్యలా! నిర్భాగ్యురాలా! అయ్యలా! అయ్యో! కర్మము! పాపము!! హా! విధీ! హా! హా!! హా!!! హా!!!!

[చివాలున నేలఁ గూలును. తెర పడును]

అష్టమ దృశ్యము

నూర్జహాను యలంకృత ప్రాసాదమందిరము—రాత్రికాలము

విలువగల యలంకారములఁ దాల్చి నూర్జహాను మందిరమం దేకతంబ పచారి చేయుచుండును.

నూర్జహాన—తుదకు భారత సామ్రాజ్ఞి నైతిని! కాని, యీ పదవి నాకు గౌరవదాయకమా లేక లజ్జాకరమా? ఇది జయమా, లేక పరాజయమా? విజయ మెట్లగును!—పరాభవమే! పిశాచముతో నింతదనుకరణము సల్పితిని కాని, పరాజితనై పోతిని!—దాసం జేసి నానర్వస్వము గోల్పోతిని! కాని,—వెఱపేల? సామ్రాజ్ఞి నగుటచే నంతరాయములన్నియు నా మార్గమునుండి తొలఁగిపోవా! అంతరాత్మ నడంచివైచితిని! వివేకంబును వీడితిని, ఇక ద్వంద్వసంకోచములెల్ల నా యెడ నడఁగి యుండును! రాజ్య మేలుటయే నా కర్తవ్యము! నా పైశాచిక బల మెట్టిదో చూపెదఁగాక! (ముందునకు జూచి) సార్వభౌముఁ డీయెడకే వచ్చుచున్నాడు!

[జహాంగీరు ప్రవేశించును—నూర్జహాను లేచి యభివాదనమాచరించును]

జహాంగీర—సుందరీ! నీవు సామ్రాజ్ఞివౌటకే జన్మించితివి! నీ వభివా

దన మొనరించు తెఱఁగు కూడ సామ్రాజ్ఞికి సరియైనరీతినున్నది.

నూర్జ—సామ్రాజ్ఞినగుటకై పుట్టి సమ్రాజ్ఞినే నైతిని! పృథివియందు గొందఱు ప్రయత్నంబున ఘనులగుదురు. మఱికొందఱ ప్రయత్నంబుగనే మహాపురుషు లగుదురు. [Some are born great; Some are made great;— Shakespear]

జహాం—నీ వనినది నిక్కువమే. ఎట్టివారిని గొప్పచేయవలెనో, జగం బెఱుంగక పోలేదు. రత్నంబునే లోకు లన్వేషించికొని తెచ్చి శిరోభూషణముగ నుంచుకొనుటఁ జూచుచుందుము కదా!

నూర—ఏ శిరముపై నా భూషణముండునో, ఆ శిరము దాని క్రింది మూపున కత్యంత భారంబై యుండును!

జహాం—ప్రాఁబోడీ!—అది జరిగిపోయెను!

నూర్జ—జరిగిపోయెనా?—అవునది నిక్కమే! దానివంటి సత్యవిషయ మిహలోకమున మఱొకటి లేదు! పోనిం డావిషయ మెందులకు?—ప్రభూ! నేను మి మ్మొక విషయ మడుగవచ్చునా?

జహాం—తన్వీ! దేనినిగాని నీ హృదయేశ్వరు నడుగుట కింత సంకోచింపవలయునా?

నూర్జ—ఖుస్రును కారాగారమునుండి విడిచిపెట్టితిరా?

జహాం—ప్రేయసీ! విడిచిపెట్టితిని.

నూర్జ—రీవారాజ్ఞి ప్రియసఖి మిమ్మట్లొనరింప విశేషంబుగ ననురోధించెనని తలంచెదను.

జహాం—అవును—కాదు—కాని, ఆమె నోరు తెఱచి యేమియుఁ బలుకలేదు. ఆమె చిత్తనిషేధమును బాటింపక, కన్నీరు కాల్వలై నేలఁ బ్రవహించుట జూచితిని! అంతర్నిరుద్ధ బాష్పంబువంటి దీర్ఘనిశ్వాస మొకటి వెల్వడి ఆకాంతకాయమును, గంపింపజేయుట విలోకించితిని! దైన్యపురస్సరమగు నవ్యక్త ప్రార్థన మొకటి

యామె ముఖమునుండి మానవాతీత భాషామూలమున వ్యక్తమై నట్లు తోఁచెను. దానం జేసి నాకఠినచిత్తము కరగిపోయినది— సుందరీ! అతఁడు నా నందనుఁడు కాఁడా?

నూర్జ—నిక్కువమే. కాని (మందహాస మొనరించి) దేవరవారు సిపుల్లాకుఁ బ్రాణదండనము విధించినపుడు న్యాయ విచారణము నొకింతక యధికముగఁ గావించితిరేల?

జిహాం—అతఁడు నీ సోదరీ పుత్త్రుఁడు. నీ పుత్త్రుఁడు కాఁడు.

నూర్జ—అయిన నతఁడు నాపోష్యపుత్రుఁడు కాఁడా?

జిహాం—పెంపుడు కొడుకునకును, గడుపునఁ గన్న కొడుకునకును భేదంబులేదా? ప్రియసీ! పుత్రుఁడన నెట్టివాఁడో నీ వెఱుంగవని తలఁచెద.

నూర్జ—ఎఱుఁగను. అట్లెఱుఁగుటకు నాకెట్టి తరుణమును చిక్క లేదు.

జిహా—ఖుస్రు నానందనుఁడు.

నూర్జ—అంతియగాక యతఁడు రీవాయొక్క గారాబుకొడుకు!

జిహాం—రీవాయెడల నీకెంతయో యీసు గలదని తలఁచెద.

నూర్జ—అట్లుండుట సహజము కాదు.

జిహాం—అట్లని నేభావింపలేదు.

నూర్జ—ఏల?

జిహాం—దగ్గరనుండువారు మాత్ర మీసుచే బీడితులగుచుండు టెఱుంగుదును. కాని దూరమందుండు వారలుకూడ నీర్ష్యచే బాధితుల గుదురని యెఱుంగను. రీవాయు నీవును వేరువేరు చోట్ల వసించుచుంటిరి. రీవామూర్ధ్వస్థిత నక్షత్రమువలె భాసురంబై స్థిరంబై నిష్కళంకంబై యున్నది. నీవామెకుఁ గ్రిందుగా బూర్ణసుధాంశుని వలె సమీప మందుండుటచే మిగుల సుందరంబుగఁ గన్పట్టుచున్నావు.

పరిచారిక (ప్రవేశించి)—“ప్రభూ! సామ్రాజ్ఞి మీదర్శనము కొఱకై వేచి యున్నది.

జిహాం—ఆమెపూజ ముగిసెనా?

పరిచారిక—ముగిసెను మహాప్రభూ!

జిహాం—మంచిది నీవరుగుము. నేనిపుడే వచ్చెదను.

[పరిచారిక నిష్క్రమించును.

జిహాం—కాంతా! నేనిప్పుడే వచ్చెదను.

[జిహాంగీరు నిష్క్రమించును.]

నూర్జ—రీవానక్షత్రమై యుండ నేఁబూర్ణచంద్రబింబమునా? ఇంతభేద మని యెఱుఁగను! సరే! ఈచంద్ర తేజమున ఆనక్షత్ర కాంతి తెల్లనైపోవునో లేదో చూచెదఁగాక! నూర్జహాను దేవి కాదు. రాజ్యమేల దొరకొనినపుడామె రాజ్యమునే యేలును! ఆమె యొరుల ప్రతిద్వంద్వతను సహింపఁజాలదు.

లయలా—(మెల్లగ ప్రవేశించి) నీవు నన్నుఁ బిలచితివా?

నూర్జ—అవును పిలచితిని.

లయలా—ఎందులకు!

నూర్జ—అవసరమున్నది. బిడ్డా! అవసరము లేనిదే నీవు నాకడకు రాకూడదా?

లయలా—రాఁ కూడదనియే నాతలంపు.

నూర్జ—(కాతర భావమునఁ దనయను విలోకించి)—బిడ్డా! అట్లనెద వేల?

లయలా—(స్థిరశుష్క స్వరమున)—నీకును నాకు నిఁక నెట్టి సంబంధమున్నది?

నూర్జహాను— నేను నీమాతను కానా?

లయలా—మాతవా! అట్లని యొరులు సెప్పుచుండ వింటిని.

నూర్జ—లయిలా! అంతదూరము పోతివా?

లయిలా—అవును. కాని నేనేమియు బాగుగ గ్రహింపఁజాలకుంటిని. ఒక్క భూఖండంబు కొఱకై నాజనని తన్నుఁదానమ్మకొనసాహసించునని విశ్వసింపను. నా మాత మహోత్కృష్టక యనియు, ఆమె మరణించిన కతన నా జనకుఁడు నిన్నుఁ బరిణయమాడెననియు, సవతితల్లివగు నిన్ను 'జననీ!' యనిపిల్వ నాకు నీవేనేర్పితివనియు, నేనిపుడు తలఁచు చుంటిని.

నూర్జ—లయిలా! నిర్భాగ్యురాలగు నీతరుణియే నిక్కముగ నీ జనని.

లయిలా—నిర్భాగ్యురాలవా? మానధనము నొరునకు ధారవోసిన సుదతి నిర్భాగ్యురా లెట్లగును!—నీవు సౌభాగ్యము నభిలషించి సౌభాగ్యవతి వైతివి! కాని యిట్టిసౌభాగ్యవతి తనయనని యనిపించుకొనుట నాదౌర్భాగ్యము! ఈ దౌర్భాగ్యము నన్నామరణము దుఃఖింపఁజేయును! ఆహా! యేమి యీహృత్తాపము!—నూర్జహాను! పసిపాపనై యున్నతఱి, యపవిత్రను నాగొంతుకం బడనైచి నన్నేలఁ జంపివైచితివి కావు? అట్లగునో నాకు నీయపవాదమును వినవలసిన గతిబట్టకుండును గదా! ఇపుడైన బుణ్యాత్ము లెవ్వరైన నాచరణంబులఁ బట్టి శతధావ్రయ్యలగు నంతదనుక శిలాఖండముపై నన్ను నలగఁ గొట్టివైచిన మిగుల భాగ్యవతి ననితలంచెద!—ఆహాహా! ఏమి యవమానము! ఏమి జీవనము! ఛీఛీ! యెందులకీ బ్రదుకు! కాంతా! యిది నాకసహ్యమై యున్నది. ఇఁక నే బ్రదుకఁజాలను! ఆత్మహత్యఁ గావించు కొందును!—

నూర్జ—(విరక్తస్వరమున)—నీ కసహ్యమై యున్న దేమి?

లయిలా—నాకు జన్మం బొసఁగిన యువతి సామ్రాజ్యలోభమున స్వభర్తృహంతకునే పరిణయమాడెనను చింతయే నా కసహ్యమైయున్నది! ఈ బీభత్సవ్యభిచారమును నేను విలోకింపఁజాలను! ఈభీష

ణదృశ్యమును వీక్షింపనేరను! అహాంతకుఁ డున్మత్తునికరణి నీ వెను వెంటఁ దిరుగుచు, మోహాంధుఁడై నీ కోమలకరమును ముద్దిడి, నీచుబుకంబును స్పృశించి, 'ప్రేయసీ' యని నిన్నుఁ బిలుచునపుడు, నా సర్వాంగకము లందును వేయి తేళ్ళుకుట్టినట్లు మహాజ్వాలయొకటి మండిపోవును.—ఆహా! యేమి జ్వాల! యేమి వేదన!—అదొక నాటిది కాదు! ఒక్క నెలది కాదు!—నిత్యము నిలుచునది! నిత్యనూతనావిచారమును, ఘోరతరాత్యాచారమును, భయానకవ్యభిచారమును,—నిరంతర మొక ఘోరపిశాచి కిల్బిషకర్మశాలయందు సిద్ధముచేయు చుండుటఁ గాంచుచుంటిని! ఆహా! ఘోరము! ఘోరము!

నూర్జ—లయిలా! ఇట్లు నిత్యము నేను నీ గద్దింపు మాటల విని సహింపఁజాలను. నీ రక్తవర్ణనేత్రములు నాకెంతయో మనస్సంకటముఁ గలుగఁజేయుచున్నవి!

లయిలా—అట్లైన నేమిసేతువు! నన్ను హత్యఁగావించి వైతువా? అం దాశ్చర్య మేమున్నది? పతిహంతకుఁ బరిణయమాడఁగలయాడుది తన కూతును జంపివేయఁజాలదా.! (సానుకంపస్వరమున) హా హతభాగినీ! నీపైఁ గోపపడను! అపుడపుడు నీ కొఱకై నే నెంతయో యంగలార్చు చుందును! ఎవ్వని యర్ధాంగివై యుండి, యిప్పు డెవ్వని జాయవైతివి? ఆశర్ఘానెక్కడ! ఈ జహాంగీరెక్కడ! అనంతగంభీర నీలాంబుధి యెచట? దుర్గంధమయక్షుద్ర పంకిలజలాశయమెచట! హర్యక్షమెచట!—అడవి నక్క యెచట! ఆ దేవతాసింహాసనమున స్వతంత్రించి కాముకు నొకని నాసీనుఁ గావించుట కీవు లజ్జనొందలేదా?—ఒకించుకైనఁ జింతింపలేదా?—ఆసరళో దారపూజ్య పవిత్రోజ్జ్వల మహిమామయ చరిత్రమును మఱచి, నేఁడొక నీచ, హేయ, కలుష, పంకిల పాపోపాసన మొనరించు చుంటివేల? రమణుల కత్యంతావశ్యకంబులై, వారల నెపుడునుబవి

ప్రవర్తులఁ గావించు ప్రణయ కరుణాకృతజ్ఞతాపుణ్యాంశములనన్నిఁటిని విసర్జించినదైతివి, పిశాచపాశబద్ధవై, నిన్ను నీవు విక్రయమొనరించు కొంటివేల?

నూర్జ—బాలికా! యింక నీవూరకుండుము.

లయిలా—ఊరకుండుటేల? నేటికి నీవు భారతసామ్రాజ్ఞివైతివని నీ భ్రుకుటివిలోకన మాత్రాన భయపడి యెల్లరు గంపించి పోవలెనని తలఁచుచుంటివి కాఁబోలు!—అట్లని స్వప్నమందైనఁ దలంపకుము! నీవు జిహాంగీరుపత్నివగుదువో, లయిలా శర్ఖానుపుత్రి, యని తెలిసికొనుము!—

నూర్జ—(ఉచ్చైస్స్వరమున)—లయిలా!—

లయిలా—(అట్లే యుచ్చైస్స్వరమున)—నూర్జహానూ!—(కోపించిన యాడుపులులవలె నిరువురొకరికొకరెదురుగా నిలువఁబడి జ్వాలామయదృష్టులఁ బఱపుకొనుచుండ జిహాంగీరు మందిరమునఁ బ్రవేశించును.

జిహాం—ఇదేమి!—లయిలా! ఇట్లు నిలువంబడితి వేల?—ప్రేయసీ! యేమిట్లుంటివి?

[ఇరువురు—నిస్తబ్ధులై యుందురు. నూర్జహాను వెక్కి వెక్కి యేడ్వ దొడంగును.]

లయిలా—ఏడ్వుము; చిరంజీవివై యేడ్చుచుండుము. అవిలాపంబువలననైన నీ కలంక మొకించుక కడుగఁబడునేమో చూచెదను. నీవు తప్పుపడదానవు కావని యెఱుంగుదును! చిత్రాంగివోలెం జేసియే యీతఁడిట్లున్మత్తుఁడగుచుండెను. నిన్నీకలుషపథంబున కీడ్చివైచితో నేనెఱుంగఁజాలకుంటిని! నీ స్వర్ణరాజ్యమునుండి నిన్నీడ్చి [జిహాంగీరును జూపి] యీ యుష్ట్రకుండమున నెవరు పడవైచిరో గ్రహింపనేరకుంటిని!

జిహాం—లయిలా! నీవు నూర్జహాను పుత్రివైనను, నీయౌద్ధత్యమునకుఁ దగుదండనముఁ బడయుదువని యెఱుంగుము!

లయిలా—అటులనా!—జిహాంగీరూ! నీవు నూర్జహానునకుఁ బతివైనను, నీయౌద్ధత్యమునకుఁదగు దండనముఁ బడయుదువని తెలిసికొనుము!!

జిహాం—నీకు పొగ రెక్కుడైనట్లగపడుచున్నది! ఈ మాటీవు శిక్షింపఁబడుట నిక్కము.

లయిలా—నరాధమా! శర్ఖాను కుమారిని దండింపఁగల దండిమగం డెవఁడును బుట్టియుండలేదు. ఇఁకఁ బుట్టఁబోడు! కండకావరమునేఁ గొట్టుకొను త్రాగుబోతు లయిలా నేమిచేయఁగలఁడు?

జిహాం—నా ప్రేయసి ముఖముజూచి నేను సహింప వలసివచ్చుచున్నది! ఇఁకనా సహనము నిలువఁజాలదు. ముహూర్తమందే నీ కావరమంతయు నణఁచఁగలనని తెలిసికొనుము.

లయిలా—అరే! జిహాంగీరూ! నిర్విక్రమ పరాక్రముఁడగు శర్ఖాను సహితము నీబెడిదంపు పలుకులను జడియుదికాదు—స్వేచ్ఛాచారీ! దొంగా! ఇట్టి నీతితోడనే నీ వొక సామ్రాజ్యమును బాలింపఁదొరకొంటివా? జిహాంగీరూ! ఇపుడు నీవు భయభీతుఁడవై శర్ఖాను కూతుని సమ్ముఖమున నెట్లు నిలువఁబడ గలిగితివో యని తలంచి మిగుల నచ్చెరువొందుచుంటిని!—కాని,—హంతకా! ఇపుడైన భయపడకుండ నా ముఖము చూడుము!—నీ సాహసమెట్టిదో చూచెదను!—చూడుము!—శర్ఖాను పుత్రినను విషయమును మఱువకు యేదీ! చూడుము! చూడుము! నీ సాహసమెంతో, నీ స్పర్ధ యెంతో నేఁ జూడఁ జూచెదను!

జిహాం—నూర్జహానూ! ఈ వ్యాఘ్రిని నీవు జయింపఁజాలకున్న, శపథపూర్వకముగ నల్లానామమున నేనే—

లయిలా—నీ వేసను బాలింతువా? జిహాంగీరూ! అట్లనే కానిమ్ము!

నీపాదంబులఁ బట్టుకొనియెదను! నన్ను హత్యగావింపుము—నా కన్నతండ్రి నెట్లు నీ కసువునఁ బెట్టుకొంటివో నన్నుఁగూడ నట్లే నీపొట్టం బెట్టుకొనుము. దయాపురస్సరముగ నీవట్లొనరించిన శేష నిశ్వాసంబుతో నీపైనభిశాపంబును విడచి మరణింపఁ గలనను సాంత్వనము నాకు నీకూరును!

జిహాం—మంచిది! నీవిఁక సిద్ధముగ నుండుము. సేవకా!

నూర్జ—ప్రభూ! యీమా ఱీబాలికను మన్నింపుఁడు. ఈ దోష మంతయు నాయదియే! నేనే యీమెను ప్రథమమున నుత్తేజిత నొనరించితిని.

జిహాం—నూర్జహానూ! ఇఁక నేనహింపఁజాలను. మనుష్య సహనమునకు హద్దుగలదు. ఈ బాలిక నిపుడే తునమట్టించెదను—జావారికా!

నూర్జ—[మోకరించి]—ప్రభూ! నా పుత్రుని (her adopted son Sephulla) యంత మొనరించితిరి! నాయుధా సర్వస్వంబగు నీ బాలికనుకూడ నంత మొనరింపకుఁడు. ఈపర్యాయ మీమెను క్షమింపుఁడు.

జిహాం—(ఒకించుక చింతించి)—మంచిది! ఈ మాఱు నీతనయను మన్నించితిని. కాని కాంతా! యిదే కడపటి పర్యాయమునుమా! (లయులాపైఁ దీక్ష్ణదృక్కులఁ బఱపి) ఇదే తుదిమాఱునుమీ! తెలిసినదా? ఇంతటినుండియైన నీవు భయభక్తులతో మెలఁగుము.

[ఇట్లని అతఁడు నిష్క్రమించును]

లయులా—(దైన్యముతోఁ జక్రవర్తిని విలోకించుచు నిలువంబడి అతఁడు వెడలిపోగనే నూరజహాను వైపునకు దిరిగి)—"తల్లీ!

నూర్జ—ఏమి బాలికా?

లయులా—ఒక కార్యమొనరించెదవా?

నూర్జ—ఏమి కార్యము?

లయులా—పరమభామాణముల నీ నెట్లు వర్ణింపఁ జేసినను నీవు కావించిన ఘోరాఘము పుణ్యము కాఁజాలదు—ఒకించుక ప్రాయశ్చిత్తముఁ గావింపుము.

నూర్జ—ఏమి ప్రాయశ్చిత్తము?

లయులా—నీవే గ్రహింపఁగలవు! స్వర్గరాజ్యమునుండి పతితవై నీ విపుడు నరక కూపమందుఁ బొరలాడుచుంటివి! నీ కృత్రిమకుత్సితములు నీ చిత్తమును వేధించుచునే యున్నవి! అంతరాత్మనడంచి వైచుట నీ తరము కాదు!

A few passages from English literature, may be quoted with advantage:—

Milton makes Satan say. "Which way I move is hell, myself am hell."

St. Paul says, the Gentiles have the law of God "written in their hearts; their conscience also bearing witness, and their thoughts the mean while accusing or else excusing one another."—Rom. ii. 15.

He that hides a dark soul and foul thoughts Benighted walks under the mid-day sun; Himself is his own dungeon.—
Milton. (Comus.,

Better be with the dead.
Than in the torture of the mind to lie.
In restless ecstasy.
Oh, full of scorpions is my mind, dear wife!
Shakaspear (Macbeth))

He started like a guilty thing.—
Shakespear (Hamlet).

The thief doth fear each bush an officer.
A guilty conscience who can bear.
Shakespere.

O coward conscience, how dost thow afflict me!
Cold fearful drops stand on my trembling flesh.
What do I fear?—myself ?— Shaks. (Rich. III.)

Oh it is monstrous! monstrous!!
Methouht the billows spoke and told me of it;
The winds did sing it to me; and the thunder,
That deep and dreadful organ—pipe, pronounced.
The name of Prosper.— Shakespeare. (Tempest)

The following quotations from classical authors convey similar ideas:—

Nihil tam miseros facit, quam impietas et scelus.— Cicero.
Maxima peccantium paena est, peccavisse.— Seneca.
Nil conscire sibi, nulla pallescere culpa.— Horace.

In some of these quotations I took the help of Brewer.

కాని, నీ వింకను,—పూర్తిగఁ బిశాచివై రాజపరివారము నొక్కమాఱుగ నరకకూపమందుఁ బడఁద్రోయుము! భుజంగినివలె సామ్రాట్ పరివారమును చుట్టివైచి, నీ విషంబుచే దానిని శిథిలమొనరించి, ధ్వంసంబు గావింపుము. బాధ్యతలేని పుత్రినయ్యు, ఈ విషయమున నీకు నేను బాధ్యనౌదును!—నీవేమి వచించిన, నది కావించెదను!

నూర్జహాను:—(ముఖ ముజ్జ్వలమై పోవుచుండ తనయ కరంబుఁబట్టుకొని)—"కుమారీ! నేఁ జెప్పు నట్లాచరింతువా?

లయిలా—ఆచరింతును. మాతా! నేను బుద్ధిహీనను! నీవు నీ పైశాచికబుద్ధిలోఁ గొంత నా కొసంగుము. నేనునా యావచ్ఛక్తిని నీకు ధారవోసెదను. ఇద్దరము కలసి, యొక భీషణఝంఝానిల ముద్భవింపఁజేయుదము! నీవును నేనును నేఁడు మాతాపుత్రికలము గాము! తోడఁబుట్టి, యొకేవిధమున లక్ష్యముంచి, యొకే గతిని, నడచి, యొకే పరిణామమును వాంఛించి, కృతనిశ్చయులమైన యిరువురు ఢాకినులము!

శ్రీ

నూర్జహాన్

తృతీయాంకము

ప్రథమదృశ్యము

అంతఃపురమందలి యుద్యానవనము—వెన్నెలరాత్రి

(ఆ ప్రమోదోద్యానమున విహరించుచు, ఖాదిజా పాడుచుండును:-

గీతమాల

అంబుజారిని బోలు ముఖంబుతోడ
చంద్రికను బోలు మందహాసంబుతోడ
రమ్య కలకంఠకంఠ స్వరమ్ముతోడ
కలువలను బోలు నిడువాలు కనులతోడ
మెఱుపుఁదీవను బోలు నెమ్మేనితోడ
నా మదికి హాయి గొల్పు నందాల తునుక
నా విభుని, నాదు జీవితానందమూర్తి
నా మనోనాథు, నా మధుప్రేమ నిధిని
నా హృదయపీఠమున మహోత్సాహ మొప్ప.
నిలిపికొని సర్వమర్పించి కొలుతు నెపుడు
హృదయ నాథుని సేవయే ముదితకెపుడు
జీవిత ఫలంబు స్వర్గసౌఖ్యావహంబు.

[ఖాదిజా పాడుచుండగా షాజహాను ప్రవేశించును. ఆతని నామె చూడక తన్మయతలో గాన మొనరించుచుండును. షాజహాను వినుచు మైమఱచియుండును. ఖాదిజా కొంతసేపటికి వెనుదిరిగి చూచి షాజహానును గౌఁగిలించుకొనును.]

ప్రాణేశ్వరా!"

షాజహాను—ప్రాణేశ్వరుఁడనో కానో యెఱుఁగను; కాని, నిక్కువముగ షాజహాను నని యెఱుఁగుదును.

ఖాదిజా—నే నింతవఱకు మీ కొఱకై ప్రతీక్షించి యుంటిని.

షాజహాను—అది నాపరమసౌభాగ్యము—కాని, నిన్నొక ప్రశ్న వేయఁదలఁచుచుంటిని. మోహనాంగీ! నీ విపుడు పాడిన గాథ నెవరిని గూర్చి పాడితివి?

ఖాదిజా—ప్రియతమా! అదే యెఱుంగరా? [ఇట్లని యామె షాజహాను కరములఁ బట్టుకొనును]

షాజహాను—చెప్పక నీ వెప్పుడిట్లే నన్ను బాధించుచుందువు.

ఖాదిజా—హృదయేశ్వరా! ఆ గానమును మిమ్ముద్దేశించియే పాడుచుంటిని.

షాజహాను—అట్లైన, నిది భావింపవలసిన విషయమే!

ఖాదిజా—ఏల?

షాజహాను—నా ముఖము నెన్నియో మాఱు లద్దమునఁ జూచుకొంటిని. కాని, యదెన్నఁడుం బుజారి వలె నాకుఁ జూపట్టలేదు. నీ యుపమ సరియైనది కాదు!

ఖాదిజా—వల్లభా! మీ ముఖమండలమునఁ గానఁబడు సౌందర్యము నీరేజమందుఁ గాని, నీరేజారియందుఁ గాని కానరాదు! ఏలనన, మీ యాననంబున నొక మహిమమయాంతర్జగతిని నేను జూచుచుంటిని. ప్రతిభా భూతదయలు, మీ నయనాలోకమం దాలో

కించుచున్నాను. సాహసాత్మ మర్యాదలు మీ విశాల ఫాలతలమున విరాజిల్లుచున్నవి. ప్రణయ యశస్సులు మీ పెదవులందు వికసించుచున్నవి. మీ హృదయమంతయు మీ యాననమునఁ బ్రతిబింబిత మాయెను.

He that hath light within his own clear breast enjoys bright day; Milton.

ప్రాణేశ్వరా! భక్తుఁడగు హిందువుఁడు ప్రతిమాభ్యంతరమునఁ దన వేలుపును బొందునట్లు మీ యభ్యంతరమున నేను మిమ్ము బొందఁగలిగితిని! [This idea savours of Panentheism. Rabindranath sings "సీమార్ మాఝె అసీమ్‌తుమీ; బజావ్ అపన్; అమార్ మాఝె తుమార్ ప్రకాశ్ తాయి కొతో మధుర్" The unlimited Being is realised by the devotee, the limited being in whom in fact He resides and sheds the flood of His divine music!]

షాజహాను—అట్లైన నీ యుద్ధారము నిశ్చితము!—జలదవేణీ! నీ జనకుఁడైన యసపును, నూతనముగ సామ్రాజ్ఞియైన నూర్జహానును తోడఁబుట్టిన వారలే కదా?

ఖాదిజా—నాథా! అవును.

షాజ—అట్టి యసపు నూర్జహానులకు నీవును లయిలాయును గూరిమి తనయలు గారా!

ఖాదిజా—అవును.

షాజ—ఇది యోచింపవలసిన విషయమే!

ఖాదిజా—ఇందు యోచించుట కేమున్నది?

షాజ—ప్రేయసీ! యిట్లున్నఁజైన జరుగునా?

ఖాదిజా—ఎట్లు?

షాజ—తోడఁబుట్టినవారి తనయులయ్యు, మీ యిరువురకింత వ్యత్యాసముండనేల? నీవభాగినివై యుండ, నూర్జహాను కూతురు రెండవ

సికిందర్ షా యై యున్నది. కాని జ్ఞానవంతురాలైన లయలా, యర్భకుఁడైన శర్యారు నేల పరిణయ మాడెనో తోఁపకున్నది!

ఖాదిజా—అతఁ డామెను ప్రేమించెను కదా!

షాజ—అది నిక్కువమే. ఆమె యా ప్రేమకుఁ బాత్రురాలు కాదని తలచెద—కాని, యర్భకుఁడైన శర్యారామెతో నెట్లు వేగఁ గలఁడో యెఱుంగను.

ఖాదిజా—ఏల?

షాజ—వారి కుభయుల కీడు తగదు లయలాకును, నాకును, శర్యారుకును, నీకును పాణిగ్రహణమైనఁ గడు యోగ్యముగ నుండెడిది!

ఖాదిజా—ఏ మేమి?

షాజ—లయలా నా యర్ధాంగియైన నేను మిగుల నానందించెడివాడను. నీ వా యర్భకునకు భార్యవైన మీ దాంపత్యము కడు యుక్తముగ నుండెడిది! కాని మన మనుకొనునట్లు లేమియు జరుగ నేరదు—తా నొకటి తలఁచిన దైవంబు మఱొండు తలఁచును. మన కార్యంబు లన్నియు దైవాధీనములు! [Man proposes, God disposes] అడుగో అగ్రజుఁడైన ఖుస్రు వచ్చుచున్నాఁడు. నీ విఁక లోని కరుగుము.

[ఖాదిజా నిష్క్రమింపగనే ఖుస్రు ప్రవేశించును.]

షాజ—అన్నా! రమ్ము.

ఖుస్రు—తమ్ముఁడా! ఒక వార్త యున్నది!

షాజ—ఏమి వార్త?

ఖుస్రు—చెప్పెదను. కాని, జనకుఁడు నిన్ను బిలుచుచున్నాఁడు.

షాజ—ఎందులకు?—ఆకస్మికముగ నన్నిపుడతఁడేల పిలువవలయును?

ఖుస్రు—దక్షిణదేశమందలి యేలికలు విద్రోహ మొనరించిరఁట. వారల నణఁగఁద్రొక్కుటకు నీవు మరల నాసీమకరుగవలయునఁట!

షాజ—మరలఁ బోవలయునా! కొంతకాలము క్రితమే కదా వారల వశపఱచుకొని వచ్చితిని!

ఖుస్రు—వారలు మరల విద్రోహము నలుపసాహసించిరి!

షాజ—ఆశ్చర్య మాశ్చర్యము! నా జీవనమంతయు యుద్ధము నలుపుట యందే గడచి పోవునట్లున్నది. ఒకించుకైన విశ్రాంతిలేదు! దక్షిణ దేశమందు విజయధ్వజమెత్తి, పిదప మీవారును జయించివచ్చితిని! మరలఁ బ్రభాతముకాకమున్నే యుద్ధమునకు దీక్షగొనవలసి వచ్చుచున్నది.

ఖుస్రు—సోదరా! నీ ధైర్య శౌర్యములను నేను మిగుల నక్కజపడుచుంటిని! ఎనిమిదివందల వత్సరములనుండి మొగలాయి బలంబును తుచ్ఛ మొనరించి, తన పర్వతదుర్గప్రాకారమున రక్తధ్వజం బెత్తి ప్రతిభానమన్వితమై వెలుఁగొందిన మీవారును, నీ వవలీలగ నేఁటికి జయించితివి!

షాజహాను—[నవ్వి]—నేను మీవారును జయింపలేదు.

ఖుస్రు—జయింప లేదా?—అట్లనుచుంటివేల?

షాజ—సేనాధిపతియైన మహబత్ఖాను మీవారును సంపూర్ణముగ స్వాధీనము గావించుకొన్న పిదప రనపుత్రులతో స్నేహము నలుపుటకై జనకుఁడు నన్నా దేశమునకంపెను! పితాజ్ఞ ననుసరించి, నేను రనపుత్రులతో—సంధిఁ గావించితిని! పదపడి నేనే మీవారును జయించితినని లోకులు చెప్పుకొనసాగిరి!

ఖుస్రు—ప్రజ లట్లు చెప్పుకొనుచుండ మహబత్ఖానేల యూరకున్నాఁడు?

షాజ—అట్లొనర్పకుండుటకు వాని యుదారతయే హేతుకము! ఆవీరుఁడు విక్రమసన్మానమును వాంఛింపలేదు! ఏ కారణముననో మీవారు విజయమును గూర్చిన సత్యము నతఁడు రహస్యముగ

దాచఁదలంచుచున్నాఁడు.

ఖుస్రు—అటులనా!—అట్లని నే నెఱుంగను. విజయు లెవరైననేమి! సోదరా! మీవారు రాణాతో నీవొనరించిన సంధియం దెంతయో యౌదార్యమును జూపితివి. ఓడిపోయిన వారితో నింతవరకింత సమ్మానపురస్సరముగ నెవ్వరును సంధి జేసికొనియుండలేదని తలఁచెద.

షాజహాను—అన్నా! దేశకాలపాత్రముల నెఱిఁగి పౌరుష వ్యాపారముల నొనర్పవలయును. మీవారు రాణా లోక మహాపావనమైన యతిపురాతన రాజవంశమం దుద్భవించిరి.—ఏవంశమందు బప్పారావు, చంద్రావత్ రాణి, సమరసింహప్రతాపసింహులు జన్మించిరో,—ఆ రాజవంశము నేఁడు వడిపోయినది. అన్నా! మీవారు దేశమాత కష్టములెట్టివో మనము గ్రహింపఁజాలము! కాని సాధ్యమైనంతవఱ కామె దుఃఖభారమును తగ్గించి వైచితిని!

ఖుస్రు—అనుజా! నీయౌదార్యమే నిన్నంతప్రీతిభాజనుఁ గావించినది. నీవును, జనకుండును సమ్మతించిన, నేఁగూడ దక్షిణదేశమున కరుదెంచెదను—నేను రణవిద్య నభ్యసించెదను.

షాజ—ముందుగ మనము జనకుని కడకరుగుదము రమ్ము.

ఖుస్రు—మంచిది. నడువుము.

షాజహాను—అన్నా! నీవు పోవుచుండుము. నే నిప్పుడవచ్చెదను.

[ఖుస్రు నిష్క్రమించును.]

షాజ—ఏమి యీ యేలికల దౌష్ట్యము! ఆనాఁడు మొగలు చక్రవర్తికి లోఁబడియుందుమని శపథ మొనరించి, యిప్పుడు దుర్మార్గులై విద్రోహము సలుప సాహసించిరిగా! మంచి దీ మాఱు వారల బంధించి రాజధాని కీడ్చుకొని వచ్చెదను.—ప్రేయసీ! ప్రేయసీ!!

(ఖాదిజా ప్రవేశించును.)

షాజ—సతీ! దక్షిణసీమకువచ్చుటకై ప్రయాణసన్నాహ మొనరింపుము.

ఖాదిజా (అబ్బురమున)—నాథా! యిప్పు డచటి కరుగు టెందులకు!

షాజ—అచటి యేలికలు విద్రోహము సలుపుచుండిరి. ఇప్పుడు నేఁబోయి వారలఁ దగురీతి శిక్షింపవలయును.

ఖాదిజా—అట్లు మీరొనర్తురా!

షాజ—నేఁ గాకున్న నీవొనర్తువా! ఆకస్మికముగ రుస్తుము మహావీరుఁడవై నీవు వారల యుక్కడంపఁజనుదువా! లయులాయైన, యట్లొనర్పఁ గలుఁగునేమో?—ప్రేయసీ! నే నచటికిఁ దప్పక పోవలయును! ఆయాజ్ఞ నాకెఱింగింప జనకుఁడు నన్నుఁ దన కడకు రమ్మని నాకిపుడు కబురంపెను. ఇపుడు నే నచటికిఁ బోవుచుంటిని.

ఖాదిజా—"నాథా!"—[ప్రియుని కరద్వయమును ప్రీతిపురస్సరముగఁ బట్టుకొనును]

షాజ—ఇఁక నీవరుగుము. ప్రేయసీ! సరసారుణాధరపల్లవమును ముద్దుబెట్టుకొనుచు భార్యాప్రేమ కటాక్షవీక్షణములకు బద్ధుఁడనై ప్రమోదపర్యంకమునఁ గాలము బుచ్చుట కిది తరుణము కాదు—కఠోరకర్తవ్య మెదుట నిలచియున్నది.

[నిష్క్రమించును.]

ఖాదిజా—(నిమీలితనేత్రయై)—అవును. తప్పు నాయదియే! పురుషుల కనేక కార్యములుండును. వారలు సర్వజ్ఞులు—అభాగినులమగు రమణులము మేమేమియు నెఱుఁగము. అశిక్షితులమై, మాధ్యవంకమం దజస్రము పొరలాడుచుందుము. భర్తృపరిచర్యమాత్రము నేర్చితిమి. దాంపత్య ప్రణయము తక్క నన్యమేమియు మే మెఱుఁగము! [నిష్క్రమించును.]

ద్వితీయదృశ్యము. 1700

లాహోరునందలి యంతఃపురము—రాత్రికాలము.

విలువగల నగలనలంకరించుకొని చిత్రవిచిత్రములగు బొమ్మలుగల సౌధమందు నొంటరిగ నూర్జహాను విహరించుచుండును.

నూర్జహాను—శక్తిసురాపానంబుగఁ గ్రోలితిని. ప్రతిరక్తనాడియందు దానియుష్ణోత్తేజన ముదయించుచున్నది. —కాని, జీవనమన్న నింతియేనా?—ఆత్మరక్షణ జన్మదాన తంత్రములు మాత్రమే సృష్టిమహాచక్రమును ద్రిప్పుచుంటలేదు! వాని యభ్యంతరమునఁ నొక ప్రమోదానుభవమున్నది. లేకున్నఁ బక్షులట్లావేగమున గానమ్ము సలుపు టెందులకు? వనస్పతులు వివిధ పత్రపుష్పములలోఁ బ్రకాశించుటేల? శైవలినీ వక్షముచ్చల ఫేనిలతరంగములతో విరాజిల్లు టెందులకు? నీలాకాశమున సుధాకరుఁడు ముఖము కలకలలాడ నవ్వుటెందులకు? ఆకలి దప్పులఁ దీర్చుకొనుటయే జీవనమునకుఁ దుదిలీలయైన ఖాద్యమంత సరసమేల కావలెను? ప్రసూనసౌరభమింత మధుర మగుటకుఁ గారణమేమి? సంగీత మింత ప్రీతిపాత్రమై యుండుటేల? సత్యరాజ్యమును మాత్రమే యావిర్భవింపఁజేసి యూరకుండక ప్రతిభకల్పనాస్వర్ణరాజ్యంబును గూడ సృష్టించనేల?—ఇదే ప్రకృతి జీవనము! నేఁడు నేను జీవనధారణము మాత్రము సలుపుచుంట లేదు. ప్రతి రక్తనాళమునందు జీవనానుభవ మొందుచున్నాను!

The beautiful universe, in which we breathe, move and live, is rippling with life, albeit the manifestation thereof differs in different things in different degrees — life which offers the flowers of wisdom to the beatitude of the Soul! The golden sheaf, the feathered mistrel, the rosy dawn, the crimson sunset, the resplendent moon, the greenfield, the gurgling stream, the glassy lake, the happy valley and the wooded hill

clothed in vernal gowns of beauty reveal the eternal glory of God; *make our lives delicious and blissful*—engender bright and robust optimism in our hearts; and inspire us to strive with ardour and alacrity for the realisation of the ideals of truth, beauty and goodness (सत्यं, सुन्दरं शिवं)

But Nurjahan doesn't gauge the philosophy in nature. She opines that universe is but a round of enjoyment.

(పరిచారిక ప్రవేశించును.)

నూర్జ—పరిచారికా! యేలవచ్చితివి?

పరిచారిక—బేగమ్‌సాహెబు సోదరుఁడు దర్శనార్థమై వేచియున్నాఁడు.

నూర్జ—ఎవరు? అసఫా!

పరిచారిక—అవును.

నూర్జ—ఇపుడు వీలులేదని చెప్పుము—మంచిది! లోనికిఁ దీసికొని రమ్ము.

[పరిచారిక నిష్క్రమించును]

నూర్జ—పితృమరణానంతర మొక ముహూర్తములో నసఫునకు మంత్రి పదవి యొసఁగితిని. శక్తియొక్క కృపాదృష్టికొఱకై మనుజులెదురు చూచుట జూడ దానిమాధుర్యము బాగుగ విదిత మగుచున్నది! శక్తి తన కడకాలవిసరివైచు ననుగ్రహమును వ్యగ్రహస్తమై యశక్తి మెలకువతో గైకొన సువ్విళులూరును! శక్తికి నిక్కువముగఁ బ్రభావమున్నది!

(అసఫ్ ప్రవేశించును)

నూర్జ—సోదరా! వార్తయేమి?

అసఫ్—ఆంగ్లేయ రాజదూతయైన రోదొర [Sir Thomas Roe who came to India in 1615 with a view to seek permission from the Great Moghul for estabilshing Commercial connetions between England and India) మరలఁ దనవిన్నపమును నీకెఱింగింప వేఁడుచున్నాఁడు.

నూర్జ — సూరతుయొద్ద కొఠి (Foctory) నిర్మించుకొనుటకా యనుమతి?

అసఫ్ — అవును.

నూర్జ — ఆవిషయమును నిన్న మఱచితిని. నేను చక్రవర్తితోఁ బ్రసంగించి శీఘ్రముగ ననుమతి నొసంగుదుననియు దానికొఱకై చింతింప వలసినపని లేదనియు వాసి కెఱింగింపుము.

(అసఫ్ నిష్క్రమించును)

నూర్జహాను — (మగల నా యాగారమునందుఁ బచారు గావించుచు) నేనింకను యథోచితముగ నాశక్తి నియుపయోగించుట లేదు. ప్రతిహింసా కృత్యంబు నిఁక బ్రారంభింప వలయును. ఏకార్యార్థము నర్వహారణముఁ గావించుకొంటినో, యాకార్యము నిఁక నారంభింప కుండుటేల?

షాజహాను — (ప్రవేశించి) "సామ్రాజ్ఞీ! తండ్రిగారిచటికి వచ్చి యుండ లేదా?"

నూర్జ — ఈ సమయమునఁ జక్రవర్తితో నీకేమి పని?

షాజ — అతఁడు నన్ను దక్షిణసీమకుఁ బొమ్మని యాదేశ మొసఁగెను! ఆ విషయమున నేనాతనితోఁ గొంత ప్రసంగింపవలయును.

నూర్జ — అతఁ డిచటికివచ్చి యిపుడే యెచటికో వెడలిపోయెను.

షాజ — అటులనా?-మంచి దతఁ డెచటి కేగెనో వెదకి చూచెదను.

[నిష్క్రమింపఁబోవును.]

నూర్జ — (అకస్మికముగ) — షాజహాన్.

షాజ — (వెనుదిరిగి) — ఎందులకు?

నూర్జ — చక్రవర్తి కిపుడు ప్రేమపాత్రుండైన కుమారుఁడు ఖుస్రు కాని నీవు కావు!

షాజ — తన కుమారులలో నొకనికంటె మఱియొకనిపై జనకుని కెక్కువ

ప్రేమ యుండుట సాధారణమే.

నూర్జ — నీవు సామ్రాట్టు సైన్యాధ్యక్షుండవు. నీకార్యమందీవుమిగుల దక్షుండవు. నీవు చక్రవర్తికిఁ గుడిభుజంబవు. దక్షిణసీమయందు నీ విక్రమ పరాక్రమమును జూపి మహాయోధుఁడ వనిపించుకొంటివి కాని—కాని భారత-భవిష్యచ్చక్రవర్తి రీనానందనుఁడగు ఖుస్రు.

షాజ — బేగమ్‌సాహెబా! దీని రహస్యార్థ మేమో తెలియుట లేదు.

నూర్జ — తెలిసికొనలేకుండుట కీవిషయమంత కఠినముగఁ గన్పట్టుచున్నదా!—నీవు దక్షిణదేశమున కరుగుచుంటివి! ఆ సీమనంతయు స్వాధీనముఁ గావించుకొనుటకు నీ వచట దాదాపుగాఁ బది వత్సరము లుండవలెను. ఇఁక నిచట సామ్రాట్టుకడ సుఖజీవియు, నేత్రరంజకుఁడు, హృదయరంజకుఁడు నైన ఖుస్రు యుండును. ఖుస్రు నాకేమియుఁ గాడు! నీవు నా సోదరుఁడైన యసఫునకు జామాతవు. దానంజేసి యీ విషయమును నీ కెఱుంగఁజేసితిని!

షాజ — మీ యుపదేశ మేమి!

నూర్జ — అది నీవే గ్రహింపుము. నేను విశేషముగ నేమియుఁ దెలుపనక్కఱలేదు. ఎట్లయినను నీవు నీ యగ్రజుఁడైన ఖుస్రును జక్రవర్తికి దూరంబుగ నుంచుము. ఆ వెనుక మీ యిరువురిలో నొకరు భారతభావి సామ్రాట్టగునను విషయము మీమీ శక్తిపై నాధారపడియుండును! ఇందు దుర్నయ మేమియు లేదు.

షాజ — ఖుస్రు తనంత దానే నన్ననుగమింపఁ గోరుచున్నాఁడు.

నూర్జ — మంచిది! వానిని నీవెంటఁ గొనిపొమ్ము.

షాజ — కాని సార్వభౌముఁ డందుల కియ్యకొనఁడు!

నూర్జ — అతఁ డిష్టపడునట్లు నేఁ జేసెదను!

షాజ — మంచి దటులైన నాకిఁక సెలవొసంగుఁడు- [సలామొనరించును]

నూర్జ—నేఁ జెప్పినది జ్ఞాపకముండునా?

షాజ—ఉండును.

[నిష్క్రమించును]

నూర్జ—మణిమాలా!

(పరిచారిక ప్రవేశించును)

నూర్జ—అసఫు నొకమారు బిల్వుము.

[పరిచారిక నిష్క్రమించును]

నూర్జ—ఖురమన్న నా కెంతయో యనిష్టము! వానిం దలచిన నాకు వెఱపుకూడఁ గలుగుచుండును. అతఁడు మితిప్రసంగి. తల్పక్కకు నైనఁ జెప్పఁడు. మిగుల గర్విష్ఠి. అతఁడు నన్నెంతయో యేవగించుచుండును. క్రమంబుగ వానిఁ గూడ నేఁ దప్పించివైచెదను. రాజ పరివారమును నిశ్శేషముగ నష్టకుండమునఁ బడవైతును.

(అసఫు మరలఁ బ్రవేశించును)

నూర్జ—సోదరా! నీతో నొక విషయము జెప్ప మఱచితిని. రేపు పగలు రెండుజాములవేళ రహిమానును నొకమారు నాకడకంపుము.

అసఫ్—నీ భర్తను జంపిన యా హంతకునితో నీ కేమిపని?

నూర్జ—(పెద్ద నవ్వునవ్వి)—అతని యనుగ్రహంబుననే నేఁడు నే నీ సమ్మానము నొందితిని!

అసఫ్—కాని,—

నూర్జ—ఏమియుఁ బ్రశ్నింపకుము. ప్రత్యుత్తరము రాదు. చెప్పినట్లాచరించుచుండుము. నారీచరిత్రము నెఱుఁగఁ బ్రయత్నింపకుము. అది నిష్ఫలము. ఇఁకఁ బొమ్ము.

[అసఫ్ నిష్క్రమించును]

నూర్జ—ఏ శక్తిచే గ్రహోపగ్రహములు తమతమ నియమిత స్థానములందుఁ దిరుగునో,—యా శక్తిచే మహాశూన్యమును భేదించి

ధూమకేతువు మహావేగమున ముందుకుఁ బర్విడును! ఏ శక్తిచే మేఘములు వారిధారల వర్షించునో,—ఆశక్తిచేతనే యాకసమున భీషణ హాహాకారము సలిపి, తీవ్రనిర్ఘాత పరంపరలు వసుమతీ వక్షమునఁ బడి, యామెను వేధించును. ఏ శక్తిచే మంచు కరిగి నదీనదరూపమున వెల్లువలై యుర్విని సస్యాఢ్య నొనరించునో,—యాశక్తి వలననే భీషణజలప్రపాత మహాఘాతము ధారుణీ హృదయమును బ్రద్దలు చేయును.

[నిష్క్రమించును.]

[This passage is somewhat philosophical. Without venturing to drag the reader's mind into the perplexing labyrinth of metaphysics, laconically I may observe that Nurjahan harps now upon the fact that construction and destruction emanate from the same force. I may significantly observe that the evolution of the universe is based on this law.]

తృతీయదృశ్యము

దక్షిణదేశమందలి రావణీదుర్గము—రాత్రికాలము.

షాజహాను రహిమానులు ఖుస్రు శయ్యామందిరమునఁ గూర్చుండి ప్రసంగించుచుందురు.

షాజ—రహిమాన్ రాజా! మీరు వచ్చుట మేలే యైనది. ఈ ముహూర్తమందే యుద్ధమునకుఁ బోవలయును. అన్నగారి కడ నెవరిని గాపుంచవలెనా యని యోచించుచుంటిని. వానిని మీ రక్షణ మందుంచి పోఁగలనను తలంపిపుడు నా మదికిఁ దట్టెను.

రహిమాన్—రాజపుత్రా! నిస్సందేహముగ మీ సోదరుని నా కడ నుంచి తాము యుద్ధమునకుఁ బోవచ్చును. అతని కేమియు భయములేదు. నా ప్రాణముల నతని ప్రాణముల కడ్డువైచెదను.

షాజ—నిన్నటి రాత్రి యతఁడున్మత్తునివలెఁ బరాకుగ మాటలాడసాగెను! ఒకఁ డొకపుడు రోదన మొనరించుచు, మఱొకపుడు సామాన్యిట్టును, నన్ను నా సతిని దీవనముగ నలుచుచు, నింకొకపు డదృష్టము నుద్దేశించి వ్యంగ్య ప్రసంగము సలుపుచు, రేయెల్ల గడపివైచెను!

రహిమాన్—అతఁ డక్లైనఁ బూర్తిగ నున్మత్తుఁడై పోయెనా?

షాజ—ఉన్మత్తుఁడని చెప్పుటకు వీలులేదు. అతఁడప్పుడప్పుడిట్లుండును. ఇచటికి రాకపూర్వముకూడ నిట్లే యుండువాఁడు. ఇట్టి చిత్తసంక్షోభమున నతఁడు సామాన్య కల్పితకారణమువలనఁ గూడ విశేషంబుగ నులికిపడుచుండును; ఒక్కొక ముహూర్తమందతఁ డాడుదానివలె నేడ్చును. ప్రస్తుత మాతనిని మీ కాపుదల యందుంచి పోవుచుంటిని. జాగ్రత్తగ వాని సౌకర్యంబునకు వలయు యత్నము సల్పుచుండుఁడు.

రహిమాన్—రాకుమారా! మీ రతని కొఱకై రవంతైన విచార పడకుఁడు. నేను మీ పురాతన భృత్యుండ ననియు, సంతతము మీ యాజ్ఞానుసారము వర్తించుచు, నీడవలె మీ వెంట నంటి యుండుననియు మీ రెఱుంగుదురు. ఇపు డింక సందియ మంద నేల?

షాజ—మీ యందలి నమ్మకము వలననే సోదరుని మీ కడ విడుచుచుంటిని.

రహిమాన్—మీ రేమియుఁ జింతింపకుఁడు. యుద్ధము నుండి తిరిగి వచ్చిన పిదప మీ భయము నిర్హేతుకమే యని మీరే తెలిసికొనఁగలరు.

షాజ—మంచి దట్లైన నేనికఁ బోయెదను.

(నిష్క్రమించును.)

రహిమాన్— (సేవకునిఁ బిలచి)— "బడేసాహేబూ! దుర్గద్వారమున బంధించి వేయుము. నాభృత్యుండైన కెరామతు నిచటికంపుము.

(స్వగతమున)

ఈ మాత్రపు బుద్ధి నాకు లేకపోలేదు. ఒక్క ప్రేటుతో నిటు షాజహానును, అటు నూర్జహానును సంతోషపఱచెదను. నూర్జహాను నోరు తెఱచి చెప్పివైచెను! కాని, ఖుస్రు నిజసోదరుఁ డగుటచే షాజహానట్లు దెలుపక కల్లప్రేమను జూపుచుండెను! కాని వాని గూఢోద్దేశము నీ రహిమాను గ్రహింపఁజాలకపోవునా!—జహాంగీరంతటి వాని భావమునే గ్రహింపఁజాలిన నేనే యీ కుఱ్ఱవాని భావము గ్రహింపలేక పోవుటయా!—శర్ఖానును జంపి రాజా బిరుదమునంది తిని;—ఈ మాఱు ఖుస్రును బరిమార్చి, యొక్క యుదుటన మహారాజానగుదును!—ఊః!—ఎంతవేగముగ లేచుచుంటిని! ఒక్కొక హత్య!—ఒక్కొక మెట్టు! వహావ్వా!! ఇక నామజా చూపింపవలయును వహావ్వా!! అదిగో! చచ్చుటకే వచ్చుట! రానిమ్ము! వహావ్వా!!

(ఖుస్రు ప్రవేశించును)

ఖుస్రు—నీ వెవండవు?

రహి—నేను రహిమాన్ రాజాగారను!

ఖుస్రు—ఇచట నీ కేమి పని?

రహి—షాజహాను మిమ్ము నా రక్షణమం దుంచి, వెడలిపోయెను.

ఖుస్రు—వెడలిపోవు టెచటికి?

రహి—యుద్ధంబునకు?

ఖుస్రు—అటులనా?

రహి—అవును!

ఖుస్రు—నిన్నునారక్షక భృత్యునిఁగా నియమించి యతఁడు వెడలి పోయెను కాఁబోలు!

రహీ—అవును.

ఖుస్రు—దుర్గద్వారమును బంధించి వైచితివేమి!

రహీ—అట్లొనర్పుట యువరాజ షాజహాను నాజ్ఞ! మీరీదుర్గమును దాఁటి వెలువలికి బోరాదు.

ఖుస్రు—ఏమేమి! అట్లైన నేను ఖురమ్‌యొక్క ఖైదీనా?

రహీ—కారు.

ఖుస్రు—కాకపోవు టేమి?—దుర్గమును వీడి వెలుపలికి కరుగుటకు నాకు సెలవు లేనపుడు నే నేమను కొనవలయును? ఖైదీనగుట కింక నేమి కావలయును?

రహీ—ఏమి కావలయునో నే నెఱుఁగను! కాని,—

ఖుస్రు—నేనింక నేమియు వినను. ఖురమునొకిమా ఆయ్యెడకంపుము- వలదు! ఆతడు వెడలిపోయి యుండును—రహిమాన్ రాజా! ద్వారమును దెఱువవా?

రహీ—కవాటమునా?—ఏమో!

ఖుస్రు—"ఏమో!" యేమి? కవాటముఁ దెఱువవా?

రహీ—నా ప్రభువు నాజ్ఞ లేనిదే—

ఖుస్రు—నీ ప్రభువెవరు?

రహీ—ఖురమ్!

ఖుస్రు—ఓహో అటులనా!—మంచిది! నీ విఁక వెడలిపొమ్ము!

రహీ—చిత్తము. వెలుపల నిలువంబడి నేను మీకుఁ గావలి యుండెదను. తాము నిదురింపుడు—

ఖుస్రు—ఛీ! యూరకుండుము! నాకుఁ గావలియుండుటకు నేఁబిచ్చివాఁడనని గాని, వెర్రికుక్కనని గాని తలఁచితివా!

రహీ—రాకుమారా! ఒక మనవి.

ఖుస్రు—పోపొమ్ము. నా యెదుట నొక శునకము తోక నాడించుట చూడఁజాలను. ఛీఛీ!! పొమ్ము! దూరంబుగఁ బొమ్ము!

[రహిమాన్ కోఱచూపుల నిగుడించుచు నిష్క్రమించును]

ఖుస్రు—ఇట్టి దుర్దశ ప్రాప్తించునని స్వప్నమందైన భావించి యుండ లేదు. నాసోదరుని చేతులలోఁ గైదీనైతినా? ఎవ్వనిఁ బ్రాణ తుల్యునిగఁ బ్రేమించితినో, యాతఁడేయిట్టి యన్యాయమున కొడిగట్టెనా? ఇంతకంటె చావే మేలు! ఈ విషయమును జనకుని కెఱింగించుట [illegible]న నుపాయమున్నదా?—అసంభవము!— వెలుపల నేమి జరుగుచున్నదో! [కవాటమును సమీపించి, దానిని తోసి] ఇదేమి! గదితలుపుకూడ బయట గొళ్లెము వేయఁబడి యున్నది. సేవకా! సేవకా! వలదు! ఎందులకు?—ఇఁక వానిని బిలుచు టెందులకు?—నిక్కముగ రహిమాను మా తమ్ముని యాజ్ఞ లేనిదే ద్వారమును బంధించి యుండఁడు! —ఓః! —యేమి దుర్దశ!-యేమి దుర్దశ!! ఓ! హా హా హా హా! [తన చేతులలో తల నుంచుకొని క్రిందఁ గూలఁబడిపోవును.]—రాత్రి గభీరమై యున్నది. ఇఁక నిద్రించెదను. (శయనించును.)—అయ్యో! నిదుర పట్టుటలేదు!—ఖురమా! నీవెంత క్రూరుఁడవైతివి!-నా సోదరుఁ డట్టి క్రూరుఁడు కాఁగలఁడా!-ఇంత క్రౌర్యమా! నా యెడలనా! తనంత దానే తనవెంట వచ్చినవానిని, ప్రాణంబుకంటె తమ్ముని నధికంబుగఁ బ్రేమించినవానిని, తమ్మునికొఱకై యగ్నికుండమున దుముకుటకైన వెనుదీయనివానిని-అయ్యో! ఆహా! యిట్లు-యిట్లుబంధించుటా! హో! హో! హో!! హో!!!—ఏమిక్రూరము! ఏమి ఘోరము! ఏమి దుర్నయము!! ఏమి దౌష్ట్యము!!! ఏమి

దౌరాత్మ్యము!!!!—హా! హా! హా!—అరచేతులతో నేత్రముల మూసుకొని రోదన మొనరించును]

వెనుకనుండి యిరువురు ఘాతకులతో రహిమాన్ ప్రవేశించి యా హంతకులకు సన్న జేయవారు ఖుస్రూను వెనుకకుం బడవైచి ఖడ్గాఘాతము లైతురు! ఖుస్రు యాకస్మికముగం వెనుకకు బడిపోవును. కత్తితో రొమ్మునం బొడుతురు.

ఖుస్రు—(నెత్తురు వరదలై ప్రవహించుచుండ నేలపైంబడి కనులు మూసికొని) తమ్ముండా? ఇందులకా నన్ను బంధించినది? ఇప్పుడు గ్రహించితిని! గ్రహించితిని!—హా!

రహి—(ఘాతకుల నుద్దేశించి)!—పని ముగిసెను!! మీకు షాంసు!!!

[ఘాతకులు నిష్క్రమింతురు.]

ఖుస్రు—(రహిమాను నుద్దేశించి) నీ పనికూడ ముగిసెను!—నీవు కూడ బొమ్ము!!

[రహిమాను నిష్క్రమించును.]

ఖుస్రు—సోదరా! ఖురమ్! నీవు సార్వభౌముండవు కాంగోరితివా! నన్ను చంపించితివా? నేను బ్రతికియున్నను నీ పని కడ్డు రానని యోచించ వైతివి గదా! తమ్ముండా! తమ్ముండా!! నీ క్రూర కార్యము నా హృదయమును బాధించునట్లు నా యీ గాయము గూడ నన్నంతగా బాధించుట లేదు. మృత్యువేదన కంటె సోదరుని నిర్మమత నన్నధికముగ దుఃఖపెట్టుచున్నది. కత్తిపోటున నేను జచ్చిపోవుట లేదు!—సోదరుని దౌరాత్మ్యపు దెబ్బచేం జచ్చిపోవుచున్నాను!—తమ్ముండా! తమ్ముడా!! హా! హా! హా! హా! హా! తండ్రీ తండ్రీ! తల్లీ! తల్లీ!—

[ప్రాణములు విడచును.

చతుర్థదృశ్యము

నూర్జహాను, అసఫులు నిలిచి మాట్లాడుచుందురు.

కనులెఱ్ఱజేసి జహాంగీరు చూచుచుండును.

అసఫ్—ప్రభూ! షాజహానిట్టి ఘోరకృత్య మొనరించి యుండడు. నేనతనిని బాగుగ నెఱుంగుదును. అతండు భ్రాతృహత్య గావింపం జాలండు—అసంభవము!

జహాం—ఈ హత్య షాజహానే గావించెననుట కేమియు సందియము లేదు. అతండు సమ్మతింపకున్న రహిమాను నా పుత్రునిం దెగ టార్పంగలండా?

అసఫ్—స్వామీ! దక్షిణసీమకు రమ్మని షాజహాను రహిమాను నాహ్వానించి యుండలేదు.

నూర్జ—అసఫూ! నీ యల్లుని నీవు రక్షించుకొనం యత్నించుట వింత కాదు. షాజహాను నీ జామాత—చక్రవర్తి పుత్రుండు!—కాని రాజధర్మము ముందు. జ్ఞాతిత్వబాంధవ్యములు తల యెత్తంజాలవు.

జహాం—నిక్కము నిక్కము! నే నెన్నండు న్యాయమును విచారించెదను.

అసఫ్—ప్రభూ—

జహాం—ఇంక నే నేమియు విననుం. నేనీ ముహూర్తమందే షాజహానునకు వ్రాయుచుంటిని. అతం డేమి చెప్పునో చూచెదను. అంతు కనుగొన్న గాని విడిచిపెట్టను. తనయుండైనను దగిన శిక్ష ననుభవించి తీరును. తనయా! ఖుస్రూ! నీ వెట్టి యభాగ్యుండవు!—అసఫూ! ఐదువందల మంది గుఱ్ఱపు రౌతుల నీ రాత్రియే బంపుము! నేనీ ముహూర్తమందే కమ్మ వ్రాయుచుంటిని.

అసఫ్—మిహిరా! ఇదంతయు నీ యుపదేశమే యై యుండును.

నూర్జ—అనఫూ! నీవు నా సోదరుండవయ్యు, రాజ్యతంత్రాలోచన యందు నేను సామ్రాజ్ఞి ననియు, నీవు మంత్రివనియు జ్ఞప్తియందుంచుకొనుము. జనకుని మరణానంతరమున నేనే నీకు మంత్రి పదవి నొసంగితిని.

అనఫ్—మంత్రి పదవియా! అది నీ స్వేచ్ఛాచారము యొక్క యావరణము మాత్రమే! దుర్ముహూర్తమున సామ్రాజ్ఞివి కమ్మని నిన్ను వేడితిని.

నూర్జ—ఎందులకు వేడితివి? "జాగ్రత్త" యని యానాడు నేను నీకుం జెప్పి యుండలేదా? నీ వెందులకు వింటివి కాదు! ప్రతిరోధకమేల తొలంగించితివి? లోలోన నణంచి యుండిన యీ జలప్రపాతమును నీకు సాధ్యమైనచో నడంచి వేయుము! అట్లొనర్చుట నాకు సాధ్యము కాదు—పొమ్ము!

[అనఫ్ నిష్క్రమించును.]

నూర్జ—అగ్ని రగుల్కొలిపితిని! అది యింక బ్రజ్వలించును. ఇప్పటికి ఖుస్రో యొక్క యంతమొందెను. రెండవవాడు, షాజహానందులకు సిద్ధముగ నున్నాడు! మూడవవాడు పరవేజ్—వాని వినాశమింకను ప్రారంభము కాలేదు!—తుదుపరి—సామ్రాజ్యము! నూర్జహాను!! లయిలా!!!—నాశ మెంతలో?—రీవా! నీవు తారవే కావచ్చును!—కాని చంద్రికాంతిముందు నీవు వెల్లనైపోకుందువా! నన్ను నేను విక్రయించుకొనినపుడు తగిన వెలను రాబట్టుకొనకుండ విడచిపెట్టుదునా? ఇందులకై నేను సర్వశూన్యనైతిని.—ఇందులకై నేను పుణ్యోజ్జ్వలమైన ధర్మరాజ్యము నుండి దిగిపోయితిని. ఇంక నెట్టి ప్రతిఘటనమును లక్ష్యపెట్టను! ఎట్టి ప్రతిబంధకమును పాటింపను!

(రీవా ప్రవేశించును)

రీవా—సామ్రాజ్ఞీ!

నూర్జ—ఎవరు!—వోహో! రీవా రాణివా! (సభయమున)—యిదేమి!—యిట్లుంటి రేల!

రీవా—నూర్జహానూ! నీవు నా పుత్రుని హత్యం గావించితివా?

నూర్జ—నేనా?

రీవా—నూర్జహానూ! నీతో నేను వివాద మొనరింపరాలేదు. నీకడ మొఱపెట్టుకొనుటకై నవచ్చి యుండలేదు. అట్లొనరించినను, లాభము లేదు.—నా పుత్రుండు నాకు మరల లభింపడు. ఊరక ప్రశ్నించుటకు మాత్ర మరుదెంచితిని. నాయనుంగు పుత్రుని నీవు నీపొట్టం బెట్టుకొంటివా లేదా!

నూర్జ—నే నట్లొనరించితినని మీతో నెవరు చెప్పినారు?

రీవా—నాయంతరాత్మ!—కాని నే నింక నిశ్చింతనై యుండెదను. నీకు సామ్రాట్టువలని భయమేమియు లేదు. ఈవిషయమం దొక మాటనైన రాజు కడం బలుకనని ప్రతిజ్ఞజేసి చెప్పుచున్నాను. నాతనూభవుని నీవు బరిమార్చితివా లేదా?

నూర్జ—పరిమార్చితినే యున్న—

రీవా—(నూర్జహానుపై స్థిర దృక్కులం బఱపి),—"నూర్జహానూ! మహాపాతకము సలిపితివి! అదెట్టి ఘోరపాపమో నీవెఱుంగవు. సామ్రాజ్ఞీ! పుత్రుండన నెట్టివాడో నీవెఱుంగవు!—(కంపితస్వరమున) ఇంకం బుత్రుని గోల్పోయిన యభాగ్యురాలి హృదయతాపము నీవెట్లెఱుంగం గలవు?

నూర్జ—బేగమ్ సాహేబ్గ్లైన,—

రీవా—ఇంక నీ వేమియుం దెలుప నక్కఱలేదు! వాదమువలన ప్రయోజనము లేదు! మీరు మాటాడవలదు. పశ్చాత్తాపమునొందుము!—నేను నా ప్రియుని, నా సామ్రాజ్యమును, నా సర్వస్వమును నీకు ధారవోసితిని; పుత్రు నొకని మాత్రముంచుకొంటిని!

వానిని గూడ నీవుడఁజెఱుకుకొంటివి! ఇపుడు నాకిఁక నెవరును లేరు!—యెవరును లేరు!! హా! [పైటతో ముఖమునుగప్పుకొనును]

[లయులా వేగముగఁ బ్రవేశించును]

లయులా—జననీ!

నూర్జ—ఏమి?

లయులా—నిక్కవమేనా?

నూర్జ—ఏమి?

లయులా—నీ వీయమ యనుంగు బుత్రునిజంపించిన మాట.

నూర్జ—అవునది నిక్కవమే!

లయులా—(కన్నులు పెద్దవిజేసి)—నూర్జహానూ! ఇట్టి ఘోరకృత్యము సలుపుటకు నీకెట్లు బుద్ధి పుట్టినది? రీవాసామ్రాజ్ఞి యేకాత్మజుని నీవు రక్కసివలె నీపొట్టనఁబెట్టుకొంటివి! భిక్షుకునకు బిచ్చమిచ్చినట్లు ఆసేతుహిమాచల పర్యంత మహీ రాజ్యమునంతయు, నేసాధ్వీమణి నీకు దానమొసఁగివైచెనో, యామె యేకమాత్ర పుత్రుని—ఆహాహా! జననీ! నీవేమి జేసితివి?—ఏమిచేసితివి!!—

నూర్జ—ఏమి చేసితినా?—ప్రతిహింసఁ గావించితిని!

లయులా—ప్రతిహింసయా?—ఇది ప్రతిహింసయా! ఈయభాగ్యురాలి యేకపుత్రుని హత్యఁ గావించుట ప్రతిహింసయా!—ఈమె నొకమాఱు చూడుము!—గతదివస మందెట్లుండెనో యిపుడెట్లుండెనో తిలకింపుము? సుందరీతిలకమైన యీ కాంతామణి నేఁడెట్లుశల్యావశిష్టమై పోయెనో చూడుము! నెరసిపోయిన యీమె కేశములను విలోకింపుము! ఫాలభాగమందలి గంభీరరేఖను గాంచుము! కనుదోయిక్రిందఁ గానఁబడు గాఢకాలిమంబును తిలకింపుము! జననీ!—పిశాచీ! ఏమికావించితి వేమికావించితివి!

[లయులాస్వరము కంపించిపోవును]

నూర్జ—లయులా! నీవేకదా నన్నుఁ బిశాచివి కమ్మని చెప్పితివి.

లయులా—అవునట్లంటిని! కాని, అపుడు నేను క్రోధఘూర్ణమాన మానసనై యాత్మసామ్రాజ్యమును గోల్పోయి యుంటిని! ఆదుర్బల దశయందు నీవునన్ను శర్యాతునకుఁ గట్టఁబెట్టితివి! కానితుదకు—యెందులకు! నేనట్లు భావింపనైనభావింపను! (రీవాను నుద్దేశించి)—మాతా! అభాగినీ! ఇదినాకార్యముకాదు! నేనిట్టిపనినిదలంపనైనఁ దలంపలేనని యీశ్వరుఁ డెఱుఁగును! (నూర్జహాను నుద్దేశించి)—జననీ! ఎట్లుండి యెట్లైతివి?

నూర్జ—లయులా!

లయులా—జననీ! ఇఁకేమియుఁ జెప్పకుము. నీతో సంధిజేసికొంటిరని గాని యిప్పుడింక నీతోడిపొత్తును విచ్ఛిన్నమొనర్పక యుండఁజాలను. నేఁటాదిగ మనము వేరు బడిపోవుదము!—నీ వొక్కతవే యెల్లరను వినాశమొందింపఁ గలవు. ఇరువురము కలసినచో నిఁకఁ బ్రళయము సంభవించుట తథ్యము!

[నిష్క్రమించును]

నూర్జ—"సామ్రాజ్ఞీ"—(ఇట్లనియామె యాకస్మికముగ నొదలవంచుకొనును)

రీవా—నూర్జహానూ! గ్రహించితిని! అనుతాప మారంభమైనది. ఇపుడు పశ్చాత్తాప మొందుచుంటివి—సామ్రాజ్ఞీ! సర్వేశ్వరుఁడు నిన్ను మన్నించుఁగాక! నీరక్షణార్థమై నేనెపుడును భగవానుని బ్రార్థించుచుందును.—నీకదితెలియక పోవచ్చును. పోనిమ్ము!—తెలియకున్ననేమి? ఇఁకనామాటయా? —ఓః!—నా హృదయము బ్రద్దలై పోవుచున్నది! దారుణము! దారుణము!! ఇఁక సహింపఁజాలను! అయ్యో! నాతల తిరిగిపోవుచున్నది! అయ్యో! దిగ్భ్రాంతిలోఁ బడిపోవుచున్నాను! ఓ యీశ్వరా! నన్నిట్లు జేసితివేమి!

తల్లివలె సుఖపడువారీ జగతినెవ్వరును లేరనితలఁచుకొనుదానను. వారి ఇప్పుడు తల్లికిగల్గు దుఃఖమువంటి దుఃఖ మీజగతిని లేదని తెలిపితిని.—దుఃఖిణీ!—అయ్యో! ఏమి యీజ్వాల!—ఏమి యీయార్తి!—ఈదుఃఖమున కంతము లేదా!—జగదీశా! ఈ దుఃఖమునకుఁ జివర నీవే యుంటివి.

[ఇట్లని యామె విశ్రమించును.]

నూర్జహాను—(కొంచెమూరకుండి మెల్లగ)—"నూర్జహానూ! ఈ హిందూరమణి యెదుట మోమువంచుకొని యుంటివేల?—శైల శిఖరమునుండి యొకేదుముక్కున వసుంధరపైఁ గూలిపోతివేమి? నీరవవై—నిస్తబ్ధవై, తలవంచుకొని చేయిజాపి క్షమాభిక్ష నడుగుకొంటివేల? నూర్జహానూ! నీవెనుకటి దర్పమంతయు నేమైపోయినది! యుద్ధయాత్రయందు రణవాద్యముననుసరించి త్రొక్కుచుదాటుచు ముందునడచు నీవాకస్మికముగ స్తంభితవై నిలువంబడి పోతివేల? నీకేమిచేటు వాటిల్లెను?—ఇవుడేమి సేతువు? ఇంకను ముందునకు సాగిపోదువా! లేక యింతటితో నిఁక వెనుకకు మరలుదువా?—యోచింపుము!

పంచమదృశ్యము.

దక్షిణదేశమున జయంతీ దుర్గము—ప్రభాతకాలము

సేనానాయకుఁడైన యమీరాలితో షాజహాను నిలువఁబడి మాట్లాడుచుండును.

షాజ—అమీరాలీ! రహీమ్ఖానురాజా లాహోరుపోయెనా?

అమీర్—చిత్తము జనాబ్.

షాజ—ఈహత్య నిక్కువముగ నూర్జహాను సామ్రాజ్ఞి యాజ్ఞవలన జరిగెనుసుమీ!

అమీర్—ఏమి! ఆమె యాజ్ఞవలన నందురా?

షాజ—అవును! ఇపుడు సర్వము తెలిసినది! ఆమె మమ్మందఱ నొక్కొక్కరినిగా మ్రింగివేయఁజూచుచున్నది. దౌర్భాగ్యుఁడైన ఖుస్రు యామెకుఁ బ్రథమ కబళమైనాఁడు—ద్వితీయ కబళమును నేనగుదును.

అమీర్—ఏమి! మీరు కూడ?

షాజహాన్—నిశ్చయముగను! లేకున్న ఖుస్రుహత్యాపరాధము నాపైఁ ద్రోసి యందులకేమి సమాధానము చెప్పెదవని యామె నాకు లేఖవ్రాయునా?

అమీర్—వ్రాసినది జహాంగీరు ప్రభువు కాదా?

షాజ—జహాంగీరు ప్రభు వనుట నిక్కము కాదు! ప్రస్తుతము ఢిల్లీ సామ్రాట్టు నూర్జహాను కాని జహాంగీరు కాదు! పేరికి మాత్రమే యతఁడు సార్వభౌముఁడు. రాజును వట్టి పనికి మాలినవానిని గావించిన యామె యానతినేను పాలింపను. ఎన్ని జాబులను వ్రాసినను, ఈషాజహా నామెకుసమాధానమియ్యఁడు.

అమీర్—కాని—

షాజ—ఇఁక "కాని" యెందులకు? ఆమె యత్యాచారమువలన విద్రోహము సలుపవలసివచ్చినను సలిపెదను!

అమీర్—షాహాజాదా! (ప్రభూ!)—అనుమతి యొసఁగిన నొక మనవి యున్నది.

షాజ—మనవి చేయనక్కరలేదు. అమీరాలీ! నే నామె ప్రభుత్వమును స్వీకరింపను. ఎట్టి సమాధానము నొసఁగను. సామ్రాజ్యమును జనకుఁ డొక యాఁడుదాని చేతులలో విడిచి పెట్టినపుడు భారతసామ్రాట్టు షాజహానే కాని, ఆయాఁడుది కాదు! నన్ను సమాధాన మడుగుట కాకాంతయెవతె? అమీరాలీ! నేనిపుడ

పత్రమును వ్రాసియిచ్చుచుంటిని. నీ వాకమ్రాను జక్రవర్తి కడకుఁ గొంపోవుటకు సిద్ధముగ నుండుము. నీవు పోయి ప్రయాణ సన్నాహ మొనర్చుకొనుము.

[అమీరాలీ నిష్క్రమించును!]

షాజహాను—తాను హత్యఁగావించి, భ్రాతృహత్యా మహాపాతకమును నాతలపైన మోప నమకట్టిన ఆకల్లలాడి క్రౌర్యమెట్టిది! నిముసములో నీయపనిందను నాపైఁ బడవైచి యామె నన్నుఁ గూడ హత మొనర్ప దలఁచుచున్నది! ఏమి యామె సాహసము! ఆహా! జనకుఁ డాదురాత్మురాలివలలోఁ బడిపోయెను? ఆతని కిఁక రక్షణమేమి?— (క్షణమూరకుండి దలవంకించి)—మంచిది! నేనే నాతండ్రి నారక్కసివాఁతనుండి తప్పించెదను!

(ఖాదిజా ప్రవేశించును.)

షాజ—సతీ! నేను విద్రోహము నలుపుచుంటిని!—ఇపుడు భారతాధీశ్వరుఁడు షాజహాను సుమీ!

ఖాదిజా—నాథా! ఏమనుచుంటిరి?—విద్రోహము—నలుపుదు ననుచుంటిరా!

షాజ—అవును! ఈమాఱు. నేను సామ్రాట్టుతో—యుద్ధము నల్పెదను!

ఖాదిజా—సామ్రాజ్యార్థమై జనకునితో రణమొనర్చు టుచితమా?

షాజ—రణమొనర్చుట జనకునితో కాదు—నూర్జహానుతో! కొంచెము నేనిచట నుండుము! పత్రము లిఖించి వచ్చెదను—నూర్జహానూ! ఏమి నీ స్పర్ధ! ఏమి నీ సాహసము!! ఏమి నీ క్రౌర్యము!!!

[నిష్క్రమించును.]

ఖాదిజా—సామ్రాజ్యమా! దానికొఱకై యింతవ్యామోహమా! ప్రత్యేకముగ మానవునియంతరమున నొక యతులసంపత్తి నిరాదరభావ

మునఁబడిపోయియుండ బాహ్యసంపత్తికొఱకై మానవుఁడింత పేరాస వహించుచున్నాఁడేల? అంతరమందొక సుఖసముద్రము పొంగిపోవుచుండ బాహ్యసుఖార్థమై నరుఁ డింత యత్నము సలుపుచుండు టెందులకు?—ప్రేమవలన సౌఖ్యము గలుగుచున్నపుడు ఆనందలతా ప్రసూనమగు సౌఖ్యము సులభముగఁ జేతి కందుచున్నపుడు మానవుఁ డెయ్యెడనో సౌఖ్యధామమును గనుఁగొందునను నాశతో విశేషాన్వేషణము సలుపుచుండు నేల!—[నిష్క్రమించును]

షష్ఠదృశ్యము

ప్రాసాదాంతఃపురము—సంధ్యాకాలము.

లయలా పాడుచుండును

గీతమాల

ఓమ్మసందును నాటగ నమ్మరొకటి,
అంధకారము కప్పగనయ్యో! యెదను,
గరళస్రోతము నిండగఁ గాయమంత,
సెగులు కతనఁగరంబునే బొగులుచుండి,
కిరణమయమైన సుందర ధరణియందు,
ఛాయచాడ్పునఁ గ్రుమ్మఱు చానసగుచు,
ఆర్తివారాశి వీచికలందు నాదు,
ప్రాణతరణిని నడపుచు బ్రదికియుంటి.

శర్యార్—(ప్రవేశించి)—లయలా! యుద్ధవార్త వింటివా?

లయలా—(నిశ్చలభావమున)—ఏ యుద్ధవార్త?

శర్యార్—షాజహాను విద్రోహ విషయమే యెఱుంగవా?

లయలా—ఎఱుంగను.

శర్యార్—షాజహాను ఢిల్లీపురమును ముట్టడించి, సేనాధిపతియగు

మహాబత్ఖానుచే బరాజితుఁడై దక్షిణసీమకుఁ బారిపోయినాఁడు.

లయులా—(నిట్టూర్పు నిగుడించి)—షాజహానూ! నిర్భాగ్యుఁడా! నీవుకూడ నీ సుడిలోపలఁ బడిపోయితివా? నీ యగ్రజునివలె నీవు కూడ నా రక్కసి కెరయాదువా? నీ యనంతరము పరభేజాశర్యారుల మాంస మా పిశాచి కాహారమగునా!

శర్యార్—నీ మాటలు నా కర్థమగుట లేదు.

లయులా—కాదు! వారలు నా ప్రియుని జంపరు. అతఁడు దుర్బలుఁడు! వానిని దెగటార్చినవారల కేమి లాభము? వారు దమూల్యమే వారలకు వాని వెలకంటె నెక్కుడై యుండును!

శర్యార్—నన్నెవరైనఁ జంపివైతురా యేమి?—అట్టి యుద్దేశ్య మెవరి కున్నది?

లయులా—ఎవరికైనఁ గలుగునేమో యని భయపడితిని.

శర్యార్—ఎవరికిఁ గలుగును? కలుగదు! నాకు చావసిన నిష్టము లేదు. నేనీ పృథివి నెక్కుడుగఁ బ్రేమింతును. ఇట్టి యాకాశము, ఇట్టి వాయువు, ఇట్టిసూర్యకాంతి, ఇట్టిచంద్రకాంతి, ఇట్టిపుష్పసౌరభము, ఇట్టి విహంగ సంగీతము, ఇట్టి శైవలినీ కలరవము, ఇట్టి పర్వతరాగౌన్నత్యము విడచిపోవుట నేనొప్పను. అసంభవమసంభవము! ఒరుల కేమియు ననిష్ట మొనరింపక, ప్రకృతి దృశ్యముల విలోకించుచు సుఖపడుచున్న నన్ను వార లెందులకు మృత్యువు పాలొనరింతురు?

లయులా—(గభీరానుకంపాపూరస్వరముగ) అభాగ్యవల్లభా! భయపడకుఁడు. వారు మిమ్ముఁ దెగటార్పఁ దలంపరు. మిమ్ముఁ జంపిన వారల కేమియు మేలొదవఁ జాలదు.

శర్యార్—ఒక వేళ వారు నన్నుఁ బరిమార్పగడంగిన, నీవు నన్ను రక్షించెదవా?

లయులా—నా ప్రాణములను మీ ప్రాణంబుల కడ్డు వైచెదను! మీ రేమియు భయపడకుఁడు.

(పరిచారిక ప్రవేశించును)

లయులా—మధురికా! ఏల వచ్చితివి?

మధురిక—సామ్రాట్టెక్కడ?

లయులా—ఎందులకు?

మధురిక—సామ్రాజ్ఞి మృతిఁజెందినది. ఆ వార్త ప్రభువున కెఱింగింప వలయును.

లయులా—రీవా సామ్రాజ్ఞి మృతిఁజెందెనా?

మధురిక—అమ్మా! అవును.

లయులా—కొడుకుచావు విని దురంతదుఃఖ మనుభవించుచున్న యా సతీమణి కిట్టి యకాలమరణము సంభవించునని నేను భయపడుచునే యుంటిని. పతివ్రతా! పరలోకంబున కరిగివా?—మధురికా! చక్రవర్తి యిచటికి రాలేదు.

[అతి త్వరితముగఁ బరిచారిక నిష్క్రమించును]

లయులా—ఆహా! పృథివినుండి యొక మహిమ వెడలిపోయినది!—ఒక తేజస్సు నాశమందినది! ఒక సంగీతము ముగిసిపోయినది! ఒక ప్రార్థనము తుదముట్టినది.

[లయులా మెల్లగ వెలుపలకు నిష్క్రమించును.]

శర్యార్—వారలునన్నుఁ బరిమార్పరు—నన్నుఁ బరిమార్చుటెందులకు?

(పరభేజా ప్రవేశించును)

పరభేజా—సోదరా!

శర్యార్—అన్నా! రమ్ము. యుద్ధమునుండి యెపుడు వచ్చితివి?

పరభేజా—నేఁడే!

శర్యార్—యుద్ధవార్తలేమి? షాజహానెచట?

పరభేజ—బహారంపూరు యుద్ధమందతఁడు పరాజితుఁడై మేవారు పోయినాఁడు.

శర్యార్—మేవారు పోవుటెందులకు?

పరభేజ—మేవారు రాణాను వేఁడి యాశ్రయము బడయుటకై యని నాతలంపు. అతఁడు జనకుని కఠోరవిచారణ నెఱుఁగును. అంతియే కాక, భ్రాతృహత్యాపరాధ మతనిపై మోపఁబడినది. అందుచేఁ దండ్రికడ నిఁక నుండుట కంటె, రాణా నాశ్రయించి యుండుటయే శ్రేయమని యతఁ డూహించికొన్నాఁడు.

శర్యార్—సోదరా! భ్రాతృహత్యాదోషము నిష్కారణముగ నతనిపై మోపఁబడినది. మన షాజహాను నిర్దోషి—అతఁడు వట్టి యపనిందపాలై పోయినాఁడు.

పరభేజ—అట్లయిన మన యగ్రజుని జంపినవారెవరు?

శర్యార్—[నలుకెలంకులఁ జూచి, సన్నస్వరమున] చంపినవాఁడు రహిమాను. చంపించినది నూర్జహాను!

పరభేజ—ఏమేమి! అది నీ కెట్లు తెలిసినది?

శర్యార్—ఒకనాఁడు నా పత్ని భయము గొలుపు కనులతో వెఱ్ఱిదానివలె వాయువేగమున నా కడ కరుదెంచి "ఎప్పుడును జక్రవర్తి కాఁగోరనని వచింపు"మని గంభీరస్వరమునఁ బలికెను. అపుడు నేను జబ్బుగా నుంటచేఁ బక్కపై నూరక పడియుంటిని. నా భార్య నా చేతులను గట్టిగాఁ బట్టుకొని "శపథ మొనరింపుఁడు! శపథ మొనరింపుఁడు! శపథ మొనరింపుఁ" డని యఱచెను. ఆమె స్వరము క్రమక్రమముగ హెచ్చి కడకొక హాహాకారమువలె నాకు వినవచ్చెను! గడగడ వడకుచున్న నా భార్య శరీరమును జూచి నేను మిగుల వెఱగంది "ఎన్నఁడును సార్వభౌమపదవిని గోరను"

అని ప్రతిజ్ఞ యొనరించితిని. అనంతర మామె నా యొమ్మునవ్రాలి వెక్కివెక్కి యేడ్వఁ దొడఁగెను. కొంత నెమ్మదియైనపిదప కొంచె మూఱట గల్గి యామె యీ హత్యాచరితంబంతయు సాంతముగ నాకుఁ దెలిపెను!

పరభేజ—అది యామె కెట్లు తెలిసినది?

శర్యార్—ఆమె తల్లియే చెప్పెనఁట!

పరభేజ—ఎవరికి?

శర్యార్—మొదట రీవాసామ్రాజ్ఞికిని, పిదప నా భార్యకును!

పరభేజ—ఇట్టి దౌరాత్మ్యమా!

శర్యార్—తమ్ముఁడా! సామ్రాజ్ఞి నన్నుఁ గూడఁ దనభీమ ప్రళయములోని కీడ్చి వైచునేమో యని వెఱగొందుచుంటిని.

పరభేజ—ఆమె యట్లొనర్చుట కీవేమి యపరాధ మొనరించితివి?—నీవేమియు భయపడకుము. ఇఁక పోయి శయనింపుము. మేల్కాంచి యుండిన మరల జబ్బు చేయును.

[నిష్క్రమించును]

శర్యార్—అయ్యో! నాతల తిరిగి పోవుచున్నది!—

[నిష్క్రమించును]

సప్తమదృశ్యము

ఉదయపురము—ప్రభాతకాలము

సామంతరాజులతో కర్ణసింహుఁడు నిలువఁబడి యుండును—ఆతని యెదుట షాజహాను నిలిచి యుండును.

షాజహాన్—రాణా! దక్షిణసీమనుండి మగుడి యరుదెంచి ఢిల్లీ పట్టణమును ముట్టడించితిని. కాని వీరాగ్రేసరుఁడగు మహాబత్ఖానుచేఁ బరాజితుఁడనై మరల దక్షిణదేశమునకుఁ బారిపోయితిని. అచట

నర్మదాశదనమందు మరల మహబత్ఖానుచే నోటువడి, వంగ భూమికి పారిపోయి యా దేశమును స్వాధీనముఁ గావించుకొంటిని.

కర్ణ— పారిపోవుచు వంగదేశము లోఁబఱచుకొంటిరా?

షాజ—అవును! వంగభూమి నుండి దురదృష్టవశమునఁ వెడల గొట్టఁబడి మాణిక్పూరుపోతిని. అచటఁ గూడ నాకు పరాజయము తటస్థించుటచే మరల దక్షిణదేశమున కిరిగితిని. మహబత్ఖాను మరల నన్నాసీమనుండి తఱిమివైచెను. దానంజేసి నేను మరల వంగదేశమునకుఁ బోయి, రోటస్దుర్గములో నా భార్యను దిగవిడిచి సైన్యముతో బహారంపూరును ముట్టడించితిని. అచటఁ గూడ మహబత్ఖానుచేఁ బరాజితుఁడనైతిని.

కర్ణ—షాహజాదా! (ప్రభూ!) మీశక్తి యత్యంతాశ్చర్యకరమైనది!

షాజ—అట్లనుటకు మాఱు 'మహబత్ఖాను యుద్ధకౌశల మత్యంతాశ్చర్యకరమైన' దనుఁడు.

కర్ణ—అట్టి మహబత్ఖానుతోఁ దామింతకాలము సంగరము సలుపుటే యాశ్చర్యకరము!

షాజ—అంతకాలము సమరము సలుపుటకుఁ గారణము సమ్ముఖరణమున నాకు శక్తి లేక పోవుటయే! నర్మదా యుద్ధమం దోడిపోయిన పిదప నేను చాటుమాటుగ నుండి రణమొనర్ప నారంభించితిని. అందుఁ గూడ బరాజితుఁడనై మరల నెదుటఁబడి యుద్ధమొనర్ప దొరఁకొంటిని! కాని తుదిమాఱు నా సైనికు లందఱు మరణించుటచే నిస్సహాయుఁడనై యిపుడు మీవారు రాణా కడ నాశ్రయ భిక్షమడుగు కొనవచ్చితిని.

కర్ణ—ఉదారచరితులగు షాజహాను ప్రభువులకు మీవారు దేశము తన శేషరక్తబిందువును కూడ నొడ్డి, రక్షణమొనఁగును—సామంతులారా! మీయభిప్రాయమేమి?

సామంతులు—రాణా యభిప్రాయమే మాయభిప్రాయము.

కర్ణ—దేశార్థము ప్రాణముల నర్పించుట మహాత్కార్యమే; కాని ధర్మార్థమసువుల వీడుట కంటె మహత్తరమైన కార్య మింకొకటేమియు లేదు—ఆశ్రితుల రక్షించుటకుఁ దన ప్రాణములనైన విడువ సిద్ధముగా నుండుటయే క్షత్రధర్మము!—సామంతులారా! యేమందురు?

సామంతులు—అవశ్య మవశ్యము!

కర్ణ—షాజహాను ప్రభూ! తాము నిర్విచారముగ నుండుఁడు. తన సర్వస్వమును గోల్పోయియైన మీవారు మీకు రక్షణ మొసఁగఁగలదు. మీవారు నేఁడు పూర్వపు మీవారు కాదు!—నేఁ డామె సర్వశూన్యయై హతవీర్యయై యున్నది! కాలము మారి నేఁడు మా దేశమాత దుర్భరదుఃఖముతోఁ గృశించియున్నది! కాని, దుర్దినములందుఁ గూడ మీవారు మీవారే! మీవారు నందొక్క రజపూతకీటకమైన లేకుండఁబోవునంత దనుక తాము నిరాపదులై యుందురని విశ్వసింపుఁడు.

షాజ—సామ్రాజ్ఞి సైన్యము మీవారు నాక్రమించిన నేమి సేయుదురు?

కర్ణ—ప్రభూ! శరణాగతరక్షణ దక్షులైన రసపుత్రులు మిమ్ముఁ గాఁపాడఁ దమ రక్తమును ధారవోయుదురు. ఆర్తజనరక్షణపరాయణుండై, క్షత్రధర్మానుసారముగ గయునిఁ గావ కృష్ణభగవానునితో భీమసంగ్రామంబు సలిపిన యర్జునుఁడు మావాఁడే. సామ్రాజ్ఞి సైన్యములు దమ్ముఁ బ్రతిఘటించు ననుభయమున క్షత్రియు లాశ్రితునిఁ బరిత్యజింతురా? సామ్రాజ్ఞి సైన్యము వచ్చినను, సామ్రాట్టు సైన్యము వచ్చినను రాజస్థానవాసులు వెఱపొందువారు కారు! మిమ్ముఁ గావ మీవారు వాసులు తమ ప్రాణములఁ

గోల్పోవవలసివచ్చినను, వెనుదీయరు. దానంజేసి తాము నిశ్చలచిత్తులై యుందురు—భీమసింహా! షాజహాను ప్రభు రక్షణార్థమై సామ్రాట్టు సైన్యముల నెదుర్కొన సమరసన్నద్ధులు కండని మీవారు యోధుల కానతి నొసంగుము. అప్రమత్తుండవై [illegible]ర్థము సైన్యముల నాయకత మొనరింపుము!

అష్టమదృశ్యము

నూర్జహాను—దర్బారు మందిరము—ప్రభాతకాలము

నూర్జ—ఏమి విశ్వాసఘాతుకత! యుద్ధమునఁ బరాజితుఁడై మొగలులకుఁ గప్పముఁ గట్టుచున్న కర్ణసింహుఁడు విద్రోహియైన షాజహాను పక్షము నవలంబించి మాతో నిపుడు సమరము సలుప సాహసించెనా! పాపమతఁడు మీవారు పతనము పూర్తికాలేదని తలఁచుచున్నాఁడు కాఁబోలు!

మహాబత్ఖాను—ఆశ్రితునిఁ బరిత్యజించుట క్షత్రియ ధర్మము కాదని యతఁడు వాక్రుచ్చెను.

జహాంగీరు—మహాబత్ఖానూ! నీశౌర్యసాహసములు శ్లాఘాపాత్రములు. కాళీకదనమందు రాణా సైనికులతోఁ బోరి, షాజహానును బరాజితుఁ గావించి, విజయుండవై మొగలు సింహాసనమును గాఁపాడితివి! అంతియ కాక నాపుత్రుని మరల నాకొసఁగితివి!

మహాబత్ఖాను—[శిరంబొకించుక వంచి వినయమును జూపును]

నూర్జహాను—సేనాధిపతీ! వీర్యవంతుఁడవగు నీకు మేము ధన్యవాదము చేయుచుంటిమి.

మహాబత్ఖాను—(మరల తలవంచి ధన్యవాదము నందుకొనును.)

జహాం—మహాబత్ఖానూ! నీవుపోయి, సమ్మానపూర్వకముగ షాజహాను నిటకుఁ గొనిరమ్ము. మంత్రి, యుమ్రావులు, సైన్యాధ్యక్ష

సామంతుల యెదుట మేము వాని కభ్యర్థన మొనఁగ దలఁచుచున్నాము.

మహాబత్—మంచిదట్లే తీసుకొనివచ్చెదను.

[సలాము నొనరించి నిష్క్రమించును.]

నూర్జ—సార్వభౌమా! షాజహానును సాదరముగ నభ్యర్థించుటుచితమే! కాని యొకమాత్రమైన విచారణ సలుపక వానిని విడచివేయుట యుక్తముకాదు. కుమారుఁడైనను, అతఁడు విద్రోహియను విషయమును మఱువకుఁడు.

జహాం—తనయుపరాధమును మన్నించివైచితినని, షాజహానున కెఱింగించితిని. ఇపుడు విచారణ సల్పుట యుక్తముకాదు! న్యాయ విచారణ మొనరించుతఱి మొగలు ప్రభువు పుత్రపుత్రికా విచక్షణతఁ జూనఁడనియు, వాని న్యాయవిచారణవిధాతృవిధానమువలె వాడియై—తీవ్రమై, పక్షపాత రహితమై—నిర్మలంబై సరళమై యుండుననియు భారతవర్షమందలిఁ బ్రజలెల్లఁ జెప్పుకొనుట మీరెఱుంగుదురు కదా!

జహాం—న్యాయవిచారణయా! సామ్రాజ్ఞీ! ఆదినములు గతించిపోయినవి. నేనిపుడు చక్రవర్తిని కాను. నాయందుండిన రవంత చక్రవర్తిత్వము గూడ నొకమహాప్రవాహమందుఁ గొట్టుకొని పోయినది! నాయందిపుడు శేషించినది—పితృప్రేమయే! నూర్జహానూ! న్యాయ విచారణ సలుపవలసిన యెడల నీవును నేనును కూడ నేఁడు శిక్షార్హుల మగుదుము.

నూర్జ—అయినను, తాము సార్వభౌమపదవి నలంకరించు నంతదనుక న్యాయవిచారణాభినయ మొకించుకఁ జూపు టవసరము కాదా! విచారణమను లటన మొకించుక వెల్లడించి తదనంతరము షాజహానును విడిచిపెట్టఁ గోరుదు రేని విడచివేయుఁడు. సార్వభౌముని

న్యాయవిచారణపైఁ బ్రజలకుఁగల గాఢవిశ్వాసము నిర్భీతరీతమున బలవంతముగఁ జలింపఁ జేయుట యుచితము కాదు! బహిరంగ విచారణ యొకింత యావశ్యకము! పిమ్మటఁ దనూభవునకు విడుదల నొసఁగినను బాధలేదు.

జహాం—అట్లే కానిమ్ము. నాయభ్యంతర మేమియు లేదు. నీయిష్టమెట్లో యట్లే కానిమ్ము.

నూర్జ—నామానరక్షణార్థము మాత్ర మా విచారణ నన్నే సేయనిండు. నాయెడ నిర్లక్ష్యము వహించి నాపై ఘోరాపనింద మోపి షాజహాను మీ పేరఁ బత్రము లిఖించెను. నాయభిమానమును గాపాడుకొన మీకుమారుని విచారణఁ జేయు సమ్మానము నాకే యొసఁగుఁడు.

జహాం—మంచిదట్లే యొసఁగెదను. కాని విచారణసమయమందు నేను నీ యెదుట నుండవలయును!

నూర్జ—(మందహాస మొనరించి)—సహధర్మచారిణిపై దేవరకు సంపూర్ణవిశ్వాసము లేనట్లు తోఁచుచున్నది—ప్రభూ! మీ యభీష్టానుసారముగనే యాచరింపుఁడు.

జహాం—అదిగో! షాజహాను వచ్చుచున్నాఁడు.

(మంత్రి యుగ్రావు సైన్యాధ్యక్షమహాబత్ఖానులతో షాజహాను దర్బారు మందిరము బ్రవేశించి, జనకున కభివాదన మొనఁగును. సామ్రాట్ సింహాసనమునుండి లేచును; కాని, తనపై నూర్జహాను కఠోర దృష్టులఁ బఱపుటచే నతఁడు మరల నిజపీఠమం దాసీనుఁడగును!)

జహాం—షాజహానూ! నీ కీ రాజధానియందు గౌరవపూర్వకముగ స్వాగత మొసఁగుచున్నాము.

షాజహాను—(చక్రవర్తిని విలోకించి) అది దేవర యనుగ్రహము!

నూర్జ—కాని; షాజహానూ! నీ వపరాధివి! దానం జేసి ముందుగ

నిన్ను విచారింపవలయును.

షాజ—విచారణయా!

నూర్జ—అవును విచారణయే! షాజహానూ! నీపై మోపఁబడిన దోషమేమో నీ వెఱుంగుదువు.

షాజహాను—(విస్మయంబున జహాంగీరును విలోకించుచు నిలువంబడి, నూర్జహానుతో) ఎఱుఁగను.

నూర్జ—అట్లైన నేనే యెఱింగించెద. నీ ప్రథమ దోషమేమన: రాజ్యకాంక్షచే నీవు రహిమానురాజా ద్వారా నీ సోదరుఁడగు ఖుస్రును హత్యఁ గావించితివి. అట్లొనరించితివని నాతప్పు నొప్పుకొనని యెడల సాక్ష్య మొసఁగుటకై రహిమానును నిచటకు రప్పించెదము. నీ ద్వితీయాపరాధము! నీవు నీ జనకునకు విరుద్ధముగ విద్రోహము సలిపితివి! దీని నొప్పుకొనక తప్పదు. తృతీయాభియోగము. కొంత సైన్యముతో భారతవర్షమందు భీషణసంక్షోభము నుద్భవింపఁ జేసితివి! ఈ నేరములన్నిఁటి కిపుడు నీవు సమాధానము చెప్పుకొనవలయును.

షాజ—సార్వభౌమా! వీనికిఁ బ్రత్యుత్తరము నా జాబునందే వ్రాసికొనియున్నాను. ఇపుడు మరల దాని వెల్లడింప వలసినపని లేదని నా తలంపు.

నూర్జ—పని లేకేమి?

షాజ—సార్వభౌమా?

జహాం—షాజహానూ! ఈ నేరముల కీవు పత్రమందేమి యుత్తర మొసఁగితివో, దానినే నేఁడీ బహిరంగసభయందు గూడ వ్యక్తీకరించుట మంచిది!

షాజహాను—(క్షణకాల మూరకుండి చక్రవర్తిపై స్థిరదృక్కులఁ బఱపును)

చక్రవర్తి—(తలవంచుకొని కూరుచుండును)

షాజహాను—(మెల్లగ) నా "నేరముల" కుత్తర మెవరి కొవఁగవలయునో తెలియకున్నది. ప్రస్తుతభారత శాసనకర్త అక్బరు సార్వభౌముని తనయుండగు జహాంగీరో, శేర్ ఖానుని యొక్క విధవయైన నూర్జహానో నాకు బోధపడుట లేదు!

నూర్జ—షాజహానూ! నీ వపరాధివి! చేతుల జోడించుకొని నిలువఁబడుట నీకుఁ దగును కాని పరిహాసములోనికి దిగుట తగదు.

షాజహా—(జనకునుద్దేశించి) నే నీమెతో వాగ్వాద మొనర్చుటకు రాలేదు. తాము నిక్కముగ నాపై మోపఁబడిన యపనిందలకు సమాధానము బడయఁ గోరుచుంటిరా?

జహాం—షాజహానూ! అవును.

షాజ—[క్షణకాలము నీరవుఁడై యుండి]—అట్లైన, నా యపరాధమును మన్నించి, తాము నన్నిచటికి రప్పించుట నన్ను బంధించుటకై పన్నిన మాయోపాయమా?

నూర్జ—షాజహానూ! నీ విపు డెవరితోఁ బ్రసంగించుచుంటివో యెఱుంగుదువా?

షాజ—నూర్జహానూ! ఎఱుంగుదును. ఎఱుంగక పోలేదు! నేఁ బ్రసంగించుచున్నది నా జనకునితో!—జనకా! మీ పక్షమున నేను విద్రోహము సలుపుట నిక్కమే! కాని ఎదుటఁబడి యుద్ధమొనర్చితిని గాని మిమ్ము మోసగింప లేదు! ఓడిపోయితిని. అది దైవయోగము. ఈ మహాబత్ఖానే నన్నుఁ బ్రతిఘటించి నిలువకున్నచో నే నీమెను, తలఁబట్టుకొని యీ సింహాసనమునుండి యీడ్చివైచి యస్థికుండమున దొరలించి యుందును. మీరప్పుడా దృశ్యమును, చెంత నిలచియుండి మహదానందముతోఁ జూచెడివారని యీ బహిరంగసభయందు చెప్పుచుంటిని!

జహాం—(క్రుద్ధుఁడై)—షాజహానూ! నోరు సంబాళించుకొనుము!

షాజ—మీ యాజ్ఞ శిరసావహించుచున్నాను.

నూర్జ—షాజహానూ! నన్నిట్లు నిండుకొలువునఁ దిరస్కరించుట మహాప్రమాదమని యిప్పుడే నీకు బోధ చేసెదను. నీ గర్వభంగము నొనర్చు టెట్లో నే నెఱుంగక పోలేదు! నీ వొనరించిన యపరాధములకై నీ కొక వత్సరము కఠిన శిక్షను విధించితిని! [మహాబత్ఖాను నుద్దేశించి]—సేనాధిపతీ! కండకావరమున నోడ లెఱుంగని యీ మూర్ఖుని పెడ రెక్కల విఱిచికట్టి, కారాగారమునకుఁ గొనిపొమ్ము! షాజహానూ! సిద్ధముగ నుండుము!

మహాబత్—సామ్రాజ్ఞీ! మన్నింపుఁడు. కల్ల యభయ మొసంగి మోసమున నితని నిచటకు రావించి చేఁ జిక్కించుకొని, యిప్పుడు బంధింపఁ దలఁచుచున్న మీ ఘోరమాయాప్రపంచమున నీ మహాబత్ఖాను కాలిడఁడు!

నూర్జ—మహాబత్! నీవు భృత్యుఁడవు! నీ కార్యము మా యాజ్ఞల నెరవేర్చుటయే గాని, న్యాయాన్యాయ విచారణ సలుపుట కాదు!

మహాబత్—అట్టి యన్యాయపు శాసనములఁ దలఁదాల్చుట కిష్టపడఁడు.

నూర్జ—ఏమీ! ఇష్టపడఁడా! అట్లైన నీవు కూడ విద్రోహివే!—సైనికులారా! ముష్కరుఁడైన యీ మహాబత్ఖానును బంధించుఁడు!

మహాబత్—బంధింపుఁడు!—బంధించుట కెవరికి సాహసముండునో వారు వచ్చి బంధింపుఁడు. సైనికులారా! ఈమాటలాడుచున్నది మహాబత్ఖాను. తెలిసినదా! మహాబత్ఖా నిరువది వత్సరముల నుండి మీకు సేనాధిపతియై యున్నాడు. ఈయిరువది వత్సరముల నుండి మహాబత్ఖాను మిమ్ము జాలసారు లుత్సాహముతో

యుద్ధభూములందు నడిపియున్నాఁడు. అనేక యుద్ధములందు మీతోఁ గూడి విజయము లంది ప్రజాసమ్మానములఁ బడసి సర్వజన ప్రేమపాత్రుం డైనాఁడు! ఎవరికి సాహసముగలదో వారలట్టి మహాబత్ఖానును బంధించి యీసామ్రాజ్ఞి యాజ్ఞ నెరవేర్పుఁడు.

(అందఱు నిస్తబ్ధులై యుందురు)

నూర్జ—ఏమి! ఈకార్య మొనర్ప మీలో నెవరికిని సాధ్యము కాదా! సైనికులారా! మీయం దొకం డైన మగవాఁడు లేఁడా?

మహాబత్ఖాను—(జహాంగీరు నుద్దేశించి) సార్వభౌమా! నన్ను బంధించి వేయుఁడు! మీరట్లొనరించిన నే నేమియుఁ బలుకను! [చేతులు జాపును.]

జహాం—పరాక్రమధుర్యా! నిన్ను బంధింపఁగలుగు శృంఖలము లింకను తయారు కాలేదు! నిన్ను నేను క్షమించితిని! ఇఁక బొమ్ము!

నూర్జహాను—(దివాలున లేచి నిలువంబడి భీషణస్వరమున) అట్లు విడచుట యసంభవము! నూర్జహాను సామ్రాజ్ఞి యీగభీరపారావారమందు మునిఁగిపోవనైన మునిఁగిపోవును. లేక దాని వక్షమును తనకడ కాలితోఁ దన్నివైచి యతివేగముగ ముందుకుఁ బోవనైనను పోవును. కాని యీసముద్రతరంగములందిటునటు నుయ్యాల లూగుచుండుట కిష్టపడదు! మహాబత్ఖానును బంధించుట కెవరికి సాధ్యము కానిచో, నేనే స్వయముగ వానిని బంధించెదను! భారతసామ్రాజ్ఞియైన నూర్జహాను నడ్డుకొను టెవరికి సాధ్యమో చూచెదగాక!—[ఇట్లని సింహాసనమునుండి దివాలున లంఘించి వేగముగ ముందునకుఁ బోవును]

లయలా—(తక్షణమే నేపథ్యమునుండి దర్బారుమందిరములోనికి దుమికి గంభీరభాషణంబుల)—"నూర్జహానూ! ఎవరికి సాధ్యమో చూచెదవా! చూడు మిదిగో లయలాకు సాధ్యము!"

సైనికులు—[స్తంభితులై పోదురు]

లయలా—సామ్రాట్! మొగము వాల్చి సింహాసనమందుఁ గుంటివానివలెఁ గూరుచుండి, యీగయ్యాళి స్వేచ్ఛాచారము నూరక విలోకించుచుంటివా! నీపౌరుషమంతయు నేమైపోయినది! పురుషులింతయధోగతిపాలైపోయిరా! ఛీఛీ! సిగ్గు సిగ్గు!! [షాజహాను నుద్దేశించి]—రాజకుమారా! స్వయముగ సార్వభౌముఁడే నిన్ను క్షమించివైచెను! నీవు విడుదల నొందితివి.—మహాబత్ఖానూ! నిక్కముగ నీవు మహాబత్ఖానువలెనే యాచరించితివి! ఇందుండి నీవరుగవచ్చును! నీవు విడిచిపెట్టబడితివి. చక్రవర్తి యాజ్ఞ ననుసరించి నీకిచ్చ వచ్చిన చోటికరుగుము!—రాక్షసీ!—నూర్జహాన్! సామ్రాజ్ఞీ స్థానము నలంకరించితినను గర్వంబున మిట్టిపడుచుంటివా? నీగర్వము శీఘ్రకాలముననే యణఁగిపోవును. యువరాజగు ఖుస్రు హత్యాపరాధము నీతలపైఁబడి యున్నదని నే నీ బహిరంగసభయందు స్పష్టముగఁ బలుకుచుంటిని! సాధ్యమగుచో నీ నిర్దోషత్వమును ఋజువుపఱచుకొనుము.

(తల్లియు గూతురును పులులవలె నాకొలువుకూటమున నిలచియుండి యొండొరులఁ దీవ్రదృష్టులతోఁ జూచుకొనుచుందురు)

తెరపడును.

శ్రీ

నూర్జహాన్

చతుర్థాంకము

ప్రథమదృశ్యము

అసఫ్‌యొక్క యింటి వెలుపల—ప్రభాతకాలము

రాజమందిరమందలి కొందరు ఉద్యోగస్థులు గూరుచుండి ప్రసంగించుచుందురు.

లంబకేశుఁడు—అయిందా లేదా?

దీర్ఘకర్ణుఁడు—ఏమి? ఏమి?

ఉన్నతోదరుఁడు—ఏమో చెప్పు చెప్పు! దబ్బున!

లంబకేశుఁడు—నేను చెప్పినట్లయిందా లేదా?

దీర్ఘకర్ణుఁడు—ఏమిటీ?

లంబకేశుఁడు—సామ్రాజ్యాని కిపుడు సామ్రాట్టు ప్రక్క చూవుతూ వున్నా శీఘ్రములో బృష్టమును చూవుతాడని చెప్పలేదా?

కృష్ణవర్ణుఁడు—అవునవును. నీ వామాట చెప్పడము నిజమే! నిజమే నోయి!! నిజమే!!!

ఉన్నతోదరుఁడు—మేసు దేశములో సూర్యుఁడొక మూటస్తమించి మళ్ళా ఆరుమాసములవఱకు ఉదయింపడని విన్నాను! మన రాజన్లో కొంతకాలమువఱకు మనకు గనపడడని తోస్తున్నది.

లంబకేశుఁడు—అవు నిపుడు రాజ్యం చేసేది జహాంగీరు కాదు—

నూర్జహాను అమ్మవారు!

కృష్ణవర్ణుఁడు—మీ రేమన్న సరే, ఆయమ్మవారి ప్రభుత్వములో మనము సుఖంగానే యున్నామని చెప్పవలెను!

లంబకేశుఁడు—నీవు పొందేసుఖ మేమిటి?

దీర్ఘకర్ణుఁడు—ఏమి సుఖమా! దేశమంతటా దివారాత్రములూ నృత్యగీతసురాప్రవాహాలు ప్రవహించిపోవడము లేదా? వానిసుఖ మెంతో వేఱే చెప్పవలెనా?

ఉన్నతోదరుఁడు—ఆప్రవాహాలపైన, అపుడపుడు తరంగాలు లేవక పోతే వాటివలన విశేషానిష్టము కలుగుతుంది.

దీర్ఘకర్ణుఁడు—అదేమిటి?

ఉన్నతోదరుఁడు—నీకు తెలియదా! సామ్రాట్టు అనుమతి లేనిదే, యే యుద్యోగికూడా సారా త్రాగగూడదనిన్నీ, అతడు తిరిగి ఆజ్ఞయిచ్చినపుడంగఱూ సారా తప్పక త్రాగవలెననిన్నీ, ఒక హుకుము జారీయైనట్లు నీకు తెలియదా?

కృష్ణవర్ణుఁడు—ఒరే! మూర్ఖా! కొంపతీసి వేశావురా!—అడిగో కిష్కింధాపురాగ్రహారీకుడు వచ్చి పడ్డాడు!

దీర్ఘకర్ణుఁడు—మన యువరాజును కఠారితో బొడిచి చంపివేసిన వాడు వాడే కాదు?

లంబకేశుఁడు—అవు నా పాపండుడే!

ఉన్నతోదరుఁడు—ఛీఛీ! ఈ పాడుముండాకొడుకొచ్చి, మనరంగమంతా చెడిపేసేటట్లున్నాఁడు!—ఆహా! ఏమిరా! నీనడక! అచ్చంగా గజ్జెలగాడి పెద్దన్నగారిలా వున్నావు!

దీర్ఘకర్ణుఁడు—చక్రవర్తి కొడుకును చంపివేసి కూడా యీగాడిదింకా బ్రతికి వుండటం నాకు చాలా ఆశ్చర్యంగా వున్నది!

ఉన్నతోదరుఁడు—ఉరికే బ్రతికి వున్నాఁడా?—బాగా పెఱుగు

చున్నాఁడు ! వాడిబొజ్జ కనపడటంలేదా ? మా పెద్దగంగాళంలా వున్నది !

కృష్ణవర్ణుఁడు—ఈగాడిద 'రాజా' మెట్టుమీదనుంచీ 'మహారాజా' మెట్టుమీద కిట్టే యెక్కిపోయాడు !

ఉన్నతోదరుఁడు—ఎక్కిపోడా ? నా డిప్పుడు శివుని విడిచిపెట్టి దుర్గాధ్యానము చేస్తున్నాఁడు. వాడిపై సామ్రాజ్ఞి కృపాదృష్టిపడింది!! పడిందిరా!! పడింది!!!

దీర్ఘకర్ణుఁడు—సరే కాని, కొడుకును చంపివేసిన, ఆ పాత రాజు నేమీ చేయక చక్రవర్తి యూరకున్నాడేమి ?

ఉన్నతోదరుఁడు—ఒరే దీర్ఘకర్ణా ! నీ కాల్టే—అబ్బే!—నీకు నిజంగా రాజనీతి యేమీ తెలియనట్లు కనుపించుతోంది !

కృష్ణవర్ణుఁడు—ఒరే ! వున్నతోదరా ? నీవు క్రియా విశేషణాలన్నింటినీ వొకే నిశ్వాసములో విడిచిపెట్టేశావు !

[రహీమాను ప్రవేశించును.]

కృష్ణవర్ణుఁడు—ఓహోహో ! మహారాజ్జీ ! మహారాజ్జీ ! వచ్చావురా చవటా!!

లంబకేశుఁడు—జయ్ మహారాజాగాడికి—జయ్ ! జయ్ మహారాజాగాడికి జయ్!!

రహీమాన్—హిహిహి! (నవ్వు) ఇదంతా మహాశయుల అనుగ్రహం! మహాశయుల అనుగ్రహం!!

కృష్ణవర్ణుఁడు—మహాశయా ! యువరాజా నొక్కదెబ్బలో మట్టుపెట్టివేసి, వొక్క దాటులో మహారాజ్ బిరుదము పొందినావు ! మీ ఘనకార్యాన్ని మీ అవలీలలంఘనాన్ని మే మెన్నడు మఱచిపోలేము ! అవునా కాదా? ఏమంటావురా మహారాజ్జీ !

ఉన్నతోదరుఁడు—'రాజా' మెట్టులోనుండి 'మహారాజా' మెట్టులోకి

వొక్కటే దాటు!—ఏమి దాటుది దాటు!—కిష్కింధాపురవాసి వనిపించుకున్నాడు [మఱొండు యుద్యోగి నుద్దేశించి] దీర్ఘకర్ణా ! వీడు త్వరలో 'మహారాజవుతా'డని చెప్పలేదా !

రహీమాన్—హిహిహిహి!—

లంబకేశుఁడు—చూడు చూడు వాఁ డెల్లా తిరిగి పోతున్నాడో ! చూడు ! గుండ్రంగా తిరిగి పోతున్నాడురా ! వ్వూః! ఏమిరా నీ రూపు ! నీ అందంనుండా!!

దీర్ఘకర్ణుఁడు—సరిగ్గా కుమ్మరిపురుగులాగ తిరిగి పోతున్నాడురా!

ఉన్నతోదరుఁడు—దీర్ఘకర్ణా! మామంచిపోలిక కనిపెట్టేవురా!—

కృష్ణవర్ణుఁడు—ఒరే ! మహారాజ్జీ ! ఖుస్రును చంపివేసి మీరు చేసిన మహోపకారమును, వొక తల్లికడుపున పుట్టిన తమ్ముఁడుకూడా చెయ్యలేడని షాజహాను చెప్పాడురా !

రహీ—హీహీహీహీహీహీ— అవును! అవును ! ! అల్లాగల్లాగా ! ! సామాన్యకర్తవ్యం మాత్రం ! సామాన్యకర్తవ్యం మాత్రం!!

లంబకేశుఁడు—ఇది కర్తవ్యమా ! పాడుముండాకొడుకా ! ఇది కర్తవ్యమా! సరే నా కర్తవ్యం కూడా చూపిస్తాను నిలబడు! [ఇట్లని లంబకేశుఁడు రహీమాను నొక్కతన్ను తన్న, వాఁడుకు బర్విడ, నతఁడు చివాలున లంఘించి, పలాయన మొనరించును.]

కృష్ణవర్ణుఁడు—మా మంచిదుముకు దుమికేద్రా!—కిష్కింధావాసి దగ్గిరా నీ చలాకి !

దీర్ఘకర్ణుఁడు [లంబకేశునుద్దేశించి]—ఇవుడు నీతల కాచుకో. వీడు సామ్రాజ్ఞి ప్రాణమని మెఱుగవు కాబోలు!

లంబకేశుఁడు—ఈ కటికివాణ్ణి కాటికంపినతర్వాత నాతల నీయవలసివచ్చినా, యిచ్చివేస్తాను!—సామంతుడు! అడవినక్క!! వీనుగరాయుడు!!!

ఉన్నతోదరుడు—ఓరే వీడు అడవినక్క కాడు! వీడికీ నక్కకూ చాలభేదమున్నది!—వీడు సరిగా కుమ్మరిపురుగే! దీర్ఘకర్ణా! మా మంచి పోలిక కనిపెట్టేవురా! వీడికి దానికీ సరిగ్గా సరిపోయింది!

దీర్ఘకర్ణుడు—అదిగో! మంత్రిమహాశయుడిక్కే వస్తున్నాడు.

(అసఫు ప్రవేశించును.)

ఉన్నతోదరుడు—మంత్రిమహాశయా! పాదుషానేడేమైన క్రొత్త హుకుమును జారీచేసెనా?

అసఫ్—అవును. క్రొత్తహుకుమొకటి బయల్పడెను. నేటిరాత్రి మీరందఱు సారాత్రాగి మీ చిత్తమువచ్చిన ట్లున్మాద క్రీడలం దేలవలయునని చక్రవర్తి యాజ్ఞయొసంగెను!

ఉన్నతోదరుడు—శోభనాల్లా! (వహవ్వా!) ఏమిరా మనఅదృష్టం! ఈ హుకుమున కేదో అర్థముండకపోదు. అది తెలియుటము కష్టముకాదు!

అసఫ్—కాని,—

ఉన్నతోదరుడు—ఇంతలో 'కాని' దూర్చినయెడల నేను పెడబొబ్బలు పెడతాను తెలిసిందా!

అసఫ్—'కాని' వుండుట దీనిలోకాదు, వెలపల!

దీర్ఘకర్ణుడు—ఆ 'కాని' యేమి!

అసఫ్—ఆ 'కాని' యందు మీకెవరికీ యిష్టములేనట్లు తోస్తున్నది. కాని, అది చాలామంచి 'కాని'!

కృష్ణవర్ణుడు—ఎల్లా!

ఉన్నతోదరుడు—కాని.—కాదు!—మఱి—

అసఫ్—'కాని'!

ఉన్నతోదరుడు—'ఆకాని' యేదో చెప్పివేయి. తర్వాత మేమెందుకైనా సిద్ధపడతాము.

అసఫ్—అట్లైతే వినండి. చక్రవర్తి తనచెవులు కుట్టించుకొని, కుండనాలు పెట్టుకొని, తన యధీనమందుండే వుద్యోగస్థులందఱినీకూడ తనలాగా వుండమని యాజ్ఞయిచ్చాడు! కాబట్టి మీరందరూ శీఘ్రంగా స్వామివారి సెలవుప్రకారంనడవాలి. లేకుంటే మీమీ నౌకరీలు దక్కవు!

దీర్ఘకర్ణుడు—ఏమి?

అసఫ్—ఇంకా యేమేమేమి?

కృష్ణవర్ణుడు—మెమ్మెమ్మ తెత్తెమ్మ!

అసఫ్—అదేమి?

కృష్ణవర్ణుడు—అదొక తమాషామాత్రమే! రాజుగారిపుడు తమాషాలలోకి దిగాడు!

అసఫ్—అట్లైతే ఆజ్ఞాపత్రం చూడండి?

[ఆజ్ఞాపత్రమును చూపును.]

లంబకేశుడు—ఇట్టిదేదో జరుగకమానదని నేనీవఱలోనే చెప్పివున్నాను! చక్రవర్తి యింత పనికిమాలినవాడు కాకుంటే, రహీమానుపామండుడు రాజాయై, పిదప మహారాజవుతాడా!

దీర్ఘకర్ణుడు—నిజంచెప్పేవో పొడుగుజుట్టు పెదబాబూ!

ఉన్నతోదరుడు—అవునోయి చెవలపోతు బావా!

కృష్ణవర్ణుడు—బొజ్జకనకయ్యా గొప్ప రసికుడే!

ఉన్నతోదరుడు—నువ్వా చెప్పాలీఅంట్ల తప్పేలావలె రంగూనువ్వా! ఇత్తడిసుబ్బిలా మొగమునువ్వా! పొడుంకాయవలె ముక్కునువ్వా! ఎలకపిల్లవలె పిలకానువ్వా!—

దీర్ఘకర్ణుడు—ఓరుండవో! నీకు సలాము! ఇప్పుడు కొండవిరిగి మీఁద పడింది!

ఉన్నతోదరుఁడు—అవునవును. గొప్పచిక్కొచ్చింది! మనమే యిక తమ్మెట్లు, దుద్దులు, నాగరము, రాగిడీ, దూసుగళ్ళు, నానూ, పట్టెడా, కాసులపేరూ, అడ్డబాసా, పుస్తెల్లోనానూ, సత్తు, ముక్కుపుడక, మురిడీగొలుసులు, పోచీలు, మిరియాలపేరులు నంకీలూ ధరించటం మొదలుపెట్టితే, యిక యింట్లోవుండే మన యిల్లాండ్రేమిచేస్తారు?

దీర్ఘకర్ణుఁడు—చెవిలో కలంపెట్టుకొని దస్తావేజులు వ్రాయటం మొదలుపెడతారు!

లంబకేశుఁడు—అహుకుముకూడ యెప్పుడో వొకప్పుడు బయల్పడుతుంది. చూస్తోవుండండి!

దీర్ఘకర్ణుఁడు—అతివి యిష్టప్రకారంగా జరిగిపోవాలి కాబోలు! ఏమి హుకుం యేమిహుకుం! ఇదంతా ఆయమ్మవారి మాహాత్మ్యము!

కృష్ణవర్ణుఁడు—అవునల్లాగే కనుపించుతోవుంది! రాజే యిటువంటి వేషాలకి దిగుతోవుంటే, ప్రజలము మనమేమి చెయ్యగలము? మనముకూడ వాడిలాగానే యేడవాలి! ఇక సందేహ మెందుకు? కముసాల మల్లయ్యను పట్టుకుందాం రండి!

ఉన్నతోదరుఁడు—'యథా రాజా తథా ప్రజా! యత్కించ దురితమ్మయీ!' వలెనున్నది! 'ఓం ఓం!' అంటో పదండి!

లంబకేశుఁడు—ఛీ ఛీ! ఆడాళ్ళలాగు మాట్లాడుతో వున్నారేమిరా! చెవులు కుట్టించుకోడానికి మనము మగవాళ్ళము కాని, ఆడవాళ్ళం కాము! అలాచేయమని బలవంత పెడితే, తిరగబడదాము! కానిన వాళ్ళలకు పట్టేగతి మన కెందులకు?

ఉన్నతోదరుఁడు—మీరందఱూ యేమి చేస్తారో, నేనూ అదే చేస్తాను!

దీర్ఘకర్ణుఁడు—అవునవును! నేనూ మా బావజియ్యమూమ చేసినట్లే

చేస్తాను! ఎల్లాగైనా అది పెద్దతలకాయి!

కృష్ణవర్ణుఁడు—మా చెవులపోతు స్వాములవారెవ్వుడూ యిల్లా సెలవిస్తూ వుంటాడు!

అనఫ్—తుదకేమి నిశ్చయము చేశారు? —చెవులు కుట్టించుకోవడమా లేక విద్రోహం సలపడమా?

లంబకేశుఁడు—మీరు పరిహాసం చేస్తున్నారు! చక్రవర్తికి మంత్రిగా ఉండిన్నీ—

కృష్ణవర్ణుఁడు—అవును! బాబు పూర్తిగా బూడిద కాకముందే యితఁడు మంత్రిగారైనాడు! భావమరదులకు లోటేమి! నేను కూడా చక్రవర్తికి భావమరదినై యుంటే, యీ పాటికేమగుదునో చూపేవాణ్ణి!

అనఫ్—అలాగే! కాస్త నేవుండు.

ద్వితీయదృశ్యము.

నూర్జహాను మందిరము—రాత్రి కాలము.

నూర్జహానేకాకినియై, ఆ యాగారమందు నిలువంబడి యుండును.

నూర్జ—ఇదికూడ మదమే! శక్తి యొక్క శిఖరము నధిష్ఠించితిని. అయిన నింకను మీదికి బోఁగోరుచుంటిని! కాని నూర్జహానూ! జాగ్రత్తసుమీ! నేఁడు నీవా శిఖరాగ్రమందు నిలువఁబడితివి! జాగ్రత్త!—కాని, కాని, అల్లెందులకు?—జాగరూకత యెందులకు?—భయమేమి? —ఎవరినిగూర్చి భయము? —నా వృత్తిని గూర్చియా!—ఎవతెకొఱకై యిన్ని రాద్ధాంత సిద్ధాంతములు జరిగెనో,—యే బాలకోసమై యిట్టిప్రళయము గావింపఁబడెనో, ఆమెయే విద్రోహము నర్చెనా? ఇఁక తాళుటెవరికొఱకు?—నేఁ డన్ని బంధనములఁ గోసివైచికొని వెల్వడితిని! ఈ విశాల విశ్వ

మందు నేఁడు నేనొకర్తుకనే యున్నాను! ఇఁక నేనెవరినిఁజూచి వెఱ
గొందవలయును!—అట్టి భయమెందులకు?—మంచిది! నూర్జ
హానూ! నీహయమును వేగముగ ముందుకుఁ బోనిమ్ము. క్రిందఁ
బడిపోదునేమో యని వెఱువకుము! పడిన పడుదువు! జయము
లేకున్న నపజయము!—బ్రతుకు లేకున్న మృత్యువు!—వెనుదిరుగ
వలయునను వాంఛను చంపివేసుకొనుము!—

[అసఫ్ జిహాంగీరులు ప్రవేశింతురు]

జిహాం—సామ్రాజ్ఞీ! తనపై మోపఁబడిన నేరమునకు సమాధాన
మిమ్మని మనము మహాబత్ఖానునెంతనిర్బంధించినను, అతఁడిచ్చు
వాఁడు కాడని మన మంత్రి చెప్పుచున్నాఁడు.

నూర్జ—ఎందుల కొసఁగఁడు?—ఒసఁగ కేమిచేయును?

అసఫ్—చక్రవర్తి యాజ్ఞను దిరస్కరించును. లేదా విద్రోహము
సలుపును—సామ్రాజ్ఞీ! రాజు తండ్రివంటి వాఁడనియు, రాజ్య
మాతనిభార్య యనియు, ప్రజలాతని పుత్రులనియుఁ దెలిసికొనుము.
ఏలిక ప్రజల నాదరపూర్వకముగఁ బాలించిన, వారలు ప్రేమతోఁ
దమ రాజును సేవింతురు. కాని నిష్కారణముగ రాజు ప్రజలయెడఁ
గ్రౌర్యము సూపినచో వారుకూడ నట్లే క్రౌర్యము జూపుదురు.

నూర్జ—చూచనిమ్ము! అందులకై మేము వెఱగొందు వారముకాము!
విద్రోహము నెట్లణఁగఁ ద్రొక్కివేయవలెనో విరోధుల నెట్లు
చించి చెండాడవలయునో మేమెఱుఁగక పోలేదు.

జిహాం—ప్రేయసీ! సైనికులపై మహాబత్ఖానునకుఁగల యత్యంతప్రతి
పత్తినిగాంచి, నీవే యాతనిని సైన్యాధిపత్యమునుండితీసివైచి వంగ
సీమకు సుబేదారుగ నియమించిన బాగుండునని చెప్పితివి. అందుచే
వానిని పరభేజాకు లోఁబడి సుబేదారుగ నుండ నానతిచ్చి వంగ
భూమి కంపితిని—ఇపుడందులకుఁ గూడ నీయభ్యంతరమున్నట్లు

తోఁచుచున్నది.

నూర్జ—అభ్యంతరమునకుఁ గారణములేకున్న నభ్యంతర పెట్టకయే
యుందును! మహాబత్ఖాను, ఒరిస్సాసీమను జయించి, నూరేనుఁగులను
స్వాధీనము జేసుకొని యింత దనుక వాని నాగ్రాకుఁ బంపుట
యనవసరమని తలఁచెను! కొల్లగొట్టిన ధనమంతయు చక్రవర్తిది
కాని, సేనాధిపతిది కాదు!

అసఫ్—ఏనుఁగులను బంపవలసిన కాల మింకను మించి పోలేదు.

నూర్జ—మించిపోలేదా? అసఫూ! నీవు నీమంత్రిత్వమున కవమానము
దెచ్చుచుంటివి! చక్రవర్తి ప్రభుత్వమును నిస్సంకోచముగఁ దిరస్క
రించి—యిదియే తగిన యదనని తలఁచివంగ దేశమున మహాబత్ఖాను
విద్రోహబీజమును నాట నమకట్టెను! ఇట్లని వాని ప్రస్తుత
ప్రవర్తనము చెప్పక చెప్పుచున్నది!

జిహాం—అతఁ డిట్లొనర్చుట యసంభవము.

నూర్జ—ప్రభూ! అసంభవ మేమియు లేదు. ['Imposibility' is to be
found in the Dictionary of fools]—మరణించిన, పిదప బ్రదు
కుటమాత్రమే యసంభవము!" "నన్ను బంధించు టెవరికి సాధ్య"
మని తనయెదుట గర్వముతో ధిక్కరించి పలుకఁగలవానిని చక్ర
వర్తి యింకను దన ప్రాణంబువలెఁ జూచుకొనుచు, ఇంద్రునివంటి
పరాక్రమవంతుఁడని, యాతని నుగ్గడించుచు, సర్వకాలసర్వావస్థల
నాతని నామమునే సంస్మరించుచుండుటచే, తనపై సార్వభౌము
నకు గాఢవిశ్వాసమున్నదని గ్రహించి, పెచ్చుమీరిపోయి మహా
బత్ఖా నిత్తఱి తనకుఁ దగిన కార్యమును సలుపుచున్నాఁడు.

జిహాం—మానవుని విశ్వసించినప్పటికంటె విశ్వసింప నప్పుడే నేనెక్కు
డుగ వంచింపఁబడితిని!

నూర్జ—వంచింపఁబడుటయు, వంచింపఁబడకుండుటయు మీ యిష్ట

ము! కాని దేవరా! షాజహాను విద్రోహమువలననే శుష్కపత్రము
వలెఁ గొట్టుకొనుచుండగా, నిపు డధిక పరాక్రమవంతుఁడగు
మహాబత్ఖానువలనఁ గలుగనున్న భీషణవిద్రోహ ఝంఝూని
లాఘతమున నేలఁగూలుదురేమో యని వెఱగొందుచుంటిని!

జిహాం—(క్షణకాలమూరకుండి) ప్రేయసీ! సామ్రాజ్యమందిపుడు సుఖ
శాంతులు లొప్పారుచుండ, నిపుడందు భీషణసంక్షోభముదయింపఁ
జేయుచుంటివేల?

నూర్జ—ఝంఝూనిలమునకు ముందు ప్రశాంతిశ్చలత గలుగుట
వాస్తవమే—

జిహాం—సామ్రాజ్ఞీ! నీవేమిచేయ నూహించుచున్నావు?

నూర్జ—మహాబత్ఖానును వంగదేశమునుండి పంజాబుసీమకు బదిలీ
గావింపఁ దలఁచుచుంటిని. అంతకంటె విశేషంబేమియు లేదు.
పాంచాలరాజధాని యగు లాహోరునగర మాతని యధికారము
నకు వెలుపల నుండవలయును.

అసఫ్—మహాబత్ఖాను కడుగర్వి. అతఁడిట్టి మోసమును సహింపఁ
జాలఁడు!

జిహాం—అట్లొనర్పఁ బ్రయోజనమేమి?

నూర్జ—ప్రయోజనమేమో చెప్పఁజాలను. కాని అదుర్మతిని తనశక్తి
పరిధినుండి తొలగింపవలయును! పాంచాలదేశ మందతఁడెపుడును
మన దృష్టిపథమునతిక్రమించి యుండఁజాలఁడు.

జిహాం—రాజ్ఞీ! నీయభీష్ట మెట్లో యట్లాచరింపుము. నేనేమియుఁ
బలుకఁజాలను—పలుకఁదలఁచుకొనలేదు!

నూర్జ—మంచిది! మంత్రీ! మా యాజ్ఞను మహాబత్ఖానున కెఱింగించు
భారము నీపైఁ బడినది! నాచేతితో నాజ్ఞాపత్రము వ్రాసియిచ్చు
చున్నాను. నీవు దీనిని గొనిపోవ సంసిద్ధముగ నుండుము.

అసఫ్—సార్వభౌమా! మీ యుద్దేశ్యముకూడ నిదియేనా?

జిహాం—అసఫూ! నీవు వెడలిపొమ్ము! నాకు విరక్తిఁ గలుగఁజేయు
చుము. [అసఫు మారుమాటాడక నిష్క్రమించును]

జిహాం—ప్రేయసీ! నీసామ్రాజ్యమును నీవేలుకొమ్ము. సురాసౌందర్య
సంగీతవిరాజితమగు నాసామ్రాజ్యమును నేనేలుకొందును!

నూర్జ—మంచిదట్లే గావింపుఁడు—నీలవేణీ! నీలవేణీ!!

(పరిచారిక యొకర్తుక ప్రవేశించును. నూర్జహా నేదియో
సైగఁజేయును. నీలవేణి నిష్క్రమించును. వెంటనే తెరచాటునుండి
సుందరవేషాలంకృతలగు నాడకత్తెలు చక్రవర్తియెదుట కేగుదెంతురు.

నూర్జ—ప్రభూ! మీరు కోరిన యీ యానంద సామ్రాజ్య మెల్లు
వెలిగిపోవుచున్నదో విలోకింపుఁడు!

జిహాం—ఆహాహా! ఏమి నాభాగ్యము! ఏమి నా సామ్రాజ్యము!—
నిక్కముగ నిది మహిమమయమైనది!—వారాంగనలారా!
మీ గానామృతముచే చెవులకు విందుఁగొలిపి, మీ నాట్యచాతు
ర్యమును జూపుఁడు!

వాద్యంబులతో నృత్యమారంభమగును. స్వహస్తములతో
నూర్జహాను పాదుషాకు సురాపాత్ర లందించును.

జిహాంగీరు—(దానిని గ్రోలి,)—"ఆహాహా! ఎట్టి సుఖోత్సవమావిర్భ
వించినది? ఎట్టియానంద యంత్రము నిర్మింపఁబడినది?—పాడుఁ
డు! ఆడుఁడు!! పాడుఁడు! ఆడుఁడు!!

వేశ్యలు పాడుదురు:—

గీతమాల.

స్వాదుసంగీతకలనా ప్రవాహమందు
స్వర్ణనూపుర మధురారవములు దేల
చారుమృదుల ప్రసూన వాసనలతోడ

తరళహాసప్రభలు దిశాంతములఁ బర్వ
ప్రవిమలానంద బాష్ప ధారాప్రసక్తి
మోదజలనిధి పొంగి యుప్పొంగిపోవ
నాట్యమొనరించి గానతన్మయత ముంచి
మదిని సంతృప్తి బఱుప సమ్మదముతోడ
రండు! వేవేగ! రారండు! రమణులార!

జహాం.—హృదయేశ్వరీ! ఈగానామృతమెంత మధురముగ నున్నది! సంగీతము నిక్కముగఁ జిత్తమందు వాంఛల నంకురింపఁజేయును!—కాని వాని నీడేరనీయదు. నందనవనసౌరభమును దీసుకొనివచ్చును!—కాని దానిని దీర్ఘనిశ్వాసమున మరలఁ బైకిఁగొనిపోవును. సౌందర్యావరణమును దొలగించి వేయును!—కాని, యనుక్షణమందే నల్లమబ్బు దొంతరలచే దానిని గప్పివైచును గాలి బుట్టవలె నూర్ధ్వమున కెగయును!—కాని వెంటనే హాహాకారము సేయుచు గాలిలోఁ గలిసిపోవును.

నూర్జహాను.—(పాదుషా మాటలను వినక, నాట్యమును జూడక యేమో యోచించుచుండును.

జహాం.—సంగీతము!—కాని;—సంగీతపానము పిపాసయే. సంగీతోల్లాసము దుఃఖమే. సంగీతహాసము హాహాకారమే!—సంగీతాలింగనము కృపాణాఘాతమే!— సంగీతామృతము గరళమే!—సంగీతస్వర్గము నరకమే!—పాడుఁడు!—మరలఁ బాడుఁడు!

వేశ్యలు.—(మరలఁ బాడుదురు.)

గీతమాల

చారుసంధ్యారుణ ప్రభాచయమువోలె
నస్తమించుచు మరలఁ బ్రత్యక్షమగుచు
శారదేంద్ర ధనుర్ద్యుతిచ్ఛటల రీతి

నలుదెసల స్వర్ణరత్నపుంజాలములైన
భూషణంబుల కాంతి యుబ్బురము గొలుప
మలయపవమానవీచికా మాలికలను
సాగితూగాడు పుష్పవాసనలరీతి
మృదు మధుర దివ్యగీతికామృతతరంగ
డోలికలపైన నవనాట్యకేళి సలిపి
యీజహాంగీరు పాదుషా హృదయమునకు
స్వర్గసామ్రాజ్య సుఖము చేపడఁగఁ జేసి
స్వప్నసీమకు జేదమో చానలార
రండు! వేవేగ రండు నర్తనము సలుప.

ఆకస్మికముగ నాట్యాగారమందు లేత చీకటులు గ్రమ్మును. వారకాంతలు మాయమగుదురు. నేపథ్యమున వాద్యము వినంబడును. క్రమక్రమముగ నది యాగిపోవును.—ఆయంధకారమున నిమీలితనేత్రుఁడై జహాంగీరుండును.

జహాంగీరు.—(మెల్లగ) నూర్జహాన్!

నూర్జ.—ఏమి ప్రభూ!

జహాం.—నీవు గంధర్వాంగనవా లేక మానవకాంతవా?

నూర్జ.—నేను పిశాచిని!

తృతీయదృశ్యము

వంగదేశమున మహాబత్ఖాను భవనము—మధ్యాహ్నకాలము.

మహాబత్ఖాను పచారుచేయుచు యోచించుచుండును.

మహాబత్.—నగరసింహుని పుత్రుఁడనై రాణాప్రతాపుని సోదరపుత్రుఁడనై నిజధర్మపరిత్యాగ మొనరించి మహాబత్ఖాను నై విధర్ములైన మొగలాయీలకు దాసుండనైతిని! ప్రథమ యౌవ

నోచ్ఛ్వసితోన్మాదనమున, ప్రభుత్వ రాజ సమ్మానముల ప్రలోభము వలన, సనాతన హిందూధర్మ పరిత్యాగ మొనరించి విధర్మినైతిని. అట్లగుటవలన, ప్రభుత్వ ప్రతిభల నందితిని! మొగలు సేనాధిపతినై గొప్ప సమ్మానముఁ బొందితిని!" నేను తేజః ప్రభాకరుండనియు, నా శక్తి దైవశక్తియనియు, నా కార్యంబు లీశ్వరప్రేరితంబు లనియు వచించుచు మొగలు సైనికులు నన్ను ప్రశాంతము వినుతించుచుందురు! దానం జేసియే నే సనిన మిగుల వెలిఁగొంది, సేనాపతి పదవినుండి తొలఁగించి వైచి, వంగసీమకు సుబేదారుగా నూర్జహాను నన్నీ భూమి కంపినది! ప్రభుత్వంబును బడసితిని కాని నాకు లభించిన దేమి?— ఏమియు లేదు! నాత్మదేశమును వీడి, స్వమతమును బరిత్యజించి, ప్రేమబంధనమును ద్రెంపుకొని యుద్భ్రాంతధూమకేతువలె నెయ్యడకో సాగిపోవుచుంటిని!—నేను కోరిన స్వర్గలాభమైన సుఖం బొసఁగదని యిపుడు గ్రహింపఁ గలిగితిని! పరులకొరకై, సోదరుల కొరకై, దేశముకొరకై, ప్రయాసపడని యెడల సుఖము పూర్ణమై యుండును. భగ్నమైన ప్రయత్నముల తీవ్రవేదన నిరంతరము నా చిత్తమును నొవ్వఁజేయుచున్నది! అదుగో రాజపుత్రుఁ డిట్లే వచ్చుచున్నాఁడు.

[పరభేజ ప్రవేశించును.]

మహాబత్—వందేగిసాహాజాదా! (ప్రభూ! వందనము!)

పరభేజ—మహాబత్ఖానూ! జనకుఁడేలకో నీయెడల నత్యంత విరక్తుఁడై వంగసీమ సుబా (జిల్లా) నుండి తొలఁగించి, నిన్నుఁ బాంచాల శాసన కర్తగ నియమించెను.

మహాబత్—ఏమేమి?—నన్నుఁ జక్రవర్తి పాంచాలశాసన కర్తగా నియమించెనా?

పరభేజ్—అవును! కాని లాహోరు నగరము నీ యధికారమునకు

వెలుపల నుండును.

మహాబత్—(అబ్బురమున)—దానికి హేతువేమి?

పరభేజ్—హేతువేమో తెలిసియుండలేను. వలయుచో నీ వీయుత్తరమును జూడుము. ఇందు రహస్యమేమియు లేదు. పత్రమిదిగో!

[పత్ర మొసఁగును.]

మహాబత్ఖాను—(కమ్మ నుపఠించి) ఆశ్చర్యమాశ్చర్యము! ప్రభూ! ఈ యాజ్ఞకుఁ గారణ మేమై యుండును?

పరభేజ్—ఏమై యుండునో నే నెఱుఁగను—మహాబత్ఖానూ! ఆదాబ్ (సలాము!)

[ఇట్లని పరభేజ నిష్క్రమించును.]

మహాబత్—తెలిసినది! దీనికంత కామెయే హేతువు! సేనాధిపతి పదవినుండి నన్నుఁ దొలఁగించి, సమరశీలుఁడు నా కడఁ బడసిన పరభేజునకు లోఁబడి పని జేయనియమించినను ఆమె ప్రతిహింసా ప్రవృత్తి చరితార్థము కాలేదు! ఆ రక్కసి క్రమక్రమముగ నన్ను ణాఁగఁ ద్రొక్కఁ దలఁచుచున్నది. నూర్జహానూ! ఉచ్చప్రత్యాశాగరళము నీ తల కెక్కినది. దగ్ధమైపోవుటకే నీ చుట్టును మహాగ్నిని రగుల్కొలుపుకొనుచుంటివి! నీ చేతులతో నీ గోతిని ద్రవ్వుకొనుచుంటివి!—'వినాశకాలే విపరీతబుద్ధిః'!—నూర్జహానూ! నీ వినాశము సమీపించినది.

చతుర్థదృశ్యము

లాహోరు ప్రాసాదాంతఃపురము—ప్రభాతకాలము
నూర్జహా నొంటరిగ ముఖమలు తలగడపై
నొరగి కూర్చుండి యుండును.

నూర్జహాన్—నా జీవన మొక గభీరశూన్యగహ్వరము! నీరు లేకుంటచే దానిని రక్తముతో నింపితిని. శూన్యగహ్వరముకంటె నిడిదే

మేలు! నావర్తమాన మొక నిరాశా వైరాజ్యమై యున్నది. ఒక భీషణ హాహాకారంబుచే దాని వ్యాప్త మొనరించి యుంచితిని. అట్లొనర్పకున్న నీ నైరాశ్య నిస్తబ్ధత యసహ్యమై తోఁచెడిది! [క్షణమూరకుండి] నాకడనుండి నేనే పారిపోవఁ బర్విడితిని! ఇపుడు నా చిత్తము వికారోత్తాపమునఁ బడిపోయినది!— అంకుశతాడనోన్మాదమునఁ గార్యము నలుపుచుంటిని!

(అసఫ్ ప్రవేశించును)

నూర్జ—అసఫూ! వార్తలేమి?

అసఫ్—మహాబత్ఖాను స్వయముగ వచ్చి శిబిరము వెలుపల నిలువంబడి, చక్రవర్తి దర్శనార్థమై వేచియున్నాఁడు.

నూర్జ—దర్శనము వలనఁ బ్రయోజన మేమియు లేదని నీ వాతనితోఁ జెప్పుము. పొమ్ము.

అసఫ్—సామ్రాజ్ఞీ! అట్లనుచుంటివేల? అతఁడు కోరునది దర్శనము మాత్రమే! దాని నొసఁగుటకే—

నూర్జ—చాలునిఁక నోరెత్తకుము! నీ యుపదేశము నాకక్కఱలేదు! నాయాజ్ఞల నెరవేర్చుటయే నీపని! ఈ ముహూర్తమందే పాంచాల సీమకుఁ బోవలయుననియు, ఇపుడు దర్శనము వలన ప్రయోజన మేమియు లేదనియు వేగమే పోయి నీవు మహాబత్ఖానున కెఱింగింపుము.

[నిష్క్రమించును.]

అసఫ్—భారతవర్షము యొక్క వర్తమానేతిహాస మొక స్త్రీ స్వేచ్ఛాచార కథయై యున్నది.

[ఈసమయమున జహాంగీ రరుదెంచును]

అసఫ్—(అభివాదన మొనరించును)

జహాంగీరు—అసఫూ! వార్తలేమి?

అసఫ్—సామ్రాజ్ఞి కడ కరుదెంచితిని.

జహాం—ఏవిషయమున?

అసఫ్—సామ్రాజ్ఞి యాజ్ఞను జూడుఁడు. నే నేమియుఁ బలుక నవసరము లేదు.

జహాంగీరు—(పత్రమును జదివి దానిని తిరిగి యిచ్చి వేయును)

అసఫ్—ప్రభూ! ఈ యాజ్ఞను నిర్వర్తింపవలయునా?

జహాం—అవశ్యముగఁ బొమ్ము

[అసఫ్ నిష్క్రమించును.]

జహాం—నూర్జహానూ!—గుఱ్ఱమును మిగుల వేగముగ ముందుకుఁ బర్వెత్తించుచుంటివి.

నూర్జహాను—(చక్రవర్తిని గాంచి)—"సార్వభౌమా! ఎంతసేపైనది మీరు వచ్చి?

జహాం—ఇపుడే—నూర్జహానూ! నాదర్శనాభిలాషియై యరుదెంచిన మహాబత్ఖానును నీవు త్రోలివైచితివా?

నూర్జ—అవును. మీదర్శన మొనరింప నతని కేల యనుమతి నొసగలేదో యెఱుంగుదురా! ఇదిగో! మహాబత్ఖానుచే లిఖింపఁబడిన యీపత్రమును చదువుఁడు.

[జహాంగీ రుత్తరమును దీసుకొని దానిని జదువఁ దొడంగును]

నూర్జ—అతఁ డీపత్రమును తన యల్లునిచేఁ బంపెను. ఉత్తరముఁ గొనివచ్చిన యాచెనటిని దల గొఱిగించి గాడిద నెక్కించి మామ కడకుఁ బంపితిని.

జహాం—అట్లొనర్పకుండిన యుక్తముగ నుండెడిది!

[పత్రము నొసఁగును.]

నూర్జ—యుక్తముగ నుండెడిదా? ఏమియు భయము లేదని తనకుఁ జక్రవర్తి జామీ నొసఁగవలయునని లేఖ వ్రాయునా? తానొక సేవకుఁ

డను మాట మరచి భయము లేక ప్రభువుపై నధికారము సేయఁబూని నింద్యమగు తిరస్కార మొనరించి విద్రోహమునకుఁ గడంగిన దుర్మార్గుని యిల్లున కట్టి మర్యాద సేయకుండుట యుక్తముగ నుండెడిదా!

జిహాం—నూర్జహానూ! నేను పాలుద్రాగు చంటిబిడ్డనైనట్లును నీవు రెండవ బైరమ్‌ఖానువైనట్లును దలంచి, నన్నుఁ బాలకునఁ జేసి సామ్రాజ్య విషయముల నింతగఁ జర్చింతువు! రమణీ! మహాబత్‌ఖాను సామాన్య మానవుఁడని తలంపకుము! న్యాయశక్తి గర్వాంధు వాని సామర్థ్యము—ఈమూఁడును భయానక గుణములే యనుకొనుము.

నూర్జ—నాపై దేవరకు విశ్వాసములేనిచో రాజ్యమును మరల మీ చేతులం దుంచుకొనుఁడు!

జిహాం—ప్రియా! విడిచి పెట్టిన దానిని మరలఁ గైకొనను. సామ్రాజ్యము పూర్తిగధ్వంసమైనను కానిమ్ము. నాకుఁ జింతలేదు.

నూర్జహాను—(క్షణకాలము స్తంభితయైయుండి)—నాథా! తా మిట్లుంటిరేమి? నాయం దిట్లు విరక్తులై యుండుటకుఁ గతమేమి? ఏమి మార్పు గల్గినది?

జిహాం—విరక్తుఁడనై యుండుట నీయెడలనా? దానికి సాహసించువాఁడు జిహాంగీరా!—ఎట్టి మోహమంత్రంబుచే నన్ను ముగ్ధునిఁ గావించితివో యెఱుంగకుంటిని! కాలభుజంగినీ! ఎట్టి విషాక్త నిశ్వాసముచే నన్నభిభూతునిఁ జేసితివో నేగ్రహింపఁజాలకుంటిని! నీచే ద్రుంగిపోయి మరల నేనిత్తఱి లేవ నశక్తుఁడనైతిని! దారితప్పి మాఱుద్రోవంబడితిని; ఇపుడు బయట పడుట సాధ్యముగాదు. —నీ యెడ విరక్తుఁడ నెట్లగుదును?

నూర్జ—అట్లైన దేవర నాపైఁ గోపింపలేదా?

జిహాం—లేదు లేదు! నూర్జహానూ! మాట వరుసకు మాత్రమట్లంటిని! సామ్రాజ్యమంతయు నీకు సమర్పించితిని. ఇష్టమైన దాని ననుభవింపుము. కష్టమైన దానిని పూర్తిగ ధ్వంసముజేయుము! నాకు లభించిన సామ్రాజ్యముముందు భారత సామ్రాజ్య మెట్టిది?—ఇఁక నాట్యమందిరమున కరుగుదము రమ్ము.

నూర్జ—రండు!

జిహాం—హృదయేశ్వరీ! సుగానసంగీత సౌందర్యసముద్రమందు భవచ్చుంబ నాలింగన మధుర స్వనతరంగముల నుద్భవింపఁజేసి యాతరంగాగ్రములపై నన్నుఁ దేలియాడఁజేసి, యీభూమిని నాకుఁ గనుపడకుండ జేయుము. బ్రదికి నన్నాళ్ళు ప్రమోదామోదములతోఁ గాలము బుచ్చుటే మనకర్తవ్యము!! ఈ యైహికజీవనమిందులకే గదా?

పంచమదృశ్యము.

ఉదయపురమున షాజహాను ప్రాసాదము—మధ్యాహ్నకాలము.

మీవారు రాణా యగు కర్ణసింహుఁడును, షాజహానును ప్రసంగించుచుందురు.

కర్ణ—ప్రభూ! నాయాతిథ్యమందెట్టి లోపమున్నను మన్నింపుఁడు.

షాజ—లోపమందురా?—జాయాసమేతుఁడనై నేనిచ్చోటఁ బొందు సమ్మాన మాగ్రాయందుఁ గూడఁ బొందియుండలేదు! కృపాళురై యాశ్రయదాన మొసఁగుటేగాక తాము నాకొఱకై దివ్యభవన మొకటి నిర్మించి, నూతనసింహాసనమున నన్ను గూర్చుండఁబెట్టి నా దేవతాపూజకై చలువరాళ్ళతో మసీదు నొకదానిఁ గట్టించి పరివారసహితముగ నాకనిర్వాచ్యమగు సమ్మానము జేయుచుంటిరి. ఇట్టి మీయుదారాచరణ మందెట్టి లోపమైన నుండునా!

కర్ణ—ప్రభూ! మీ కిపుడేమి కావలయు నన్నను, సందేహింపక నాకుఁ దెలుపుచుండుఁడు. మీకు వలసినదాని నొసఁగ శక్తి వంచన లేకుండఁ బ్రయత్నించెదను.

షాజ—నాకుఁ గావలసిన వాని నన్నింటిని, నేఁ దెలుపకమున్నే యనుగ్రహ పురస్సరముగఁ దాము నాకొసఁగుచుండిరి.

[మేవారు సేనాధిపతియగు విజయసింహుఁడు ప్రవేశించును.]

కర్ణ—విజయసింహా! విశేషము లేమి?

విజయ—మొగలాయి సేనాధిపతియగు మహబ్బత్ఖాను స్వామిదర్శనార్థమై వేచి యున్నాఁడు.

కర్ణ—ఎవరు! మహబ్బత్ఖానా?

విజయ—చిత్తము మహారాణా!

కర్ణ—సమ్మానపూర్వకముగ నాతనిఁ గొనిరమ్ము.

[విజయసింహుఁడు నిష్క్రమించును]

షాజ—వీరాగ్రేసరుండగు మహబ్బత్ఖా నాకస్మికముగ నిటకు రాఁ గతంబేమి!

[విజయసింహు ననుసరించి, మహబ్బత్ఖాను ప్రవేశించును]

మహబత్—వందేగి షాహజాదా! వందేగి మహారాణా!

షాజ—వందేగి మహబ్బత్ఖాన్!

రాణా—వందేగి సేనాపతీ!

మహబత్—రాణా! నే నిఁక సేనాపతినిగాను.

షాజ—అవును—నీవిపుడు వంగసీమ సుబేదారువు!

మహబత్—అది కూడఁ గాను! సామ్రాజ్ఞి యనుగ్రహముచే నే నా సమ్మానమునుండి తొలఁగింపఁ బడితిని!

షాజ—ఏమేమి! సామ్రాజ్ఞి యాచరణ మెంత ఘోరంబుగ నున్నది.. శూరశిఖామణీ! అట్లైన నీవిపుడేపదవి నలంకరించుచుంటివి?

మహబత్—ఇపుడు నే నేపదవియందును లేను!—ఇపుడు నేనొక పురాతన రజపుత్ర సైనికుండను! నేను విధర్మిఁ గుట నిక్కమే!—ఆకళంకము నిఁకఁ గడిగివైచుట కెట్టి యుపాయమును లేదు! ఏల నన: వేయేండ్లు తపస్సు చేసినను నేనిఁక హిందువును కాఁజాలను!—ఇంత దనుక మునల్మాను పక్షావలంబినై పోరిన రీతి నిఁక మీఁద హిందూ పక్షావలంబినై యుద్ధము నలుప వలెనని యాతుర పడుచుంటిని!

షాజ—మహాబత్! ఏమి జరిగెనో విశదముగఁ దెలుపుము.

మహబత్—ఏమున్నది!—ప్రస్తుతమున సామ్రాట్టు జహాంగీరు కాదు- నూర్జహాను! ఏదోష మెరుగని నన్ను సైన్యాధిపత్యపదము నుండి తొలఁగించి నాయనుచర యోధుఁడగు పరభేజునకు లోఁబడి సుబేదారుగా నుండుమని నన్ను వంగదేశమున కంపి, పిమ్మట నేతప్పు లేకుండనే నన్నుఁ గొంచాలసీమ కంపెను. ఒక మాఱు చక్రవర్తి దర్శనము నభిలషించి, యనుమతికై నాయల్లునిఁ జక్రవర్తి శిబిరమునకుఁ బంపగా, నా మానిని యతనితల గొఱిగించి గాడిద నెక్కించి యూరేగించి తిరుగ నాకడ కంపెను! ప్రభువును దర్శింప స్వయముగ నేనే శిబిరద్వారముకడ కరిగి, యవమానింపఁ బడితిని.

షాజ—ఏమి యీమె దుష్కృత్యము! ఆశ్చర్య మాశ్చర్యము!

కర్ణ—ఖాన్సాహెబూ! తామాకస్మికముగ నిటకు వచ్చితిరేల?

మహబత్—దేవర యధీనమందొక యుద్యోగము నభిలషించి వచ్చితిని. నేఁ బురాతన రజపుత్ర సైనికుఁడను! ఏ మతస్థుఁడనైన నేమి- మీవారు దేశమాత కనుంగు పుత్రుండను! తాము మీవారు దేశాధిపతులు. మీకడ సైన్యాధ్యక్షపదవి లభించు నేమోయను పేరాస చేత నిచటి కరదెంచితిని. దయాపూర్వకముగ నాపదవి దాము నాకొసంగిన, నే నెట్టి మోసమును, ఎట్టి లోప

మును లేకుండ నప్రమత్తుండనై దాని నిర్వహించెదను.

కర్ణ—వీరచూడామణీ! ఈమాత్రమునకుఁ దామింతగ వేఁడవలయునా? మీవంటి విక్రమసింహులతోడ్పాటు లభించుట మాభాగ్యము! ఈముహూర్తమందే పరమ సంతోషముగఁ దమ్ము మీవారు సైన్యముల కధినాయకుని గావించితిని!

మహబత్—"మీవారు రాణాకు జయమగుఁగాక!" [షాజహానును ద్దేశించి]—"ప్రభూ! నేను విశ్వాసఘాతుకుఁడనని తలంపకుఁడు! నేను మొగలాయిదాసుఁడనగుట నిక్కము! విధర్మినగుట నిక్కము!! స్వదేశమునకు వ్యతిరేకముగ సమరము సలుపుట నిక్కము!!!—అట్లొనర్చుటకుఁ గారణము నేను సార్వభౌముని యుప్పుదినియుంటచే! ఇపుడు చక్రవర్తికిఁ జెందిన దానిని దేనిని గాని నే ననుభవించుచుంటలేదు! తనచేతితో స్వయముగా సార్వభౌముఁడు మాపూర్వసంబంధలతికను ఛేదించివైచెను! ఇంతదనుక నేనొక బోనులోనున్న బద్ధభయానకమువలె గర్జించియుంటిని. నేఁడా పంజరమును భేదించుకొని బయట పడితిని. నన్నింతవఱకు మొగలుల పక్షమునం దుంచినది ముసల్మాను మతమే కాని, మొగల్ శక్తి కాదని—నిరూపించుటకు, నాకిపుడు ప్రభు కటాక్షముచేఁ దగిన యదను లభించినది!

షాజహాన్—మహబత్ఖానూ! నీ కోపకారణమును గ్రహించితిని. నూర్జహాను హస్తములందు జనకుఁడొక యంత్రమువలె నున్నాఁడు! స్వేచ్ఛాచారిణియగు నామె యుచ్ఛృంఖల రాజ్యమం దాత్మాభిమానియైన వాఁ డెవ్వఁడును వసింపఁజాలఁడు! దానంజేసియే నే నుదయపుర మరుదెంచి, మహనీయుం డగు మహారాణా యాతిథ్యముఁ బడసి సుఖంబుగఁ గాలక్షేపము జేయుచుంటిని. నూర్జహాను గర్వంబడంపఁదలంతువేని, అంతియ యున

నేల, మొగలాయీల స్వేచ్ఛాచారరాజ్యమును నిర్మూలించి, నీవు పవిత్ర హిందూసామ్రాజ్యమును తిరుగ స్థాపింపదలంతువేని నీకు నేను సంపూర్ణ సానుభూతి నొసఁగి, వలయుచో నీయుద్దేశ్యమును సాధింప నీకుఁ దోడుపడెదను!

మహబత్—ప్రభూ! తాము మహాత్ములరు! మీరు చూపు సానుభూతికి నేను సదా కృతజ్ఞుఁడనై యుండెదను! [రాణా నుద్దేశించి] రసపుత్రకుల ప్రదీపా! మీసైన్యములో నైదువేలమంది గుఱ్ఱపు రౌతుల నాఱుమాసములవఱకు నాయధీనమునం దుంచుఁడు.

షాజహాన్—వారితో నీవేమి సేయుదువు.

మహబత్—చక్రవర్తి దర్శనము సంపాదింపఁదలఁచుచుంటిని! అతఁడు నాకు తన దర్శన మొసఁగఁడు!—కానంజేసి నేనే యాతనికి దర్శన మొసఁగెదను!—మహారాణా! నాకేమియు వేతన మక్కఱలేదు! ఇప్పుడు నేఁగోరినదే గొప్పవేతనము! కృపాపురస్సరముగఁ దాము చూపు యనుగ్రహమునకుఁ బ్రత్యుపకృతిగ నేను బ్రతికియున్నంత కాలము మీకడ సేవకుఁడనై యుందును.

కర్ణ—మీవారు సేనాధీశా! మీరు భృత్యులైయుండుట మీవారు దేశమునకుఁ గాని నాకుఁ గాదు! మీ యభీష్టానుసారము ప్రవర్తించుటే నాయభిమతము.

మహబత్—ఇప్పుడు మీసేనానాయకుఁ డెవరు?

కర్ణ—[విజయసింహుని జూపి]—ఇతఁడు. ఈతనిని విజయసింహుఁ డందురు.

మహబత్—విజయసింహా! నీ వైదువేల రాజపుత్ర సైనికుల నెన్నుకొనుము. యుద్ధరంగమున జయము సంపాదింపక వెనుదిరిగిపోని యోధులను, ప్రాణముపై నాశలేక యధికముగఁ బ్రసంగింపక క్రియారూపమునఁ దమ శక్తిని వెల్లడించు యోధులను మాత్రమే

పేర్కొనుము!

విజయ—చిత్తము స్వామీ!

మహబత్—విజయసింహా! వారలందఱు చెప్పినంతనె ప్రాణముల నైన ద్యజించు వారైయుండవలెను.—మహారాణా! కొంతతడవు విశ్రమింప నాకనుమతి దయసేయుఁడు. మిగుల నలసిపోయి యుంటిని.

కర్ణ—విజయసింహా! ఈయోధవరు నిప్పుడు విశ్రమాగారములోనికిఁ గొంపోయి, యాతనికి వలయు పరిచర్యల నీవే నలుపుచుండుము. పొమ్ము.

మహబత్—ఇంగిత మాత్రంబుననే వార లనువులఁ ద్యజింపవలయునుమీ! విజయసింహా! తెలిసినదా? మహారాణా! ప్రాణంబుకంటె నాత్మమర్యాద యధికమని తలంచువారికిఁ దప్పక యట్టి మాన్యతయుండితీఱును! ఆదాబ్ (సలామ్)

[ఇట్లని మహబత్ఖాను నిష్క్రమించును విజయసింహుఁడాతని ననుసరించి వెడలిపోవును.]

కర్ణ—ప్రభూ!

షాజ—ఏమి రాణా?

కర్ణ—హిందూజాతి యేల పడిపోయినదో నే నిపుడు గ్రహించితిని.

షాజ—ఏల?

కర్ణ—మహబత్ఖాను వంటి ధర్మభీరువు, మహీపతిసింహునివంటి కర్మవీరుని, కొన్ని యాచారములను గూర్చిన వైషమ్యములచే మావాఁడని యాలింగనమాచరించుకొని నిజజాతియందు స్వాగత మొసఁగఁజాలమైతిమని తలఁచునపుడు మా యధఃపతన మేల జరిగినదో విశదమగును. ఎచ్చోట జీవనమున్నదో, యచ్చట నది (Life) బాహ్యవస్తువులను దనలోఁ జేర్చుకొని వానిని దన

వానిగ గావించుకొనును. ఎచట మరణమున్నదో యచట నది (Death) శతధాభిన్నమై నలుదెసలఁ జెదరిపోవును! మావాఁడైన మహబత్ఖానను మేము పరిత్యజించితిమి—మీరు వానిని మీవానిని గావించుకొంటిరి!—దానం జేసియే మీ రౌన్నత్య లాభ మందితిరి; మేము ధోగతిపాలైతిమి! (This passage savours of Burke's political philosophy!)

షష్ఠదృశ్యము

ప్రదేశము—సింధునదీతీరము

(స్రవంతి కావలి వైపున మొగలైన్యసమేతయై నూర్జహా నుండును. నది యవతలియొడ్డున రజపుత్ర సైన్యముండును. మధ్యమున సేతువుండును. సేతువుపై రాజపుత్రవాహినియుండును. నూర్జహా నేనుఁగునెక్కి యుండును. ఆమె ముందుగ నసఫ్ గుఱ్ఱమెక్కి యుండును.

నూర్జ—మహబత్ఖా నైదువేల సైనికులతో మాత్రమే వచ్చినపుడు మీరందఱు భయవిహ్వలులై యుంటిరా!—సైన్యాధ్యక్షుఁ డెచట?

అసఫ్—అతఁ డావలి యొడ్డున నున్నాఁడు.

నూర్జ—మూర్ఖుఁడు! సైన్యమంతయు నీవలనుండ, నతఁ డావలివైపున నేమి చేయుచున్నాఁడు! ఆవలియొడ్డున కరిగి రజపుత్రుల నాక్రమింపుఁడని సైనికుల కాజ్ఞాపింపుము.

అసఫ్—సైన్యాధ్యక్షుఁ డిచట లేఁడు.

నూర్జ—నిన్ను సైన్యాధ్యక్షునిగా నియమించితిని.

అసఫ్—సేతుమార్గ మగమ్యమైయున్నది. రజపుత్ర సైనికులు దాని నాక్రమించుకొనిరి!

నూర్జ—అట్లని నే నెఱుఁగకపోలేను. సత్వరమే పోయి రాజపుత్ర

వాహినిని భేదించి వేయుము.

అసఫ్—అట్లొనర్ప యత్నించిన, మొగలాయి సైనికు లనేకు లమరు లయిరి.

నూర్జ—మడియనిమ్ము—పొమ్ము. ఆక్రమింపుము.

[అసఫ్ నిష్క్రమించును]

నూర్జ—ఏమి యీ మహబత్ఖాను సాహసము! అయిదు వేల సైనికులను మాత్రము వెంటగొని, యగ్న్యాస్త్రమై నేల యీనినట్లున్న మొగలాయి సైన్యముల తోనముతో నాక్రమించినాడు. ఏమి యీతని యసమసాహసము!—ఓ! అదేమి శబ్దము!

సైనికుడు—(కుందేలువలె రొప్పుచు ప్రవేశించి) సామ్రాజ్ఞీ! మన రాజపుత్రసైన్యమంతయు మహబత్ఖానుతో గలసినది.

నూర్జ—ఏమి! మన రాజపుత్రసైనికులు శత్రుపక్షము నవలంబించిరా! ఏమి వారి దౌష్ట్యము!

సైనికుడు—సమరము నలువుచు నుండగనే వార లాకస్మికముగ "జయ్ మహబత్ఖానుకు జయ్!" అని జయధ్వానము సలిపిరి! వెంటనే వారలందరొక్కమారుగా మహబత్ఖాను సేనా వాహినులందు గలసిపోయిరి!

[సేతుమధ్యభాగము మండిపోవును]

నూర్జ—సామ్రాట్టింక నావలివైపుననే యుండిరా?

సైనికుడు—అవును!

నూర్జ—ముందునకు దుముకుడు—అసఫూ!—అతడేడీ!

అసఫ్—(ప్రవేశించి) సామ్రాజ్ఞీ! మన రాజపుత్రసైన్యము మహబత్ఖాను సైన్యముతో గలసిపోయినది.

నూర్జ—అట్లని వింటిని. చెప్పవలసిన దింకేమైన నున్నదా?

అసఫ్—రాజపుత్ర సైనికులు సేతుబంధమును దగ్ధమొనరించివైచిరి!

ఆవలి యొడ్డునకు బోవుటకింక నుపాయమేమియు లేదు.

నూర్జ—చక్రవర్తి యావలియొడ్డుననే యుండిరా?

అసఫ్—ఆవైపుననే యున్నారు.

నూర్జ—ఈతకొట్టి నదమును దాటుడు! రసపుత్రుల దునుమాడుడు!

అసఫ్—సామ్రాజ్ఞీ—

నూర్జ—ఇంకనేమియు బలుకకుము—పోయి, చెప్పినట్లాచరింపుము.

[అసఫ్ నిష్క్రమించును.]

[సైనికులు నీటదుమికి యీదుకొని పోవసాగుదురు.]

మహబత్ఖాను యొక్క సైనికులు సేతువును వదలిపెట్టి యీవలి వైపున కరుదెంచి, ఆ సైనికులపై ఫిరంగులు గాల్చుదురు.

నూర్జహా—(ఆవలివైపునుండి దానిని జూచు మావటివాని నుద్దేశించి), "మాహూతూ! ఏనుగు నావలివైపునకు దోలుము"

మావటుడు—చిత్తము.

నూర్జ—నడుపుము.

[తెరమారును]

దృశ్యాంతరము

సింధునదీతీరమున జక్రవర్తి శిబిరము—ప్రభాతకాలము
శిబిరద్వారపార్శ్వమున నిరువురు ప్రతీహారులు
నిలువబడి యుందురు.

ప్రతీహారులు—ఇదేమి! ఈ యల్లరి యేమి?

ఇరువురు సైనికులు—(వేగముగ బరువిడి వచ్చి), "ఎక్కడ? ప్రతీహారులారా! పాదుషా యెచట!"

ప్రథమప్రతీహారి—ఏమైనది? వెలుపల నింత యల్లకల్లోల మేమి?

ప్రథమ సైనికుఁడు—హాహాహా! యెచట? త్వరగాఁ జెప్పుము.

ప్రథమప్రతీహారి—ఏమి జరిగినదో ముందు చెప్పుము.

ద్వితీయసైనికుఁడు—వెనుకనుండి రాజపుత్రసైనికులు శిబిరము నాక్రమించినారు.

ప్రథమప్రతీహారి—అదేమి! అదేమి!! ఏ రాజపుత్ర సైనికులు!

ద్వితీయప్రతీహారి—సైనికు లెందరు?

ద్వితీయసైనికుఁడు—అయిదు వేలు! పోయి చక్రవర్తి కిపుడే విన్నవింపుఁడు.

ద్వితీయప్రతీహారి—మన సైనికు లేరి?

ప్రథమసైనికుఁడు—అందఱావలి వైపున నున్నారు.

ద్వితీయప్రతీహారి—వారల కీకబురు తెలియలేదా?

ద్వితీయసైనికుఁడు—తెలిసినది—ఇఁకఁ బోయి చక్రవర్తికి వార్తఁ దెలుపుము. ఇఁక సమయములేదు!

ప్రథమప్రతీహారి—చక్రవర్తి కడకు నేఁ బోయెదను.

[నిష్క్రమించును.]

ద్వితీయప్రతీహారి—మన సైనికు లీ వైపున నెందరున్నారు?

ప్రథమసైనికుఁడు—వేయిమంది కంటె నెక్కుడుండరు.

ద్వితీయప్రతీహారి—వారలేమి చేయుచున్నారు?

ప్రథమసైనికుఁడు—యుద్ధ మొనరించుచుఁ బ్రాణముల విడచుచున్నారు. అంతకంటె విశేషమేమి చేయుదురు? రాజపుత్రసైనికులు వెల్లెత్తి పోయి యున్నారు. మహాబత్ఖాను వారల నాయకుఁడై శేషునివలె గయ్యము సలుపుచున్నాఁడు.

[నేపథ్యమున మేఘధ్వానము వినంబడును]—అవిగో! అవిగో!! హోహోహో!

ద్వితీయసైనికుఁడు—ఇరిగో! వచ్చిపడిరి.

యుద్ధ మొనరించుచు మహాబత్ఖాను చక్రవర్తుల సైనికులు ప్రవేశింతురు. నిజసైన్యము వెనుక మహాబత్ఖాను నిలువంబడియుండును.

మహాబత్—"ఇఁక వధింపకుఁడు"—(సైనికులు, యుద్ధమును విరమించి నిలువంబడగనే) "మొగలై సైనికులారా! అస్త్రపరిత్యాగ మొనరింపుఁడు. లేకున్న, మిమ్ముల వృధగఁ జంపవలసి వచ్చును. మీ ప్రాణములఁ దీయుట నా కిష్టము లేదు. నాకుఁ జక్రవర్తి మాత్రమే కావలయును. బ్రదుకుపై నాశ యున్నయెడలఁ గత్తుల నొరయం దుంచుఁడు.

[చక్రవర్తి సైనికు లస్త్రపరిత్యాగ మొనరింతురు]

మహాబత్—ఇఁక జక్రవర్తినిఁ బిలువుఁడు.

[జహాంగీరు ప్రవేశించును.]

జహాం—ఈ యల్లకల్లోలమంతయు నేమి?—ఎవరు!—మహాబత్ఖానా?

మహాబత్—అవును ప్రభూ!

జహాం—మహాబత్ఖానా! దీనియర్థమేమి? ఏమిజరిగినది? ఈ వేషమేమి?

మహాబత్—ఇట్లు గాకున్న మఱియొక యుపాయమునఁ జక్రవర్తి దర్శనమబ్బుట యసంభవమని తలంచితిని! మన్నింపుఁడు. సార్వభౌముని దర్శనము మహాబత్ఖానునకు లభింపఁ జాలదని సామ్రాజ్ఞి సెలవిచ్చినతఱి, మహాబత్ఖానునకు సార్వభౌముని దర్శనము లభించి తీఱవలయునని మహాబత్ఖాను ప్రతినఁబూనెను! ప్రార్థనకంటె యుక్తియే బలవత్తరమని యెఱుంగుదును! కాని ఫిరంగి శబ్దముముందున నా రెండును దీసిపోవునని కూడ నే నెఱుంగుదును.

జహాం—నా సైన్యమంతయు నేది?

మహాబత్—ఆవలి వైపుననున్నది. ప్రభూ! వారలిఁక నీ యొద్దకు రాఁజాలరు. వారల యాశ వదలుకొనుఁడు. నేను సేతుబంధమును దగ్ధము గావించివైచితిని!

జహాం—అటులనా!—గ్రహించితిని. మహబత్! నీ యీ దుండగమును మన్నించితిని ఇంక నీసైనికులకు సెలవొసంగుము—మాటాడవేమి?

మహబత్—ప్రభూ! మీరు నాకభయ మొసంగుదనుక వీరు వెడలిపోవరు.

జహాం—నీ యభిప్రాయ మేమి?

మహబత్—మహబత్ఖాను, 'తాముదూదూ!' యని పిలువగనే దోకాడించుచు, చెగ్గఱంజేరి, 'ఛీ ఛీ' యని తన్నినవైవం దోకముడుచుకొని పారిపోవు పెంపుడుకుక్క కాదని మీకుం దెలియం జేయుటే నాయభిప్రాయము!

జహాంగీరు (బొమలు ముడివైచి)—మహబత్! నీకు నే నెంతయో దుర్నయమును నూవుల నిక్కనమే!—నీ కిపుడు నేయు జామీనేమో తెల్పుము.

మహబత్—దేవర మృగయా సమయము సమీపించినది. ఇపుడు వేటకై వెడలి, జామీను విషయమై పిదప నాలోచింతము.

జహాం—వేటకా?

మహబత్—అవును.

జహాం—ఇచట నా వేటగుఱ్ఱము లేదు.

మహబత్—నే నొసంగు చుంటిని—విజయసింహా! సార్వభౌముని కొఱకై నాసర్వోత్కృష్టమైన యశ్వమును గొనిరమ్ము. నిక్కముగ నా సైంధవము భారతాధిపునకుం దగినది! సైన్యసమేతముగ నీవు సామ్రాట్టు పార్శ్వరక్షకుండవై యుండవలయును. ఇంకం బోయి గుఱ్ఱమును గొనిరమ్ము.

[విజయసింహుండు నిష్క్రమించును.]

మహబత్—ప్రభూ! మనము మెల్లగం బోదమురండు.

జహాంగీరు [బొమలుముడివైచి]—తెలిసినది! నన్నే నీవు జామీనుగ నుంచుకొనం దలంచుచుంటివి—అట్లైన నేను నీ ఖైదినా?

మహబత్—స్వామీ! పూర్తిగ నట్లని చెప్పజాలను! కాని, ప్రస్తుతమున దేవర మాటవరుసకు నా యధీనమున నుండవలెను. ప్రభూ! తాము భారతాధీశ్వరులు!—అక్బరు మహాత్ముని నందనులు!—కాని, మీ ప్రభుత్వమిపుడొక త్రాగుబోతువాని మూఢాచరణమై యున్మాదుని ప్రలాపమై, యుచ్ఛృంఖల స్వేచ్ఛాచారమై పోయినది. మీరెవరు?—ఎచటనుండి వచ్చితిరి?—అన్యాయ శాసనకార్యదక్షులైన తామెట్టి యధికారమున నొక పురాతన సభ్యజాతి నేల నెదుర్కొనుచున్నారు. హిందువు లీసామ్రాజ్యమును గోల్పోవుటకుం గారణము వారల కింక నాశ లేకపోవుటే!—వారల వాసనలన్నియు [ఊర్ధ్వమునకు జూపి] నందున్నవి! ఆముష్మికైశ్వర్యమే యధికమని తలంచి, వారలైహికసంపత్తును విడిచిపెట్టిరి. దేవర యింకను దుర్నయశాసన మొనర్చుట చాలింపక కాంతాప్రేరితులై రాజ్యపాలనమును ఘోర దౌర్జన్యభూయిష్ఠ మొనరించి యట్టి హిందువుల యుదాసీన భావమును లేపితిరేని, నిమేషంబులో నీ విపుల మొగల్సామ్రాజ్య మంతయుం బ్రభాతమందలి మంచుతెరవలె శూన్యమందు విలీనమై పోవునని యెఱుంగుండు.—ఇంక రండు!

సప్తమదృశ్యము.

ఆగ్రాయందలి చక్రవర్తి యంతఃపురము—సాయంకాలము.

లయిలా శర్యాలు ప్రసంగించు చుందురు.

శర్యార్—సతీ! జనకుని వార్త వింటివా?

లయిలా—లేదు. వినలేదు.

శర్యార్—అతఁడిప్పుడు మహాబత్ఖాను కరములందుఁ గైదియై యున్నాఁడు! నీ జనని యేమాయెనో యెఱుంగుదువా?

లయలా—ఏమాయెను?

శర్యార్—ఆ గజగామిని యమునేఁగుక్క సింధు నదముదాటఁ బ్రయత్నించెను. కాని, యామె తిరిగి రావలసి వచ్చెను!

లయలా—తదుపరి?

శర్యార్—అసఫ్ సాయముఁగొని, చాలచోటుల నామె రణంబు సలిపెను. కాని మహాబత్ఖాను యోధులచేఁ బూర్తిగఁ బరాజితయై, తుదకు లొంగి, చక్రవర్తివలె నిప్పుడు తానుగూడ నా పీరుని యధీనమునఁ గైదీయై యున్నది.

లయలా—శబాస్!—పాపమునకు ఫలమారంభమైనది!—ఈశ్వరుఁడు లేక పోలేదు!

శర్యార్—లయలా! నీ వడతి నా కొకించుక—

లయలా—యద్భుతమై యుండును!—కాదా? దానంజేసియే మిమ్ము నే నింతగాఁ బ్రేమించుచుంటిని!

శర్యార్—నీ చరిత్ర నాకత్యద్భుతముగఁ గన్పట్టుచుండుటం జేసియే నన్నుఁ బ్రేమించుచుంటివా?

లయలా—కాదు, తామద్భుతులై యుండుటంజేసి తమ్మధికముగఁ బ్రేమించుచుందును.

శర్యార్—బహుదినంబులనుండి నీ సంసర్గమందున్నను, నిన్ను నేను గ్రహింపలేకుంటిని.

లయలా—గ్రహింపజాలరు! ప్రియతమా! ఒకప్రశ్న వేసెదను తెలియుపుఁడు—నన్నుఁ గాకున్న మీ రెవరినైనఁ గాని గ్రహింపఁగలిఁగితిరా! మీ సోదరులను గాని, మీ జనకునిగాని, బాగుగ గుఱుతింపఁగలిగితిరా?

శర్యార్—కలిఁగితిననియే తలంచుచుంటిని!

లయలా—కలిఁగితినని తలంచుచుంటిరా!—నా బంగారు చంద్రుఁడా! మీరు భ్రమపడితిరి! నేఁటివఱకొకరి నొకరు గ్రహింపఁజాలకపోయిరి. పృథివియందలి ప్రతిమానవుని చరిత్రం బందుఁ గొంతగాక పోయినఁ గొంతయైన నొకయంశముఁ జిరాంధకార సంకాశంబై యుండును! ఈశ్వరుఁడు దయామయుఁడగుటం జేసి, యిట్టి విధానముఁ గావించెనని తోఁచెడిని! ఆకస్మికముగ నొక్కనాఁడు ప్రపంచమందలి ప్రతిమానవుని యంతర్జగత్తును వెల్లడియగుచో నీ జగంబెంత బీభత్సమై కన్పట్టును!—ఈశ్వరా! నీ జగతి యందిదిగాక మఱొక నరకముండునా?

శర్యార్—నీవు వచించునదేమో నాకు బోధపడుటలేదు.

లయలా—అట్లాసర్చుకొన యత్నింపకుఁడు. ఏమియు గ్రహింపఁజాలకపోవుటే మీ చరిత్ర మాధుర్యమునకు హేతువు!—దానినిఁ గోల్పోవకుఁడు! దానిం బోఁగొట్టుకొనిన, మీ యందిఁక ప్రేమపాత్రంబగునదేమియు నుండదు! [నిష్క్రమించును]

శర్యార్—ఇన్నినాళ్లు గడచినను లయలా నన్నుఁ బ్రేమించుచుండెనో, లేక తిరస్కరించుచుండెనో గ్రహింపఁజాలకుంటిని! కాని, యామె చూపుచున్న యిట్టి గ్రహింపరాని యాదరణము నేనిఁక సహింపఁజాలను. ఇది నాకుఁ గిట్టదని యీ మాటామెకు గట్టిగఁ జెప్పివైచెదను!

అష్టమదృశ్యము

సామ్రాట్టు శిబిరము—ప్రభాతకాలము.

మహాబత్ఖా నేకాకియై శిబిరములోనఁ బచారుఁ గావించుచు నేదియో యాలోచించుచుండును.

మహాబత్—ఆమె మరణించుటే యుత్తమము! సామ్రాజ్ఞీస్థానమున

నుపపిష్టయై, సామ్రాట్టుపరివార మందామె విచ్ఛేదమి గ్రహోత్పాతముల నుద్భవింపఁజేసినది. సామ్రాజ్యమందు విలాసమును, అత్యాచారమును విచ్చలవిడిగా నుద్భవింపఁజేసినది. పృథివియందు సహింపరానిస్పర్ధను, స్వేచ్ఛాచారకల్మషంబులను గలుగఁజేసినది. అట్టి కాంత నిక్కముగ మరణింపవలయును! రాజపరివారమునకు సామ్రాజ్యమునకు, మానవజాతికిశుభముకల్గుటకై యామె యంత మొందవలయును! ఎంత శీఘ్రములో నంత మొందిన నంత యుత్తమము! నేఁడే యామె కృతాంత మందిరము సేరవలయును!—అడుగో! చక్రవర్తి యిట్లే వచ్చుచున్నాఁడు.

[జిహాంగీరు ప్రవేశించును.]

మహాబత్ఖాను—(తలవంచి చక్రవర్తి కభివాదన మొనరించును)

జిహాం—మహాబత్ఖానూ! నీ యభిప్రాయమేమి ?

మహాబత్—ఒకమారు దేవరదర్శనము నభిలషించితిని—ప్రభూ! దయచేయుఁడు!

జిహాం—(కూర్చుండి)—మంచిది. నీయభిప్రాయమేమో తెల్పుము,

మహాబత్ఖాను—[క్షణకాలము నిస్తబ్ధుఁడై యుండి మెల్లగ] ప్రభూ! నా విన్నపమును వెల్లడింపకమున్నే యొక విషయముఁ దెలుపుటావశ్యకమని యోచించుచుంటిని! దేవరవు నా యధీనమందుంచుకొని యేలికనై నాచిత్తమువచ్చిన తెఱంగునఁ బ్రవర్తించుచుంటినని తాము తలఁపకుఁడు! [ఒకించుక నీరవుఁడై] స్వామీ! నా యభియోగ (Accusation or charge) మొకటి గలదు. న్యాయవిచారణము మాత్రము నేఁ గోరుచుంటిని!

జిహాం—నీ యభియోగ మెవరిని గూర్చి?

మహాబత్—(మరలక్షణకాలము నిస్తబ్ధుఁడై)—నేనే కాంతను పవిత్రశూలముగ నేఁడభియోగ మొనరించుచుంటినో, యామెరూపము

నామె పదవి నామెయుచ్యగుణములన్నిఁటిని మీరు మఱచిపోవలయునని నాప్రార్థన. ఆపెదోషురాలో కాదో యని మాత్రము విచారింపుఁడు. అపరాధినియని గ్రహింపఁగలుగుదురేని, యామె కుచితదండన మొసఁగుఁడు—ఇదియే నా ప్రార్థన!

జిహాం—మంచిది! నీ యభియోగ మెవరిపైన?

మహాబత్—భారతసామ్రాజ్ఞియైన నూర్జహానుపై.

జిహాం—అట్లని ముందే గ్రహించితిని! ఇఁక నీయభియోగ మేమో తెల్పుము.

మహాబత్—ప్రథమాభియోగ మేమన, రహిమానురాజాచే యువరాజు ఖుస్రునుహతం బొనరించి పిమ్మట రీనాసామ్రాజ్ఞిమరణమున కామె కారణ మయ్యెను!

జిహాం—ఖుస్రూ! అభాగ్యనందనా!

మహాబత్—ద్వితీయాభియోగ మేమన తనరహస్యాభిసంధిని సాధించుటకై యామె, యా దోషమును నిర్దోషియైన సాజహానుతలపై మోపి, యాతనిని విద్రోహోత్తేజితుని గావించెను! తదుపరి—

జిహాం—తదుపరి యేమి?

మహాబత్—తృతీయాభియోగ మేమన తన స్వేచ్ఛాప్రవృత్తిని గప్పిపుచ్చుటకై మీ పేరు బెట్టుకొని మీ శుభ్రయశస్సును గళంకిత మొనరించుచున్నది. ఈ మూఁడు దోషములందొకటియైన నిజంబు కాదని తాము దలంచుచో సంతోషముగ సామ్రాజ్ఞిని విడిచి పుచ్చుఁడు!

జిహాం—ఆమె యపరాధినియైన యెడల చేయవలయునదేమి?

మహాబత్—అపరాధికి దండన మొసంగుటే కర్తవ్యము!

జిహాం—(నీరవుఁడై యుండును)

మహాబత్—ఈ యపరాధములకుఁ దగుదండనము మృత్యువే!

జహాం—మహబత్ఖానూ! నేఁ జెప్పెదానిని వినుము. ఆమె—

మహబత్—న్యాయవిచారణ మొనరింపుఁడు. ధర్మపథము నతిక్రమింపకుఁడు!

జహాంగీరు—(నీరవుఁడై యుండును.)

మహబత్—దేవర విచారణమున సామ్రాజ్ఞికిది యుచితదండనమా నా కాదా?

జహాం—అవును ఆమె కుచితదండనము మృత్యువే!

మహబత్—అట్లైన తామీ మరణశిక్షాపత్రమున సంతక మొనరింపుఁడు! [లేఖినిని పత్రికము ముందిడును]

జహాం—కాని,—

మహబత్—ప్రభూ! తాము విచారణ సలిపితిరి! ఇఁక మిగిలిన కార్యము శిక్షించుటయే!—సంతక మొనరింపుఁడు!

జహాంగీరు—(మాఱుపలుకక సంతక మొనరించును.)

మహబత్—విజయసింహా!—

[విజయసింహుఁడు ప్రవేశించును]

మహబత్—నీవుపోయి యీ యాజ్ఞాపత్రికను శిబిరమందున్న నూర్జహానుసామ్రాజ్ఞి కొసఁగుము. తదనంతరమున నీవే స్వయముగ నీయాజ్ఞాపాలన మొనర్పుము. రెండవయాజ్ఞకై వేచియుండ నక్కఱలేదు!

[ఆజ్ఞాపత్రికముతో విజయసింహుఁడు నిష్క్రమించును.]

మహబత్—[జహాంగీరునుద్దేశించి] —ఇది దేవరతీర్మానము!—తాముస్వయముగ రాజ్యమునుఁ బాలించు నంతకాలము శత్రువైనను మీకు మాఱుమాటాడలేదు. అందులకుఁ దమపాలనము న్యాయభూయిష్టమైయుండుటే కారణము! కాని కాలక్రమమున దేవర యశశ్చంద్రుని నూర్జహాను ప్రభావరాహువు మ్రింగివైచెను! ఆ

రాహుగళంబునుండి తమ రాజును విడిపించుటయే భృత్యుల కర్తవ్యము! మేము గోరునది విశేషమేమియు లేదు—జహాంగీరు ప్రభువును బడయుటే మా వాంఛ! అది పూర్ణమైన యనంతరమే మా కార్యము ముగియును!

జహాం—(మాఱుమాటాడక తలవంచుకొని యుండును).

విజయసింహుఁడు— (మరలఁ బ్రవేశించి) మరణించుటకుఁ బూర్వ మొకమారామె సార్వభౌముని జూడఁగోరుచున్నది.

జహాంగీరు—(మహబత్ఖాను ముఖమును విలోకించును.)

మహబత్—దర్శనమా! దర్శన మెందులకో యడిగిరమ్ము!

[విజయసింహుఁడు నిష్క్రమించును.]

జహాంగీరు—(నీరవుఁడై, తలవంచి నేలఁజూచుచుండును).

మహబత్—నూర్జహా నెట్టిమంత్రబలంబున మీవంటి న్యాయపరతంత్రులను మ్రింగివైచుచున్నదో యెఱుఁగఁజాలకుంటిని!—కాని ఆకాంత యంత మొందిన పిమ్మట, ఇపుడు మిమ్మావరించియున్న నల్లమబ్బు తొలఁగిపోయి మీరే,—తప్పక నాకు ధన్యవాద మొసఁగుదురని నే నెఱుఁగుదును!

విజయసింహుఁడు—(తిరిగి ప్రవేశించి) "మృత్యుముఖమునఁ బడుటకు ముందొకమాఱు భార్య భర్తను జూడఁగోరుట ధర్మమని యామె పల్కినది."

మహబత్—మంచిది. ఆమెనిచటికిఁ గొనిరమ్ము.

విజయసింహుఁడు—(నిష్క్రమించును)

మహబత్ఖాను—స్వామీ! జాగరూకులై యుండుఁడు!—సామ్రాజ్ఞిని జూడఁగనే మరల మంత్రముగ్ధులు కాకుఁడు. అప్రమత్తులరై యుండి, మనసును గట్టిపఱచుకొనుఁడు. జహాంగీరు సార్వభౌములని తాముజ్ఞప్తికిఁ దెచ్చుకొనుఁడు!

[విజయసింహుం డనుసరించి నూర్జహాను [ప్రవేశించి)
యభివాదన మొనరించును.]

నూర్జ—ఈ సంతకము మీదేనా?

జహాంగీరు—(మారుమాటాడక యూరకుండును.)

నూర్జ—అట్లైన నిది మాయకాదు! ఈ అక్షరములు నిక్కముగ జహాంగీరు సార్వభౌమునివి కావేమో యని తలంచితిని. ఏలనన ఇంతకుముం దిట్టిదిసంభవమని తలంపలేదు! ఇచటికి రాకపూర్వము కూడ నిది విశ్వసనీయము కాదని యోచించితిని. కాని యిపుడు సర్వము విశదమైనది— సత్యమే యని గ్రహించితిని! ఇంక నేను చెప్పవలసిన దేమియు లేదు! ప్రభూ! ఇపు డాసన్నమైన మృత్యువు నన్ను రవంతైన దుఃఖపెట్టుటలేదు. ప్రాణనాథుని చేతులలో మరణించుట బ్రహ్మానందమే యగును. అట్టి మృత్యువు నాకతిప్రియంబు! నా ప్రాణేశ్వరుం డొసంగిన వరమని తలంచి నేనామృత్యువు నాలింగన మొనరించుకొందును! ఏకరము నా మరణశిక్షాపత్రమందు సంతకము కావించెనో,—ఆ హస్తమును, నా ప్రాణాధికుని యాహస్తమును చచ్చుటకు మున్నొకమారు ప్రేమపూర్వకముగ ముద్దు బెట్టుకొని పిమ్మట మహానందముతోం జచ్చిపోయెదను. ప్రియతమా! ఇదియే నా కడసారి ముద్దు. (జహాంగీరు కరమును ముద్దిడుకొనును).

జహాం—మానినీ! ఈ సంతకము నాయది కాదు!

నూర్జ—ఏమి! ఇది దేవరసంతకము కాదా?

జహాం—నూర్జహానూ! నీతలపై వేయినేరముల భారమున్నది! కాని వానిని నే నించుకైనం బాటింపలేదు. ఆ యపరాధముల నేను లక్ష్యింపనైన లక్ష్యింప లేదు! ప్రాణాధికుండైన పుత్రునిహత్యను, ప్రాణసమయగు ప్రాణేశ్వరి చావును, మారుమాటాడక సహించితి

నని యెఱింగిన నీ పీచేవ్రాలు నాదికాదని గ్రహింపంజాలకపోవు! ఈవ్రాలొనర్చినది నా హస్తమే!—కాని, యీచేవ్రాలు మహాబత్ఖాను చేవ్రాలు!

నూర్జ—[మహాబత్ఖానుపై దృక్కులంబఱపి]—తెలిసినది! ఇంక నేం జెప్పునదేమియు లేదు. మహాబత్ఖానూ! నీవు గెల్చితివి!—ఎప్పుడీవు జహాంగీరు కరంబుతో నూర్జహాను మరణాజ్ఞాపత్రంబుపైం జేవ్రాలుం జేయించి, పృథివియం దెవరును సలుపంజాలని కార్యం బొనరించితివో, యపుడే నా పరాజయము సంపూర్ణమైనది. [మహాబత్ఖానువైపుగ నొకించుక తలవంచి]—కాని, మహాబత్ఖానూ! ఈ జయము నీకు గౌరవదాయకము కాదు!—నేను అబలనగు నాడుదానను. నీవు వీరుండవు; పురుషుండవు! నే నెట్టి దాననైన నాడుదానను! ఈ విజయమందు నీపౌరుష మేమియు లేదు. తలవంచి నా పరాజయమును నేనొప్పుకొందును! [జహాంగీరు నుద్దేశించి]—నాథా! నాకు సెలవొసంగుము! ఈ జీవన రాజ్యమునుండి యిపుడే మరణసీమ కరిగెదను! ఈ తేజోలోకము ముసువీడి, యంధకార గహ్వరమును జొచ్చెదను; యీ యుత్సవ మందిరమునం ద్యజించి నిస్తబ్ధజగతియందుం బ్రవేశించెదను! హృదయేశ్వరా! నాకింక సెలవొసంగుడు!

[మోకరించును.]

జహాం—(లేచి, నూర్జహానును లేవందీసి, యామెను నిజవక్షమునం జేర్చుకొని)—నూర్జహానూ! సుందరీమణీ! నాజీవనతేజమా! నా మనోహారిణీ! నా యిహలోక సర్వస్వమా!

నూర్జ—ప్రియతముండగు దేవర ప్రేమాలోకము నా మృత్యుపథమును నాకు జూపించుంగాక!—ప్రాణేశ్వరా! మరణమనిన భయము నా కిసుమంతయైన లేకున్నను,—సత్యమేమన,—చచ్చిపోవుట

రాకిష్టములేదు. చావఁగోరు వారెవరు. ఎవ్వఁడు చిరరోగియై శల్యావశిష్టుఁడై దుర్భర వేదనలఁ గృశించునో ఎవ్వఁడు చిరనిర్వాసితుఁడై యొంటరిగఁ గష్టభూయిష్ఠ జీవనము సలుపునో,— యెవ్వని కీపృథివియందుఁ గావలసినవా రెవ్వరును లేరో, యెవ్వఁడు సర్వభ్రష్టుఁడై యెప్పటను దీరని యాకటబాధ పడుచుండునో యెవ్వనిని మానవులు పూర్తిగఁ బరిత్యజించినారో,—యెవ్వని నీశ్వరుఁడు శాపాయుధాఘాత పరంపరలచే గాసిలఁ జేసి పెడమొగము పెట్టుకొనెనో,—అతఁడుకూడ మరణింపఁగోరఁడు! [కంపిత స్వరమున]—నేను సర్వభ్రష్టనుగాను! సర్వాంగసుందరినై, యనుపమ లావణ్యోపేతనై, యతులైశ్వర్యసంయుతనై, దేవునివంటి హృదయేశుఁబడసి సర్వసౌఖ్యముల ననుభవించుచుంటిని! [డగ్గుత్తికతో]—మనోహరా! నాకింకను బ్రతుకుపై గలయాశఁ దీరలేదు! భోగవాసన పూర్తికాలేదు! ప్రణయవాంఛ యడుగ లేదు! నే నింకను సౌఖ్యవారాశి వీచికలపై నీదులాడఁ గోరుచుంటిని! పుష్పోద్యానముల విహరింప వేడుక పడుచుంటిని! ప్రమోదపర్యంకమున హాయిం బొంద నభిలషించుచుంటిని! నాథా! వల్లభా!! ప్రియతమా!!! జీవితేశ్వరా!!!! [జహంగీరు వక్షముపైఁ బడి వెక్కి వెక్కి యేడ్వదొడంగును.]

జహంగీరు [విషణ్ణముఖుండై, జాలిఁగొలుపు దృక్కుల మహబ్బత్ఖాను పైఁ బఱపుచు, గద్గదస్వరమున]—తండ్రీ! మహబ్బత్ఖానూ,— (అని యేమియుఁ బలుకనేర కూరకుండును).

మహబత్—ఏమి ప్రభూ!

జహాం—ఒక మనవి!—

మహబత్—ప్రభూ! సెలవిండు! భారతాధీశ్వరుని యెట్టియాజ్ఞనైన వినయవిధేయుఁడగు మహబ్బత్ఖాను శిరసావహించి నెరవేర్చునని

ప్రతిజ్ఞఁ గావించుచున్నాను.

జహాం—మహబ్బత్ఖానూ! నేనే వినయపూర్వకముగ నీవు ప్రాణభిక్ష వేఁడుచుంటిని—మాను మాకు విలపించుచున్నది! తండ్రీ! ఒకించుక కరుణజూపుము!

మహబత్—ప్రభూ! మంచిది!—సామ్రాజ్ఞీ! నీకు విడుదల యొసఁగితిని. ఇఁక వంతమానుము!— నూర్జహానూ! మానవాతీతమైన నీ బుద్ధిబలమును, నీ యసాధారణ సౌందర్యమును, నీ విశ్వవిజయ శక్తియు నిన్నిదినములనుండి సాధింపలేని దానిని నేఁడొక మహార్ఘములో నీ యశ్రుసలిలము సాధించినది.

శ్రీ

నూర్జహాన్

పంచమాంకము

ప్రథమదృశ్యము

కాబూలుదగ్గఱ జక్రవర్తి శిబిరము—ప్రభాతకాలము.

జిహాంగీరు నూర్జహానులు నిలువంబడియుందురు.

నూర్జ—ప్రభూ! వినయమునఁ దలవంచి తాము మహబ్బత్ఖాను ప్రభుత్వము నంగీకరించితిరి. భృత్యునిముందుఁ దాముజూపు భక్తివిశ్వాసములు మిగుల శ్లాఘ్యములు!

జిహాం—నూర్జహానూ! దెప్పిపొడుచుటవలన లాభమేమి? మన ప్రస్తుతావస్థ యెట్టిదో గ్రహించుకొనుము. మనమిప్పుడు మహబ్బత్ఖాను కరములందుఁ బంధితులమై యున్నాము. ఎవ్వని మోల చేతులు మోడ్చి వినయవిధేయతలతో నిలువఁబడి, నీ ప్రాణభిక్ష వేడవలసివచ్చినదో! వానినిపుడు దోషియని మనము మొఱపెట్టిన లాభమేమి?

నూర్జ—స్వామీ! నేనతనిపై నెట్టి యపరాధమును మోపుటలేదు. ఇంతలోఁ దాము పెంపుడుబిడ్డలై పోతిరని మాత్రము నుడివితిని!

జిహాం—అట్లగుట నిక్కువమేయని నీకంటె బాగుగ నేనెఱుగుదును! అట్లుకానిచో నాకు నేఁడిట్టిగతి పట్టకయుండెడిది!

నూర్జ—అవును! మీ రనినది 'మిక్కిలి నిక్కమే!'

జిహాం—దానికేమి?—మహబ్బత్ఖాను శాసనమునందు నేనెట్టి లోపమును గాంచుటలేదు? ఏ కార్యమందును, అతఁడు మన కెట్టి యంతరాయముఁ గల్గించుచుంటలేదు.

నూర్జ—అవును మీ రనినది 'నిక్కమే!'

జిహాం—కాశ్మీరము పోఁగోరి, పోతిమి! కాబూలు గానిచ్చగించి వచ్చితిమి! మన కెట్టి యిబ్బందియుఁ గలుగకుండఁ గమనప్రమత్తుండై భృత్యునిభంగి నతఁడు మనల ననుసరించి వచ్చుచున్నాఁడు! అట్లని నీవుమాత్ర మెఱుఁగవా?

నూర్జహాను—ఎఱుఁగ కేమి యెఱుంగుదును! మీ రనినది 'మిక్కిలి నిక్కువము!' అనదినమతఁడు మనల ననుగమించి వచ్చుట నిక్కముగ భృత్యునివలెనే!

జిహాం—ప్రతిదినము ప్రొద్దుపొడువకమున్నే యతఁడు మనల దర్శింప నరుదెంచుచు, నన్ను సామ్రాట్టనియు, నిన్ను సామ్రాజ్ఞియనియు సంస్తుతించుచు, తలవంచి మన కభివాదన మొనరించుచు వెడలిపోవుచున్నాఁడు.

నూర్జ—అవును. మీ రనినది మిక్కిలి 'నిక్కువమే'! భృత్యుని భక్తివలన దేవర యిప్పుడు మిగుల సుఖమనుభవించుచున్నారు!

జిహాం—సుఖమనుభవించుచున్నను, దుఃఖమనుభవించుచున్నను, నింతకన్న వేరుపాయము లేదు.

నూర్జ—మీ రనినది 'మిక్కిలి నిక్కము.'

[పిదప నామె యేదియో యోచింపఁదొడంగును]

జిహాం—ఏమి యోచించుచున్నావు?

నూర్జ—ఉపాయ మున్నదా లేదా యని.

జిహాం—నూర్జహానూ! వట్టి సంశయమును దుఃఖమును గల్పించుకొనుచు, నీవూరక బాధపడెద వేల? రాజ్యపాలనము గురుతరము!—

జరుగవలసిన దేదో జరిగినది. అట్లని పలుమాఱు చెప్పెదెందు
లకు? సామ్రాజ్యము నాశనమై పోవుచున్నది—పోనిమ్ము! నేను
విచారింపను.

[చిరవసమున నూర్జహాను మరల నేదియో యోచింపఁదొడంగును.]

జిహాం—ఎవరికి వాంఛయున్నదో, వారినే సామ్రాజ్యము నేలుకొన
నిమ్ము! సామ్రాజ్యమునకై మనము విచారింపవలదు. ఇఁకపోయి
మన మానందక్రీడలఁ దేలుదము రమ్ము! నాని కెవరును విఘ్నము
గల్పింపరు.

నూర్జ—వాని నడ్డుపెట్టుకొనుట వాని యనుగ్రహము! కానిశరత్కా
లమేఘమువలె ననుగ్రహ మస్థిరమైనది! తొలకరి మబ్బుకంటె
నది యధికంబుగ గర్జించును!

జిహాం—ఉపాయమేమియు లేనితఱి, ఆ విషయమునే పలుమారు
తలఁచుకొనుచుండినఁ బ్రయోజన మేమి?

ద్వారికుఁడు (ప్రవేశించి)—ఖోదాబంద్ (ప్రభూ!) సేనాధిపతి
యొకమాఱు దేవరదర్శనము వేఁడుచున్నాఁడు.

[అని యతఁడు నిష్క్రమించును]

[జిహాంగీరు కూడ నిష్క్రమించును.

నూర్జ—(నిష్క్రమించు పతిపై స్థిరదృక్కులఁ బఱపుచు, అతఁడు
వెడలిపోఁగనే దీర్ఘనిశ్వాసమును విడిచి) "ఇఁక నుపాయ మేమి?
ఏమియు బోధపడుటలేదు. మబ్బులు మూసుకొని వచ్చుచున్నవి.
చీకటి పేరుకొనిపోవుచున్నది! ఎంత వెదకినను దారి కనఁబడుట
లేదు. నూర్జహానూ!—ఇఁకెందులకు!— ఇప్పుడైన వెనుకకు మర
లుము! మరలుము!!—కాని అట్లు వెనుదిరుగుట నీ తరము కాదు!
కలవరపడకుము. ముందంజవేయుము! కొండను జాలవర కెక్కితివి.
ఎక్కుటకంటె నిపుడు దిగుటయే మిగుల భయానకమై యున్నది!

నూర్జహానూ! నడువుము! నడువుము!! వెనుకకు జూడకుము. ఇప్పుడు
కూడ నీవు శిఖరమును జేరలేకపోవు! చతురంగక్రీడయందుఁ
దప్పునడక నడిచితివి! అయినను ధైర్యము వీడకుము! జయింపఁ
గలవు. ఆడుము! విరమింపకుము!

ద్వితీయ దృశ్యము.

కాబూలు మార్గము సాయంసమయము

మహాబత్ఖాను దారిప్రక్క నిలువఁబడి దూరమునఁ జూచుచుండును.

మహాబత్—తుదకొక సామ్రాజ్యభారము నాపై బడినది! దీనినిఁ నేఁ
గోరుకొనలేదు. ఈ యైశ్వర్యము నేఁడు నన్నొక సంకెలవలె
బంధించి వైచినది. ఇంటిచుట్టు నున్న రాతిగోడవలెనది నా యూపిరి
యాడనిచ్చుట లేదు. ఘోరసర్పమువలె నది నాశరీరముపై కెగఁ
బ్రాకుచున్నది! దానినుండి విడివడుట కుపాయ మేమియు లేదు!
ఎంత పెద్ద బరువు. అసహ్యమై యున్నది! అట్లయ్యు దానిని
వహింపవలయును! ప్రతిహింసార్థము వేచియుంటిని!—అది లభించి
నది. కాని, యిప్పుడొక మహాకర్తవ్యభారము నాపైఁ బడి
యున్నది! దారిబోవు నీయనాథ సామ్రాజ్యము నేలుకొంటిని!
ఇప్పుడు దానిని లాలింపవలయును! రక్కసి బారినుండి దానిని
రక్షింపవలయును! అదుగో ప్రొద్దుగ్రుంకుచున్నది. నేఁగూడ శిబిర
ములోనికి కరిగెద!

[నిష్క్రమించును.]

గొందఱు దస్యులు ప్రవేశించి, మహాబత్ఖాను మార్గమున కడ్డు
పత్తురు.

మహాబత్—మీరలెవరు!

మహాబత్—మీ కేమి కావలయును?

ద్వితీయదస్యుఁడు—మీ శిరము!

ఇట్లని యాదస్యుచక్ర మాకస్మికముగ మహాబత్ఖాను నాక్రమింతురు! మిగులఁ గోపముతో మహాబత్ఖాను దస్యులపైఁ బడి నిముసములో వారల నందఱ జంపి వేయును. కాని యింతలో మఱికొందఱు కాబూలీలు కత్తులఁ దాల్చి, వచ్చి యాతని నెదురింతురు. సంకుల సమరము జరుగుచుండును. అపుడు కొందరు సైనికులతో బ్రవేశించి యతనికి సాయపడును. దొంగలు విజయసింహుని జంపుదురు. మహాబత్ఖాను కోపమున విజృంభించి వారినందరఁ దునుమాడఁ దొడగును. చావగా మిగిలినవారు పారిపోవుదురు.

విజయ—సేనాపతీ!—సేనాపతీ!!

మహాబత్—ఏమి విజయసింహా!—

విజయ—నాకు గాటముగు గాయము తగిలినది. నాకు చావు సమీపించినది!

మహాబత్—విజయసింహా! విజయసింహా!! దొంగల చేత నీకు మరణము గలిగినదా!—మిత్రమా! నామూలమున నీకు మృత్యువాసన్నమైనది.—అయ్యో! నీ కిట్టి మరణము ప్రాప్తించినది!

విజయ—ప్రాప్తింపనిండు!—చింతలేదు !—ప్రభుప్రాణరక్షార్థమై రణంబు సలిపితిని కాని—ప్రభూ!—ప్రాణములు పోవకమున్నె ఒక సంగతి చెప్పెదను.—పోయెద—దేవర—ప్రాణములఁ—దీయుటకై—యొక—కుట్ర—అయ్యో!—యిఁక జెప్పఁజాలకుంటిని!—అంతయు!—నెట్లు!—నారాయణా—అయ్యో! పోవుచుంటిని!—ప్రభూ!—శ్రీహరీ! నారా—!

[ప్రాణముల విడచును]

మహాబత్—[మిత్రునిపైఁబడి]—పవిత్రరసపుత్రకుల కిశోరమా! ప్రభు

రక్షణార్థము ప్రాణత్యాగ మొనర్చి రాజపుత్రోచిత కార్యమే సలిపితివి! కాని, మిత్రమా! ఈ మరణము నీకు నా మూలంబునఁ బ్రాప్తించెను! నేను పాపిని! మరణించి నీవు వీరస్వర్గమును జేరఁ జయించిన నేను నిలయంబు జేరుదును! సఖా! వీరుండవైన నీకై విలపించుట తగదు.—కాని, [ఒకించుక చింతించి]—ప్రతిహింసా మూలంబున నా పాపమునకుఁ బ్రాయశ్చిత్తముఁ గావించుకొందును! ప్రతీకార మొనర్పక యీ దురాత్ముల—విడువను!—కాని యీ ఘటనమునకు హేతువేమి!—కాబూలీలు నన్ను హత్యఁ గావింపనేల?—ఎట్టి కారణము గోచరించుట లేదు!—వీరికి నేనేమియుఁ గీడు చేసి యుండలేదు!—నన్ను వీరు జంపు టెందులకు?

[సైనికుఁ డొకఁడు ప్రవేశించును]

మహాబత్—ఏలవచ్చితిరి?

సైనికుఁడు—సామ్రాట్టు శిబిరమును బ్రవేశించి కాబూలీలు రక్షకభటుల నైదువందలమందిని జంపివేసినారు.

మహాబత్—ఏమి!—ఈ యడవిమనుష్యుల క్రౌర్యమింతవరకు వచ్చినదా!—మంచిది!—రామసింగూ—ఈ నగరమందలి కాబూలీల నందఱ జంపివేయుఁడని నా సైనికుల కాజ్ఞాపింపుము!—హత్యాక్రియ యిప్పుడే ప్రారంభము కావలెనని చెప్పుము!

తృతీయదృశ్యము

సార్వభౌముని శిబిరము—రాత్రికాలము

నూర్జహానేకాకినియైయుండును.

నూర్జ—మానవు లందఱు పృథివికిఁ గ్రీడావస్తువులు! జగంబొక ముహూర్తమునఁ గొందఱ నత్యాదరమునఁ దన హృదయసీమపైఁ జేర్చుకొనును. పరముహూర్తమందే వారలఁ గోపముతో భూత

లముపైఁ బడవేయును! జగత్తొక శిశువువంటిది. తన యాట బొమ్మల నెవరైనఁ దొడలపై నుంచుకొని లాలించినచో సంతోషమున నుప్పొంగిపోవదు. వానిని మూలఁ బారవైచినచో కోపింపదు. ఆయాడినవస్తువుల యానందాభిమానములతోఁ దన కవసరము లేదు. అట్లే మానవు లేడ్చినను నవ్వినను నీజగత్తు చెవిటిదై యుండుటయే కాక, మనుష్య సుఖదుఃఖము లీశ్వరగ్రాహ్యములు కావని తెలఁపవలెను! భగవంతుని సృష్టియొక్క మహోద్దేశమందీ మానవుల సుఖదుఃఖములకుఁ జోటులేదు. మానవ సుఖదుఃఖము లీశ్వరుని విశ్వకర్మాగార—(కారుఖానా)— మందు గగనమున కెగురఁగొట్టఁబడును. స్ఫులింగ ధూమరాసులవంటివి. సృష్టికర్త వానిని లక్ష్యపెట్టఁడు! కాలచక్రము (The wheel of Time) విశ్వఘటనామార్గమును బ్రద్దలుచేసుకొని ముందునకుఁ బర్విడుచున్నది!—విశ్వవేదన దిక్కుగ నది బొమలెత్తి చూచుట లేదు.

[జహాంగీరు ప్రవేశించును]

జహాం—ఏమి యీకోలాహలము!—నూర్జహానూ! నీకు వినిపించుట లేదా?

నూర్జ—వినిపింపకేమి? జనాబ్! అదేమి కోలాహలమో యెఱుంగుదురా?

జహాం—ఎఱుంగను. తెల్పుము.

నూర్జ—అది మృత్యుమహార్తనాదము. మహాబత్ఖాను శాసనమునఁ గాబూలీ లంగఱు వధింపఁబడుచున్నారు!

జహాం—అట్టి కఠిన శాసన మతఁడేల చేసినాఁడు!

నూర్జ—ఏలనా? కాని, మీానల్లమందు మత్తువదలెనో లేదో తెల్పుడు!

జహాం—నూర్జహానూ! వారలఁ జంపుటకుఁ గారణ మేమి?

నూర్జ—నేఁటి సంధ్యాసమయమున మార్గమధ్యమునఁ గొందఱు కాబూలీలు మహాబత్ఖాను నెదుర్కొనిరి! అంతియ కాక వారలు మన కావలివాండ్రనైదువందలమందిని జంపిరి!—ఇవే కారణములు! వీనికంటె విశేషమేమియు లేదు!

జహాం—కాబూలీలు మహాబత్ఖాను నేల చుట్టుముట్టిరి. వారలే హేతువున మన సైనికుల వధించిరి?

నూర్జ—గ్రహచారము! మహాబత్ఖానుగారు మహారాజ పదవి నలంకరించెనని వారెఱుంగరు. అతఁడింకను సేనాధిపతియనియే యాని ర్భాగ్యులు తలఁచిరి!

జహాం—సేనాధిపతిని మాత్రమేల వార లెదుర్కొన వలయును?

నూర్జ—దేవరకు సంగతి చాలవఱకు బోధపడినట్లు తోఁచుచున్నది! అట్లైన మఱికొంత బోధపఱచుకొనుఁడు! మహాబత్ఖానును జంపి వేయుఁడని కాబూలీలను నేనే ప్రేరేపించితిని!

జహాం—నీవా!!!

నూర్జ—అవును నేనే!!!—ఇపుడే యాకసమునుండి దిగివచ్చితిరా యేమి?—నేనే! నేనే!! నేనే!!!

జహాం—సామ్రాజ్ఞీ! ఎవ్వఁడు నీకు ప్రాణభిక్ష నొసఁగెనో వానిని హత్యఁ గావింప నాజ్ఞాపించితివా! ఇంత కృతఘ్నతయా?

నూర్జ—సామ్రాట్! నేనాభిక్షను వేఁడియుండలేదు!

జహాం—నీవు వేఁడకుండుట నిక్కమే! కాని, నీకొఱకై నేనే వేడితిని! అట్లొనర్చుట నాబుద్ధి పొరపాటని యిపు డెఱింగితిని! మరణమే నీకు శ్రేయమని నేనపు డెఱుంగనైతిని!

నూర్జ—అట్లైనఁ దేవర కనుతాపము కలుఁగుచున్నదా?

[మహబత్ఖాను ప్రవేశించి యభివాదన మొనరించును]

జహాం—మహబత్ఖానూ! రమ్ము!—ఈయల్లకల్లోలమంతయు నేమి?

మహబత్—కాబూలీల వధింపుఁడని నాసైనికుల కాజ్ఞాపించితిని!

జహాం—అట్టి యాజ్ఞ నీవేల యొసఁగితివి?

మహబత్—ప్రభూ! నాయపరాధ మేమియు లేదు. నేను వారలకెట్టి యనిష్టమును గావించియుండలేదు. కాని, వారలు,—

[దౌవారికుఁడు ప్రవేశించును]

దౌవారికుఁడు—స్వామీ! కొందఱు కాబులీయుమ్రావులు దేవర దర్శనమును వేఁడుచున్నారు.

మహబత్—వారలఁ దీసుకొని రమ్ము.

[దౌవారికుఁడు నిష్క్రమించును.]

మహబత్—ప్రభూ! నన్ను వధించుటకై వీరలు కొందఱిని నాపైఁ దోలిరి. అంతియకాక వీరలు దేవరవారి రసపుత్ర సైనికుల నైదు వందలమందిని జంపివైచిరి!—నే నిపుడు వీరలకుఁ దగు శాస్తి గావించుచుంటిని.

[ఉమ్రావులు ప్రవేశింతురు.]

ఉమ్రావులు—భారతసామ్రాట్టునకు భారతసామ్రాజ్ఞికి జయమౌఁగాక!

జహాం—మహాశయులారా! మీరలిచటకు రాగతంబేమి?

మొదటి యుమ్రావు—భారతాధీశ్వరా! కృపాళురై పురవాసుల హత్య నాపివేయుఁడు.

[చక్రవర్తి మ్రోల నుమ్రావులు మోకరింతురు. సామ్రాట్టు శిరమెత్తి మహబత్ఖానును విలోకించును.]

నూర్జ—అభాగ్యులగు నుమ్రావులారా! సార్వభౌముఁ డితఁడు కాఁడు. [మహబత్ఖానును జూపుచు]—సార్వభౌములు వారీయన!

(స్తంభితులై యుమ్రావులు మహబత్ఖానును విలోకించి, మరల జహాంగీరుపై దృష్టులఁ బఱపుదురు.]

జహాం—మహాశయులారా! ఈమె చెప్పినది నిక్కమే! ఈయోధవరుల యెడ దౌర్జన్య మొనర్చిరి. అతని క్షమాభిక్ష వేఁడుఁడు. ఈవిషయమందు నాకెట్టి యధికారము లేదు.

మొదటియుమ్రావు—యోధవరా! అట్లైన, తామే యీపురవాసుల రక్షింపుఁడు.

మహబత్—మహాశయులారా!—ఈయుపాయము—కడు యుక్తముగనే యున్నది! నన్నుఁ దునుమాడ నమకట్టి, నిప్పలులై, యిపుడతివినయముగఁ గృపాభిక్ష వేఁడవచ్చితిరి! అయ్యలారా! నా యైదువందల రసపుత్ర సైనికులు తమ కెట్టి హానిచేసిరి?

మొదటి యుమ్రావు—స్వామీ! మేమే పాపము నెఱుంగము.

మహబత్—మీరేమియు నెఱుఁగనే యెఱుఁగరా?

రెండవ యుమ్రావు—ప్రభూ! నిక్కము సెప్పుచుంటిమి. మేమేమియు నెఱుఁగము. మామాటల విశ్వసింపుఁడు.

మహబత్—నేనట్లు విశ్వసింపఁజాలను.

మూఁడవ యుమ్రావు—స్వామీ! ఆ యార్తనాదమును వినుఁడు. నగరపు మూల మూలలనుండి వెడలుచున్న యాధూమరాశిని విలోకింపుఁడు, మీసైనికులు మానిలయంబుల కగ్ని ముట్టించుచున్నారు.

మహబత్—ఉచిత కార్యమునే నలుపుచున్నారు. నాలుగవ యుమ్రావు—వధింపఁబడు వారలలో నెందరో పాపమెఱుఁగని స్త్రీలున్నారో, యెందఱు ధర్మప్రవృద్ధులున్నారో, యెందఱు నిస్సహాయశిశువు లున్నారో, యోచింపుఁడు. వారలెట్టి యపరాధమును జేసి యుండలేదు.

మహబత్—కావింపనిండు,—కావింపక పోనిండు! నేనది విచారింపను. మీ ప్రార్థన నిష్ఫలము! ఇఁక వెడలిపొండు!

ఉమ్రావులు—(మరల జిహాంగీరు కడ మోకరించి),—"స్వామీ! ఇఁక మాకు రక్షణమెట్లు?

జిహాం—(కన్నుల నీరు బెట్టుకొని ముఖము కప్పుకొనును కొందరు కాబూలీ కాంత లేడ్చుచు వచ్చి యాతని కాళ్లపైఁ బడుదురు)

కాబూలీ కాంతలు-"ప్రభూ! రక్షింపుఁడు! రక్షింపుఁడు!! రక్షింపుఁడు!!!

జిహాం—మహబత్ఖానూ!—

మహబత్ఖాను— (నీరవుఁడై యుండును.)

మొదటి కాంత—బాబయ్యా! మా బిడ్డలఁ గాఁపాడుఁడు!

నూర్జ—కాంతలారా! చక్రవర్తి యాతఁడు కాఁడు ఆయన! [మహబత్ఖానును జూపును.]

కాబూలీ కాంతలు—(మహబత్ఖాను కాళ్లపైఁబడి) "ప్రభూ! భిక్ష వేఁడుచుంటిమి!—మా శిశువుల రక్షింపుఁడు. వారలకు మాఱుగ మమ్ములఁ జంపివేయుఁడు!"

మహబత్—ఫరీద్! పోయి నీవా హత్యాకృత్యమును నివారింపుము. చక్రవర్తి యాజ్ఞయని చెప్పుము—మహాశయులారా! మీరిఁకఁ బొండు!

(జిహాంగీరు, నూర్జహాను, మహబత్ఖానుల కభివాదన మొనరించి ఫరీద్ కాబూలీ కాంతలతో నుమ్రావులు నిష్క్రమింతురు]

మహబత్—శేర్ అలీ!

శేరాలీ—ఏమి స్వామీ!

మహబత్—గుడారము లెత్తివేయుము. సామ్రాట్టిచటినుండియజ్మీరు వెడలిపోవును. యీ యాటవికుల యూర వారుండుట భద్రము కాదు. [శేర్ అలీ నిష్క్రమించును

మహబత్ఖాను—(వచారు చేయుచుండును.)

జిహాంగీరు—(నీరవుఁడై యుండి కొంచెము సేపైన పిదప) "మహబత్ఖానూ!

మహబత్—ప్రభూ! ఏమియాజ్ఞ.

జిహాం—ఈ పిస్తోలును దీసికొని నన్ను వధింపుము!! ఇకనే సహింపఁజాలను!!!

మహబత్—తెలిసినది! ఇట్టి నిరాటంకమగు నాజ్ఞనొసఁగుట దేవర కష్టమని నే నెఱుఁగుదును!—స్వామీ! నే నిట్టి యాజ్ఞల నొసఁగుట దేవరవారి క్షేమమును గోరియే గాని చక్రవర్తినైతినని తలంచుటచే మాత్రము కాదు!

నూర్జ—అటులనా! మహబత్ఖానూ! చక్రవర్తియన నిఁకెవ్వరు? విశ్వాసఘాతుకుండవై నీవు మమ్ము మా యింటినుండి దరిమివైచి, మా కనులయెదుటనే మా గృహమును బ్రవేశించి లోపల గడియవేసికొని యచటి సింహాసనమందుఁ గూర్చుంటివి. కృతఘ్నుండవై ప్రభుభృత్య సంబంధమును తలక్రిందుజేసి నీ నిరంకుశ ప్రభుత్వమును స్థాపించి, అధికారదండముతో మమ్ము నీ చిత్తమువచ్చినట్లు కొట్టుచున్నావు. అక్బరుసార్వభౌముని తనూభవుని, నీవు బంధితునిం జేసి యాతనినామమున నీ స్వేచ్ఛాచార శాసనము ప్రచారమొనరించుచుంటివి!—మహబత్ఖానూ! చక్రవర్తి యని, యిపుడెవరిని బలుకవలెను.

మహబత్ఖాను—(నీరవుఁడై యుండును.)

జిహాం—అయినను, నీశాసనము న్యాయసమన్వితమై యున్నంతకాలము నేనేమియు మాఱు మాటాడలేదు. మహబత్ఖానూ! నాపాలనము దుర్నయభూయిష్టమని, సామ్రాజ్యమును నా చేతులనుండి యూడఁబెఱికి కొనియు,—

మహాబత్—ఏమో సెలవిమ్ము.

జిహాం—సామ్రాజ్యమును నాచేతులనుండి యూడఁబెఱికికొనియు, నీ వన్యాయంబున కొడిఁగట్టితివి! నే నిట్టి యన్యాయము నెన్నఁడుఁజేసి యుండలేదు! ఒకరి యపరాధమువలన మఱొకరిని హత్యఁగావింపుఁడని నే నెన్నఁడు నాభటుల కాజ్ఞాపింపలేదు! న్యాయవిచారణ మందు నేను నా ప్రాణసమయగు సామ్రాజ్ఞికిఁగూడ మరణదండనము విధించిన రాజాజ్ఞాపత్రము నందు చేవ్రాలుజేసి తదనంతరము నిన్ను నేను—భారతాధీశ్వరుండనగు నేను,—చేతులు మోడ్చి యామె ప్రాణభిక్ష వేఁడితిని! నీ న్యాయవిచారణమదియా?—సామ్రాట్టునయ్యు, నిరుపాయుండనై నీ దుర్నయంబు నూరక జూచుచుండవలసి వచ్చినది!—ఇఁక నాకీ బ్రదుకేల?—మహాబత్ఖానూ! కృపాళుండవై నన్ను వధించివేయుము!!— భారతాధీశ్వరుండైన జిహాంగీరు నీపాదములకడ మోకరించి తనప్రాణమును దీయుమని వేడుచున్నాఁడు.

[పిస్తోలు నొసఁగును]

మహాబత్—ప్రభూ! మీ సామ్రాజ్యమును మీరే గైకొనుఁడు. మీ రింతకు మున్నెట్టి సామ్రాట్టులో యిపుడుకూడ నట్టి సామ్రాట్టులే! నేను మీ భృత్యుండను! క్రోధవశంబున నొడలెఱుంగక యపరాధము సలిపితిని! నన్ను శిక్షింపుఁడు.

[సార్వభౌముని పాదములపైఁ దనకత్తి నుంచును]

జిహాం—మహాబత్! నీ విట్టి మహాత్ముఁడవా? [క్షణము నిస్తబ్ధుఁడై యుండి,] పురుషసింహా! భ్రమపడి మానవమాత్రు లపుడపు డపరాధము సలుపుచుందురు! కాని, ఆ భ్రమను గ్రహించి యెవ్వఁడు తనంతదానే, నిజాపరాధమునకై శిక్షను శిరసావహింప సాహసించునో, యాతఁ డమరుఁడుగాక మనుజుండే యైనచో మహనీ

యగుణగరిష్ఠుండైన మహాత్ముండు!—మహాబత్ఖానూ! నీ ఖడ్గమును నీవు గొనుము!!—మేము నీ సర్వాపరాధముల మన్నించితిమి!!

చతుర్థదృశ్యము

అసఫ్‌యొక్క గృహప్రాంగణము—రాత్రికాలము.

అసఫ్ కర్ణసింహులు నిలువఁబడి ప్రసంగించుచుందురు.

అసఫ్—పరఖేజురాకొమరుఁడు వంగసీమలో మృతినొందిన యనంతరమందే, శర్యారును భావి సామ్రాట్టుగావింపవలెనని నూర్జహాను జిహాంగీరుచే నొక యనుజ్ఞాపత్రము వ్రాయించుకొనెను! ఏలనన, షాజహానే సామ్రాట్టైన, తన ప్రభుత్వ మంతరించునని యామె బాగుగ నెఱుంగును!

కర్ణ—షాజహాను ప్రభువెచట?

అసఫ్—గోల్కొండయందు.

కర్ణ—చక్రవర్తి వ్యాధి మిగుల తీవ్రముగ నున్నదా!

అసఫ్—అవును!

కర్ణ—మహాబత్ఖాను వార్తయేమైన నెఱుంగుదురా?

అసఫ్—అతఁ డాకస్మికముగ స్వయముగా రాజ్యలక్ష్మిని విడచి, ఫకీరై యెచటికో పోయెనని ప్రజలు చెప్పుకొనుచున్నారు.

కర్ణ—ఆశ్చర్య మాశ్చర్యము!—మహాబత్ఖాను చరిత్రము నాకొక ప్రహేలికవలె దోచుచున్నది.

అసఫ్—అతని నే నొకించుక యెఱుంగుదును. శిలాఖండమువలెఁ గఠినుఁడయ్యు, అతఁడు కుసుమముకంటెఁ గూడ కోమలమై యుండును! నిర్ఘాతము వంటి యప్రతిహతప్రభావముఁ గలిగి యుండియు, అతఁ డబలాశ్రుబిందువున మునిఁగిపోవును.

ఈసమయమున ఫకీరువేషమున మహాబత్ఖా నాప్రాంగణమందుఁ బ్రవేశించును.

అసఫ్—ఎవరు నీవు?—ఓహో!—మహాబత్ఖానా!

మహాబత్—ఒకప్పుడు నేను మహాబత్ఖానునై యున్న మాటనిజమే!

కర్ణ—ఆశ్చర్యము! సేనాధిపతీ! మీకు నూఱేండ్లాయువుండును.

మహాబత్—ఏమి?

కర్ణ—మేము మీ మాటే చెప్పుకొనుచున్నాము.

మహాబత్—అది నా భాగ్యము!

అసఫ్—మహాబత్ఖానూ! నీ వాకస్మికముగ నిటకు రాఁగతంబేమి?

మహాబత్—రాకూడదా? సామ్రాజ్ఞిచేఁ దఱుమంబడిన మహాబత్ఖానునకు సామ్రాజ్ఞి సోదరుఁడు తన యాలయమునం దాశ్రయ మొసఁగుట కిష్టపడఁడా?—అట్లైనఁ జెప్పివేయుము. నే నిప్పుడే మరలి పోదును!

అసఫ్—మహాబతూ! సామ్రాజ్ఞి నడతనుబట్టి నన్ను దూషింపకుము. నే నందులకు బాధ్యుఁడనుగాను. ఇఁక నా విషయముఁ జెప్పు మనెదవా? మహాబత్ఖానును ప్రేమించునట్లు భారతవర్షమున నెవరని ప్రేమించుచుంటలేదని గొంతెత్తి చెప్పఁగలను! మిత్రమా! నాగృహంబులోని కేల, నాహృదయము లోనికిరమ్ము.

[ఆలింగన మాచరించు కొనును]

మహాబత్—రాణా! మీకొఱకై తమ రాజధానియగు నుదయపురమునకుఁ బోతిని. తామాగ్రా యందుంటిరని విని యిచటికి వచ్చితిని.

కర్ణ—అటులనా?

మహాబత్—నా కార్యముల నెఱవేర్చుకొనుటకై మీకడ నాఱు మాసముల సమయము వేఁడితిని. ఆ యాఱుమాసములు గడచి

పోయినవి. మొదటి వేతనంబుగ నైదువేల రసపుత్ర సైనికుల వేఁడితిని. వారలఁగూడ బంపితిరి. ఇఁక శేషించిన నా జీవనమును దేవరకుఁ బరిచర్యయందు వినియోగించెదను—ఇపుడు మీ యాజ్ఞ యేమి?

అసఫ్—ఆశ్చర్యము! మహాబత్ఖానూ! నీ వొక సమస్య వలెనున్నావు!

మహాబత్—అట్లుండని దెవరు?

అసఫ్—కాని, నీ వందఱకు మించితివి!

మహాబత్—ఏల?

అసఫ్—సామ్రాజ్యమును పిడికిట నుంచుకొనియు విడిచి వైచితివి!

మహాబత్—అవును!

అసఫ్—ఏల విడిచితివి?

మహాబత్—నాచిత్తము చాల సంక్షోభించినది.

అసఫ్—అందుచే, నీవు చక్రవర్తిని సామ్రాజ్యమును, ఆ వ్యాఘ్రి యెదుట విడిచి వచ్చితివా?

మహాబత్—అవును. నేనేమి చేయఁగలను. ఈశ్వరుఁ డీవలఁ బన్నినాఁడు. అతఁ డేదానిని, విప్పివైచును!

కర్ణ—మహాబత్ఖానూ! ఈశ్వరుఁడు తన చేతులతో నెవరినిగూర్చియు వలపన్న లేదు. విప్పి వేయుటేదు మనుజుని తోడనే యారెండు పనుల నతఁడు సాధించుచున్నాఁడు.

మహాబత్—అట్లే కానిండు. ఎవరి ద్వారమున నతఁడా జాలమును విప్పింప నిచ్ఛగించునో, వారినే విప్పనిండు.

కర్ణ—సేనాధిపతీ! మీరే యాజాలమును విప్పివేయవలెను. మీకీశ్వరుఁడు శక్తినొసఁగుట దానిని తాళమువైచి, దాచుకొనుటకై గాదు!

మహాబత్—నేను దేవర భృత్యుఁడను. ఏమి చేయు మందురో యానతిండు.

కర్ణ—భృత్యులనియు, నేనేదియో ముదల నొసఁగవలయు ననియుఁ దలపకుఁడు. మన మిర్వురము మిత్రులముగాని నేను ప్రభువును, మీరు భృత్యులునుగారు. తాము వైచుకొనిన తాళమును నే నిప్పుడే తీసి వేయుచుంటిని. మహత్కర్తవ్యభారమును, మీమహాత్త్వముపై సంపూర్ణముగ మోపుచున్నాను.

మహాబత్—ఏమి చేయు మందురో యానతిండు.

కర్ణ—ఈ పనికి మాలిన జిహాంగీరు సామ్రాట్టును సింహాసనమునుండి క్రిందికిఁ దింపి, తగు వాని నొకని నందు గూర్చుండఁ బెట్టవలయును.

మహాబత్—తగిన వారెవరు?

అసఫ్—సామ్రాట్టు తనయుని గూర్చుండఁ బెట్టుటయే యావశ్యకము.

కర్ణ—నిశ్చయము!

అసఫ్—అట్లైన షాజహాను శర్యారులలో నొకని నెన్నుకొనవలయును. శర్యారు చక్రవర్తియైన, నూర్జహానే సామ్రాజ్ఞియైయుండును. దుర్బల శర్యారామె యల్లుడు.

కర్ణ—షాజహానును చక్రవర్తినిఁ గావించుట నా యభిమతము.

మహాబత్—నా యభిమతము కూడ నదియే!

అసఫ్—అట్లైన జిహాంగీరును సింహాసనచ్యుతునిగావింప నక్కఱలేదు. హాకీము [భిషగ్వరుని] మాటప్రకార మతఁడు మాసము రెండు మాసముల కంటె విశేషకాలము బ్రతుకఁజాలఁడు! కాని నూర్జహాను శర్యారు కొఱకై యుద్ధము సలుపును. ఏలనన శర్యారే భారత సామ్రాట్టు కావలెనని జిహాంగీరు వలన నామె యనుజ్ఞాపత్రమును వ్రాయించుకొనెను!

మహాబత్—మంచిది!—యుద్ధము మాకుఁ గ్రొత్తగాదు. కర్తవ్యమును నిర్వహింపఁ గదన సన్నాహములఁ గావించెదము కాని

యిపుడు మిగుల నలసియుంటిమి—అసఫూ! నీ నిలయమందు నేఁ డుండుటకు నా కొకించుక తావొసఁగెదవా?

అసఫ్—అట్లనుచుంటివేమి? మహాబత్! నీవు నా సోదరుఁడవు. రమ్ము, లోనికిరమ్ము—ఒకించుక తాళుము. ముందు నేఁ బోయి చూచి వచ్చెదను—

[నిష్క్రమించును]

మహాబత్—రాణా! తామాగ్రా సింహాసనమున నాసీనులు కాఁ గోరుదురా?

కర్ణ—నేనా?

మహాబత్—అవును మీరే! తామిచ్ఛగించుచో, నీ తరుణమందే నవహిందూసామ్రాజ్యస్థాపన మొనరింతును. అట్లొనర్చుట నాకసాధ్యము కాదు. నేను ముసల్మానుడ నైతిని—పోనిండు—గతజలసేతుబంధనమేల? విధర్మినైతినని నేనిఁక దుఃఖపడను—మీ కాగ్రాసింహాసనము కావలసినచోఁ జెప్పుఁడు—ఈ విషయ మా సమయమున జ్ఞప్తికి రాకపోయెను!

కర్ణ—ఏ సమయమున?

మహాబత్—పిడికిటనున్న సామ్రాజ్యమును విడిచిపుచ్చినపుడు. అయిననేమి—ఇప్పుడైన సమయము మించిపోలేదు. తాము హిందూసామ్రాజ్యోద్ధారణమును గోరుచుంటిరా?

కర్ణ—మిత్రమా! లేదు.

మహాబత్—ఏల?

కర్ణ—మా సామ్రాజ్యమును మేము మరల స్వాధీనముఁ గావించుకొనినను, నిలుపుకొనఁజాలము.

మహాబత్—ఏల?

కర్ణ—ఎంతకాలము హిందువుల మగు మేము మరల మనుష్యులము

కాఁజాలమో, యెంత కాలము హిందువులు సామ్రాజ్యాధిపతులై యుండుట వికారస్వప్నమని మిగుల రోదించి గ్రహింపఁగలిగితిని! ఖాన్సాహేబూ! మా జాతి మిగుల యధమమైనది! సోదరుల శ్రేయస్సుకై యత్నించు టటుండనిండు. సోదరుని వచ్చఁజూచి గూడఁ సహింపఁజాలము! అన్యజాతీయు లెవ్వరైన వచ్చి మమ్ముఁ బీడించుచో, మే మాపీడనమును తలవంచి యనుభవింతుము!—కాని, మా సోదరుఁడు మాపై నధికారము వహించుట సహింపఁజాలము. నేనుసామ్రాట్టు నైన సర్వహిందువులకును గన్నెఱ్ఱ యగును. మరల దేశమందు రక్తనదులు ప్రవహించును ప్రజలందఱు నాశన పిశాచమునోటఁ బడిపోదురు. దానం జేసి, వారు పరుల యధికారము క్రిందనే యిప్పు డున్నట్లు ముందుగూడ నుండుటయే మిగుల యుక్తము! స్వపరిపాలనముకంటె, పరపాలనమే హిందువులకు విశేష సుఖదాయకమై యున్నది!

మహాబత్—నిజము చెప్పితిరి. అట్లు కాకున్న, హిందువుల కిట్టి దుర్దశ యేల ప్రాప్తించును?

[అనఫ్ మరల ప్రవేశించును.]

అనఫ్—మహాబతూ! రమ్ము.

మహాబత్—వందేగి రాణా!

కర్ణ—వందేగి సేనాపతీ! వందెగి మంత్రి మహాశయా!

అనఫ్—వందేగి రాణా!

(మహాబత్ యనఫు లొక వైపుగను, కర్ణసింహుఁడు రెండవ వైపును నిష్క్రాంతులగుదురు.)

పంచమదృశ్యము

గోల్కొండ—రాత్రికాలము.

ఖాదిజా యేకాకినియై పాడుచుండును.

గీతమాల.

ఒక్కక్షణమైన నెడబాయకుండ నాదు
హృదయ సింహాసనము నధిష్టించి యుండి
నా విభుఁడు నాదు జీవితానందమూర్తి
నన్నుఁ బ్రాణాధికగఁ జూచు చున్నగాని,
నామదికిఁ దృప్తిలేక క్షణక్షణంబు
ప్రాణనాథుని కోసమై పరితపింతు.
ప్రవిమల ప్రేమవార్ధి తరంగపటల
మందు విడువక నేఁ దేలియాడుచుండి,
యేమి పాపంబొ కాని సహింపరాని
హృదయ దాహంబుచేఁ దపియించుచుందు
ప్రేమ యన నేమొ యెఱుఁగని బేలనగుట
ఇంతగా దుఃఖపడుచుందు నేమొ! నేను

షాజహాను—(ప్రవేశించి) ప్రేయసీ! దుఃఖవార్త!

ఖాదిజా—ఏమది? ఏమది?

షాజ—జనకుఁడు మృతినొందెను.

ఖాదిజా—అల్లా! అల్లా!! అల్లా!!!

షాజ—ఇదిగో! నీ జనకుఁడు లిఖించిన పత్రమును జదువుకొనుము.

[ఖాదిజా పత్రమును గైకొని చదువఁ దొడఁగును.]

షాజ—అదృష్టపిశాచి తుదకు నా జనకుని గూడ హత్య గావించెను. ఆతనిని విలాసమందు ముంచి ముగ్ధుని గావించి, కామాంధుని

చేసి—తుదకు జీవనమధ్యాహ్నసమయమున నతని వధించివైచినది!

ఖాదిజా—సామ్రాజ్ఞి హత్యఁ గావించెనా?

షాజ—దీనిని హత్య యనక, యేమనవలెను?—శర్ఖాను నామె యెట్లు వధించెనో, నా జనకుని గూడ నట్లే వధించినది!

ఖాదిజా—సామ్రాజ్యార్థమా?

షాజ—అవునందులకే!—[నిట్టూర్పు నిగిడించి] "నూర్జహాను సామ్రాజ్యార్థము సంగ్రామము సలుపు" నదియు, "అవలీలగ నామె రాజ్యమును జేఁజేత నీ కర్పింప" దనియు నీజనకుఁడు లిఖించెను!

ఖాదిజా—నాథా! మనకు సామ్రాజ్య మెందులకు? మన మిందుండి దూరంబుగ నేదేని నవ గ్రామంబున కరిగి, కృషీవలులవలె సుఖంబుగ జీవనము గడుపుదము; భూఖండము కొరకై కయ్యమునకుఁ గాలు ద్రవ్వనేల?

షాజ—సతీ! నీ వింకను బాలికవు. గడ్డము పట్టుకొని బ్రతిమాలెదను. కొంచెము వ్యక్తత వహింపుము.

ఖాదిజా—మనము కపోతదంపతులవలె నున్నచో సుఖింపఁగలము.

షాజ—అటు లగుటకు నే నొప్పుకొనను. సతీ! నీ వింక పోయి, మన యాత్రాప్రయాణంబునకై వలయు సన్నాహము సలుపుము.

ఖాదిజా—"నాథా"! [అని షాజహాను కరంబులఁ బట్టుకొనును]

షాజహాను—ఇఁక వెడలిపొమ్ము. ప్రేమాలాపము తరువాత.

[ఉభయులు నిష్క్రమింతురు.]

షష్ఠదృశ్యము

నూర్జహాను యాగారము—రాత్రికాలము.

ఏకాకినియై యామె నిలువంబడి యుండును.

నూర్జ—నూర్జహానూ! ఈకొఱవిదయ్యము వెంట (Will o 'the-wisp or

Ignis-fatures) నిన్ని దినములు గ్రుమ్మరితివి—ఏమి లాభించినది?—లేదు—కాని, నడక చాలింపలేవు. నాశక్తితో నేను నడచి పోవుట లేదని నేఁడు గ్రహించితివి! ఒక మూర్ఛితాభ్యాసము నిన్ను జంత్రపు బొమ్మవలె నడపుకొని పోవుచున్నది. పోవుచునే యుంటివి!—యేలనన, పోవుటకన్న వేఱుపాయ మేమియు లేదు.—మృత్యువెదురైనను నడక మానలేదు!

[శర్యార్ ప్రవేశించును.]

శర్యార్—సామ్రాజ్ఞీ! నన్నుఁ బిలచితిరా?

నూర్జ—అవును—చక్రవర్తి మరణించుటకుఁ బూర్వము నిన్నతఁడు రాజ్యమున కుత్తరాధికారిని గావించి పోయెను! ఇదిగో! యాతని యనుజ్ఞాపత్రము! సైన్యసమేతముగ నీ వాగ్రా కరిగి, సింహాసనమును స్వాధీనము గావించు కొమ్ము.

శర్యార్—నేనే!

నూర్జ—అవును నీవే! నాసోదరుండైన యుసవును, వీరోత్తముఁడనియు, నిగ్రహానుగ్రహసమర్థుండనియుఁ బేరువడసిన మేటి శూరుండగు మహాబత్ఖానును, మీవారు రాజ్యాధిపతియగు కర్ణసింహుఁడును, కలిసి షాజహానును జక్రవర్తి నొనర్ప యుద్ధసన్నద్ధులై యున్నారు. కాని వారింకను బహుదూరమందున్నారు! ప్రస్తుత మామూర్ఖులు ఖుస్రుయొక్క నందను నొకని సింహాసన మందుఁ గూర్చుండఁ బెట్టినారు! నీవు పోయి వారలతో యుద్ధము సలుపుము!

శర్యార్—నేను యుద్ధ మొనర్ప వలెనా?

నూర్జ—అవును! ఇఁక నాలస్య మొనరింపకుము. పొమ్ము. నేనిప్పుడే సైనికుల కాజ్ఞ యొసఁగు చుంటిని!

[నిష్క్రమించును.]

శర్యార్—నేను సామ్రాట్టు నౌదునా? తలంచిన మాత్రాన హృద

యును కంపించుచున్నది. యుద్ధము సలుపుట నేనా! ఇట్లని యెన్నఁడుఁ దలపలేను. అట్లొనర్చుట నాకు సాధ్యమగునా?—

[రోదింప దొడంగును.]

[లయలా ప్రవేశించును]

లయలా—నాథా!

శర్యార్—ఏమి సతీ!

లయలా—సామ్రాజ్యార్థము తాము సంగ్రామము సలిపెదరా?

శర్యార్—అవును సలిపెదను! ఆశ్చర్య మేమున్నది?

లయలా—ఆశ్చర్య మేమియు లేదు—కాని, యుద్ధము దేనితోఁ జేయుదురో జెప్పుఁడు! నాథా! యుద్ధమన నేమో యెఱుంగుదురా?

శర్యార్—లయలా! నీ పరిహాస వాక్యంబులచే నన్నుఁ దేలిక పఱుపకుము. నేను నీ భర్తను. తెలిసినదా?

లయలా—మీకున్న దిపు డాగౌరవభారమే. అందుపై దామిపుడు సార్వభౌములగుచో మఱింత భారమును వహింపవలసి వచ్చును! మీరద్దానిని వహింపఁజాలరు!—మోయఁజాలని బరువెత్తుకొనినవారు క్రుంగిపోవుదురు.

శర్యార్—చాలు ఊరకుండుము. నీ మెట్టవేదాంతము నాకడఁ గట్టిపెట్టుము. నేను మూఢుఁడనుగాను. నాకుఁ జాలవఱకు బోధపడినది. తప్పక నేను మహాహవంబు నల్పెదను! ఏల చేయలేను? నేను మనుష్యుండను గానా? నీవు నన్నెల్లప్పుడు, తిరస్కరించుచుందువు. నీ వనుకొనినంత పనికి మాలినవాఁడనుగానని దృష్టాంతపూర్వకముగ వేగమె నీకు జూపెదను.—యుద్ధమొనర్చి చక్రవర్తి నయ్యెదను!!

లయలా—హృదయేశ్వరా! కుత్సితురాలైన యాకాంత పన్నినపట్టు త్రాళ్ళయుచ్చునందు బడిపోకుఁడు! అంత మొందుదురు!—

ఈసంకల్పమును వీడుఁడు!

శర్యార్—వీడుటెట్లు? నేఁ జక్రవర్తినై పోతిని! జనకుఁడు నన్నుఁ జక్రవర్తిగావించి మరణించెను. నేను సింహాసనమందుఁ గూరుచుండుటే మిగిలియున్నది! ఇపు డందులకై పోవుచున్నాను. నన్నెవ్వరైన నడ్డుకొన్నచో యుద్ధమొనరింతును.

లయలా—హతభాగా! నాపలుకుల నాలింపుము. ఇటనుండి పారిపోవుటకై యత్నింపుఁడు. ఈసుడిగుండమునఁబడినచో మిమ్మెవ్వరు రక్షింపఁజాలరు. నా జననియైన యా రాక్షసివాతఁ బడకుఁడు. జాగ్రత్త!! జాగ్రత్త!!!

[నూర్జహాను మరలఁబ్రవేశించును]

నూర్జ—ఏమి లయలా! నాకు వ్యతిరేకముగ నీభర్తను బ్రోత్సహించుచుంటివా?

లయలా—అవును! నా ప్రియుని రక్షించుకొను నధికారము నాకుఁ గలదు.

నూర్జ—ఏమీ! రక్షించుకొను నధికారమా?

లయలా—అవును!—ఆహా! ఇప్పటికిని నీ పేరాశ దీరలేదా?—నీ శక్తి నశింపలేదా?—నీ మదం బుడుగలేదా? నా వల్లభుని నీ చిటుకనవ్రేలికిఁ గట్టివైచుకొని, యిపుడు కూడ సామ్రాజ్యమును శాసింపఁ దలంచుచుంటివా?—ఆహా! ఈ దుర్బలుఁడు, ఈగుజాశీర్ణమూర్తి, ఈ కంపితశరీరుఁడు లోకైకవీరుఁ డగు మహాత్మాను నెదురించి నిలుచునా?

నూర్జ—వెనుక నే నుంటిని గదా!

లయలా—నీవా! నీ కిపుడున్న శక్తి యెంత పాటిది? నీ శక్తియై యున్నవాఁడు నేఁడు సమాధిలో నిశ్చలముగ, హిమమువలెఁ జల్లనైన దీర్ఘనిద్రఁ జెందియున్నవాఁడు. నేఁడు నీ దురాలోచన

వలననే, మహాబత్ఖాను, కర్ణసింహా, షాజహానులును, నీ సోదరుం డగు పనపును, నీకుఁ బ్రతికూలురై నిలచిరి! ఇఁక నీ వెటనుందువు? ఇఁక నీ దర్పమెందులకు?—జననీ! నా వల్లభుని నీ యురిత్రాళ్ళ యందుఁ గట్టివేయుము!

నూర్జ—లయలా! నన్నెదురించి నిలువఁగలవా!

లయలా—నూర్జహానూ! సాధుసంకల్పసాధన మెట్టిదో నేఁ జెప్ప నక్కఱలేదు!

నూర్జ—నేను సామ్రాజ్ఞినని యెఱుంగుదువా?

లయలా—ఒకప్పు డామాట నిక్కమే! కాని,—ఆ దినములు గడచి పోయినవి. ఇప్పుడు సామ్రాజ్ఞి యెవతెయైన నున్నచో, నామె లయలా! [ప్రియుని నుద్దేశించి]—వల్లభా! ఎన్నండును సామ్రాట్టును గానని మీ రొకప్పుడు శపథ మొనరించితిరి! అట్లు మీ రెన్నఁడు గారనియుఁ గాఁజాలరనియు నే నెఱుంగుదును. అయినను మాటి మాటికి నిషేధించుచున్న నన్నుఁ బాటింపక మీ రీ పిశాచిని ప్రళయావర్తమునఁ బడినచో నేను మిమ్ము రక్షింపలేను. నా మాట వినుఁడు! [నిష్క్రమించును.]

నూర్జ—శర్యార్! నీవు దుష్టురాలైన యీ గర్విణిమాటల సరకుగొనకుము. నిన్ను సామ్రాట్టును జేయుభారము నాపై నున్నది! చిరకాలమునుండి భారతవర్షమును బాలించుచుంటిని! అట్టి నేను నీకుఁ గుడిభుజంబునై యుందును! జిహాంగీరు నిన్నే సామ్రాట్టుగా నెన్నుకొనియెను. నేనుండగ నీవు భయపడనేల? ఇఁక నాలస్యము చేయకుము! వేగమే సైన్యసమేతముగఁ జని, యాగ్రాపట్టణమ్మును ముట్టడించి స్వాధీన మొనర్చుకొనుము! మఱికొంత సైన్యమును వెంటఁ బెట్టుకొని వేగముగ, నిన్ను నేఁగలసికొందును—పొమ్ము!

[శర్యార్ నిష్క్రమించును.]

నూర్జహాను—(క్షణకాల మటునిటు పచారు చేయుచు)—"వృథా! వృథా!! వృథా!!! ఓ మూఢమానవుఁడా! చిరునవ్వు నవ్వుచు జయభేరి మ్రోగించుచు వచ్చిపోవుదు వది యెఱుంగక, సర్వనాశనమున కెదురుగఁ బర్వెత్తుచుంటివి! మృత్యువును కవుంగిలించుకొని, మఱింత గట్టిపడుటకే నీవు బ్రతికి యుంటివి. పండిన కొలఁది నీవు క్రుళ్ళిగించుచుంటివి!!!—ఈ జీవనమే యొక మృత్యువు. ఈ హాసమే నాని హాహాకారము!! ఈ తేజమే యంధకారము యొక యార్తనాదము!!!—ఇది వృథా సన్నాహమని స్పష్టముగఁ దెలియుచునే యున్నది! అధఃపతనము, భయావహమై గభీరమై యెదుటఁ గన్పట్టుచున్నది! ఒక్కమాఱుగా పర్వతశిఖర మెక్కి నిలిచియుంటిని.—మరల సుడిగుండములోఁ బడిపోతిని! ఇఁక రక్షణము లేదు!—వినాశకల్లోలము లెనవచ్చుచున్నవి. చాలదగ్గరకు వచ్చినది. దుర్విధి తన యదృశ్యతర్జనితో దూరముందున్న దేనినో జూపుచు నన్ను బిలచుచున్నట్లున్నది—"నీ సర్వనాశనమందే యున్నది!—నిక్కముగ నీ విందే ప్రవేశింపవలయును!" విధ్వంస దేవతాముఖమున వాడియైన కఠోరహాసము పొడగట్టుచున్నది. ఆ నవ్వున కర్థమిది:—"నీ కొఱకై శవపర్యంకమును బఱచుచుంటిని! రమ్ము!!—విశ్రాంతరమ్ము!!!"

సప్తమదృశ్యము

ఉదయపురోద్యానమందలి రాజమహాలు—ప్రభాతకాలము

(మహాబత్ఖాను, రహీమ్ఖాన్, కర్ణసింహా, ప్రభృతు లుందురు—

వా రెవరికొరకో ప్రతీక్షించుచుందురు.

దూరమున వాద్యధ్వని—పిదప షాజహాను సార్వభౌముఁడు ప్రవేశించును.)

అందఱు—జయ్! షాజహాను సార్వభౌమునకు జయ్!!—జయ్!!! షాజహాన్సార్వభౌమునకు జయ్!!!—జయ్!!!! షాజహాన్సార్వభౌమునకు జయ్!!!!—

మహాబత్—ప్రభూ!—ఇదిగో జహాంగీరు సార్వభౌముని రాజమకుటము!

[తలవంచి వినయముగ నందించును]

షాజ—[చిరునవ్వుతో దాని నందుకొనును]

అందరు—(జయధ్వానము నర్తురు)

షాజ—(నవ్వుచు) మహాబత్ఖాఁ! నేఁ గాకమున్నే, నీవు నాకొఱకై సామ్రాజ్యమును జయించితివి! నీకు యథోచితపురస్కార మొనఁగుటకు నే సమర్థుండను గాను! నేఁడు నాకు గలిగిన యీ సమ్మానమును ముందు నీ చేతినుండియే వచ్చినది. నీవు దీనిని పిడికెనుమట్టి పోలె నడుదారిలోఁ విసరి వైచితివి!

కర్ణ—ప్రభూ! అతని కార్యము సామ్రాట్టగుట గాదు—సామ్రాట్టు నొసర్చుటయే!

షాజ—ఇపుడు సామ్రాజ్ఞి కైదియా?

మహాబత్—చిత్తము ప్రభూ!

షాజ—ఆమెను విడచి పెట్టుము. ఆమె భరణమునకై వత్సరమునకు బదివేల నాణ్యముల నీయఁ దలంచితిని.

మహాబత్—దేవర యాజ్ఞాప్రకార మొనర్చెద.

షాజ—మిగిలిన రాజ కుటుంబమున కిట్టి యేర్పాటు లొనర్పఁబడినవి.

రహిమాన్—స్వామీ! ఆ యేర్పాటుల నన్నిఁటినేఁ గావించితిని.

షాజ—ఓహో అట్లనా! మహారాజ బిరుదాంకితుండ వగు నీవే యట్లొనర్చితివా!—ఏమి యేర్పాటు లొనర్చితివి!

రహిమాన్—ఖుస్రుయొక్క నందనుల నిద్వరను జంపివైచితిని! పరభేజు పుత్రద్వయము మీవలనకే మడిసినది. శర్యార్ తనూభవుని గొంతుపిసికి చంపివైచితిని. శేషించిన శర్యార్‌ను గ్రుడ్లు దీయించి గ్రుడ్డివాని నొనర్చితిని. అతఁడికెన్నఁడు సామ్రాట్టు కాఁజాలఁడు!

షాజ—(పిడుగు పడినట్లు క్షణకాల మూరకుండి)—"ఏమి! ఈమాటలన్నియు సత్యమేనా!—రహిమాన్ మహారాజ్! సంకోచింపక సత్యము వచింపుము."

రహిమాన్—ప్రభూ! నేను వచించిన వన్నియు వేదాక్షరములు! ప్రభుసమ్ముఖమున భృత్యుఁ డసత్యమాడ సాహసించునా?

షాజ—ఓః! ఏమి భీషణము!! ఏమి పైశాచికము!!!—ఈ కృత్యములన్నియు నెవరొనర్చిరి?

రహిమాన్—దేవర భృత్యుఁడే!

షాజ—నూర్జహాను బేగం! నీవు మహాఘముల నెన్నిటినో సల్పితివి! నీ శక్తిచే వానిని గప్పివైచి గతుణమొనఁగితివి!—అట్లొనర్పు కేఘోరతర కిల్బిషము!—ఇన్ని హత్యలా!—ఇంత పైశాచిక దౌరాత్మ్యమా! ఇదెట్లు సాధ్యమయ్యె!—ఇది సంభవమని నేఁ దలంపనైన దలంప లేకున్నాను—సేవకా! [రహిమానును సూపి]—బంధింపుము

ప్రతీహారి—(రహిమాన్ మహారాజును బంధించివైచును!)

రహి—[చేతులు నులుముకొనుచు]—స్వామీ! ఇదేమి! ఇదేమి! భృత్యుండను! భృత్యుండను!! మహోపకారి.—

షాజ—ఛీ!—హంతకా! నా సోదరుని, నా సోదర పుత్రులను హత్యఁ గావించిన నేను మిగుల సంతసింతునని దలంచితివా?—వేయిమంది విరోధులు మరణించినను! పృథివియందెవ్వరైన నట్లు సంతోషింపఁగలరా?—నా సోదరుఁడును, నా సోదరుని పుత్రులును—

హా!—రాక్షసుడా! నీ కెట్టిశిక్ష [illegible]ంతును! మరణ శిక్షకు నీ వర్హుఁడవు. కాదు! నీ కుచితమగు దండన మీపృథ్వియందింకను పుట్టలేదు!—కాని నీకుఁ దండనము మృత్యువే కానిమ్ము!—అయ్యో! తల తిరిగి పోవుచున్నది. నేనేమియు యోచింపఁ జాలకున్నాను!— సేవకా! వీనిని వెలుపలికిఁ దీసికొనిపొమ్ము. మహాబత్ఖానూ! ఈ క్షణముందే పిస్తోలుతో వీనిని గాల్చి చంపివేయుము!

మహాబత్—ప్రభూ! ఇది న్యాయప్రభుత్వము. ఏ రాజునింత వరకిట్లు పాలింప లేదు!

(ఇరువురు సేవకులు రహీమార్ మహారాజును గట్టిగఁ బట్టి వెలుపలికిఁ గొనిపోదురు. మహాబత్ఖాను వారల వెనువెంటనే వెడలిపోవును!)

షాజ—అయ్యో! కుమారులారా! శహ్రియారూ! హతభాగ్యసోదరా!— నేను ద్రోహినని తలంపకుము. (వెలుపలినుండి పిస్తోలు శబ్దమును, రహీమార్ మహారాజు ఆర్తనాదమును వినంబడును)

షాజ—పోనిమ్ము.—పృథ్వీవక్షముపైనున్న పాప ప్రకాండభారము తొలఁగి పోయినది.

కర్ణ—భారతాధీశా!—గడచిన కాలమునకై వగచినఁ బ్రయోజన మేమి యులేదు. ఇపుడు బ్రదికి యున్న వారలకు యథావిధిగ నేవేని యేర్పాటులొనర్పుఁడు.

షాజ—చిత్తము! [ఒకించుక సేపూరకుండి]—మహారాణా! ఏమి యొసఁగి మీ ఋణము దీర్చుకొనఁగలను. సామ్రాజ్ఞి సైనికులచే చుట్టుముట్టడింపఁబడి యోడిపోవనున్నపుడు తాము నా కాశ్రయ మొసఁగితిరి! మీవారు సైన్యము లన్నింటిని నాకొఱకై యుద్ధ భూమికంపి జయలక్ష్మిని నాకుఁ బ్రసాదించితిరి!

కర్ణ—ధర్మపక్షమున అధర్మవిపక్షమున యుద్ధమొనరించి, రసపుత్రోచిత కార్యము సలిపితిని.

షాజ—రసపుత్రులకు జయమగుగాక! [ఒకించుక యూరకుండి]— తదనంతరము దీర్ఘకాలము మీ యాతిథ్యమందుంటిని; ఈ భవన మీ సింహాసన, మీ మసీదు తాము నా కొఱకై నిర్మించితిరి.— రాణా! నేను వెడలిపోయిన పిదప వీనిని నాస్మృతి చిహ్నములుగ నుంచెదరా?

కర్ణ—ప్రభూ! కాలపురుషుని వాఁత బడకుండ వానిని రక్షింపఁగలుగు నంతదనుక నవి యట్లే యుండగలవు.

షాజ—పగడములతోఁ గట్టిన యీ మసీదు నేమి సేయుదురు? అది హిందూధర్మేతరుల యారాధనమందిరము కాదా?

కర్ణ—ప్రభూ! నేఁడు పతితులైనను, హిందువు లంతగ హీనులు కాలేదు! ఎంతకాలము మీవారు వంశమందు దీపము పెట్టువా రొకరైన నుందురో, యంతకాల మీ మసీదునందుఁ బ్రత్యహము సంధ్యాకాలమున దీపము పెట్టుటకు న్యూనతయవులేదు!

షాజ—హిందువుల యౌదార్యము ధన్యమగుగాక! నేను ముసల్మానుండనయ్యు, నా రక్తనాళములందు మూఁడు పాళ్ళు హిందూ రక్తమే ప్రవహించుచున్నది. మహారాణా! మీ మకుటమును దీయుఁడు.

కర్ణ—(తీసివేయును.)

షాజ—(తన మకుటమును దీసి దాని నాతని శిరమందిడి, యాతని మకుటమును దాను పెట్టుకొని)—"కర్ణసింహా! నేఁటినుండి మన మిద్దరము సోదరులము; హిందూముసల్మానులీ ముహూర్తము నుండి పరస్పరవైరములఁ జాలించి, ఒక్కతల్లి బిడ్డలని యెఱింగి, సోదరులట్లు మెలంగుదురు గాక!

అష్టమదృశ్యము

యమునాతీరమందలి ప్రాసాదము—రాత్రికాలము

వాయువు నిశ్చలముగ నుండును. ఆకాశమునఁ బడమట వల్ల మబ్బులు గనపడును

అనఫ్ ఖాదిజాలు మేడపై నిలువఁబడి ప్రసంగించుచుందురు.

ఖాదిజా—జనకా! సామ్రాజ్ఞికి పిచ్చియెత్తినది. నిర్మానుష్య ప్రదేశము లందుఁ గ్రుమ్మరుచు తనలోఁ దా నేదియో గొణుగుకొనుచు, క్షణకాలము నవ్వుచు, మఱొకక్షణమున విలపించుచుఁ గాలము గడపుచున్నది. మఱొక యాశ్చర్యదృశ్య మేమన, నామె యొక పూవు పిడికిలి బట్టి మరలఁ దానిం దెఱచి, చాలసేపు దాని వంకఁ దీవ్రముగఁ జూచుచుండును.

అనఫ్—[దీర్ఘనిశ్వాసము విడచి]—ఆ యభాగిని శక్తి పూర్తిగ నన్నగిలి పోయినది. ఇపుడామె యొక యనంతశూన్యమునందుఁ బడి పోయినది!—అమ్మా! ఇపుడామె యెచట నున్నది?

ఖాదిజా—ఎఱుఁగను. పోయి తెలిసికొని వచ్చెద—ఆహా! ఆకసమున మేఘమాలిక లెట్లు గానంబడుచున్నవో! ఝంఝానిల ముద్భవించు నని తోఁచుచున్నది!

ఈ సమయమున నంధుఁడైన శర్యార్ చేతినిఁ బట్టుకొని, లయిలా ప్రవేశించును.

లయిలా—మామ యిందే యుండెనా!

అనఫ్—లయిలా!—నీ తోడనున్న వా రెవరు?

లయిలా—నా యంధవల్లభుఁడు.

అనఫ్—ఆహా! బిడ్డా! వారలు నిన్నంధుని గావించి వైచిరా?

శర్యార్—అవును మామా! వారలు నన్నుఁ జిరాంధునిఁ గావించిరి.

జగమంతయు నిపుడొక యనంతైక్యమువలె [Oneness of form] దోఁచుచున్నది!—కేవల మొకగాఢశూన్యాంధకారముమాత్రము గానఁబడుచున్నది. స్థావరజంగమము లన్నియు నొక్కరీతిగా నున్నవి. ఓః! ఏమి కష్టము!—మామా! మానవులనంధులఁ గావించు వారలెట్టి క్రూరులు!

లయిలా—[ఏడ్పు నాపుకొని కంపిత స్వరమున]—ఆహా! వారలెట్టి దురాత్ములు!

శర్యార్—ప్రేయసీ! వలదని నీ వెన్నిమారులు నన్ను వారించినను మూర్ఖుఁడనై నీ పలుకులఁ బాటింపనైతిని. సలిపిన శపథమును భంగ మొనరించితిని!—ఇపుడు ఫలమనుభవించుచుంటిని!

లయిలా—ప్రియతమా!—ఆ విషయమును స్మరించిన ప్రయోజనము లేదు. అతీత—మతీతమే! భవిష్యము—భవిష్యమే!—

శర్యార్—నా కింకను భవిష్యమా!—నా భవిష్య మొక మేరలేని నిరాశయే. ఒక యనంతశూన్యము [Dullness] ; యావజ్జీవాంధకారము; ప్రభాతస్వర్ణరశ్మి యిఁక నా కనులముందు నృత్య మొనరించుచు నన్నలరింపఁ జాలదు; చంద్రుఁడు నిశీథాకాశజలనిధిపై వెన్నెల తెరచాపనెత్తి తన పడవను నడుపఁజాలఁడు; నవవసంతోదయమున బృథివిపై నుండి శ్యామలతాతరంగములు ప్రవహింప నేరవు—సౌందర్యస్మృతి మాత్రము నా హృదయదర్పణమునఁ బ్రతిబింబితమైయున్నది!

లయిలా—వల్లభా! విచారింపకుము! నేను మీ పార్శ్వమందే యుంటిని. వారలు మీ సర్వస్వమును బలవంతముగ నపహరించుకొని పోఁగలరు; కాని, మీ లయిలా నపహరింపఁజాలరు! దుఃఖింపనేల? నే నుంటిని. మీకు నేను విశ్వసౌందర్యగాథల నశ్రాంతము వినిపింతును. అంతియకాక దానికంటెఁ గూడ మనోహర

ములై బాహ్యదృష్టికి గోచరింపక కేవలము హృదయానుభూతము లగు మాతృవాత్సల్యమును పత్నిప్రణయమును, దుహితృసేవను, భర్తుని భక్తిని కృతజ్ఞుని కృతజ్ఞతను, త్యాగి త్యాగమును, మీకు వినిపించెద. నాథా! మీరు విచారింపకుఁడు. మీ యర్ధాంగినగు నేను నీడవలె నెప్పుడును మీ వెంటనుందును.—

శర్యార్—పత్నీ! అదియే నాకున్న యేకమాత్రసుఖము నే నిప్పుడు గ్రుడ్డివాఁడను. కాని యిన్ని దినంబులు గడచిన పిదప నిన్నుఁ బొందఁగలిగితిని.

[The reader may be given to understand that Seryar—the gullible, credulous, incircumspect and innocent Seryar—couldn't heretofore comprehend the philosophical Layala. Experience—miserable, poignant and excruciating though—enabled him now to divine the deep psychology of his noble and loving spouse.] నా యం దిసుమంతైన సుందరంబగు దానిని నీవు వీక్షించి యుండలేదు. నేఁడు— [The compunctious Seryar remembers a past parley with his consort and avers with chagrin that in him there is nothing beautiful or commendable]

లయలా—నేఁడు తాము సర్వాంగ సుందరులు. నా నేత్రములందుండిన మీ యిసుమంత మాలిన్యంబును జహాంగీరు సార్వభౌముని మృత్యువు తనవెంటఁ దీసికొని పోయినది. మరణానంతర మాతని యెడల నాకు ద్వేష మేమియు లేదు.—నేఁడు తా మతిదీనులై, యసహాయులై యున్నారు. తాము నా ప్రాణతుల్యులని కలంచితిని! కాని నా ప్రాణములకంటె మీరే యెక్కుడని యిపుడు యోచించుచున్నాను. ఇంతకు బూర్వమెన్నఁడు నే నిట్టి యవ్యాజానురాగంబును జూపఁజాలనైతిని. నేఁడు మీవంటి సుందరులేరి?

[By beauty Layala doesn't mean a prepossessing person or a vivacious outside but a resplendent inside.]

అసఫ్—లయలా! స్త్రీ దేవతగా మాఱఁగలదని వింటిని. నీవా సామ్రాజ్ఞిదేవివై యుండెను. కాని ఆమె చరిత్రమంతయు స్వర్గగాథయే! దానిని మేము బాగుగ మనమున కెక్కించుకొనలేకపోతిమి. కాని, మర్త్యసంగీతము స్వర్గగాథను దిగఁద్రొక్కి యసంతిపథమునకు బోఁగలదను విషయము నీవే నిశ్చయపఱచితివి.

ఖాదిజా—అదిగో! సామ్రాజ్ఞి యిట్లే వచ్చుచున్నది! సౌందర్యనిధియైన యామె యిపు డెట్లున్నదో చూడుఁడు! పాప మామె యున్మాదినియైపోయినది. తనలోఁ దానేమో గొణుగుకొనుచున్నది!

[నూర్జహాన్ నేదియో వాగుచు, ఆ ప్రదేశమునఁ బ్రవేశించును]

నూర్జ—ఆహా! ఎట్టిశక్తి నన్ను పాడుజేసితివి! ఎట్లు నిశ్శేష మొనరించితివి! కారణమేమి? [క్షణ మూరకుండి] ఇపు డేమియు లేదు. [పిడికిలి బట్టి పిదప దానిం దెఱచి] ఇదిగో! చూడుఁడు! [అందఱికిని గుప్పిలిఁ జూపును.]

అసఫ్—సామ్రాజ్ఞీ!—సోదరీ!—

నూర్జ—ఎవ్వరూ! ఓహో! అసఫా! ఒక కథ జెప్పనా? విందువా? విను! అనగనగా నొకరాజు గలఁడు! ఆ రాజు కొకరాణి కలదు. రాజు రాణిని మిక్కిలి ప్రేమించువాఁడు! కాని, ఆ రాణి మానవి గాదు!—రక్కసి! మాయలమారి! సమస్తరాజ్యము నామె మాయాపురముఁ గావించివైచెను! పిమ్మట నామె రాజపుత్రుని మ్రింగివైచెను. తదనంతరమున రాజును మ్రింగెను; మ్రింగి, తగుదునని తానే ప్రభుత్వము చేయసాగెను. అనంతరము రాకొమరుఁ డొకండా రాక్షసి వాతనుండి తప్పించుకొని, విదేశమునకుఁ బారిపోయెను. కొన్ని యేండ్లలో నాతఁడు పెద్దవాఁడయ్యెను. పెద్దవాఁడై, యొకనాఁడు భేరీధ్వనులతో వచ్చి, రాజకుటుంబమును మ్రింగుచున్న యా రక్కసిని జుట్టుబట్టి యీడ్చి,

చావుమని నేలఁ గూల్చెను.—[ఒకించుక తాళి, దీర్ఘనిశ్వాసమును విడచి]—నేఁడంతయు భిన్నమై పోయినది!

అసఫ్—నూర్జహానూ!

నూర్జ—నూర్జహానెవరు? ఆమె లేదే! చనిపోయినది!

అసఫ్—వినుము—మిహీరా!

నూర్జ—మిహీరా!—ఆమెకూడఁ జనిపోయినది! వారలిరువురు కూడఁ బోయిరి! మిహీరున్నిస్సా పోయినది! నూర్జహానూ పోయినది!!

అసఫ్—సోదరీ! లేదు.

నూర్జ—"లేదు" అనఁగనే నమ్మెదనా! వారలిరువురు మరణించుట నా కనులతోఁ జూచితిని! మిహీరునిస్సా శేర్ఖాను భార్య నూర్జహాను జహాంగీరు సతి. మిహీరునిస్సా శేర్ఖానును జంపివైచెను: నూర్జహాను జహాంగీరును జంపివైచెను! [జలధరగర్జనము]-అదిగో! వినుము! జహాంగీరు కంఠస్వరము! ఎంత కరుణ!—దేనిచేఁ జంపివైచితివి?—సౌందర్యము చేతనా? సౌందర్యమా!—లేకున్న జానకపోవును! అన్యసాధనాఘాతముచే నెవరును జావరు!—సౌందర్యము కతన నున్నా—ఆ! కాదు! కాదు! సౌందర్యము వలన నాత్మదమనహారమైతివి!— నీ భర్తలఁ జంపి పిమ్మట విషము ద్రావి, నీవు జచ్చితివి!—మిహీరునిస్సా మరణించెను! నూర్జహానూ మరణించెను!!

అసఫ్—ఉన్మత్తతామధ్యమున నొక శృంఖల మున్నది!

[Her words are not incoherent or rhapsodical]

నూర్జ—అసఫ్! నేను వారించి యుండలేదా? [అసఫ్ శిరంబునఁ గరం బిడి]—సోదరా! వింటివి కాదు! అందుచే నామె యంత మొందినది! ఎందుల కంత మొందదు!—విషము ద్రాగిన మరణింపరా?

ఖాదిజా—అత్తా!

నూర్జ—ఎవరు! [సభయసమ్మానములతో] ఓ! బేగమ్‌సాహెబా! సలామ్! [సలా మొనరించి వెనుకకుఁ దగ్గును] సలామ్! [మేఘగర్జనము] అదిగో! శేర్ఖాను కంఠధ్వని!—ఏమిగభీరము? వింటివా?

ఖాదిజా—అత్తా! ఝంఝానిల మారంభించుచున్నది. లోనికి రమ్మా.

నూర్జ—ఇది ఝంఝానిలము కాదు. శేర్ఖాను మొఱ! సజీవుఁడైయుండ నతఁ డెన్నండు గద్దించియుండ లేదు!—ఇపుడట్లొనర్చుచుండ నేల?

లయిలా—జననీ! లోనికిరమ్మా—ఝంఝానిలము!

నూర్జ—కానిమ్మా! కానిమ్మా!—ఆకసమునుండి కడవలతో గ్రుమ్మరించినట్లు వర్షధారలు నాపైఁ బడనిమ్మా! నిలువఁబడి యా జలపాతమును వీక్షించెదను!—ఆహా! ఏమి సుందర మేమి భయంకరము!!

[నూర్జహానప్పుడు రెండుచేతులను పిడికిలించి విప్పి యాకసమందలి మెఱుపులను జూచుచుండును.]

ఖాదిజా—ఓః—వాయువెంత వేగముగ వీచుచున్నది.—భీషణము భీషణము! ఝంఝానిల ముత్పన్నమైనది!

అసఫ్— ఓః! ఏమి విద్యుత్కాంతి.—ఏమిగర్జనము!!

లయిలా—మాతా!—రమ్మా! [చేతిని బట్టుకొనును.]

నూర్జ—[తనయామౌళిపై హస్తంబిడి]—లయిలా! నీవు మిహీరునిస్సా నెఱుంగుదువా? ఆమె నీ జనని! నూర్జహానెవ్వతెయో యెఱుంగుదువా? ఆమె నీ సవతితల్లి! నే నెవతెనందువా?—నీకు నేనేమా మను?—నీకు నేనేమియుఁ గాను! నేను నీకేమియుఁ గాను!—[కరుణస్వరమున]—ఏమీ గాను!!—ఓహోహోహోహో!

[క్రందన మొనరించును.]

లయిలా—అదేమి!—అమ్మా! నీవే నాకన్నతల్లివి! నూర్జహానుకాని, మిహీరునిస్సాకాని నాకు జనయిత్రి కాదు! నీవే నామాతవు!

నూర్జ—సత్యమే!—ఓః!—ఏమి యానందము! సత్యమే!—అమ్మా! అట్లయిన నీ వెచ్చటికేగితివి? [మేఘ గర్జనము] అదిగో! మరలవినుము!!!

[స్తంభితయై నిలువంబడి పోవును]

లయిలా—నూర్జహాను మిహిరున్నిసా లిరువురు సౌభాగ్యగర్వితలై, యుచ్ఛ్వాసినులై, సుఖులై యుండిరి! వారలకుం గుమారి యక్కఱ లేకపోయినది. కాని, నీవు నాహృతవైభవవు! నాక్షోభాలినవు! నాదుఃఖిత జననివి!—మాతా! నీకిపుడొక సందని యావశ్యకము! అట్లే యీ నాయంధపతికిం బత్ని యావశ్యకము! మిమ్ముల నేం డెట్లు ప్రేమించుచుంటినో, యట్లింతకు మున్నెన్నఁడును బ్రేమించియుండ లేదు! నే నిపుడు మీదానను! ఒరులదానను గాను! కాన—[ఒక కరంబునం బ్రియునిహస్తమును, రెండవహస్తమున జననికరంబును బట్టుకొని]—అమ్మా! రమ్మా! ప్రాణేశ్వరా! రండు! నా వేతనాశ్రుధారలతో సతతము మీదుఃఖితులం గడిగివైచుచుండెదను!—కూతుకర్తవ్యమిందే యున్నది!! నారీ సామ్రాజ్యమిందే గలదు!!!

తెరపడును.

సంపూర్ణము.

[The external storm, spoken of towards the finish of the play, represents the terrible turmoil in the heart of the distracted Nurjahan. It is the want of master-writers (as I observed on a previous occasion) to speak of Nature as one that echoes human sentiments. Similar instances can be found in Shakespeare, Scot, Bankimchandra and writers of the like ilk to boot Dwijendralal.]

So the reader at length tears himself from the company of his historical comrades. For long he is tossed hither and thither on the ripples of emotion low and high. Now I feel an ungovernable yearning to descant upon the different characters that entertained us all the while. This wish notwithstanding, apprehension of further intrusion upon the reader's patience precludes any serious endeavour in that direction. I'll therefore for then once assay to bring into bold relief, by a compendious comment, only those characters which stand prominent in the play to wit, Nurjahan and Muhabatkhan.

NURJAHAN

Brought through the snowy hills under the most unfavourable circumstances, plucked by the disconsolete parent from the protection of the noxious viper in the Himalayan confines, brought up subsequently in the lap of luxury in the vicinity of Akbar's court and dowered with the rich damask of sylphish beauty, 'which might paragon all description and excel the quirks of blazoning pens,' Nurjahan, in the springtide of her age, attracted the amorous attention of prince Salim. But Salim's lecherous longing was nipped in the bud and Nurjahan's—she was however called then as Mihirunnisa—hand was vouchsafed unto Serkhan, a person whose strength and valour were not a whit less than those of any of the great heroes who shed lustre in the demesne of History. Discomfiture to gain the hand of the debonair damsel whose angelic bodily contortions were pressed night and day by the voluptuous caress of Salim's passionate thoughts exacerbated the feelings of the ebullient prince and pressed him to demonstrate an inflexible determination to attain the fruition of his desideratum by means foul, vindictive and malicious. The dark self of the disgruntled Jehangir found a fitting agent in the person of Rahiman (D. L. Roy calls this man as Bandar Raja) who is

the villain of the play and who, like every other villain, fell a pray to Nemesis! So the infatuated Jehangir succeeded in despatching Serkhan and drawing the buxom widow into the meshes of his lascirious yearning.

So far, we have nothing to say against Nurjahan. She was unobtrusive and docile and equally blemishness and immaculate. She had great veneration for her valorous and noble spouse, albeit she couldn't love him with all her heart in as much as poor Serkhan had nothing about him of power and pelf, her love towards which being, over since her frequent visits to the royal court, tantamount to that which Jehangir cherished towards her. So the unlucky Serkhan suffered a ship-wreck upon the rock of his very affections and ultimately lost his life in the flower of his age not on account of the cruel blade of Murder but on account of the poignant thought of finding no chord of reciprocal love in the heart of his better—half!

The tragic end of her great husband severely lacerated the heart of Nurjahan and whipped into wakefulness the lofty sentiments of ratiocination and virtue which theretofore were sleeping in the inmost recesses of her mind. *But the Devil caught her in his tight grip* Nurjahan made collossal attempts to extricate herself from his grip, yea to exercise him ere long. But the unfortunate Nurjahan had to contend against tremendous odds. Her very brother the incircumspect, harebrained and adventitious Asaf and even the saintly Reva held up to her sight, urged by Jehangir, the meretricious splendours of the royal position and the magnificient honours that hedge round the Moghul throne. But for the assistance that thus requisioned to him by these innocent machinations, the Devil would have been throttled to death by the compunctious Nurjahan; but for this help, the sanguine hopes of Jehangir would have mercilessly been dashed to the ground; but for this help, the contritious Nurjahan would certainly have found her way into some sacrosanct sanctuary to apotheocise the sacred memory of her departed lord! Nurjahan, alas! succummed to the blandishments dancing attendance on her, fell down with a heavy thud from the pedestal of repentant thought, identified herself with the Devil and resolved to make the royal household a veritable Pandemonium. Bertering her beauty and vivacity to "power and pelf," she took the reins of Government and (as the swift events tell us) flung Khasru, Reva and Jehangir into the vortex of destruction though her endeavours to injure the noble Shajahan and the valiant Mahabatkan were completely foiled. History says that her malicious designs turned ultimately as boomerangs upon her head, drove her to distraction and held up to her pale lips the bitter cup of misery. The unfortunate lady her vicious actions notwithstanding therefore draws tears of compassion and commiseration from the eyes of the reader but not an out burst of anathemas from his tongue for all that she wrought sitting on the throne of Jehangir. I can even make bold to aver that the reader feels a sort of admiration for the bonny lady who wrestled for long with the Devil and who, as many a soliloquy in the play testify, was constrained to work out her nefarious designs in spite of herself. Flashes of philosophic truth frequently emanated from her lips and proved the metal wherewith she was made. She could ultimately transcend the mephtic purlieus of distraction and stare in the face of Wisdom in the light of holy love which the pithy sermon of Layala vouchs afed unto her—Layala that loved the mother and aspersed the Devil in Nurjahan, Layala that dauntlessly smashed Jehangir with the hammer of holy objurgation, Layala that acted as the apostle of truth and love, Layala that like 'the lily of the valley,' spreads an aroma of virtue and sancitity over the whole drama from start to finish, Layala that wound up the play with a succint peroration on the glories filial affection and feminine duty!

MAHABAT-KHAN.

Mahabatkhan, the proselytised Muslim and the son of Sagarsimha, brother of the great Ranapratap, imbibed the ideas of his parent, who (as the readers of Mewarpatan very well knew) turned against Mewar in behalf of the Great Moghul and who, when he received the stirring inspiration of the Great Satyavati, metamorphosed himself and met death in a manner befitting the son of Rajastan, as well as those of Pratapasinha, whose very appellation makes the blood in our veins bubble with emotion and engenders in us the feelings of

atriotism, self-dependence, self-determination, self-realisation nd self-abnegation. The influence of the parent made Mahaat run to the Moghul flank, yea drove him to the unwise step f abragating his great religion and embracing Islam. But re shouldn't arraign Sagarsinha for the influence he inadverently wielded over his son since Mahabat, a man that wouldn't ubmit to dictation, that was ahead of his times and that herished liberal views, 'finding no sanctuary in the conservaive Hindu religion' believed that he could find a happy retreat n the edific built by the prophet of Arabia. But certain passges in *Nurjahan* give us to understand that he felt contriions for his hasty step (which might have been precipitated owing to the insufficient study of the religion of world's eachers) and that he couldn't, even if he wished, obtain an ngress in the sacrosant Hindu-fold. Though he transgressed (as he weened he did) he is worthy of our admiration. Should the criterion of Fulsford be applied to Mahabat, he would convince us of the fact that he was a *man* in the full sense of the term. And a man that realises the mission of *man* is worthy of man's worship no matter he is a Hindu or Muslim, a Mahipatisinha or a Mahabatkhan! Sectarian prepossessions and caste differences belong to man but not to the Creator of man in whose eye all beings stand equal.

As a hero Mahabat was second to none in his age. He was adamantine and stood four square to all the winds that blew. For long the grand edifice of Moghul Empire rested safe and secure upon his ineffable courage success marked his foot-steps as those of Marlaborough. The moment he entered the vanguard, a wave of enthusiasm flowed on the battle-field. Shining with incalculable resplendence as a jewel upon its crest he received the Paean of rapturous applause from all quarters. A blaze of glory environed him as he passed many a Rubican to achieve triumph! Had not poor Mahabat been born in India his fame would have shone with the same Promethean grandeur as that of an Alexander, Caesar or Napolean. His name inspired hundreds and thousands of heroes who would live and die for their leader. By dint of his matchless prowess he got the colossal Moghul Empire into his first, landed the redoubtable Nurjahan in the buffets and cross currents of her Machi-

avellian designs, gained supremacy over, but ever evinced unqualified obeisance to Jehangir, and became the lord of Indian-world; but he flung down his great fortune as a handful of dust since he preferred to be a man than to be a king. So he seized with jubilation the gold of humanitarianism flinging away the iron of sordid imperialism. Wearing the garb of a *Fakir* he practised, with rabinnical fervour simplicity of life which is the austere flower of renunciation and self sacrifice. All this serves to show us the real fibre of which he was made!

One more laudable characteristic of Mahabat was that he was a Rajput of Rajputs and an ardent lover of his birth place Mewar. This contention can be buttressed by the fact that, though he got Mewar into his power, he did not venture to press the aggressive feet of the conqueror into the purlieus of Udaipur. The last but not the least characteristic of Mahabat was that he had great veneration for female sanctity which he held, was always invulnerable and invoilable. His bidding not to touch the person of any female when he invaded Mewar and his ready compliance with the pathetic request of the afflicted Kabuli ladies testify to the truth of this remark. The only draw back we find in him is that in a weak moment in fact he was enraged at the banishment of his wife he ordered the merciless massacre of the poor villagers in connexion with the conquest of Mewar and the unfortunate wreaking of Vengeance against the Kabulees. But he readily proceeded to vicariously expiate his delinquencey by shedding tears of compunction, by offering himself to be despatched and by treading the thorny path of an anchorite. There is yet something to be told (may be the pointing out of a few errors) anent this wonderful person; but, since I have sufficiently tyranised over the patience of the reader, I relegate that pleasant task to a future occasion.

END OF
TITLE